వేంకట్రామ గ్రంథమాల : ద్వితీయ ప్రచురణ

# శ్రీమద్భగవద్గీత

ఆంధ్ర పద్యానువాద, తాత్పర్య సహితము

వేంకట్రామ గ్రంథమాల

ప్రకాశకులు :

వేంకట్రామ గ్రంథమాల

వ్యవస్థాపకులు :

వేంకట్రామ అండ్ కో.,

విజయవాడ . మద్రాసు . హైదరాబాదు

294.5924
APP

294.5924
App
AUTHOR
TITLE
Date Due
Borrower's Name

Dr. B. R. AMBEDKAR
OPEN UNIVERSITY
LIBRARY
HYDERABAD-500 033

AOUA 1083 120

వేంకట్రామ గ్రంథమాల: ద్వితీయ ప్రచురణ

# శ్రీమద్భగవద్గీత

## ఆంధ్ర పద్యానువాద, తాత్పర్య సహితము.

'తర్క-రత్న' 'న్యాయవేదా - విద్యాపారీణ' 'దర్శనాలంకార'

**శ్రీ బులుసు అప్పన్నశాస్త్రిగారి పీఠికతో**

ఆంధ్ర పద్యానువాదము :

కీ. శే. ఆదిపూడి సోమనాథరావుగారు

తాత్పర్య, విశేషార్థములు :

(తిలక్ మహాశయుని గీతారహస్యము, శంకరభాష్యముల ననుసరించి)

శ్రీ నోరి రామశర్మ, ఏలూరు

వేంకట్రామ గ్రంథమాల

V. R. NARLA MEMORIAL LIBRARY
V.R NARLA
D. P. R. I.
Acc. No.
10241

ప్రకాశకులు :

**వేంకట్రామ గ్రంథమాల**

విజయవాడ - మద్రాసు - హైదరాబాదు

హక్కులు మా యధీనము.

A

ప్రథమముద్రణము - మార్చి 1962
ప్రతులు - 2,000

294.5
శీ 88

ముద్రణ పాయిలు

వేంకట్రామ్ పవర్ ప్రెస్,
ఏలూరు.

B

గీతోపదేశము

D

# కృతజ్ఞత

ఈ కూర్పులో కీ. శే. ఆదిపూడి సోమనాథరావుగారి ఆంధ్ర పద్యానువాదమును చేర్చి ముద్రించుటకు దయతో అంగీకరించిన వారి పుత్త్రికలు, పుత్త్రులు

శ్రీమతి టి. వసుంధరాదేవి, (రిటైర్డు ప్రిన్సిపాలు.)

శ్రీమతి ఎ. శకుంతల

శ్రీ ఎ. హర్షవర్ధన

శ్రీ ఎ. శాంతివర్ధన

గారలకు మా ప్రత్యేక కృతజ్ఞత తెలుపుకొనుచున్నాము.

మేము కోరిన వెంటనే 'భగవద్గీత'కు విపులమగు పీఠికను ప్రాసి యిచ్చిన

'తర్కరత్న, న్యాయవేదాన్త విద్యాపారీణ, దర్శనాలంకార'

బ్ర. శ్రీ. బులుసు అప్పన్నశాస్త్రిగారికి

మా కృతజ్ఞతాపూర్వక వందనములు.

ఇట్లు

వ్యవస్థాపకులు

లోకట్రామ గ్రంథమాల

DR. B.R AMBEDKAR OPEN UNIVERSITY
UNIVERSITY - LIBRARY
N10241

# అంకితము

ఆంధ్రపద్యానువాద, తాత్పర్య విశేషార్థములతో సంతరించిన

ఈ 'శ్రీమద్భగవద్గీత'

ఆశ్రితపారిజాత, విద్యోద్ధారక, సాహిత్యపోషక బిరుదాంకితులు

శ్రీ ఈదర వేంకట్రావు పంతులుగారికి

అంకితము గావింపబడినది.

శుభకృతు, ఉగాది
ఏలూరు

బులుసు అప్పన్నశాస్త్రి
నోరి రామశర్మ

కృతిభర్త :

ఆశ్రితపారిజాత, విద్యోద్ధారక, సాహిత్యపోషక

శ్రీ ఈదర వేంకట్రావు పంతులుగారు

# ప్రశంసా

శ్రీరామచంద్రః శ్రితపారిజాతః
సీతాసమేతః కరుణాలవాలః
హేలాపురీ వేంకటరామముద్రా
యంత్రాధిపో రక్షతు సర్వభావుకైః.

సువిదిత మఖిలాంధ్రదేశ పౌరైః
ప్రవిమల మీదర వేంకటార్యనామ
బుధజనమఖిలక్ష్య యత్ప్రివృత్తా
ముపకృతి మార్యజనః ప్రశంసతీహ.

దేవాలయేషు సవనేషు వివాహకార్యే
ష్వనార్తపుష్టిషు బహూపనయోత్సవేషు
విద్యాలయేషు యదభిధామనువాదజుష్టాం
కుర్వంతి పండితవరాః సతు వేంకటార్యః.

వేంకటరామయనామా
వేంకటరాయస్య పుత్రతాంలబ్ధ్వా
పితరం యశసా జిత్వా
లోకన్యాయం యథార్థ మకరోత్ సః.

పూర్వకవి సంస్కృతాంధ్ర
గ్రంథానాం ముద్రణేకృతశ్రద్ధః
గ్రంథాలయాధినేతాఽ
భవదేనం రక్షతా త్పరావాణీ.

ఇతి శం.

# పీఠిక

శ్రీమహాగణాధిపతయేనమః

## ఉపోద్ఘాతము

శ్లో॥ దెందుకూరి కులాంభోధి పూర్ణచన్ద్రం దయాన్వితమ్।
నృసింహాఖ్యం గురుం వన్దే శాస్త్రరత్నాకరం బుధమ్॥

కార్య మనునది కారణసాపేక్షితము. అనగా కారణములేనిదే యే కార్యము సంభవింపదు. అకారణముగ కార్యము సంభవించుననిన గోశృంగమువలన గూడ క్షీరములు ప్రాప్తించెడిని. అట్లు ప్రాప్తించుటలేదు. కాన ప్రతికార్యమునకు నియమితముగ కారణ ముండితీరవలయును. అట్టి కారణములు మూడు విధములు. [1] ఉపాదాన కారణము, (సమవాయ కారణము) [2] అసమవాయకారణము, [3] నిమిత్తకారణము. ఘటకార్యమునకు మృత్తు ఉపాదాన కారణము. మృత్పిండ ద్వ్యయసంయోగము అసమవాయకారణము. దండచక్రసీవ్రకులాలాదులు నిమిత్త కారణములు. ఇట్టి కారణ సమావేశము సంభవించినపుడే కార్యము సంభవించును. తార్కికులు కులాలునివలె యీశ్వరుడు నిమిత్తకారణ మనెదరు. వేదాన్తులు అభిన్ననిమిత్తోపాదాన మీశ్వరుడని వచించెదరు. పైమతములు యీశ్వరుడను వాడొక్కడుండినచో కుదురును. అట్టి యీశ్వరుఁ డుండుట యందు ప్రమాణమేదనిన, "యతోవా ఇమాని భూతాని జాయన్తే" అను శ్రుతి ప్రమాణ మనెదవా? ఈశ్వరుడే లేడను బౌద్ధులకు శ్రుతి ప్రమాణ మెటులగును? అను బౌద్ధులు అనుమానప్రమాణము నంగీకరించిరి. కాన వారల కనుమాన ప్రమాణము నేజూపుదము. ఈ చూడబడు క్షిత్యంకురాది నిఖిలప్రపంచము విలక్షణ కార్యమగుటంజేసి ఇట్టి కార్యకరణ సామర్థ్య మస్మదాదులకు లేమింజేసి జగద్విలక్షణుఁడగు నొక కర్త సిద్ధించును. అట్టి జగద్విలక్షణకర్తయే పరమాత్మ. అట్టి పరమాత్మ యున్నట్లు సర్వప్రమాణ మూర్ధన్య స్థానము నలంకరించిన "యతోవా ఇమాని భూతాని జాయన్తే" ఇత్యాది శ్రుతు లుద్ఘోషించుచున్నవి. ఆ శ్రుతులే పరమాత్మ జగత్తున కభిన్ననిమిత్తోపాదనమని స్పష్టముగ బోధించుచున్నవి. మరియు "ప్రకృతిశ్చ ప్రతిజ్ఞా దృష్టాన్తానుపరోధాత్" అను బ్రహ్మసూత్రముగూడ బోధించుచున్నది.

ఇట్టి యభిన్ననిమిత్తోపాదానమగు బ్రహ్మమువలననే యీ జగత్తు పుట్టుచున్నది. కాన నట్టి పరబ్రహ్మవిజ్ఞానము నిరతిశయసుఖసాధనము. అట్టి బ్రహ్మ విజ్ఞానమున కధికారులెవరు? ఆ బ్రహ్మవిజ్ఞానమన నెట్టిది? అనుసంశయ మెవరికైనను కలుగును. అందుచే మొట్టమొదట యీ విషయమును విచారింతము.

ఈశ్వరసృష్టమగు జీవోపాధులు యెనుబదినాల్గులక్షలరాసులు. వాటిలో మానవోపాధియే బ్రహ్మజ్ఞానమునకు దగినది. "చతురసీతిలక్షేషు శరీరేషు శరీరిణాం, నమానుషం కినాన్యత్ర తత్త్వజ్ఞానంతు లభ్యతే" అను స్కాందవాక్యమీవిషయమునే స్పష్టపరచుచున్నది. మరియు "యథాధర్మే తథాఽఽత్మని యథాస్వప్నే తథాపిత్రలోకే యథాఽప్సుపరీవ దదృశే తథా గంధర్వలోకే ఛాయాతపయోరివ బ్రహ్మలోకే" అను కఠోపనిషద్వాక్యము. "యథాఽఽధర్మే తథాఽఽత్మని" అను భాగమునే సాధకున కీమనుష్యదేహమునందు, అద్దమునందు ముఖమువ్వట్టమగు నటుల బ్రహ్మసాక్షాత్కారము కలుగునని స్పష్టముగ బోధించుచున్నది.

విచారింప పశుపక్ష్యాదులకంటె మనుష్యులే యుత్కృష్టులు అనికాదు. భోగములయందు, బ్రహ్మజ్ఞానమునందును దేవత లుత్కృష్టులైనను వారిభోగములు వైషయికానందదాయకములు. విషయసంబంధముతొలగ ఆనందము తొలగును. ఇక బ్రహ్మజ్ఞానాధికారముకూడ నేదియేని పాపకర్మనాచరించినచో నద్దానిని తొలగించుట కా దేవదేహమునం దధికారము లేమిఁజేసి యదియుతొలగును. మనుష్యులకన్ననో ఎంత కామరహితులగుదురో అంత యానందావిర్భావమగునని "శ్రోత్రియస్యచా కామహతస్య" అను తైత్తిరీయోపనిషత్తు ఘోషించుచున్నది. మరియు మానవులు పాపకర్మలనాచరించినచో వాటిని తొలగించుకొనుటకు ప్రాయశ్చిత్తాధికారము కలదు. ఈ విషయమునే "శాస్త్రంమనుష్యానే వాధికరోతి" అనువాక్యము స్పష్టపరచుచున్నది. కాన సర్వాధికారములుగల మానవజన్మ ప్రాప్తించినపు డాయధికారములను గుర్తించక కేవలాంగ్లేయభాషా దోషదూషితులై తమ గోత్ర ఋషులనుకూడ మరచి, గురుదేవతాభక్తికి దూరులై పిత్రవాక్యపరిపాలనారహితులై మాతాపిత్రసేవను విడనాడి దుష్టసహవాసమునకు గడంగి పిత్రదూషణాదుల నొనర్చుచుండిన మానవులకు బ్రహ్మజ్ఞానమునందుకాని, సత్కర్మలయందుకాని యెట్టియధికారముండునో విజ్ఞులే గ్రహింతురుగాక.

అటులకాక "స్వాధ్యాయ ప్రవచనాభ్యాం నప్రమదితవ్యం, దేవపిత్రకార్యాభ్యాం నప్రమదితవ్యం, మాతృదేవోభవ పితృదేవోభవ ఆచార్యదేవోభవ అతిథిదేవోభవ యాన్యనవద్యానికర్మాణి తానిసేవితవ్యాని నోఇతరాణి" అను శ్రుత్యుక్తరీతిని స్వాధ్యాయప్రవచనములయందు, దేవపిత్రకార్యములయందు అతిశ్రద్ధకలవారలై, మాతృసేవయందు, పిత్రవాక్యపరిపాలనాదులయందు, ఆచార్యాతిథిపూజాదులయందు శ్రద్ధవహించి పెద్దలచే ప్రమాదమునకాని, మరియే యితరకారణముల చేతనైన దుష్టకర్మ యాచరింపబడినచో దానిని పరిత్యజించి వారలచే నాచరింపబడిన శాస్త్రాభిరుద్ధకర్మలను ఫలాభిసంధిరహితముగ పరమేశ్వరార్పణముగ నాచరించు వారలు బ్రహ్మజ్ఞానాధికృతులగుదురని చెప్పనేల? ఈ విషయమునే "కర్మణ్యే వాధికారస్తే మాతే సంగోస్త్వకర్మణి, మాఫలేషుకదాచన నహికల్యాణకృత్కశ్చి

ద్దుర్గతిం తాతగచ్ఛతి'' అని గీతాచార్యు లుపదేశించుచుండెను. అందువలన ఫల నిరపేక్షులై, ఈశ్వరార్పణముగ శాస్త్రోక్తస్నాన సంధ్యావందన దేవ పిత్ర్యకార్య మాతృసేవ, పిత్రుసేవను, ఆచార్యాతిథిపూజాదులను తన శక్తికొలది నాచరించుచు యంతఃకరణ పరిశుద్ధిని క్రమముగ సంపాదించి యీ జన్మమునందు కాని, జన్మాంత రములయందు కాని శ్రవణమనననిధి ధ్యాసల నొనరించి యారూఢావస్థను పొందుటకు తగిన దేహము మనుష్యదేహమే. అనేక జన్మార్జిత పుణ్యపరిపాకముచే అట్టి మనుష్య దేహము ప్రాప్తింప అట్టి తరుణమున దుష్టసహవాసమొనరించి దేవపిత్ర్యకార్యములను, మాతాపిత్రుసేవను, ఆచార్యాతిథి పూజలను విడనాడి దుష్టసహవాసమున సోదర భ్రాతృచిత్తాపహారమునందు, పరకాంతా పరధనాపహారమునందు మనస్సును పోనిచ్చి రుద్రాక్షమార్జాలమువలె డాంబికముగ స్నానాదుల నాచరింపక ఓ మానవులారా! ''ధనతృష్ణాగరీయసీ'' అనువాక్యమును స్మరించుకొని ''యదృచ్ఛా లాభసంతుష్ట'' అను గీతావాక్యమును ప్రతిక్షణమున బుద్ధియందుంచి పైని వక్కాణించిన దుష్టసహవాసమును విడనాడి సాత్వికముగ మన వర్ణాశ్రమోచిత కర్మానుష్ఠానము మన కర్తవ్యమని తలచి స్నానసంధ్యావందన మాతాపిత్ర వాక్య పరిపాలనాచార్యాతిథి పూజయు మనకవశ్య కర్తవ్యమని యెంచి వాటిని విడనాడక యథాశక్తి తదితర కర్మలయం దాసక్తికలవారై, యంతఃకరణను పరిశుద్ధమొనరించు కొని క్రమముగ శ్రవణమననిధి ధ్యాసలయందు కృతార్థులై ఆరూఢావస్థను పొంది సంసారసాగరమును దాటి మోక్షసామ్రాజ్యమును చేకొనుదురుగాక.

ఏయాత్మవిజ్ఞానమువలన మోక్షసామ్రాజ్యము ప్రాప్తించునో అట్టియాత్మ యెట్టిది? ఆ విజ్ఞానమెట్టిది? అనిన యిందులకు పరమప్రమాణభూతములైన యుపనిషత్తులనే యాశ్రయించవలయును. ఉపనిషద్వాక్యము లాత్మ నిత్యశుద్ధబుద్ధ ముక్తస్వభావము, సర్వవ్యాపకము, కూటస్థము, అచలము అని ఘోషించుచున్నవి. ఇట్టియాత్మకు జ్ఞానమెట్టిదనిన? ''తత్త్వమసి'' ''అహంబ్రహ్మాస్మి'' ''అయమాత్మా సర్వానుభూ:'' ఇత్యాద్యుపనిషన్మహావాక్యములవలన జీవబ్రహ్మైక్య విజ్ఞానమే యని స్పష్టమగుచున్నది. అట్టి జీవబ్రహ్మైక్య విజ్ఞానము నుద్దేశించియే ''ఆత్మావాఽరే ద్రష్టవ్యశ్శ్రోతవ్య:'' అను బృహదారణ్యక శ్రుతిశ్రవణమును బోధించుచున్నది. శ్రవణమనగ నుపనిషత్తాత్పర్యనిర్ణయము. అట్టి యుపనిషత్తులవలననే శ్రవణ మొన రింపవలయును. కాని ఉపనిషత్తులలో కొందరవైదికుల మతములను వినినవారలకు ఉపనిషత్తులలో సందేహములు గలుగుచుండును. అట్టిసందేహము లంతఃకరణయందు చొరబడకుండుటకై పరమకారుణికుడైన వేదవ్యాసమహర్షి నాల్గుయధ్యాయములుగ బ్రహ్మసూత్రములను రచియించెను. ఇందలి ప్రథమాధ్యాయము సందిగ్ధముగ కన్పట్టుచున్న వేదాంతవాక్యములను సందేహనివృత్తియగునటుల సమన్వయపరచెను. దీనికి సమన్వయాధ్యాయమని పేరు. ద్వితీయాధ్యాయమున సాంఖ్యతార్కిక జైన బౌద్ధముక్త కచ్ఛదిగంబర వైష్ణవ మతములను ఖండించి వీరోధములను పరిహరించెను.

దీని కవిరోధాధ్యాయమనిపేరు. మూడవయధ్యాయము సాధనాధ్యాయము; నాల్గవయధ్యాయము ఫలాధ్యాయము; మొత్తముమీద యీ నాల్గు అధ్యాయముల లోను "అథాఽతో బ్రహ్మజిజ్ఞాసా" అను సూత్రము మొదలుకొని "అనావృత్తి శ్శబ్దా దనావృత్తి శ్శబ్దా"దనునంతవరకు 556 సూత్రములు 192 అధికరణములు, 16 పాదములు, 4 అధ్యాయములు కలది. ఈ యుత్తర మీమాంసా శాస్త్రము యుపనిషత్తుల యర్థమును సందేహము తొలగించి స్పష్టపరచును. ఈ గ్రంథము యుపనిషత్తులయం దచటచటనుండు కొన్నివాక్యములచే ప్రాప్తించు సందేహములను మాత్రమే తొలగించును. కాని యావదుపనిషత్తుల యర్థమును బోధింపదు. ఇక యుపనిషత్తులన్ననో యొకొక్కక యుపనిషత్తు దానియర్థమునే బోధించును కాని సర్వోపనిషత్తుల యర్థమును బోధింపజాలవు. అందువలన కురుపాండవయుద్ధ ప్రారంభ సమయమున యర్జునునికి గలిగిన విషాదసూచితంబైన వైరాగ్యమును జూచి శ్రీకృష్ణపరమాత్మ యిప్పట్టున యర్జునునికి గలిగిన విషాదసూచితంబైన వైరాగ్యమును నిమిత్తముగ నైకొని రాబోవు కలియందు దుర్జనులైన మానవుల నుద్ధరించుటకై నిఖిల వేదార్థసార సంగ్రహభూతమైన యుపదేశము నర్జునుని నిమిత్తము జేసికొని యొసరించెను. ఆ శ్రీకృష్ణపరమాత్మ చేయబడినప్రశ్న ప్రతివచనరూపమైన యీ యుపదేశమునే సర్వజ్ఞశిఖామణియగు వేదవ్యాసమహర్షి యేడువందల శ్లోకములుగ గీతలనుపేర గీతాశాస్త్రమును రచియించెను. ఇది బ్రహ్మవిద్యగాన సామాన్యమానవులకు దుర్విజ్ఞేయార్థము. ఈ విషయమునే జగద్గురు శ్రీ శంకరభగవత్పాదులు గీతాభాష్యోపక్రమమున "తదిదం గీతాశాస్త్రం నిఖిల వేదార్థసారసంగ్రహభూతం దుర్విజ్ఞేయార్థం" అని స్పష్టపరచిరి. కనుకనే నే నీ గ్రంథమున కర్థము స్పష్టమగునటుల పరమత నిరాసపూర్వకముగ సంగ్రహ ముగ వివరణము వ్రాసెదనని "సంక్షేపతో వివరణం కరిష్యామి" అని ప్రతిజ్ఞ నొనరించి భాష్యమును రచియించిరి.

మరియు నీ భగవద్గీతలు పదునెనిమిది యధ్యాయములుగలవై ప్రథమా ధ్యాయము మొదలుకొని ద్వితీయాధ్యాయమందలి పదవశ్లోకమువరకుగల గ్రంథము అర్జునున కుత్తమాధికారిత్వమును, వినీతత్వమును, శిష్యభావమును నిర్ణయించినది. ద్వితీయాధ్యాయమున పదునొకండవశ్లోకము మొదలుకొని యుత్తరగ్రంథమంతయు జ్ఞానప్రధానమైయున్నది. మధ్య మధ్యను జ్ఞానసాధకమగు కర్మయోగము, భక్తియోగము మొదలైనవి వర్ణింపబడెను. మరియు యీ భగవద్గీత మూడుషట్కములుగ విభజింపబడి ప్రథమషట్కముచే త్వంపదార్థశోధనము, ద్వితీయషట్కముచే తత్పదార్థశోధనము, తృతీయషట్కముచే అసిపదార్థశోధనము చేయబడుటవలనను శ్రుతివాక్యముల యర్థమునే యనువదించుటచేతను శ్రీ వేదవ్యాసులు ప్రతి యధ్యాయాంతమునందు "శ్రీభగవద్గీతా సూపనిషత్సు" అని గౌణీవృత్తిచే భగవద్గీత ఉపనిషత్తులని వ్రాసెను.

ఇట్లు భగవద్గీతలకు అనేకు లనేకవ్యాఖ్య లన్ని భాషలలో రచియించి యుండిరి. లెక్కించినచో పరసహస్రవ్యాఖ్యలు గన్పట్టును. వాటిలో కొన్ని ఆంధ్రభాషలో ఆంధ్రకవులెందరో వ్రాసియుండిరి. వారి వ్రాతలలో "కాళిదాసు కవిత్వము నాహైత్యము" అనునటుల స్వంతపోకడ లెన్నియోకలవు. అట్లుకాక ప్రసిద్ధకవియు, పిఠాపురనివాసియగు కీ॥శే॥ ఆదిపూడి సోమనాథరావుగారు భగవద్గీతాశ్లోకము లేడునూరులకు యేడు నూరులు తేటగీత పద్యములను యథాతథముగ రచియించి యుండిరి. ఈ గ్రంథమును మ॥రా॥శ్రీ ఈదర వేంకట్రావు పంతులు గారి కుమారరత్నమగు మ॥రా॥శ్రీ వేంకటరామయ్య పంతులుగారు ముద్రించి దాని నొక ప్రతిని నాకందించి దీనికుపోద్ఘాతము వ్రాయుడని నన్ను ప్రోత్సహించినందున నేనందుల కంగీకరించి యీ ఉపోద్ఘాతమును వ్రాయుటకు ముందుగ గ్రంథమునంతను పరిశీలించితిని. ఈ పద్యానువాదము మృదుమధురశైలిగలిగి గీతలకు యథాతథానువాదమై యొప్పుచున్నది. కొన్నిస్థలములయందు "ప్రమాదో ధీమతామపి" అని ప్రమాదముగ గన్పట్టినను అవి వారిప్రమాదములుకావు. అట్టివాటినికూడ సూక్ష్మదృష్టిచే వీక్షించినచో సవరణకు వీలగును. గ్రంథముచదివినవారలు యేమి యనువాదమురా! అని సంతసించనివారుండరని నా నమ్మకము.

## గ్రంథసమీక్ష

### 2 వ అధ్యాయము 46 వ శ్లోకము

గీ॥ యావానర్థ ఉదపానే ....విజానతః॥ 46

అంతటను నీరు పూర్ణమై యలరుచుండ
నెంత ఫలకారియై నూయి, యొసగగలదో
బ్రహ్మవిదుఁడయి, పరఁగెడు బ్రాహ్మణునకు
సర్వవేదమ్ము, లంతయే సాయపడును.

పై పద్యమువలన తేలిన యాశయ మేమనిన: అంతటను నుదకము సంపూర్ణమై యుండ యట్టిస్థలమున నూయివలన ప్రయోజన మేమికలగు. ఏమియు ప్రయోజనములేదు. అనగ నట్టిస్థలమున నూయిత్రవ్వుట వ్యర్థము. అట్లే బ్రాహ్మణుడు బ్రహ్మజ్ఞాన సంపన్నుడై, యుండ నతనికి వేదములతో నేమి ప్రయోజనము? ఏమియు ప్రయోజనములేదనుట - అనగా బ్రహ్మజ్ఞాని కర్మల నాచరింప నవసరములేదని భావము. ఇచట కవిగారు గీతారహస్యకారుల యభిప్రాయము ననుసరించిరి కాన నేను వ్రాయుచున్న యీ వ్రాత గీతారహస్యకారులపై వ్రాయుచుంటినని గ్రహించుదురుగాక.

గీతము లుపనిషన్మూలకమ్మలని యిదివరలో చెప్పియుంటిని. ఈ గీతకు మూలమగు యుపనిషద్వాక్యము "యథాకృతాయవిజ్ఞాతాయాధశేయాస్సంయన్తి" ఇత్యాదికము. ఈశ్రుతి జ్ఞానఫలమున కర్మఫలమంతర్భవించునని బోధించును. కనుకనే శ్రీ జగద్గురువులు యీగీతయందున్న "యావాన్, తావాన్" అను పదములు రెండేకాక మరి మూడు "యావాన్"లు మూడు "తావాన్"లు అధ్యాహారము తెచ్చి జ్ఞానఫలమున కర్మఫల మంతర్భవించునని వ్రాసిరి. గీతారహస్యకారులు —"భాష్యకారులు" యేవేవో కొన్ని పదములు దెచ్చిపెట్టి యీ గీతను చికాకుపరచిరి. నేనట్లుగాక ఒక "యావాన్" ఒక "తావాన్" తోటి యర్థము చెప్పెదనని పైని మొట్టమొదట మేము వ్రాసినయర్థమునే జూపి, జ్ఞానికి కర్మలు వ్యర్థమని వ్యాఖ్యానించిరి. దానిపై నాచే రచియింపబడిన శంకరభాష్య తత్త్వబోధినియం దిట్లు వ్రాసితిని. 'గీతారహస్యకారులు ఆరూఢుడుకూడ తప్పక కర్మ నాచరింపవలయును. కర్మ జ్ఞానములు రెండును విహంగమన్యాయమున మోక్షమును పొందించునని కర్మ జ్ఞానసముచ్చయవాదము నంగీకరించిన గీతారహస్యకారులు యిచట జ్ఞానికి కర్మ వ్యర్థమని వ్రాయుట స్వమత విరోధము. మరియు శ్రుతి విరుద్ధార్థ ప్రదర్శనము మొదలగు దోషము సంభవించు' నని వ్రాసితిని. ఈ పద్యరచయిత గీతారహస్యకారుని పోకడ ననుసరించెను. కాని యీయన కర్మ జ్ఞానసముచ్చయవాది కాదు. కాన వీరి వ్రాతయందు స్వమత విరోధము ప్రాప్తించదు. రెండవదోషము మాత్రము తప్పదు. అయినను ఆ యర్థము పాండిత్య ప్రకర్షచే నొక విధముగ జెప్పిరి. పక్షాంతరమున శ్రుతిని త్రోసిరాజని గ్రహించిన కొందరు గ్రహించుచుందురు గాక, మరియు

యస్సర్వత్రానభిస్నేహ:.....
.....తస్య ప్రజ్ఞాప్రతిష్ఠితా॥ అ. 2 శ్లో. 57.

ధరణి, నన్నిటఁ, దాఁ దటస్థముగనుండి,
శుభముగల్గినఁ, బ్రీతిని జూపకుండి
అశుభమబ్బిన, ద్వేషమ్మ్ము, నందకుండు
నతని, ప్రజ్ఞ నె, సుస్థితమంద్రు పార్థ!

ఈపద్యమున "పార్థ" అనునొకపదమును మూలమున లేనిదానిని కవి చేర్చెను. పద్యమునందలి పాదపూరణ నిమిత్తము ప్రకరణభంగము కాకుండునటుల కొన్నిపదములను జేర్చుట కవుల కభ్యంతరములేదు. కాన నిది దోషావహముకాదు. ఇచట సంతోష్టవ్యము. మూలమెంతయర్థమును బోధించుచున్నదో అంతయర్థమును యీ చిన్నిపద్యమున పొసగింపఁజేయుట కవియొక్క ప్రజ్ఞావిశేషమును దెలుపు

చున్నది. ఇటులనే గ్రంథమంతయు పరికించినచో యథాతథముగ భావము చెడ కుండ వ్రాసిరని చెప్పుట యతిశయోక్తికాదు. న్యాయముగ యనువాదరూపమై చదువరులను భ్రమపెట్టు మరియొక పద్యమును జూపి భ్రమను తొలగించెదను.

## 4 వ అధ్యాయము 18 వ శ్లోకము

కర్మణ్యకర్మ.....కృత్స్నకర్మకృత్ ॥ 18

కర్మయందు, నకర్మమున్ గనెడువాడు,
కర్మము నకర్మమునందుఁ, జాఁ, గనెడువాఁడు,
మానవులయందుఁ గడు బుద్ధిమంతుఁడతఁడు,
యుక్తకర్మ మొనర్చిన యోగి, యతఁడు.

ఈ పద్యమున చక్కగమూలార్థము ననువదించెను. ఇచట "కర్మణి" అను సప్తమీవిభక్తి విషయసప్తమి. పద్యమునందు "కర్మమునందు" అని వ్రాసెను. కొందరీ "అందు" అనునది అధికరణార్థకమని భ్రమించెదరు. అట్లగుచో కర్మాధి కరణక మకర్మయెట్లగును అని పూర్వపక్షము ప్రాప్తించును. అపు డీపద్యము తప్పని యొప్పుకొనవలసివచ్చును. కాని కవిగారి యభిప్రాయమమాత్రమే "అందు" అను నది అధికరణార్థకముకాదు. మఱేమనిన విషయసప్తమి. తెనుగుభాషలో యెచటనైన "అందు" అనునది విషయసప్తమిగ నున్నదాయనిన "మోక్షమునందిచ్చగలవాడు అనుచోట "అందు" అనునది ప్రసిద్ధముగ విషయసప్తమిగ వాడబడెను. దానిబట్టియే కవిగారు "అందు" అని విషయసప్తమీ ప్రయోగమొనరించిరి.

విషయసప్తమి యగుచో కర్మను అకర్మగదెలిసికొనుమని యర్థముప్రాప్తించును. శుక్తిని రజితముగ దెలిసికొనునటుల కర్మ నకర్మగ దెలిసికొనుట భ్రమయగును. ఇట్టి భ్రమకలవాడు "సబుద్ధిమాన్" అని నుతించుటయెట్లు పొసగునని శంకింప జనదు. కర్మయనునది శరీరనిష్ఠము, అట్టికర్మను యాత్మశరీరతాదాత్మ్యభ్రమ కలవాడై, యాత్మయం దారోపించి నేను నడచుచుంటిని అని ఆత్మనిష్ఠముగ దెలిసి కొనబడు కర్మను ఆత్మ నిష్ఠము కర్మకాదని తెలిసికొనుట "కర్మ అకర్మ" అని తెలిసికొనుట. అట్లే ఔదాసీన్యరూపమగు యకర్మగూడ శరీరనిష్ఠమే. దానిని శరీర తాదాత్మ్యభ్రమచే ఆత్మనిష్ఠము భ్రమనొంది నేను తూష్ణీకారముగ నుంటినని యాత్మభ్రమను పొందుచుండెను. అట్టియకర్మ ఆత్మనిష్ఠముకాదు. శరీరమునందుండు కర్మమేయని తెలిసికొనుటయని ద్వితీయపాదార్థము. ఇట్టివాడు బుద్ధిమంతుడు కాక యజ్ఞానియెట్లగును ?

٧١٠٠٨



పీఠికాకర్త :

తర్కరత్న, న్యాయవేదాన్తపారీణ, దర్శనాలంకార

బ్ర. శ్రీ బులుసు అప్పన్నశాస్త్రిగారు

ఈ శ్లోకార్థమును విశేషముగ దెలియగోరెడివారు నాచే రచించబడిన శాంకరభాష్యత త్త్వబోధినిని చూడుడు. ప్రస్తుత మీయర్థమును యంతఃకరణయం దుంచుకొనియే కవిగారి "అందు" అను సప్తమీవిభక్తిని విషయసప్తమిగ గ్రహిం పుడు. అట్లు కాక యీ యాశయమునంతను పద్యమునందెవరు యిమిడ్చెదరు ? కాన కవిగారు భావగాంభీర్యముతో నీపద్యమును చిత్రించిరనుటకు సందియములేదు.

ఇట్టి యాశయమునే మనమునందిడుకొని బ్ర. శ్రీ. నోరి రామశర్మగారుకూడ విషయసప్తపరముగ "కర్మయం దకర్మను, అకర్మయందు కర్మను" అని వారిచే వ్రాయబడిన తాత్పర్యమునందుగూడ "అందు" అని వాడిరి. గ్రంథమంతయు పరిశీలించినను మూలానువాదము చక్కగ కవిగారొనర్చిరనుట యతిశయోక్తికాదు. ఇది యిట్లుండ బ్ర. శ్రీ. నోరి రామశర్మగారుకూడ ఆంధ్రపద్యమునకు చక్కగ స్పష్టముగ నచటచట భావముచెడకుండ కొంత విశేషమును సమకూర్చి తాత్పర్య మను పేర వెలిబుచ్చిరి. కొన్ని స్థలములయందు విశేషార్థములను ప్రకటించిరి. ఈ రెండును మూలార్థమును చక్కగ జిత్రించుచున్నవి. వీరిత్రాత సులభశైలిని మృదు మధురముగ నుండెనని యొప్పుకొనకతప్పదు. గ్రంథకర్త పడిన శ్రమ గ్రంథ రచయితకే తెలియును. ఇతరులకేల తెలియును? "నహి వంధ్యా విజానాతి గుర్వీంప్రసవ వేదనామ్". కాన గ్రంథము రచియించుసమయమున నెచటనో కొంచెము లోపము లుండవచ్చును. కాన "గుణదోషౌ బుధోగృహ్ణ న్నింద్యుర్గుణా కవీశ్వరః, శిరసా శ్లాఘతే పూర్వం పరం కంఠే నియచ్ఛతి" అను వాక్యానుసారము పండితులు ప్రవర్తించెదరుగాక; ఇక యితరులు - యింతవర కాధునికకవులు రచియించిన యీ గ్రంథములన్నిటిలో యీ గ్రంథ ముత్కృష్టస్థాన మొనరించుచున్నదని తెలుపు కొనుచు గ్రంథ విస్తరభీతిచే విరమించుచుంటిని.

ఇట్లు

తర్కరత్న, న్యాయవేదాన్త విద్వాపారీణ, దర్శనాలంకార

బులుసు అప్పన్నశాస్త్రి.

---

# విన్నపము

గీ. ఉపనిషత్తులు గోవులు యుక్తరీతిఁ
బాలుపిండెడివాఁడు గోపాలమౌళి,
పాలు గీతామృతము, దూడ ఫల్గునుండు,
పాలు గ్రోలెడువారలు భవ్యమతులు.

శ్రీమద్భగవద్గీత ప్రస్థానత్రయములో నొక్కటి. ఇది హిందువుల కందఱికిను బూజ్య పఠనీయ గ్రంథరాజము. ఇది వివిధదేశీయ భాషలయందేగాక యనేక విదేశ భాషలయందును ననువదింపఁబడి యున్నది. ఆంధ్రభాషయందును నెందఱో మహానుభావులు గద్యపద్యాత్మకముగ ననువదించి యున్నవారు. దీనికి విపులములైన వ్యాఖ్యానములును బెక్కులు వెలసి యున్నయవి.

మనుష్యుఁడు దనకర్తవ్యకర్మమును ఫలాపేక్షవదలి పరమేశ్వరార్పణముగ నాచరింపవలయు ననుటయే భగవద్గీత యందలి సారాంశము.

ఈ యర్జునాచ్యుత సంవాదమైన భగవద్గీతను జీవేశ్వర సంవాదమని మనము గుర్తించితిమేని సంశయములన్నియుఁ దొలఁగి యాత్మవికాసమునకుఁ దగినంత యవకాశము కలుగఁగలదని నా దృఢవిశ్వాసము.

నేను నా పాండిత్య ప్రదర్శనమునకై దీనిని దెనిఁగింపలేదు. కేవల మాత్మ తృప్తికిని, గుటుంబభరణమునకును, ఋణవిముక్తికిని మాత్రమె రచించితిని. ఈ గ్రంథ మును రచించుటకు మొదట నన్నుఁ బ్రేరేపించినవారు మన్మిత్రులును, గుంటూరు వాస్తవ్యులునగు మ॥ శ్రీ శీలము సుబ్బారావుగారు. వీరికి నేనెంతయుఁ గృతజ్ఞుఁడను.

గుణగ్రహణ పారీణులగు నాంధ్రులలో నే మహానుభావుఁడైనను దీని నంకిత ముగాఁగొని యచ్చొత్తించి నన్నాదరించునేమోయని నా శక్తికొలఁదిఁ బ్రయత్నించితిని గాని నా కోరిక ఫలించినదికాదు.

దీనిని సంస్కృత సమేతముగ నచ్చొత్తింప నెంచితినిగాని యట్లు చేసిన యెడల నేను చెన్నపురిలో మూడుమాసము లుండవలసియుండును. దానికిఁదగిన సాహాయ్యము నాకు లభించుట దుస్సాధ్యముగఁ దోఁచెను. కావున నాంధ్రమును మాత్రమె ముద్రించితిని. ఆంధ్రులు దీనినెట్లాదరింతురో చూడవలసి యున్నది.

దీనిని శీఘ్రముగఁ జక్కఁగా నచ్చొత్తించి యిచ్చిన కేసరీ ముద్రాలయము వారికిని, తాము గ్రహించిన 'పార్థసారథి' చిత్రపటమును దీనిలో ముద్రించుటకు భయతో సెలవొసంగిన పెనుగొండ వాస్తవ్యులును ప్రసిద్ధ చిత్రకారులునగు మ. శ్రీ. సి. యన్. వేంకటరావుగారికిని నేనెంతయుఁ గృతజ్ఞుఁడను.

ఆదిపూడి సోమనాథరావు.

---

ఆంధ్రపద్యానువాదకర్త :

# కీ. శే. ఆదిపూడి సోమనాథరావుగారు

Pl. XLI

ఆదిపూడి సోమనాథరావుగారి

# జీవితసంగ్రహము

శ్రీ ఆదిపూడి సోమనాథరావుగారి జీవితమొక దివ్యజ్యోతి. అనంత విశ్వపు అగాధ కాలవాహినిలో వారి జీవిత మొకక్షణపు వెలుగు. ఆ వెలుగు చూసిన వా రది మరచిపోలేరు. ఇటువంటి మానవులు ఒక్కొక్కతరంలో ఒక రిద్ద రుద్భవిస్తారు. తాము చేయవలసిన పనులను పట్టుదలతో సాధించి అదృశ్య మౌతారు.

శరీరచ్ఛాయ నలుపైనా, ముఖమందొక తేజస్సు, మాటల యందొక గాంభీర్యము. ఆకర్షణీయంగా కనబడేవి. ఒడ్డుపొడుగు గలిగిన ఆజానుబాహువు. నడక చాల వడి కలది. ఎవరైనా కూడ వెళ్లాలంటే వగురుస్తూ, పరుగెత్త వలసిందే. వారి ఉపన్యాసముగాని, హరికథాకాలక్షేపముగాని ఒక్కసారి వింటే మరి మరచిపోరు. లౌడుస్పీకర్లులేని ఆ రోజుల్లో వారి గంభీరస్వరం వేలకొద్ది సభ్యుల్ని తన్మయపరిచేది. వాగ్ధోరణా? - అది గంగాఝరీ ప్రవాహం. మేఘ గర్జనలాంటి గంభీర కంఠస్వరంతో రెండు మూడు గంటలు విరామం లేకుండా ప్రవహించేది.

వారి కృషి సర్వతోముఖము. వారి జీవితకాలంలో సాంస్కృతిక, సాంఘిక సంస్కరణలెన్నో వచ్చాయి. వాటి నన్నింటినీ పురస్కరించుకొని సంఘక్షేమానికి, దేశక్షేమానికి పాటుపడ్డారు. మహాకవి, సంఘ సంస్కర్త, సంఘసేవకుడు, వేదమతప్రవక్త, ఆదర్శోపాధ్యాయుడు, దేశసేవాపరాయణుడు. సోమనాథరావుగారు కర్మయోగి. ఇంతేకాదు, ఆధ్యాత్మికంగాగాని, ఐహికంగాగాని, సుఖాన్ని, తృప్తిని ఇచ్చే మంచి ఎక్కడున్నాసరే మనము సేకరించి, మనసాహిత్యాన్ని పెంపొందించాలి అన్నది ఆయన ముఖ్యోద్దేశం. అందుకే ఆయన వివిధ దేశాల ఆచార వ్యవహారాలనీ, సాహిత్యాలనీ, మతాలనీ తెలిసికోడానికి ప్రయత్నించేవారు. కనుకనే వారిలో ఉదారత, సహనము మూర్తిభవించాయి.

తండ్రి బుచ్చివెంకయ్య, తల్లి రామలక్ష్మమ్మ. వారికితడు రెండవ కుమారుడు. ఈయన 1867 వ సంవత్సరం ఆగస్టు 6 వ తేదీని బెంగుళూరులో జన్మించారు. చిన్నప్పటినుంచీ ఈయనకు దైవభక్తి చాలఎక్కువ. దేవుణ్ణి పూజించటం, ఊరేగించటం చిన్ననాటి ఆటలు. ఈయన 13 ఏండ్లకే మెట్రిక్యులేషను పరీక్ష వ్రాశారు. ఇతనికి 22 వ సంవత్సరంలో తండ్రి మరణించడంతో తల్లిని, పదిమంది తోబుట్టువులను పోషించేబాధ్యత పైనబడింది. క్రొత్తపద్ధతుల్లో పిల్లలకు విద్య నేర్పాలన్న కుతూహలంతో ఒక పాఠశాలను బెంగుళూరులో స్థాపించి నడిపారు. కాని కుటుంబపరిస్థితు లొకనాటి కొకనాడు విషమించడం వల్ల ఈ పాఠశాలను మూసేసి ఉద్యోగాన్వేషణతో హైదరాబాదు పోవలసి వచ్చింది.

హైదరాబాదులో ఒక పాఠశాలలో తెలుగు పండితునిగా పనిచేస్తూ తీరుబడి దొరకినప్పుడల్లా తన తెనుగుసాహిత్యాన్ని ఆయన వృద్ధిచేసుకునేవారు. సంఘసంస్కరణాభిలాషులు, సాహిత్యప్రేయులు అయిన కొందరు మిత్రులు, తాము కలిసి హైదరాబాదు మానవసేవాసంఘమును, శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషానిలయమును స్థాపించారు. ఆ సందర్భములోనే ఆయనకు మునగాల జమీందారగు నాయని వెంకట రంగారావుగారితో పరిచయం కలిగింది. తన తొలి కావ్యమైన శ్రీకృష్ణదేవరాయ చరిత్రను ఈ జమీందారుగారి కంకితము చేశారు.

హైదరాబాదులో ఉన్నప్పుడే స్వామి దయానందసరస్వతి ఉద్బోధించిన ఆర్యసమాజమను వేదమతము వీరిని ఆకర్షించింది. ఆర్యసమాజాన్నిగురించి ఉపన్యాసాలిచ్చేవారు. ఈసందర్భంలోనే ఈయన కొంతకాలం ఉత్తర హిందూదేశంలో ఉండి హిందీ నేర్చుకొన్నారు. దయానందసరస్వతి వ్రాసిన సత్యార్థ ప్రకాశికను హిందీనుండి తెనుగులోకి అనువదించారు. ఆర్యమత ప్రచారకుడుగా ఉత్తర హిందూదేశమంతటా పర్యటించి హిందీలో ఉపన్యాసము లిచ్చేవారు. అప్పుడు జాతీయవాదులు, దేశసేవాదురంధరులు అయిన లాలా లజపతిరాయ్, స్వామి శ్రద్ధానంద మొదలగువారితో మైత్రి కుదిరింది.

ఆకాలంలో అమ్మవారి జాతర్లలో జంతుబలి, మద్యపానము విశేషంగా ఉండేవి. దానిని నిరోధించడానికీయన ఎన్నికష్టాలైనా పడ్డారు. తనమీద రాళ్లు రువ్వినా, ఉమ్మి వేసినా, తన్ను తిట్టినా లక్ష్యంచేయక, కరపత్రాలు పంచిపెట్టి అమ్మవారి గుడిముందు ఉపన్యాసాలిచ్చేవారు. మాంసాహారమును నిరసిస్తూ ఒక రోజు ఆయన ఉపన్యాసమిస్తుండగా సభ్యుల్లో ఒకడు లేచి "జంతుహింస కూడదని చెప్పేవాడవు చెప్పులెందుకు వేసుకున్నావయ్యా?" అని ఎగతాళిగా అన్నాడు. వెంటనే ఆయన తనతప్పును చూపించినందు కా సభ్యుణ్ణి మెచ్చు కొని ఆరోజునుంచీ చెప్పులు వేసుకోనని ప్రతిజ్ఞ చేశారు. ఆపిమ్మట మండు వేసవిలోకూడా చెప్పులు లేకుండానే నడిచేవారు. పట్టుపురుగులను చంపిగాని పట్టు తీయరని ఆయన పట్టుబట్టలు కట్టుకునేవారుకారు. విగ్రహారాధన, జంతు బలి, మాంసాహారము, అంటరానితనము, కులవిచక్షత మొదలైన సాంఘికాచా రములను నిరసిస్తూ అవకాశము దొరికినపుడంతా ఈయన ఉపన్యాసాలిచ్చేవారు.

1905 వ సంవత్సరంలో స్వదేశీ ఉద్యమం ప్రారంభమైనప్పటినుంచీ ఈయన దీక్షగా విదేశవస్తువులను కొనడం మానేశారు. ఇంట్లోవారెవ్వరూకూడా విదేశవస్తువులు కొనకుండా చూసేవారు. ఖద్దరు ఉద్యమం ప్రారంభమయాక ఖద్దరుబట్టలు తప్ప వేరుబట్టలు కట్టలేదు.

1905 వ సంవత్సరంలోనే రష్యా, జపానుయుద్ధంలో జపాను గెలిచిందని ఈయన ఎంతో సంతోషించారు. ఆసియా ఖండవాసులు వెనుకపడ్డవాళ్ళనీ, ఏమీ చేతకాని వాళ్ళనీ పాశ్చాత్యులనుకునే పరిస్థితుల్లో జపాను గెలవడం ఆశియాఖండ వాసుల కందరికీ గర్వకారణమైంది. వీరికి గూడా పాశ్చాత్యుల నెదుర్కొని జయించగల శక్తియుందని ఈయుద్ధం నిరూపించింది. ఇది అందరికీ తెలియ డానికని వెంటనే శ్రీ సోమనాథరావు జపాను చరిత్రను వ్రాశారు. 1000 పుస్తకాలు ఒకవారం రోజులో అమ్ముడు పోయాయి.

శ్రీ సోమనాథరావును గూర్చి విని పిఠాపురం మహారాజైన రావు వెంకట సూర్యమహీపతి, ఆయనను తన ఆస్థానమునకు రావలసిందిగా కోరారు. ఈ ఆహ్వానము నందుకొని 1908 వ సంవత్సరం శ్రీ సోమనాథరావు పిఠాపురం వచ్చి రాజాగారి మన్ననలకు పాత్రులయినారు. ఆయన వ్రాసిన సర్వమాన

శతకం రాజాగారి కెంతో నచ్చింది, ఆయన ఉద్బోధలవల్ల రాజాగారు మాంసాహారము కొన్ని సంవత్సరాలపాటు మానేశారు. ఆయన పిఠాపురపు ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడుగా 1921 వ సంవత్సరము వరకూ ఉండి ఆయేడే ఉద్యోగం విరమించి, తన పిల్లల విద్యకోసం ముఖ్యంగా తన కుమార్తె విద్య కోసం మదరాసు వచ్చి అక్కడే స్థిరనివాస మేర్పరచుకున్నారు. పురుషులతో సమానంగా స్త్రీలకు కూడా అన్నిరంగాలలోను అవకాశాలియ్యడం దేశక్షేమాభి వృద్ధికి చాల అవసరమని ఆయన నమ్మిక. అందుచే తన కుమార్తెలు కూడా ఉన్నత విద్యనేర్చుకోడానికి ఎన్నికష్టాలకైనా ఓర్చి తోడ్పడ్డారు.

ఈయన పిఠాపురంలో ఉన్నప్పుడే సాహిత్యసేవ ఎక్కువగా చేశారు. గీర్వాణాంధ్రాంగ్ల కర్ణాటక హిందీ భాషలలో ఈయన పరిశ్రము అద్వితీయము. శతకములు, భక్తిగీతములు, పద్యములు, అనువాదములు ఎన్నియో వ్రాశారు. ఈయన వ్రాసిన పాటలు ప్రార్థనలలో ఇప్పటికీ పాడుతున్నారు. దేవుడు నిరాకారుడు, సర్వాంతర్యామి, దయాస్వరూపుడు, సర్వజ్ఞుడు అని ఈయన నమ్మిక. దీని కనుగుణముగా ఈయన భక్తిగీతములుండడంచేత ఈగీతాలను ఏ ఆస్తికమతమువారైనా పాడుకోవచ్చు.

ప్రజలకు శిశుసంరక్షణ, భూతదయ, స్త్రీవిద్య, స్త్రీజనోద్ధరణ, హరిజనోద్ధరణ, పోషకాహారము, ఆరోగ్యసూత్రములు మొదలైనవాటినిగురించి ఉద్బోధ చేయడానికి ఇతనొక కొత్తమార్గాన్నవలంబించారు. అది హరికథా కాలక్షేపము. చిన్న పల్లెనుంచైనానరే పెద్దపట్టణంనుంచైనాసరే ఎవరైనా హరికథ చెప్పుమని పిలవడమే తడవుగా ఆయన బయలుదేరి వెళ్లేవారు. ప్రయాణ కష్టానికిగాని, శరీర శ్రమకిగాని వెనుదీసేవారుకారు. మనకు తెలిసినదంతా ప్రజాబాహుళ్యానికి తెలియాలి. దేశం సర్వతోముఖంగా పురోగమించాలి అనే ఆయన ఆశయము. ఈ హరికథలకు జనులు గుంపులుగుంపులుగా వచ్చేవారు. పూర్తి అయేవరకూ కూర్చుని వినేవారు. రామాయణము, హరిశ్చంద్రచరిత్ర, సావిత్రిచరిత్ర, దయాకర విజయము అనే నాలుగు హరికథలు చెప్పేవారు, మొదటి మూడు పురాణగాథలు. కాని వాటిని ప్రస్తుత పరిస్థితుల కనుగుణముగా మార్చి హరికథగా చెప్పేవారు, దయాకరవిజయము కల్పిత కథ. ఈ హరికథలలో అన్నిరకముల

## గీతాశాస్త్రము పఠించువారు

# విశ్వసింపవలసిన విషయములు

1. సృష్ట్యాదియందు నీయోగమును వివస్వంతున కుపదే శించిన శ్రీమన్నారాయణుడే శ్రీకృష్ణరూపమున భారతయుద్ధ ప్రారంభమున కురుక్షేత్రమున నుభయసైన్యముల మధ్యయందు నర్జునున కుపదేశించిన, యవతారమూర్తి.

2. శ్రీమన్నారాయణుడు జగద్వ్యాపకుడై జగత్తుయొక్క సృష్టి స్థితిలయములకు గారణభూతుడును - సాక్షియును.

3. అవసరమైనచో శ్రీమన్నారాయణు డర్జునునకు యోగము నుపదేశించినతీరున ధర్మప్రవర్తకాచార్యులకును ధర్మగ్రహణశీలురకు వా యీయి తరుణములయందు జ్ఞానము నుపదేశించుచుండును.

4. దేహముకంటె విలక్షణమగు దేహి నిత్యమై కర్మవిశేష ముచే దేహమునుండి దేహాంతరమును బొందుచుండునుగాని యొక దేహపతనమాత్రమున నశించుటకుగాని, సర్వవ్యవహారములుడిగి దీర్ఘనిద్రను బొందుటగాని యెంతమాత్ర ముండనేరదు.

5. శ్రీకృష్ణభగవానుడు సర్వజ్ఞుడు, సర్వశక్తిమంతుడును, సర్వభూత నియామకుడు, నజుడు, నవ్యయుడు నగు నీశ్వరుడు.

6. అర్జునుడును, తత్సజాతీయులగు మనుజులును, నిత్యులైనను, కించిద్జ్ఞులు కర్మవశులునై కర్మానుగుణంబులగు దేహంబులందు జొచ్చుచు, వెడలుచు జ్ఞానము కలుగువఱకును జరించు స్వభావము గలవారు.

7. రాగ భయ క్రోధముల విడనాడి ఈశ్వరాయత్తచిత్తులై ఈశ్వరు నుపాసించు విద్వాంసులు దేహమరణ ప్రవాహరూపమగు సంసారమునందు జిక్కక యీశ్వర భావరూపమగు ముక్తినిపొంది, నిరతిశయ సుఖమున నోలలాడుదురు.

8. బ్రహ్మ, క్షత్రియ, వైశ్య, శూద్రులను జాతుర్వర్ణ్యము సృష్ట్యాదియందు నా యా యి వ్యక్తులయొక్క కర్మానుగుణంబుగ సృజింపబడి, వారల పురోవృద్ధికై యీ యోగము వారలకు భగవంతునిచే నుపదేశింపబడెను.

9. ఇందుపదేశింపబడిన యోగము కృత్రిమములు కానట్టియు, స్వభావ సిద్ధములగునట్టియు, వర్ణధర్మముల ననుసరించి వ్యవస్థ చేయబడుటచే నీ యోగము వర్ణాశ్రమ ధర్మమనియుగూడ చెప్ప బడుచున్నది.

10. మనుజులు సాధువులనియు, దుష్టులనియు రెండు విధములు. అందు సాధువులు దైవసంపద్విశిష్టులు, దుష్కృతు లాసురసంపద్విశిష్టులు.

11. సాధుపరిత్రాణము, దుష్టనిగ్రహము, వర్ణాశ్రమ ధర్మ సంస్థాపనము భగవదవతారమునకు లింగములు.

12. ఈ యోగము త్రికాలాబాధ్యము కావున బురుష మతివైచిత్ర్యము ననుసరించి దేశకాల పరివర్తనములందు మార్పు గాంచుటకు నెంతమాత్ర మవకాశములేదు.

ఈ పండ్రెండు విషయములందును విశ్వాసములేని వా రెట్టి బుద్ధిశాలులైనను నీ యోగశాస్త్రమును వినుటకుగాని స్పృశించు టకుగాని చూచుటకుగాని యిసుమంతయైన నధికారముగాని యవకాశముగాని యెంతమాత్రము లేదు. కావున గీతాశాస్త్రము పరమ ప్రమాణమని చేబూని వ్యవహరించినవార లవశ్య మీ పండ్రెండువిషయములను విశ్వసించుచు తజ్జ్ఞానమును గ్రహింప యత్నింతురుగాక !

---

# శ్రీ భగవద్గీతా మాహాత్మ్యమ్

ధరోవాచ:—

భగవన్పరమేశాన భక్తిరవ్యభిచారిణీ
ప్రారబ్ధం భుజ్యమానస్య కథం భవతి హే ప్రభో.

తా: పరమేశ్వరుడవును, నిగ్రహానుగ్రహ సమర్థుడవును నగు ఓ భగవంతుడా ప్రారబ్ధకర్మము లనుభవించుచున్నవానికి చలనములేనిభక్తియెట్లుకలుగును?

విష్ణురువాచ:—

ప్రారబ్ధం భుజ్యమానోఽపి గీతాభ్యాసరత స్సదా,
సముక్త స్ససుఖీ లోకే కర్మణా నోపలిప్యతే.

తా: ప్రారబ్ధకర్మమును అనుభవించుచున్నవాడైనను ఎల్లప్పుడును భగవద్గీతలను పారాయణ చేయుటయందు ఆసక్తికలవాడు లోకములో ముక్తుడును, సుఖము గలవాడును అగును. వానికి కర్మములతో సంబంధములేదు.

మహాపాపాది పాపాని గీతాధ్యానం కరోతిచేత్
క్వచిత్ స్పర్శం నకుర్వంతి నళినీదళ మంభసా.

తా: భగవద్గీతలను ధ్యానముచేసినచో తామరాకును నీరు అంటనట్లు మహాపాపములు మొదలగుపాపములు ఒకప్పుడును అంటవు.

గీతాయాః పుస్తకం యత్ర యత్ర పాఠః ప్రవర్తతే
తత్ర సర్వాణి తీర్థాని ప్రయాగాదీని తత్రవై.

తా: శ్రీభగవద్గీతల పుస్తకముండుచోటునను, పారాయణచేయు చోటునను ప్రయాగ మొదలగు స్థలములన్నియు తప్పకయుండును.

సర్వే దేవాశ్చ ఋషయో యోగినః పన్నగాశ్చయే
గోపాల గోపికా వాపి నారదోద్ధవ పార్షదైః
సహాయోజాయతే శీఘ్రం యత్ర గీతా ప్రవర్తతే.

తా: భగవద్గీత లుండుచోట దేవతలు, ఋషులు, యోగులు, పన్నగులు, గోపాలురు, గోపికలు, నారదుడు, ఉద్ధవుడు, విష్ణుద్వారపాలకులును శీఘ్రముగ సాయపడుదురు.

యత్ర గీతా విచారశ్చ పఠనం పాఠనం శ్రుతమ్
తత్రాహం నిశ్చితం పృథ్వి నివసామి సదైవహి.

తా: ఓ భూదేవీ ! భగవద్గీతలయొక్క అర్థమును విచారించు చోటునను, వానిని చదువుచోటునను, చదివించుచోటునను, వినుచోటునను నేను ఎల్లప్పుడు నుందును. ఇది నిశ్చయము.

గీతాశ్రయోఽహం తిష్ఠామి గీతా మే చోత్తమం గృహమ్
గీతాజ్ఞానముపాశ్రిత్య త్రీన్లోకా న్పాలయామ్యహమ్.

తా: నేను గీతల నాశ్రయించి యుందును. గీతలే నాకుయిల్లు. గీతలలో చెప్పబడిన జ్ఞానమును అవలంబించియే నేను మూడులోకములను పాలించుచున్నాను.

గీతామే పరమా విద్యా బ్రహ్మరూపా నసంశయః
అర్థమాత్రాక్షరా నిత్యా స్వనిర్వాచ్య పదాత్మికా.

తా: అర్థ మాత్రారూపము అక్షరము బ్రహ్మస్వరూపము నిత్యమును అగు గీతాశాస్త్రము ఉత్తమమయిన బ్రహ్మవిద్య యనుటకు సందేహములేదు.

చిదానందాత్మనే కృష్ణే నోక్తా స్వముఖతోఽర్జునమ్
వేదత్రయీ పరానంద తత్వార్థజ్ఞాన మంజసా.

తా: ఇట్టి గీతాశాస్త్రమును సచ్చిదానంద స్వరూపుడగు శ్రీకృష్ణభగవానులు అర్జునునకు ఉపదేశించెను. ఇది వేదత్రయస్వరూపము. పరమానంద స్వరూపము, తత్వార్థజ్ఞానమును బోధించునదియు నైయున్నది.

యోఽష్టాదశ జపే న్నిత్యం నరో నిశ్చలమానసః
జ్ఞానసిద్ధిం స లభతే తతో యాతి పరంపదమ్.

తా: నిశ్చలచిత్తముతో నిత్యమును పదునెనిమిదధ్యాయములను పారాయణ చేయునతడు బ్రహ్మజ్ఞానసంపన్నుడై పిమ్మట పునరావృత్తిలేని స్థానమునకు బోవును.

పాఠేఽసమర్థః సంపూర్ణే తదర్ధం పాఠమాచరేత్
తదా గోదానజం పుణ్యం లభతే నాత్ర సంశయః.

తా: గీతలన్నియు పారాయణ చేయలేనివాడు సగము చదువవచ్చును. అట్లుచేసినను గోదానమిచ్చిన పుణ్యమును తప్పకపొందును.

త్రిభాగం పఠమానస్తు గంగాస్నాన ఫలం లభేత్
షడంశం జపమానస్తు సోమయాగ ఫలం లభేత్.

తా: మూడవభాగము చదువువాడు గంగాస్నానఫలమును, ఆఱవభాగము చదువువాడు సోమయాగ ఫలమును బొందును.

ఏకాధ్యాయంతు యో నిత్యం పఠతే భక్తిసంయుతః
రుద్రలోక మవాప్నోతి గణోభూత్వా వసేచ్చిరమ్.

తా: నిత్యమును ఒక్క అధ్యాయమైనను భక్తితో చదువువాడు రుద్రలోకమునకుపోయి, చిరకాలము ప్రమథగణములతో కూడియుండును.

అధ్యాయ శ్లోక పాదంవా నిత్యం యః పఠతే నరః
స యాతి నరతాం యావ న్మనుకాలం వసుంధరే.

తా: ఓ భూదేవీ! నిత్యమును అధ్యాయములో నాల్గవభాగమును పారాయణ చేయువాడు మన్వంతరమువరకును మనుష్యుడై పుట్టును.

గీతాయా శ్లోక దశకం సప్త పంచ చతుష్టయమ్
ద్వ్యేతి రేకం తదర్ధంవా శ్లోకానాం యః పఠేన్నరః
చంద్రలోక మవాప్నోతి వర్షాణా మయుతం ధ్రువమ్
గీతాపాఠ సమాయుక్తో మృతో మానుషతాం వ్రజేత్.

తా: పది శ్లోకములుగాని, యేడు శ్లోకములుగాని, అయిదు శ్లోకములుగాని, నాలుగు శ్లోకములుగాని, మూడుశ్లోకములుగాని, రెండుగాని, ఒక్కటిగాని, సగము శ్లోకముగాని నిత్యమును పారాయణము చేయువాడు చంద్రలోకమునకు పోయి, పదివేల యేండ్లుండును. పారాయణముజేయు దినములలో మృతి పొందినవాడు జనించి,

గీతాభ్యాసం పునఃకృత్వా లభతే ముక్తి ముత్తమామ్
గీతే త్యుచ్చార సంయుక్తో మ్రియమాణో గతిం లభేత్.

తా: గీతాశాస్త్రమును మరల పారాయణముచేసి మోక్షమునొందును. అంతేల, మరణమునందు గీతల స్మరించినవాడు ఉత్తమగతిని పొందును.

గీతార్థ శ్రవణాసక్తో మహాపాపయుతోఒపివా
వైకుంఠం సమవాప్నోతి విష్ణునా సహ మోదతే.

తా: మహాపాపాత్ముడయినను గీతలయొక్క అర్థమును వినుటయం దాసక్తిగలా
వాడు వైకుంఠమునకు పోయి విష్ణుమూర్తితో ఆనందించుచుండును.

గీతార్థం ధ్యాయతే నిత్యం కృత్వా కర్మాణి భూరిశః
జీవన్ముక్త స్సవిజ్ఞేయో దేహాంతే పరమం పదమ్.

తా: నిత్యమును నిత్య నైమిత్తిక కర్మలచేసికొని గీతలయర్థమును ధ్యానించిన
వాడు జీవన్ముక్తుడు. దేహము పోయినవెనుక పునరావృత్తిలేని పదమును
గూర్చిపోవును.

గీతామాశ్రిత్య బహవో భూభుజో జనకాదయః
నిర్ధూత కల్మషా లోకే గీతాయాతాః పరంపదమ్.

తా: జనకుడు మొదలగు రాజులు పెక్కండ్రు గీతలను ఆశ్రయించియే లోక
ములో నిర్ధూత కల్మషులని పేరువడి తుదకు మోక్షమును పొందిరి.

గీతాయాః పఠనం కృత్వా మాహాత్మ్యం నైవ యః పఠేత్
వృథా పాఠో భవే త్తస్య శ్రమఏవ ఉదాహృతః.

తా: గీతలను పారాయణముచేసి మాహాత్మ్యమును చదువని వానికి పారాయణము
వ్యర్థమై శ్రమయే మిగులును.

ఏతన్మాహాత్మ్య సంయుక్తం గీతాభ్యాసం కరోతి యః
స తత్ఫల మవాప్నోతి దుర్లభాం గతి మాప్నుయాత్.

తా: ఈ మాహాత్మ్యముతో కూడ గీతలను చదివినవాడా ఫలమును బొందుటయే
గాక దుర్లభమగు మోక్షమునుగూడ పొందును.

మాహాత్మ్య మేతద్గీతాయా మయా ప్రోక్తం సనాతనమ్
గీతాన్తేచ పఠేద్యస్తు యదుక్తం తత్ఫలం లభేత్.

తా: ప్రాచీనమగు ఈ గీతామాహాత్మ్యమును నేను చెప్పితిని. గీతలపారాయణము
చేసి పిమ్మట చదివినచో చెప్పిన ఫలమును తప్పక పొందుదురు.

ఇతి శ్రీ వరాహపురాణే శ్రీ గీతా మాహాత్మ్యమ్ సంపూర్ణమ్

# గీతాపారాయణక్రమము

స్తోత్రశ్లోకాః :

శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజమ్
ప్రసన్నవదనం ధ్యాయే త్సర్వ విఘ్నోపశాంతయే.

యస్య ద్విరదవక్త్రాద్యాః పారిషద్యాః పరశ్శతమ్
విఘ్నం నిఘ్నన్తి సతతం విష్వక్సేనం త మాశ్రయే.

వ్యాసం వసిష్ఠనప్తారం శక్తేః పౌత్ర మకల్మషమ్
పరాశరాత్మజం వందే శుకతాతం తపోనిధిమ్.

వ్యాసాయ విష్ణురూపాయ వ్యాసరూపాయ విష్ణవే
నమోవై బ్రహ్మనిధయే వాసిష్ఠాయ నమోనమః

అచతుర్వదనో బ్రహ్మా ద్విబాహు రపరో హరిః
అఫాలలోచనః శంభు ర్భగవాన్ బాదరాయణః.

కృష్ణం కమలపత్రాక్షం పుణ్యశ్రవణ కీర్తనమ్
వాసుదేవం జగద్యోనిం నౌమి నారాయణం హరిమ్.

కృష్ణాయ యాదవేంద్రాయ జ్ఞానముద్రాయ యోగినే
నాథాయ రుక్మిణీశాయ నమో వేదాంతవేదినే.

ప్రపన్న పారిజాతాయ తోత్రవేత్రైకపాణయే
జ్ఞానముద్రాయ కృష్ణాయ గీతామృతదుహే నమః.

పార్థ్య మర్జున స్యాదౌ కుర్వన్ గీతామృతం దదౌ,
లోకత్రయోపకారాయ తస్మై కృష్ణాత్మనే నమః.

సర్వోపనిషదో గావో దోగ్ధా గోపాలనందనః
పార్థో వత్స స్సుధీ ర్భోక్తా దుగ్ధం గీతామృతం మహత్.

పార్థాయ ప్రతిపాదితాం భగవతా నారాయణేన స్వయం
వ్యాసేన గ్రథితాం పురాణమునినా మధ్యే మహాభారతమ్
అద్వైతామృతవర్షిణీం భగవతీ మష్టాదశాధ్యాయినీం
అంబ! త్వా మనుసందధామి భగవద్గీతే భవద్వేషిణీమ్.

భారతామృత సర్వస్వం విష్ణోర్వక్త్రా ద్వినిస్సృతమ్
గీతాగంగోదకం పీత్వా పునర్జన్మ నవిద్యతే.

గీతాः సుగీతాः కర్తవ్యాः కిమన్యైः శాస్త్ర సంగ్రహైः
యాः స్వయం పద్మనాభస్య ముఖపద్మా ద్వినిస్సృతాः.
గీతాధ్యయనశీలస్య ప్రాణాయామ పరస్యచ
నైవ సంతిహి పాపాని పూర్వజన్మ కృతాన్యపి.
అకృత్యమపి కుర్వాణో భుంజానోవా యతస్తతః
ఘోరం వైవస్వతస్థానం గీతాధ్యాయీ న పశ్యతి.
మల నిర్మోచనం పుంసాం జలస్నానం దినేదినే
సకృద్గీతాంభసి స్నానం సంసార మల మోచనమ్.
శ్లోక మేకం తదర్ధంవా పాదం పాదార్థ మేవవా
నిత్యం పఠతి యోభక్త్యా స మోక్ష మధిగచ్ఛతి.
సర్వ శాస్త్రమయీ గీతా సర్వవేదమయో హరిः
సర్వతీర్థమయీ గంగా సర్వ ధర్మమయో మనుः.
ఏకం శాస్త్రం దేవకీపుత్ర గీత మేకో దేవో దేవకీ పుత్రఏవ
ఏకో మంత్రో దేవకీపుత్ర నామ కర్మాప్యేకం దేవకీపుత్రసేవా.

## అథన్యాసः

ఓమ్ అస్య శ్రీభగవద్గీతా శాస్త్ర మహామంత్రస్య
వేదవ్యాసో భగవాన్ ఋషిः, ప్రాయేణానుష్టుప్ ఛందः,
క్వచిన్నా నా ఛందాంసి, శ్రీకృష్ణः పరమాత్మా దేవతా,
అశోచ్యా నన్వశోచస్త్వ మితిబీజమ్
సర్వధర్మాన్ పరిత్యజ్య మా మేకం శరణం వ్రజేతి శక్తిः
అహం త్వా సర్వపాపేభ్యో మోక్షయిష్యామి మాశుచఇతికీలకమ్
మచ్చిత్తः సర్వదుర్గాణి మత్ప్రసాదా త్తరిష్యతీతి కవచమ్.
కిరీటినం గదినం చక్రహస్త మిత్యస్త్రమ్
అనాది మధ్యాంత మనంత వీర్య మితిధ్యానమ్
శ్రేయస్కామేన భగవదారాధనార్థే గీతాపారాయణే (జపేవా) వినియోగः.

ఓం జ్ఞానాత్మనే శ్రీకృష్ణాయ అంగుష్ఠాభ్యాం నమః
ఓం ఐశ్వర్యాత్మనే గోవిందాయ తర్జనీభ్యాం స్వాహా.,
ఓం శక్త్యాత్మనే వేదవ్యాసాయ మధ్యమాభ్యాం వషట్,
ఓం బలాత్మనే బలభద్రాయ అనామికాభ్యాం హుమ్
ఓం తేజసాత్మనే వాసుదేవాయ కనిష్ఠికాభ్యాం వౌషట్,
ఓం వీర్యాత్మనే గాండీవధన్వనే అర్జునాయ కరతలకరపృష్ఠాభ్యాం ఫట్,
ఓం జ్ఞానాత్మనే శ్రీకృష్ణాయ హృదయాయ నమః,
ఓం ఐశ్వర్యాత్మనే గోవిందాయ శిరసేస్వాహా,
ఓం శక్త్యాత్మనే వేదవ్యాసాయ శిఖాయై వషట్,
ఓం బలాత్మనే బలభద్రాయ కవచాయ హుమ్,
ఓం తేజసాత్మనే వాసుదేవాయ నేత్రత్రయాయ వౌషట్
ఓం వీర్యాత్మనే గాండీవధన్వనే అర్జునాయ అస్త్రాయ ఫట్.
భూర్భువస్సువరోమితి దిగ్బంధః

## అథ ధ్యానమ్

కరకమల నిదర్శితాత్మముద్రః పరికలితోన్నత బర్హి బర్హ చూడః
ఇతర కరగృహీత వేత్రతోత్రో మమహృది సన్నిధి మాతనోతు కృష్ణః.
ఆతామ్ర పాణికమల ప్రణయప్రతోద మాలోల హార మణికుండల హేమసూత్రమ్
ఆ విశ్వమాంబుకణ మంబుద నీలమవ్యా దాద్యం ధనంజయ రథాభరణం మహోనః.

అగ్రేకృత్వాకమపిచరణం జానుసై కేనతిష్ఠన్
పశ్చాత్పార్థం ప్రణయరసజుషా చక్షుషాఽవేక్షమాణః
సవ్యేతోత్రం కరసరసిజే దక్షిణే జ్ఞానముద్రా
మాభిభ్రాణోరథమధివసన్ పాతున న్నాతవేషః॥

వందే కృష్ణార్జునౌ వీరౌ నరనారాయణౌ ఉభౌ
ధృతరాష్ట్ర సుతోన్మత్త గజారోహణ వల్లభౌ.

## అథ కరన్యాసః

ఓం అస్యశ్రీ భగవద్గీతాశాస్త్ర మహామంత్రస్య — భగవాన్ వేదవ్యాస ఋషిః, అనుష్టుప్ ఛందః, శ్రీకృష్ణ పరమాత్మా దేవతా.

అశోచ్యా నన్వశోచస్త్వం ప్రజ్ఞా వాదాంశ్చ భాషసే ఇతి బీజమ్.

సర్వధర్మాన్ పరిత్యజ్య మామేకం శరణం వ్రజేతి శక్తిః.

అహంత్వా సర్వపాపేభ్యో మోక్షయిష్యామి మాశుచ ఇతి కీలకమ్.

'నైనం ఛిందంతి శస్త్రాణి నైనం దహతి పావక' ఇత్యంగుష్ఠాభ్యాం నమః.

'నచైనం క్లేదయం త్యాపో నశోషయతి మారుతః' ఇతి తర్జనీభ్యాం నమః

'అచ్ఛేద్యోఽయ మదాహ్యోఽయ మక్లేద్యోఽ శోష్య ఏవచ, ఇతి మధ్యమాభ్యాం నమః.

'నిత్యః సర్వగతః స్థాణు రచలోఽయం సనాతనః' ఇత్యనామికాభ్యాం నమః

'పశ్యమే పార్థరూపాణి శతశోఽథ సహస్రశః' ఇతి కనిష్ఠికాభ్యాంనమః

'నానావిధాని దివ్యాని నానావర్ణాకృతీనిచ' ఇతి కరతలకరపృష్ఠాభ్యాం నమః.

## అథ హృదయాది న్యాసః

నైనం ఛిందంతి శస్త్రాణి నైనం దహతి పావకః ఇతి హృదయాయ నమః.

నచైనం క్లేదయం త్యాపో నశోషయతి మారుతః ఇతి శిరసేస్వాహా.

అచ్ఛేద్యోఽయ మదాహ్యోయ మక్లేద్యోఽ శోష్య ఏవచ ఇతి శిఖాయై వషట్

నిత్యః సర్వగతః స్థాణు రచలోఽయం సనాతనః ఇతి కవచాయ హుమ్.

పశ్య మే పార్థ రూపాణి శతశోఽథ సహస్రశః ఇతి నేత్రత్రయాయవౌషట్.

నానావిధాని దివ్యాని నానావర్ణాకృతీనిచ ఇతి అస్త్రాయఫట్

భూర్భువస్సువరో మితి దిగ్బంధః.

# ధ్యానమ్

వాచకః ప్రణవో యస్య క్రీడావ త్స్వఖిలం జగత్
ప్రతిరాజ్ఞా వపు ర్జ్ఞానం తం వందే దేవకీసుతమ్.

వసుదేవసుతం దేవం కంస చాణూర మర్దనమ్
దేవకీ పరమానందం కృష్ణం వందే జగద్గురుమ్.

భీష్మద్రోణతటా జయద్రథజలా గాంధార నీలోత్పలా
శల్యగ్రాహవతీ కృపేణ వహినీ కర్ణేన వేలాకులా
అశ్వత్థామ వికర్ణఘోరమకరా దుర్యోధనావర్తినీ
సోత్తీర్ణా ఖలు పాండవైరణనదీ కైవర్తకే కేశవే.

పారాశర్య వచ స్సరోజ మమలం గీతార్థ గంధోత్కటం
నానాఖ్యానక కేసరం హరికథా సద్బోధితమ్
లోకేసజ్జన షట్పదై రహరహః పేపీయమానం ముదా
భూయా ద్భారత పంకజం కలిమలప్రధ్వంసిన శ్శ్రేయసే.

మూకం కరోతి వాచాలం పంగుం లంఘయతే గిరిమ్
యత్కృపాత్త మహం వందే పరమానంద మాధవమ్.

యం బ్రహ్మ వరుణేంద్ర రుద్ర మరుతః స్తున్వంతి దివ్యైః స్తవై!
ర్వేదైః సాంగపదక్రమోపనిషదై ర్గాయంతి యం సామగాః
ధ్యానావస్థిత దద్గతేన మనసా పశ్యంతి యం యోగినో
యస్యాంతం నవిదు స్సురాసురగణా దేవాయ తస్మై నమః.

[అతః పరం యథార్హం సంపూజ్య పారాయణాదికం కార్యమ్.]

١١٨

గీతోపదేశము

# శ్రీమద్భగవద్గీతా

## ప్రథమోఽధ్యాయః

## అర్జునవిషాదయోగః

**ధృతరాష్ట్ర ఉవాచ —**

ధర్మక్షేత్రే కురుక్షేత్రే సమవేతా యుయుత్సవః
మామకాః పాండవాశ్చైవ కిమకుర్వత సంజయ॥ 1

**ధృతరాష్ట్రుం డిట్టనియె —**

ధర్మమున కిల క్షేత్రమై తనరుచున్న,
యా కురుక్షేత్రమున, యుద్ధమాచరింప
దవిలి, నావారు, మఱియుఁ బాండవులు, చేరి
యేమిచేసిరి ? సంజయా ! యెఱుఁగఁజెప్పుమ.

**తాత్పర్యము:**—ధృతరాష్ట్రుఁడు సంజయునివలన కురుక్షేత్రమున జరిగిన భారత యుద్ధమునందలి విశేషములఁ దెలియగోరి యిట్లు ప్రశ్నించుచున్నాఁడు :

"సంజయా ! కురుక్షేత్రము ధర్మక్షేత్రమని ప్రసిద్ధి నొందినదిగదా ! అచ్చట యుద్ధమాచరింపదలఁచి సమకూడిన నావారును, పాండవులును ఏమి చేసిరో వివరింపుము."

**విశేషార్థము:**—కురుక్షేత్రము ధర్మక్షేత్రము. అచట నధర్మయుద్ధము జరిగినది. ధృతరాష్ట్రుఁడు మమకారముతో నా వారని, పాండవులని భేదభావము ప్రకటించెను. ధృతరాష్ట్రుఁడు గ్రుడ్డివాఁడు. వీనిచే అజ్ఞాని సూచింపబడు చున్నాఁడు. అహంకారము, మమకారము ఎవరికైన తగని గుణములు.

సంజయ ఉవాచ—

దృష్ట్వాతు పాండవానీకం వ్యూఢం దుర్యోధనస్తదా
ఆచార్య ముపసంగమ్య రాజా వచన మబ్రవీత్॥ 2

సంజయుం డిట్లనియె —

వ్యూహముగఁ దీర్వఁగాఁబడి, యొప్పుచున్న
పాండవబలమ్మునెల్లను, బాఱఁజూచి
ద్రోణు, నాచార్యుఁజేరి, దుర్యోధనుండు
కురునృపాలమౌళి ! వాకొనియె, నిట్లు.

తా:—సంజయుఁడు భారతయుద్ధవిశేషములను ధృతరాష్ట్రున కిట్లు చున్నాఁడు :

"కురునృపాల ! దుర్యోధనుఁడు వ్యూహముగ దీర్పబడి మిక్కిలియొప్పు చున్న పాండవబలమును పాఱజూచెను. ఆతడు ద్రోణాచార్యుని సమీపించి ఆయనతో ఇట్లు చెప్పెను.

విశే :—సంజయుఁడు రాగద్వేషములను జయించిన సత్యసంధుఁడు. సంజయుని వాక్యములు విశ్వసింపదగినవి. దుర్యోధనుడు ద్రోణునితో బలికిన వాక్యములవలన నాతని శీలము దెలియవచ్చును.

పశ్యైతాం పాండుపుత్రాణా మాచార్య మహతీం చమూం
వ్యూఢాం ద్రుపదపుత్రేణ తవశిష్యేణ ధీమతా !॥ 3

"మీకు శిష్యుండు, బుద్ధిచే మెఱయువాఁడు
ఖ్యాతుఁడైనట్టి. యీ ద్రుపదాత్మజుండు,
వ్యూహముగఁ దీర్చి, గొప్పగా నొప్పుచున్న
పాండవబలమ్ము, నాచార్యవర్య ! చూడు.

తా:—దుర్యోధనుఁడు ద్రోణునితో నిట్లనుచున్నాఁడు. "గురువర్యా ! మీ శిష్యుఁడును, బుద్ధిబలముచే గొప్పవాడని పేరొందినవాఁడును ద్రుపదుని పుత్రుఁడునగు ధృష్టద్యుమ్నుడు వ్యూహముగ నేర్పరుపబడిన పాండవ బలమునకు ముందున్నాఁడు. పరిశీలింపుము."

విశే:—ద్రోణునకు ద్రుపదునిపైగల ద్వేషమును పురిగొల్పుట గమనింపదగినది.

అత్ర శూరా మహేష్వాసా భీమార్జున సమాయుధి
యుయుధానో విరాటశ్చ ద్రుపదశ్చ మహారథఃII 4

వీరులును, గొప్ప విండ్లచే వెలయువారు,
పోరునన్ భీమపార్థులఁ బోలువారు,
సాత్యకి, విరాట ముఖ్య రాజన్యవరులు,
నా మహారథి ద్రుపదుడు, నందు గలరు.

తా :—మహారథి ద్రుపదుడును, గొప్ప విలుకాండ్రును, యుద్ధమున భీమార్జునుల బోలినవారును, సాత్యకి, విరటుడు మున్నగు రాజముఖ్యులు పాండవ బలములో నున్నారు.

ధృష్టకేతు శ్చేకితానః కాశీరాజశ్చ వీర్యవాన్
పురజి త్కుంతిభోజశ్చ శైబ్యశ్చ నరపుంగవః॥ 5

పురజిత్తుఁడు, శైబ్యుఁ, డన్నరపుంగవుండు
ఘన పరాక్రమవంతుఁడు కాశినృపుఁడు,
ధీరుఁడౌ చేకితానుఁడు, ధృష్టకేతు,
వా మహాకుంతిభోజుఁడు, నందుగలరు.

తా :—ఘనపరాక్రమవంతుఁడయిన కాశిరాజును, నరపుంగవుడయిన శైబ్యుఁడు, పురజిత్తుఁడు, ధీరుడయిన చేకితానుఁడు, ధృష్టకేతువు, మహాకుంతి భోజుడును పాండవబలమునఁ గలరు.

యుధామన్యుశ్చ విక్రాంత ఉత్తమౌజాశ్చ వీర్యవాన్
సౌభద్రో ద్రౌపదేయాశ్చ సర్వఏవ మహారథాః॥ 6

వీరుఁ డా యుత్తమౌజుఁడు, శూరుఁడైన
యా యుధామన్యుఁ, డభిమన్యుఁ, డా ప్రసిద్ధ
ద్రౌపదేయులు, గల రందు దండిమగలు,
ఎంచిచూడ, మహారథు, లెల్లవారు.

తా :—విక్రమశీలియగు యుధామన్యుఁడును, బలవంతుడగు ఉత్తమౌజుఁడును, అభిమన్యుఁడును, ప్రసిద్ధులయిన ద్రౌపదేయులును గలరు. పాండవపక్షమున నున్నవారందఱు మహారథులే. మిగుల పరాక్రమవంతులు కూడ.

అస్మాకంతు విశిష్టాయే తాన్నిబోధ ద్విజోత్తమ
నాయకా మమసైన్యస్య సంజ్ఞార్థం తాన్ బ్రవీమి తే॥ 7

బ్రాహ్మణోత్తమ ! యింక, నావారియందు
ముఖ్యులగువారి, మటియు నా మొనలనెల్ల
నడుపువారల, విఖ్యాత నాయకులను,
దేటగా నీకుఁ జెప్పెదఁ, దెలిసికొనుము.

తా:—"విప్రోత్తమా ! ఇక నాపక్షమున సేనలను నడిపించుచు విఖ్యాతిగల్గిన నాయకులను, నా వారిలో ముఖ్యులయినవారిని స్పష్టముగ వివరించి చెప్పెదను వినుము.

భవాన్ భీష్మశ్చ కర్ణశ్చ కృపశ్చ సమితింజయః
అశ్వత్థామ వికర్ణశ్చ సౌమదత్తి స్తథైవచ॥ 8

నీవు, భీష్ముండు, కర్ణుఁడు, న్నిసుతుండు
సమర జయశీలి కృపుడును, సౌమదత్తి
యమ్మహా సైంధవుండు, జయద్రథుండు
నితని కెనయౌ వికర్ణుండు, నిందుఁగలరు.

అన్యేచ బహవశ్శూరా మదర్థే త్యక్తజీవితాః
నానాశస్త్రప్రహరణా స్సర్వేయుద్ధ విశారదాః ॥ 9

వీరలును, మఱియెందరో వీరవరులు
మన్నిమిత్తము ప్రాణమీ నున్నవారు,
వివిధశస్త్రప్రయోగ కోవిదులెగాక,
యంద ఱాజి విశారదులైనవారు.

తా:—వీరేగాక పెక్కుమంది వీరులున్నారు. వారందఱు నాకొఱకై ప్రాణములనయిన విడువగలరు. వారందఱు వివిధములగు శస్త్రములను ప్రయోగించుటలో నేర్పుగలవారు; అంతియేగాక సర్వయుద్ధములయందును నేర్పుగలవారు.

అపర్యాప్తం తదస్మాకం బలం భీష్మాభిరక్షితమ్
పర్యాప్తం త్విదమేతేషాం బలం భీమాభిరక్షితమ్॥ 10

అయిన భీష్మాభిరక్షితమైన, నాదు
మొగ్గరమ్మొ యపర్యాప్తముగను దోఁచె
నదిగొ ! భీమాభిరక్షితమైన, వారి
మొగ్గరము చూడఁ బర్యాప్తముగను దోఁచె.

తా :—భీష్మునిచే రక్షింపబడుచున్న మనసైన్యము చాలదని తోచుచున్నది. ఇక పాండవుల సేనయన్ననో భీమునిచే రక్షింపబడియుండికూడ మిక్కిలి చాలియున్నటు తోచుచున్నది.

అయనేషు చ సర్వేషు యథాభాగ మవస్థితాః
భీష్మమేవాభిరక్షంతు భవంతి స్సర్వ్వఏవహి॥ 11

"వ్యూహమున, వారి వారికి యోగ్యములుగ
నిర్ణయములైన తావుల నిలిచియుండి,
యెల్లరునుగూడి, భీష్మ్నని, నెల్లగతుల
నెల్లవైపులనుండి రక్షింత్రుగాక !"

తా:—దుర్యోధనుఁడు ద్రోణునితో మాటలనుజెప్పి తన సేననంతటి నుద్దేశించి యీ ప్రకటన చేయుచున్నాఁడు. 'మీరందఱు మీకు నియమింపఁబడిన స్థానములందు నిలచియుండి యెల్లరునుగలసి సర్వపిథముల భీష్మ్నని రక్షించు చుందురుగాక !"

తస్య సంజనయన్ హర్షం, కురువృద్ధః పితామహః
సింహనాదం వినద్యోచ్చై శ్శంఖం దధ్మౌ ప్రతాపవాన్॥ 12

అనిన, దుర్యోధనుఁడు ముదమందునట్లు,
విక్రమయుతుండు, కురుకులవృద్ధుఁడైన
తాత, భీష్మ్నండు, సింహనాదమ్మ్నచేసి
సరభసమ్మ్నఁ బూరించె, శంఖమప్పుడు.

తా:—దుర్యోధనునిమాటలువిని యాతనికి సంతోషము గలుగునట్లుగ కురుకుల వృద్ధుఁడును, పరాక్రమయుతుఁడును నగు భీష్మ్నఁడు సింహనాదమునుజేసి సేననంతను హెచ్చరించుచు శంఖమును బూరించెను.

తతశ్శంఖాశ్చ భేర్యశ్చ పణవానక గోముఖాః
సహసైవాభ్యహన్యంత స శబ స్తుములోఒభవత్। 13

అంత, భేరుల, శంఖమృదంగములను
జెలఁగజేసెడి వాద్య విశేషములను,
నెంతయును బోరుకలఁగ ప్రమోయించిరపుడు ;
దిశదిశల నిండిపోయెను, దద్రవంబు.

తా:—అటుపిమ్మట శంఖములు, పణవములు, గోముఖములు మున్నగు యుద్ధవాద్యములన్నియు నొక్కపర్యాయము ప్రమోయింపబడినవి. ఆధ్వని యంతట వ్యాపించెను.

తతశ్శ్వేతైర్హయైర్యుక్తైః మహతి స్యందనే స్థితౌ
మాధవః పాండవశ్చైవ దివ్యౌ శంఖౌ ప్రదధ్మతుః॥ 14

తెల్లగుఱ్ఱాలు గట్టఁగాఁ దేజరిల్లు
గొప్పరథమునఁ జక్కఁగాఁ గూరుచుండి
మాధవార్జును లిరువురు మహితఘణితి
దివ్యశంఖమ్ము లూఁదిరి దిక్కులదర.

తా:—ఆ పిమ్మట తెల్లనిగుఱ్ఱములుగట్టిన గొప్ప రథమునందు గూర్చుండియున్న కృష్ణార్జునులిరువురును దేవతాసంబంధములగు శంఖముల నూదిరి. ఆ ధ్వనికి దిక్కులదరెను.

పాంచజన్యం హృషీకేశో దేవదత్తం ధనంజయః
పౌండ్రం దధ్మౌ మహాశంఖం భీమకర్మా వృకోదరః॥ 15

అనఁగఁ గృష్ణుండు పాంచజన్యంబు నూఁదెఁ
దద్దయును గ్రీడి దేవదత్తంబునొత్తె
భీమకార్యవినోది యా భీముఁ డంతఁ
బౌండ్రమను గొప్ప శంఖమున్ బట్టి యూఁదె.

తా :—శ్రీకృష్ణుఁడు పాంచజన్యమునూదెను, అర్జునుఁడు దేవదత్తమును పూరించెను, భయమునుగల్గించు పనులుచేయుటలో వినోదముగల భీముఁడు పౌండ్రమను గొప్ప శంఖమును బట్టి యూదెను.

అనంత విజయం రాజా కుంతీపుత్రో యుధిష్ఠిరః
నకుల స్సహదేవశ్చ సుఘోష మణిపుష్పకౌ॥ 16

నృపుఁడగు యుధిష్ఠిరుండు కుంతీసుతుండు
ఘనతరానంత విజయశంఖమ్మ్ము నూఁదె;
ప్రకటతరమౌ సుఘోషము న్నకులుఁ డూఁదె
దివ్యమణిపుష్పకము సహదేవుఁ డూఁదె.

తా :—రాజగు యుధిష్ఠిరుఁడు గొప్పదైన యనంతవిజయమను శంఖము నూదెను. నకులుడు సుఘోషమనుదానిని ప్రకటముగ నూదెను. సహదేవుఁడు దివ్య శంఖమగు మణిపుష్పకమును నూదెను.

కాశ్యశ్చ పరమేష్వాసః శిఖండీ చ మహారథః
ధృష్టద్యుమ్నో విరాటశ్చ సాత్యకిశ్చాపరాజితః॥ 17

ద్రుపదో ద్రౌపదేయాశ్చ సర్వశః పృథివీపతే
సౌభద్రశ్చ మహాబాహు శ్శంఖాన్ దధ్ముః పృథక్ పృథక్

ఖ్యాతివంతుఁడు విలుకాఁడు కాశి నృపుఁడు
వీరుఁడైన శిఖండి మహారథుండు
ద్రుపదసుతుఁడు, విరాటుఁడున్ దురమునందు
నరులకుంగెల్వఁగాని సాత్యకియు, మఱియు.

ద్రౌపదేయులు పాంచాల ధరణిపతియుఁ
బ్రకట భుజబలుఁ డా సుభద్రాసుతుండు
వేఱువేఱుగఁ దమతమ పేరుగొన్న
శంఖములను బూరించిరి, క్ష్మాతలేశ !

తా :—విలువిద్యలో పేరొందిన కాశిరాజు, వీరుఁడును మహారథియునైన శిఖండి, ద్రుపదుని కుమారుఁడు, విరాటుఁడు, గెలువశక్యముకాని సాత్యకి, ద్రుపదుఁడు, ద్రౌపదేయులగు నుపపాండవులును వారి వారి శంఖములను బూరించిరి.

సఘోషో ధార్తరాష్ట్రాణాం హృదయాని వ్యదారయత్
నభశ్చ పృథివీంచైవ తుములో వ్యనునాదయన్॥ 19

ఆకసంబును, భూమిని, నాక్రమించి
యెల్లకడల, ప్రతిధ్వను లీనఁజేసి,
యెంతయును, ధార్తరాష్ట్రుల హృదయములను
బ్రద్దలుగ జేయుచుండె, నా, పటురవంబు.

తా :—ఆశంఖముల నాదము భూమి, ఆకాశముల నాక్రమించి యెల్లదిక్కులందుఁ బ్రతిధ్వనించి, ధార్తరాష్ట్రుల హృదయములను బ్రద్దలుచేయునంత భయంకరమై యుండెను.

అథ వ్యవస్థితాన్ దృష్ట్వా ధార్తరాష్ట్రాన్ కపిధ్వజః
ప్రవృత్తే శస్త్రసమ్పాతే ధనురుద్యమ్య పాండవః॥ 20

హృషీకేశం తదావాక్య మిదమాహ మహీపతే,
సేనయో రుభయోర్మధ్యే రథంస్థాపయ మేఽచ్యుత॥ 21

యావదేతాన్ నిరీక్షేఽహం యోద్ధుకామా నవస్థితాన్,
కై ర్మయా సహ యోద్ధవ్య మస్మిన్ రణసముద్యమే॥ 22

యోత్స్యమానా నవేక్షేఽహం యఏతేఽత్రసమాగతాః,
ధార్తరాష్ట్రస్య దుర్బుద్ధే ర్యుద్ధే ప్రియచికీర్షవః॥ 23

ఇరుబలమ్ములన, శరవృష్టి గురియనుండ
నర్జునుఁడు యుద్ధసన్నద్ధు లయినయట్టి
కౌరవులఁజూచి, వింటను నారిగూర్చి
కృష్ణుతోఁ బల్కెనిట్టులు "నృపవరేణ్య !
యుద్ధమున దుష్టబుద్ధి దుర్యోధనునకుఁ
బ్రియముసేయంగవచ్చిన వీరులెవరో ?
సమర మెవ్వరితో నేను సలుపవలెనో ?
పోరనాతోడ నెవ్వరు పూనినారో ?
యరయునంతకు నుభయ సైన్యమ్ములకును
మధ్యమున నిల్పు మాధవా మద్రథంబు."

తా:—శంఖధ్వానములు చేయబడిన పిమ్మట, కపిధ్వజుఁడగు అర్జునుఁడు రెండు బలములనుండి వెలువడు బాణవర్షమును జూచి కౌరవబలముపైపు విల్లెక్కుపెట్టి శ్రీకృష్ణునిజూచి యిట్లనుచున్నాఁడు :

"ఓ కృష్ణా ! దుష్టబుద్ధియగు దుర్యోధనునకు యుద్ధమున సహాయము చేయగోరి ఎవరెవరువచ్చిరో నేను చూడగోరుచున్నాను. నాతో యుద్ధము చేయుట కెవ్వరు పూనినారో నేను ఎవరెవరితో యుద్ధముచేయవలసి యున్నదో పరిశీలించుటకు వీలుగా నా రథమును ఉభయసేనల మధ్యభాగమునకు దీసికొనిపోయి నిలుపుము.

విశే:—'హృషీకేశు' డన ఇంద్రియములకు ప్రభువగు శ్రీకృష్ణుడని గ్రహింపవలెను.

సంజయఉవాచ :—

ఏవముక్తో హృషీకేశో గుడాకేశేన భారత,
సేనయో రుభయో ర్మధ్యే స్థాపయిత్వా రథోత్తమమ్॥ 24

భీష్మ ద్రోణ ప్రముఖత స్సర్వేషాంచ మహీక్షితాం
ఉవాచ పార్థ పశ్యైతాన్ సమవేతాన్ కురూనితి॥ 25

సంజయుండిట్లనియె :

పార్థుఁడిట్లులు పల్కి–న వసుమతీశ !
యమరియున్నట్టి రెండు సైన్యములనడుమ
భీష్మునకు, ద్రోణునకు మఱి వివిధదేశ
నృపుల కెల్లర కెదుటను నిలిపి రథము
'చేరియున్నట్టి కౌరవ వీరవరులఁ
జూడుమర్జున !' యనియె నచ్యుతుఁడు హితుఁడు.

తా:— సంజయుడు ధృతరాష్ట్రునికి వివరముగా చెప్పుచున్నాఁడు :

"అర్జునుని మాటలువిని కృష్ణుఁడు రథమును సేనలమధ్యకు తీసికొని పోయి భీష్మద్రోణులకు ముందుగా నిలిపి 'ఓ అర్జునా! కౌరవ పక్షమున నున్న వీరులను జూడు' మని పలికెను.

విశే:— అర్జునుఁడు కౌరవసేనలో దుర్యోధనునకు ముఖ్యుఁడగు కర్ణునికై వెదకు చుండగా శ్రీకృష్ణుఁడు, భీష్మ ద్రోణులను మఱచితివా? ఇదుగో చూడు మన్నట్లు వారిముందు రథమును నిలిపెను. భీష్ముఁడు నాయకుఁడుగా నున్నంతవఱకు కర్ణుడు ముందుకు రానని శపథముపట్టి వెనుక నుండెను.

తత్రాపశ్యత్ స్థితాన్ పార్థః పిత్రా నథ పితామహాన్
ఆచార్యాన్మాతులాన్ భ్రాత్రాన్ పుత్రాన్ పౌత్రాన్ సఖీం స్తథా॥
శ్వశురాన్ సుహృదాశ్చైవ సేనయో రుభయోరపి
తాన్ సమీక్ష్య స కౌంతేయ సర్వాన్ బంధూ నవస్థితాన్॥ 27

అంతఁ, బార్థుఁడు, రెండుసైన్యములనున్న,
తండ్రులను, తాతలను, సహోదరుల, గురుల,
మేనమామల, మామల, మిత్రవరులఁ,
బుత్త్రి పౌత్త్రుల, మఱియు నాప్తులను జూచె.

తా:— అర్జునుఁడు రథముపైనుండి రెండు సేనలందున్నవారిని తాతలను, తండ్రులను, మేనమామలను, మామలను, గురువులను, సహోదరులను, పుత్త్రులు పౌత్త్రులు మున్నగు బంధువులనందఱఁ జూచెను.

కృపయా పరయాఽఽవిష్టో విషీద న్నిద మబ్రవీత్
దృష్ట్వేమం స్వజనం కృష్ణ యుయుత్సుం సముపస్థితమ్॥ 28

అంత, నా యుద్ధరంగమం, దట్టులున్న
బంధుజనముల నెల్లరఁ, బాఱఁజూచి
పరమకృపతోడఁ గూడి, యా పాండుసుతుఁడు
వగలఁబొగులుచుఁ, గృష్ణుతోఁ బలికెనిట్లు.

తా:— యుద్ధరంగమందున్న బంధుజనుల నందఱను బాఱఁజూచి యర్జునుఁడు విచారమున బొగులుచుఁ గృష్ణునితో నిట్లనియె.

అర్జున ఉవాచ :—

సీదంతి మమ గాత్రాణి ముఖంచ పరిశుష్యతి,
వేపథుశ్చ శరీరే మే రోమహర్షశ్చ జాయతే॥ 29

అనుచు డిట్లనియె :

"కోరి యుద్ధంబు, కృష్ణ ! యీ కూడియున్న
బంధువులఁ జూడ, నా గాత్రపటిమ సడలె,
నెంతయును, నాదు నోరెల్ల నెండిపోయె,
జలదరించెను, దేహమ్మ పులకరించె.

తా :—శ్రీకృష్ణునితో నర్జునుఁ డిట్లనుచున్నాఁడు : "కృష్ణా ! యుద్ధమును గోరి యిచ్చట గూడియున్న యీ బంధుజనములఁ జూడ నా శరీరావయవములు శిథిలములగుచున్నవి. నోరెండిపోవుచున్నది. శరీరము వణకుచున్నది. పులకలు గలుగుచున్నవి."

గాండీవం స్రంసతే హస్తాత్, త్వక్చైవ పరిదహ్యతే
న చ శక్నో మ్యవస్థాతుం భ్రమతీవచ మే మనః॥ 30

గాండివంబిది, కరమునందుండి జాఱె
నిండు వేడిమి, చర్మమ్మ మండఁజొచ్చె,
నుల్ల మెంతయు సుడివడి తల్లడిల్లె,
నిలువజాలక యున్నాడ, నీరజాక్ష !

తా :—'గాండివము చేతినుండి జారుచున్నది, శరీరమంతట తాపము హెచ్చుచున్నది, నా మనసు చలించుచున్నది. నిలుచుండుటకు నాకు శక్తిలేదు.'

విశే :—ఉభయసేనలందున్న బంధువులను జూచుటచే దనకుగల్గిన దుస్థితిని అర్జునుడు తెలుపుచున్నాఁడు. భీష్మ, ద్రోణులనుజూపిన కృష్ణునకు సమాధానముగ యుద్ధ మనర్థహేతువనుటకు నిరూపణముగ తన యవస్థను సూచించుచున్నాఁడు.

నిమి త్తానిచ పశ్యామి విపరీతాని కేశవ
నచ శ్రేయోఽనుపశ్యామి హత్వా స్వజన మాహవే॥ 31

బంధుజనముల వధియించి, బవరమందు
బడయజాలుదు నెట్లు శుభమ్ము నేను?
అశుభసూచక శకునమ్ము, లన్నికడల
గనఁబడఁ దొడంగెఁ, గృష్ణ! నా కన్నులకును.

తా :—"కృష్ణా! నాకు అన్నియు అశుభసూచనలు కన్పించుచున్నవి. ఈ యుద్ధములో బంధుజనులయిన వీరలందఱను వధించి శుభములు నేనేమి పొందగలను?'

విశే :—'నచ్రశేయోఽనుపశ్యామి' అను వాక్యము చాల గంభీరమయినది. బంధువధ మూలమున ఇహపరసుఖములకు దూరమగుటయేగాక నరకమున నియత దుఃఖము ననుభవించవలసియుండునను నభిప్రాయము సూచింపబడినది.

న కాంక్షే విజయం, కృష్ణ, న చ రాజ్యం, సుఖానిచ;
కిం నో రాజ్యేన, గోవింద కిం భోగై ర్జీవితేన వా॥ 32

కృష్ణ! విజయమ్ము నేను గాంక్షింపఁబోను,
గోరరాజ్యంబు, సుఖములఁ గోరఁబోను;
రాజ్యభోగమ్ము లేల? నా బ్రదుకదేల?
స్వజనులందఱు, గోవింద! సమసిరేని.

తా :—అర్జునుడు శ్రీకృష్ణునితో దననిశ్చయము దెలుపుచున్నాఁడు : 'శ్రీకృష్ణా! నేను విజయమును కోరుటలేదు. రాజ్యసుఖములను గోరుటలేదు. యుద్ధములో నా స్వజనులందఱును మరణించినపిమ్మట రాజ్యభోగము లెందుకు? నేను బ్రబదికిన లాభమేమి?'

యేషా మర్థే కాంక్షితం నోరాజ్యం భోగా స్సుఖానిచ
త ఇమేఽవస్థితా యుద్ధే ప్రాణాం స్త్యక్త్వా ధనానిచ 33

కృష్ణ! యీ రాజ్యభోగమ్ము లీసుఖమ్ము
లేరికై కోరుచుంటిమో వారె యిప్పుడు
ప్రాణధనముల నాసను వదలివచ్చి
యుద్ధరంగమ్ము నను నిల్చియున్నవారు.

తా :—"కృష్ణ! యీ రాజ్యభోగములను ఈ సుఖములను ఎవరికై కోరుచున్నామో వారే యీ యుద్ధభూమికి వచ్చియున్నారు. ధనప్రాణములను త్యజించుటకు వారు సిద్ధులైయున్నారు.'

ఆచార్యాః పితరః పుత్రా స్తథైవ చ పితామహాః
మాతులాః శ్వశురాః పౌత్రాః స్యాలాః సంబంధిన స్తథా॥ 34

వీరె తండ్రులు, తాతలు వీరెసుతులు
వీరె మనుమలు మఱఁదులు వీరెగురులు
వీరె మా మేనమామలు వీరె మామ
లందఱును బంధుజనులు గోవింద! చూడు.

తా: —'యుద్ధమున నిల్చియున్నవారందఱు గురులు, తాతలు, తండ్రులు సుతులు, మనుమలు, మామలు, మేనమామలు, బావమఱదులును అందఱును బంధువులే.'

ఏతాన్నహంతు మిచ్ఛామి ఘ్నతోఒపి మధుసూదన
అపి త్రైలోక్య రాజ్యస్య హేతోఃకిన్ను మహీకృతే॥ 35

త్రిజగములు నబ్బునున్నను, దివిరి వీరె
చంపఁగా వచ్చినను వీరిఁ జంపననిన
వసుధకై యింక వీరిని వధయొనర్ప
నో ర్తునే నేను? గోవింద! మోముకుంద!

తా :—"ఓ గోవింద! నాకు ముల్లోకముల ఆధిపత్యము వచ్చినను, వారే నన్ను చంపినను, నేను వారిని చంపఁబోలేను. అట్టిచో రాజ్యలాభము నాశించి వారిని చంపుదునా?

నిహత్య ధార్తరాష్ట్రాన్నఃకా ప్రీతిస్స్యా జ్జనార్దన
పాపమే వాశ్రయే దస్మాన్ హత్వైతా నాతతాయినఃll 36

ఓజనార్దన! వినుము దుర్యోధనాది
స్వజనములఁ జంప మనకగు సౌఖ్యమేమి?
ఆతతాయుల వీరల హతమొనర్ప
వచ్చునది పాపమేకద వాసుదేవ!

తా :—"కృష్ణా! దుర్యోధనాదులగు స్వజనమును చంపుటవలన మనకుగల్గు సుఖమేమి? వీరు ఆతతాయులు. వీరిని చంపుటవలన మనకు పాపమేకలుగును."

విశే :—ఆతతాయులు - 'అగ్నిదో గరదశ్చైవ శస్త్రపాణి ర్ధనాపహఃక్షేత్ర దారాపహర్తాచ షడేతే హ్యాతతాయినఃఅని స్మృతి తెలుపుచున్నది. దుర్యోధనాదులు పై యీరు దుర్మార్గముల నాచరించువారే.

తస్మాన్నార్హా వయం హంతుం ధార్తరాష్ట్రాన్ స్వబాంధవాన్
స్వజనం హి కథం హత్వా సుఖిన స్స్యామ మాధవ

కానఁ జుట్టాలతోడను గలసియున్న
ధార్తరాష్ట్రులఁ జంపుట, తగదు మనకు;
స్వజనులను జంపి, మనమెట్లు సౌఖ్యములను
గాంతుమో? మాధవా! నాకుఁ గానరాదు.

తా :—"కావున ఓ కృష్ణా! చుట్టాలతోగూడిన దుర్యోధనాదులను జంపుట మనకు తగదు. స్వజనులయినవారిని జంపుటచే మనము సుఖములెట్లు పొంద గలమో నాకు తెలియరాకున్నది."

యద్యప్యేతే న పశ్యంతి లోభోపహతచేతసః
కులక్షయకృతం దోషం మిత్రద్రోహే చ పాతకమ్॥ 38

చిత్తములు, రాజ్యలోభమ్మ్నచేతఁ జెడిన
కారణమ్మ్నన, వీరలు గానలేరు,
స్వకుల నాశమ్మ్నవలని దోషమ్మ్నగాని,
స్వహితవంచనవలని పాపమ్మ్నగాని.

తా :—రాజ్యలోభముచే గూడినచెతములు కలవారగుటచే దుర్యోధనాదులు కులక్షయమువలనగలుగు దోషమునుగాని, మిత్రదోహమువలనగలుగు పాత కమునుగాని వారు తెలిసికొనలేకున్నారు.

కథం నజ్ఞేయ మస్మాభిః పాపా దస్మా న్నివ ర్తితుమ్
కులక్షయకృతం దోషం ప్రపశ్యద్భి ర్జనార్దన॥ 39

కాని, కులనాశనముచేతఁ గలుగనున్న
పాతకమ్మ్మును, జక్కగా, భావమందుఁ
దెలియుచుండెడు మన, మేల దీనినుండి
తొలగరాదు ? జనార్దనా ! తెలియజెప్పుమ.

తా :—"జనార్దన! కులనాశనము గలిగినందువలన వచ్చుపాపమును లెస్సగా నెఱిగిన మనము ఈ ధార్తరాష్ట్రుల జంపుటచేనగు కులక్షయమను పాపము నెట్లు తొలగగలమో నాకు దెలియరాకున్నది. తెలియజెప్పుము.

విశే :—ఏ పాపమునకైన ప్రాయశ్చిత్తముండునుగాని కులక్షయమునకు ప్రాయశ్చిత్తములేదు. అందుచే నీ యుద్ధము మహాపాతకమని యర్జునుఁడు చెప్పుచున్నాఁడు. కులక్షయమువలన నగు ననర్థము ముందుశ్లోకములవలన దెలియుచున్నది.

కులక్షయే ప్రణశ్యంతి కులధర్మా స్సనాతనాః
ధర్మేనష్టే కులం కృత్స్న మధర్మోఽభిభవత్యుత॥ 40

కులము నాశనమైన, నాకులమునందుఁ
దరతరమ్ముల వచ్చెడి, ధర్మములును
నాశనమునుబొందు; ధర్మముల్ నాశమందఁ
గుల మధర్మమునకు నిల, నిలయమగును.

తా :—కులక్షయమువలన గలుగు ననర్థములను అర్జునుఁడు వివరించుచున్నాఁడు, 'కులము నాశనమయినచో ఆ కులమునందు తరతరములుగా వచ్చు ధర్మములుకూడ నాశనము నొందును. కులము అధర్మమునకు నిలయమగును.

అధర్మాభిభవాత్కృష్ణ ప్రదుష్యంతి కులస్త్రియః
స్త్రీషు దుష్టాసు వార్ష్ణేయ జాయతే వర్ణసంకరః॥ 41

కుల మధర్మముపాలైన, కులయువతులు
దూష్యమగు దుష్టపథమును ద్రొక్కుచుండ్రు;
వారిచేతను, వార్ష్ణేయ ! వసుధయందు,
వర్ణసంకర పాపంబు, ప్రబలఁగలదు.

తా :—"కులము అధర్మముపాలైనచో ఆ కులమునందలి కులస్త్రీలు దూష్యములగు చెడుత్రోవలను త్రొక్కెదరు. అందుమూలమున భూమిలో వర్ణసంకరమను పాపము ప్రబలిపోవును.

సంకరో నరకాయైవ కులఘ్నానాం కులస్య చ
పతంతి పితరో హ్యేషాం లుప్తపిండోదక క్రియాః॥ 42

వర్ణసంకరమైనచో, వంశమునకు,
వంశమును నాశపఱచిన వారలకును,
గలుగునరకంబు; పిండోదకములు లేమి,
పతితులగుదురు, వారల పితరులెల్ల.

తా :—'వర్ణసంకరమయినచో వంశమునకును, వంశమును నాశన మొనరించిన వారికిని నరకము గలుగును. వంశముల యొక్కయు, వంశనాశకుల యొక్కయు పితరులు పితృలోకమునుండి పతితులగుదురు.

విశే :—వర్ణసంకరము గలుగుటయేగాక ఉత్తమలోకమునందిన పితరులుగూడ భ్రంశము నొందుదురు.

దోషై రేతైః కులఘ్నానాం వర్ణసంకరకారకైః
ఉత్సాద్యంతే జాతిధర్మాః కులధర్మాశ్చ శాశ్వతాః॥

వంశనాశమొనరుచు, వర్ణములకు
సంకరముఁగూర్చు నీ దోషచయముచేత,
శాశ్వతమ్మగవచ్చెడి జాతిధర్మ
వర్ణధర్మమ్మలెల్ల రూపడఁగుఁ; గృష్ణ !

తా :—కృష్ణా ! ఈ యుద్ధమువలన వంశములు నశించును. వర్ణసంకరముకూడ గలుగును. ఎక్కువ కీడు కలుగుచున్నది. ఎప్పటినుండియో తరతరములుగ వచ్చుచుండెడి జాతిధర్మము, వర్ణధర్మము అన్నియునశించిపోవును.''

ఉత్సన్న కులధర్మాణాం మనుష్యాణాం జనార్దనః
నరకే నియతం వాసో భవతీత్యనుశుశ్రుమ॥ 44

భూతలమ్మునఁ గులధర్మములనువీడు
నరులు, దప్పక, కేశవా ! నరకమందు
శాశ్వతమ్మగ వాసమ్మ సలుపుచుందు
రనుచుఁబెద్దలు చెప్పఁగా వినమె మనము ?

తా :—కులక్షయము, వర్ణసంకరము గలుగుటచే ధర్మమునకు హాని గలుగును. ధర్మసాధనము గాకపోగా యుద్ధమువలన ధర్మగ్లాని కలుగును. ధర్మయుద్ధము అనర్థదాయకముగ పరిణమించును. 'తాజెడ్డ కోతి వనమంతయు జెఱచినట్లు' ఈ పాపమొనరించినవారికేగాక వారి పిత్రదేవతలకుగూడ నరకము గల్గును.

అహో ! బత ! మహత్పాపం కర్తుం వ్యవసితావయం ।
యద్రాజ్యసుఖలోభేన హంతుం స్వజనముద్యతాః॥ 45

కటకటా ! రాజ్యసుఖలోభ కారణమున,
సకలబంధు జనంబుల సంహరింపఁ
బూని యెంత మహాపాపమునకుఁ గృష్ణ !
యెట్టు లొడిగట్టుకొంటిమో ? యిపుడుచూడు !

తా :—"కృష్ణ ! రాజ్యసుఖలాభములు ఆశించి మనము బంధుజనములనుజంపి కులక్షయమను మహాపాపమునకు ఒడిగట్టుకొనుచుంటిమి ! అయ్యో ! ఎంతటి కష్టము !"

విశే :—యుక్తాయుక్తములను మఱచి బంధువధకు పూనికొనినందులకు అరునుఁడు మిక్కిలి విచారించుచున్నాఁడు.

యది మా మప్రతీకార మశస్త్రం శస్త్రపాణయః।
ధార్తరాష్ట్రా రణే హన్యుస్తన్మే క్షేమతరం భవేత్॥ 46

బవరమునుమాని, శస్త్రమున్ వదలియున్న
నన్ను, రణమందు, శస్త్రసంపన్నులైన
ధార్తరాష్ట్రులె చంపినన్, దాని, నేను,
దద్దయునునాకు మేలుగాఁ దలఁతుఁ, గృష్ణ !

తా :—మహాపాపమున కొడిగట్టుకొంటిమను విచారముతో అర్జునుఁడు కృష్ణునితో నిటనెను :

'శస్త్రములనువదలి యుద్ధము చేయవలెననుకోరికను మానిననన్ను ధార్తరాష్ట్రులు చంపుటకు వచ్చినను అదినాకు మేలుగానేతలఁచి నేను ఊరకుందును.'

**సంజయ ఉవాచ:—**

ఏవము క్త్వార్జున స్సంఖ్యే రథోపస్థ ఉపావిశత్।
విసృజ్య సశరం చాపం శోకసంవిగ్న మానసః॥ 47

**సంజయుం డిట్లనియె :**

అనుచు, నివ్విధమునఁబల్క—, యర్జునుండు
చింతచేతను, విచలితచిత్తుఁడగుచు,
నరముగూర్చిన వింటిని జాఱవిడిచి,
సమరతలమున, రథముపై ఁ జదికిలఁబడె.

**తా :—'శ్రీకృష్ణునితో నీవిధముగఁబలికి యుద్ధభూమియందు రథముపై చతికిలబడి శోకముతోగూడిన మనసుతో అర్జునుఁడు వింటిని, చాపములనుదిగవిడిచెను.'**

అని సంజయుఁడు ధృతరాష్ట్రునికి వివరముగ వర్ణించిచెప్పెను.

ఇతి శ్రీ భగవద్గీతా సూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే
శ్రీకృష్ణార్జున సంవాదే అర్జున విషాదయోగో నామ
ప్రథమో ఽధ్యాయః.

ఇది ఉపనిషదర్థముండెలుపునదియు, బ్రహ్మవిద్యయును, యోగశాస్త్రమును,
కృష్ణార్జున సంవాదంబునను భగవద్గీతలలో నర్జున విషాదయోగమను
ప్రథమాఽధ్యాయము

# శ్రీ మద్భగవద్గీతా

## ద్వితీయోఽధ్యాయః.

## సాఙ్ఖ్య యోగః

సంజయఉవాచ :—

తం తథా కృపయావిష్ట మశ్రుపూర్ణాకులేక్షణమ్।
విషీదంత మిదం వాక్య మువాచ మధుసూదనః॥ 1

సంజయుండిట్లనియె:—

నిండుకన్నీటఁ జలియించు నేత్రములను
గనికరము గన్నహృదయమున్ గలిగియుండి
వగలఁబొగిలెడు నర్జుని వంకఁజూచి
యివ్విధమ్మునఁ బలికె శ్రీకృష్ణమూర్తి.

తా :—సంజయుఁడు ధృతరాష్ట్రునితో భారతయుద్ధమును వర్ణించి చెప్పుచున్నాఁడు.

"కన్నుల నీరుగార్చుచు కరుణగల హృదయముతో పరితాపమునొందు అర్జునునిజూచి శ్రీకృష్ణుఁడీవిధముగా పలికెను!'

విశే :—సంజయుఁడు తానుచూచి గ్రహించినదానినిబట్టి అర్జునుని తత్త్వమును జెప్పుచున్నాఁడు.

శ్రీ భగవానువాచ:—

కుతస్త్వా కశ్మల మిదం విషమే సముపస్థితమ్।
అనార్యజుష్ట మస్వర్గ్య మకీర్తికర మర్జున॥ 2

శ్రీకృష్ణభగవానుండిట్లనియె:—

అక్కట !, యనార్యులకు, సేవ్య మైనయట్టి,
యమల స్వర్గమున్మనకు దూర మైనయట్టి,
పరువుఁజెఱిచెడు నట్టి, యీ పాడుమమత,
యెట్టు లర్జున ! యబ్బె, నీ కిట్టివేళ ?

తా :—శ్రీకృష్ణుఁ డరుననిస్థితి గమనించి యతనిని యుద్ధమునకు బ్రోత్సాహపఱచుచు నిట్లనుచున్నాఁడు.

'ఓ అర్జున ! నీ కీ సమయమున ఆర్యులకు లేనట్టిదియు, స్వర్గమునకు దూరము చేయునట్టిదియు, అపకీర్తికరమయినదియు నగు యీ హృదయ దౌర్బల్యమెందుకు కలిగెనోయి !'

క్లైబ్యం మాస్మగమః పార్థ ! నైతత్త్వ య్యుపపద్యతే
క్షుద్రం హృదయదౌర్బల్యం త్యక్త్వోత్తిష్ఠ పరంతప॥ 3

విన్నదనమును వీడుము వీరవరుఁడ !
అజ్ఞులకుఁగాని యిద్ది నీయందుఁదగదు
హృదయ దౌర్బల్యమిది నీచ మెంచిచూడ
వదలిదీనిని ఫల్గునా ! వడిగలెమ్మ్మ.

తా :—"పరుల నోడించెడి ఓ యర్జునా ! ఈ దుర్బలహృదయము మిగుల నీచము. అజ్ఞానులకుగాని నీకిది తగదు. నీలోని విన్నదనమునువీడి యుద్ధము చేయుటకు లెమ్ము.

అర్జున ఉవాచ :—

కథం భీష్మమహం సంఖ్యే ద్రోణం చ మధుసూదన
ఇషుభిః ప్రతియోత్స్యామి పూజార్హావరిసూదన॥ 4

అరునుండిటనియె:—

పూజకెంతయు నర్హులై పొలుచుచుండు,
ద్రోణభీష్మ్మల, నెట్టులు, దురమునందు
బాణములచేత శ్రీకృష్ణ ! ప్రతిఘటింతుఁ,
దఱచిచెప్పుము, నాకిది ధర్మమేమొ ?

తా :—"శ్రీకృష్ణ ! భీష్మ ద్రోణులు నాకు పూజనీయులుగదా ! వారి నీయుద్ధ
మున బాణమునెక్కు-పెట్టి యెట్లు చంపఁగలను ? నాకిది ధర్మమగునా ?

గురూ నహత్వాహి మహానుభావాన్
శ్రేయోభోక్తుం భైక్ష్య మపీహలోకే
హత్వార్థకామాంస్తు గురూనిహైవ
భుంజీయ భోగాన్ రుధిరప్రదిగ్ధాన్॥ 5

గురువుల, మహానుభావుల,ఁ గొట్టకుండ
నవనిఁగల్గెడు, భిక్షాన్నమైన, మేలు;
అర్థకాముల, గురువుల, హత్యచేయఁ
బొసఁగు నా రక్తసిక్తాన్న భుక్తికంటె.

తా :—"అర్థకాములయిన గురువులను హత్యచేసినందువలన యీలోకమున గలుగు
రక్తముతోగూడిన కూడు భుజించుటకంటె, మహానుభావులగు గురువులను
సంహరింపకుండ భూమిపై బిచ్చమెత్తుకొనియైన బ్రతుకుట మేలుగా
తలఁచుచున్నాను."

విశే:—గురువులను హింసించుటకుఁ దనవ్యతిరేకతను అర్జునుఁడు దెలుపుచున్నాడు.

నచైతద్విద్మ్మః కతరన్నో గరీయో
యద్వా జయేమ యదివా నో జయేయుః
యానేవ హత్వా న జిజీవిషామ
స్తేఽవస్థితాః ప్రముఖే ధార్తరాష్ట్రాఃll 6

ఎవరి వధియించి, మనలేమెు; ఎదుట, వారె
నిలిచి, రీ, ధార్తరాష్ట్రులు; నేడు, చూడు
మనము వారి జయించుట ఘనమెు; కాక
మనల వారు జయించుట ఘనమెు; యెఱుగ.

తా :—'కృష్ణా! మనము ఎవరిని వధియించి బ్రతికియుండలేమెు, యట్టి దుర్యోధనాదులె మనయెదుట నిలిచియున్నారు. మనము యుద్ధముచేయుటకే నిశ్చయించుకొన్నను విజయము మనకు గలుగునో వారికి గలుగునో చెప్పలేము.

కార్పణ్యదోషోపహతస్వభావః
పృచ్ఛామి త్వాం ధర్మసమ్మూఢచేతాః।
యచ్ఛ్రేయస్స్యా న్నిశ్చితం బ్రూహి తన్మే
శిష్యస్తేఽహం శాధి మాం త్వాం ప్రపన్నంll 7

దైన్యమున, నాస్వభావమా ధైర్యమెడలె,
న్యాయమెఱుగను; గాన; నిన్నడుగుచుంటి
శిష్యుఁడను; దెల్పు; నిజమైన శ్రేయమెదియొ,
ఆశ్రయించితి, బోధింపు, మబ్జనయన!

తా :—'కరుణచే నాహృదయము దుర్బలమైనది. ధర్మమేదో, అధర్మమేదో నిర్ణయింపలేని స్థితిలోనున్నాను. నాకేది శ్రేయమో నీవే నిర్ణయించి తెలుపుము. నేను నిన్నుప్రశ్నించుచున్నాను. నిశ్చయమును నాకుచెప్పుము. నేను నీకు శిష్యునిగా నడుగుదానిని నీవు నాకు బోధింపుము.

నహి ప్రపశ్యామి మమాపనుద్యా
ద్యచ్ఛోక ముచ్ఛోషణ మింద్రియాణామ్
అవాప్య భూమా వసపత్న మృద్ధం
రాజ్యం సురాణామపి చాధిపత్యమ్॥ 8

అవనిపైఁ, బూర్ణ, నిష్కంట కాధిపత్య
మబ్బెనే, నింద్రపదవియు నబ్బెనేని,
చిత్తమును గాల్చుచున్న, యీచింత, నాకుఁ
దొలఁగఁ గలదని, మాధవా ! తలఁపఁజాల."

తా :—"మాధవా ! నా మనస్సును గాల్చివేయుచున్న యీ చింత, నాకు శత్రువ్రు లెవ్వరు లేని సార్వభౌమపదవియబ్బినను, ఇంద్రలోకాధిపత్యమబ్బినను కూడ తొలగిపోఁగలదని నేను తలఁచుటలేదు."

సంజయ ఉవాచ:—

ఏవముక్త్వా హృషీకేశం గుడాకేశః పరంతపః
న యోత్స్య ఇతిగోవింద ముక్త్వాతూష్ణీం బభూవహ॥ 9

సంజయుండిట్లనియె :

ఇవ్విధంబునఁ, విజయుండు, కృష్ణుతోడ
విన్నపముచేసి, మరల గోవిందుఁజూచి
'యుద్ధమొనరింప నే' నని, యొత్తిచెప్పి
పలుక కూరకయుండెను, ఫల్గునుండు.

తా :—సంజయుఁడు అర్జునుని దృఢనిశ్చయమును వివరించుచున్నాడు. 'ఈ విధముగా పలికి శత్రువులను జయించు అర్జునుడు గోవిందునితో 'నేనిక యుద్ధము చేయ'నను దృఢనిశ్చయమును దెలిపి పలుకక యుండెను.

త మువాచ హృషీకేశః ప్రహసన్నివ భారత,
సేనయో రుభయోర్మధ్యే విషీద న్త మిదం వచః॥ 10

రెండుసేనల నడుమ, దా నుండి, యిట్లు
వగలఁబొగిలెడు, నర్జుని వంకజూచి,
గేలి యొనరించు రీతిని, గేశవుండు
పలికెనిట్టులు, భారత వంశతిలక !

తా :—సంజయుఁడు శ్రీకృష్ణుని భావమును ధృతరాష్ట్రునకు దెలుపుచున్నాఁడు.

'యుద్ధభూమిలో ఉభయసేనలమధ్యమునకు వచ్చినపిదప నర్జునుఁడిట్లు విచారము నొందుటనుజూచి కృష్ణుఁడు గేలిచేయురీతిని చిరునవ్వు నవ్వి అర్జునునితో నిట్లనియె.'

శ్రీభగవానువాప :—

అశోచ్యా నన్వశోచ స్త్వం ప్రజ్ఞావాదాంశ్చ భాషసే
గతాసూ నగతాసూంశ్చ నానుశోచ న్తి పండితాః॥ 11

శ్రీకృష్ణభగవానుండిట్లనియె :—

వగవదగనట్టి వారికి వగచె దీవు
పలుకుచున్నావు పండిత వచనములను
వగవకుందురు పండితుల్ బ్రబదికియున్న
వారి కేనియుఁ, జచ్చిన వారి కేని.

తా :—"అర్జునా ! నీవు వగవదగనట్టివారినిగూర్చి వగచుచున్నావు. పండితులవలె శ్రుతిస్మృతులనుగూర్చి చెప్పుచున్నావు. పండితులయినవారు చచ్చినవారి కొఱకు విచారింపరు. బ్రబతికినవారికై వగవకుందురు.

విశే :—ఈ శ్లోకము భగవద్గీతకంతటికి బీజప్రాయమని చెప్పుదురు. గీతాశాస్త్ర మంతయు నీ శ్లోకమున నిమిడియున్నది. ఆత్మ నిత్యముగావున దాని స్థితి గతులనుగురించి పండితులు విచారింపరు.

**న** త్వేవాహం జాతు నాసం న త్వం నేమే జనాధిపాః
నచైవ న భవిష్యామ స్సర్వే **వయ** మతఃపరమ్॥ 12

ఏనులేకుండ నుండిన దెప్పుడులేదు
ఈవు లేకుండ నుండిన దెప్పుడులేదు
ఈనృపాలురు మనమును నెల్లరమును
నుండఁ బోమనుటయుఁ గూడ నుండఁబోదు.

తా :—నేను ఎప్పుడు లేకుండపోను; నీవు ఎన్నడు లేకుండపోవు; ఈరాజులు, మనమందరమును లేకుండుట ఎప్పుడును లేదు.

విశే :—ఆత్మకు చావులేదు. అది నిత్యము. కావున నర్జునుడు భీష్మద్రోణాదులకై విలపించుట తగదని చెప్పుచున్నాఁడు.

దేహినోఽస్మిన్ యథా దేహే కౌమారం యౌవనం జరా।
తథా **దేహా** న్తరప్రా ప్తి ర్ధీర స్తత్ర నముహ్యతి॥ 13

దేహియగు నాత్మ యీ స్థూలదేహమందు
బాల్యమున్ యౌవనము జర బడయునటులె
యన్య దేహముగూడఁ దా నందుచుండుఁ;
గాన ధీరుఁడు వగవఁడు దీని కెప్పుడు.

తా :—"దేహమునుపొందియున్న ఆత్మ యీ స్థూలదేహమునందు బాల్యము, యౌవనము, కౌమారమను మూడుదశలను జెందినట్లుగ మఱియొక దేహమును గూడ చెందును. ధీరులయినవా రీ మార్పునకై వగవరు. మోహమున మునిగిపోరు" అని శ్రీకృష్ణుఁడు చెప్పుచున్నాడు.

మాత్రాస్పర్శాస్తు కౌంతేయ శీతోష్ణ సుఖదుఃఖదాః
ఆగమాపాయినోఽనిత్యా స్తాం స్తితిక్షస్వ భారత ॥ 14

మనకు శబ్దాదివిషయ సంబంధమునను
భువిని శీతోష్ణ సుఖ దుఃఖములు జనించు
సుస్థిరమ్ములు గావివి, యస్థిరములు
ఓర్చుకొను మరునా ! వీని నోర్చు కొనుము.

తా :—'శ్రవణాదీంద్రియములచే గలుగు శబ్దాదులవలన శీతోష్ణములు, సుఖ దుఃఖములు మొదలగు ద్వంద్వములు గలుగుచున్నవి. ఈద్వంద్వములు సంయోగవియోగములు గలిగినవి. అవి అనిత్యములు. కావున వాని నోర్చుకొనుము.'

యం హి న వ్యథయ న్త్యేతే పురుషం పురుషర్షభ
సమదుఃఖసుఖం ధీరం సోఽమృతత్వాయ కల్పతే॥ 15

విషయ సంయోగమునఁగల్గి, వెలయునట్టి
దుఃఖసుఖములు, సమముగాఁ దోఁచుచుండి,
యే మహాధీరవర్య, బాధింపలేవో,
యాతఁడే, మోక్షపదవికి నర్హుడగును.

తా :—'పురుషశ్రేష్ఠుఁడవగు ఓ అర్జునా! విషయసంయోగముచే గలుగు సుఖదుఃఖములను సముగా చూచుచు ఏ పురుషుఁడు బాధపడకుండునో అట్టి పురుషుడే మోక్షపదవికి అర్హుఁడగును.

విశే :—ద్వంద్వములను సహించుకొనుట తితిక్ష యనబడును. అట్టి తితిక్షయే మోక్షమున కంతరంగసాధనము.

నాసతో విద్యతే భావో నాభావో విద్యతే సతః
ఉభయోరపి దృష్టోఽన్త స్త్వనయో స్తత్త్వదర్శిభిః॥ 16

కాయము, నశించు, నిత్యమ్మ గాదు గాన;
నాత్మ, నశియింప, దదియె నిత్యమ్మ గాన;
తత్త్వ దర్శను, లీ, రెంటి తత్త్వములను
దేట తెల్లముగా, మది దెలిసి యుండ్రు.

**తా** :—'అనిత్యములయిన దేహాదులు నశించునవి. నిత్యమయిన ఆత్మకు నాశనము లేదు. తత్త్వము నెఱిగినవారు ఈ రెండువిషయములను బాగుగ నెఱిగి యుందురు.'

**విశే** :—'సత్', 'అసత్' అను రెంటియొక్క తత్త్వము ఇందు చెప్పబడినది. 'దేహి సత్యము - దేహాదులు మిథ్య'

అవినాశి తు తద్విద్ధి యేన సర్వమిదం తతమ్
వినాశ మవ్యయ స్యాస్య న కశ్చి త్కర్తు మర్హతి॥ 17

సర్వజగమున, నెయ్యది, పర్వియుండు
నది, నశింపనిదని, నీవు, మది నెఱుగుము;
అట్టి దీనిని, శాశ్వతమైనదాని,
నాశనమొనర్ప జాలియున్నాఁ, డెవండు ?

**తా** :—'మనకంటి కగపడు ఈ జగమంతయు నొక్కదానిచే వ్యాపింపబడి యున్నది. అదొక్కటియే నాశనములేనిది. అట్టి నాశనములేనిది, నిత్యమయిన దానికి నాశము తలపెట్టుట కెవ్వరును సమర్థులుగారు.'

**విశే** :—దేహి నిత్యమని చెప్పబడినది. దాని పరిమాణము వివరింపబడుచున్నది.

అంతవంత ఇమే దేహాః నిత్యస్యోక్తా శ్శరీరిణః,
అనాశినోఽప్రమేయస్య తస్మా ద్యుధ్యస్వ భారత॥ 18

ఏ ప్రమాణమ్మ్మచేతను, నెఱుకపడని
యాత్మ్మ, నిత్యంబు, చెడనిది, యది ధరించు
నీ శరీరమ్మ్మలెల్ల, నశించునండ్రు;
గాన, లెమ్మ్మంక, నర్జునా ! గడఁగు, మనికి.

తా :—"అర్జునా ! ఏ ప్రమాణముచేతను తెలియరానిదగు ఆత్మ్మ నిత్యమయినది. నాశములేనిది. ఆ ఆత్మ్మ ధరించు శరీరములు మాత్రము నశించునుకావున నీవు లేచి యుద్ధముచేయుటకు పూనుము."

య ఏనం వేత్తి హన్తారం యశ్చైనం మన్యతే హతం
ఉభౌ తౌ న విజానీతో నాయం హన్తి న హన్యతే ॥ 19

ఎవ్వఁ, డీ, యాత్మ్మ, చంపునంచెంచు, నతఁడు,
ఎవ్వఁ, డీ, యాత్మ్మచచ్చు నంచెంచు, నతఁడు,
వీర లిరువురు, దెలియని వారు, జగతిఁ;
జంపదీయాత్మ్మ, మఱియును జంపఁబడదు.

తా :—'ఈ ఆత్మ్మచంపునని యెంచువాఁడును; ఆత్మ్మచంపఁబడునని తలఁచు వాఁడును ప్రపంచములో నీయిరువురును తెలియనివారే. ఆత్మ్మచంపదు, చంపఁబడదు.'

న జాయతే మ్రియతే వా కదాచి
న్నా యం భూత్వా భవితా వా న భూయః।
అజో నిత్య శ్శాశ్వతోఽయం పురాణో
న హన్యతే హన్యమానే శరీరే॥ 20

ఆత్మ నిత్యమ్మ సత్య మ్మనాది గానఁ
బుట్టఁబోదది మఱియును గిట్టఁబోదు
కలిగినది కాదు; మఱియుఁగాఁ గలదికాదు;
చంపఁబడినను దేహమ్మ, చావదాత్మ.

తా :—'ఆత్మ నిత్యము, సత్యము, అనాదియైనది. కావున దానికి, పుట్టుట గిట్టుట యనునవి లేవు, అది కలిగినదికాదు, కాగలదికూడకాదు. దేహము చంపఁబడినను ఆత్మకు చావులేదు.

వేదావినాశనం నిత్యం య ఏన మజ మవ్యయమ్
కథం స పురుషః పార్థ! కం ఘాతయతి హ న్తి కమ్॥ 21

ఓయము జన్మంబు మఱియు నాశనములేని
నిత్యమీ యాత్మయని మదిన్ దెలియువాఁడు
ఎవనిచే నెట్లుతాను వధింపఁబడును?
ఎవని దానైన నెట్లు వధింపఁగలఁడు?

తా:—"అర్జునా! జన్మము, ఓయము, నాశనములేనిదని ఆత్మనెఱిఁగినవాఁడు ఎవరి చేతనయిన తాను వధింపఁబడుటగాని, ఎవరినైన తాను వధించుటగాని యెట్లు జరుగును?"

వాసాంసి జీర్ణాని యథా విహాయ
నవాని గృహ్ణాతి నరోఽపరాణి
తథా శరీరాణి విహాయ జీర్ణా
న్యన్యాని సంయాతి నవాని దేహీ॥ 22

ప్రాతబట్టల నెల్లను బాఱవైచి
క్రొత్తవానిని ధరియించుకొనెడునట్లు
దేహి జీర్ణించియున్నట్టి దేహములను
వీడి తాఁ గ్రొత్తలౌ వాని గూడుచుండు.

తా :—'మాసినబట్టలను మార్చివేసి క్రొత్తవానిని ధరియించినట్లుగా, ఆత్మ యీ జీర్ణించిపోయిన దేహములను వదలి క్రొత్తలయిన శరీరములను ధరించును.

నైనం ఛిన్దన్తి శస్త్రాణి నైనం దహతి పావకః।
న చైనం క్లేదయన్త్యాపో న శోషయతి మారుతః॥ 23

శస్త్ర మాత్మను ఖండింపఁ జాలకుండు
జ్వాలనుఁ డాత్మనుగాల్పంగఁ జాలకుండు
గాలి యాత్మను నెండింపఁ జాలకుండు
జలము లాత్మను దడుపంగఁ జాలకుండు.

తా :—'ఆత్మను శస్త్రములు ఖండింపలేవు. అగ్ని ఆత్మను దహింపజేయలేదు. గాలి దాని నెండింపలేదు. జలములు ఆత్మను తడుపనులేవు.'

అచ్ఛేద్యోఽయమదాహ్యోఽయమక్లేద్యోఽశోష్య ఏవ చ।
నిత్యస్సర్వగతఃస్థాణురచలోఽయంసనాతనః॥ 24

నాన, దెండదు, కాలదు, నఱుక్కఁబడదు,
సర్వమునఁ బర్వియుండు, నాశనము గనదు,
అచల, మీ, యాత్మ మఱియు ననాదిసుమ్మ,
ఒక్క విధమున, నెప్పుడు, నొప్పుచుండు.

తా :—ఆత్మస్వరూపము నింకను వివరించి చెప్పుచున్నాఁడు.

'ఆత్మ నానదు. కొలదు. ఎండదు. నఱుక్కఁబడదు. అంతట వ్యాపించి యుండి నాశనము లేనిది, అచంచలమయినది, అనాది యయినది, ఎప్పుడు నొకేవిధమున నుండును.'

అవ్యక్తోఽయమచింత్యోఽయమవికార్యోఽయముచ్యతే
తస్మాదేవం విదిత్వైనం నానుశోచితుమర్హసి॥ 25

జ్ఞాన, కర్మేంద్రియములకుఁ గానరాక,
మనసునకుఁగూడ జిక్కక, తనరుచుండు
ననుచు, శ్రుతులందుఁజెప్పు, నీ, యాత్మనెఱిగి
పార్థ ! వగవకయుండుట, పాడిసుమ్మ.

తా :—అర్జునా ! జ్ఞానేంద్రియములకుగాని, కర్మేంద్రియములకుగాని కానరాక, మనసునకుగూడ చిక్కక యుండునని శ్రుతులలో ఈ ఆత్మనుగురించి చెప్పినారు. అటువంటి దానినెఱిగి నీవీ విచారమును మానుట న్యాయము.

అథ చైనం నిత్యజాతం నిత్యం వా మన్యసే మృతమ్
తథాపి త్వం మహాబాహో నైవం శోచితు మర్హసి॥ 26

పుట్టు, నీ, యాత్మ, నిత్యమున్, గిట్టుననుచుఁ
దథ్యముగ, నీవు, మనసునఁ దలఁతువేని,
అప్పుడును గూడ, నివ్విధి, నొప్పుదొఱగి,
పార్థ ! వగచుచునుండుట, పాడిగాదు.

తా :—"పార్థ ! ఈ ఆత్మకు చావుపుట్టుకలు గలవని నీవు నమ్మినప్పటికిని నీవు విచారింపవలసిన పనిలేదు, పుట్టుచు చచ్చుచు నుండెడి దేహమునే ఆత్మగా తలచినను విచారము తగదు."

జాతస్య హి ధ్రువో మృత్యు ర్ధ్రువం జన్మ మృతస్య చ।
తస్మా దపరిహార్యేఽర్థే నత్వం శోచితు మర్హసి॥ 27

జన్మమెత్తినవాఁడెల్లఁ, జచ్చి తీఱు,
గిట్టువాఁడెల్ల మఱలను బుట్టితీఱు
నిట్టి, తప్పని విషయమం, దిట్లు, నీవు
పార్థ ! వగచుచునుండుట, పాడిగాదు.

తా :—'అర్జునా ! పుట్టినవాఁడెల్ల చచ్చితీఱును. చచ్చినవాఁడెల్ల మఱల పుట్టి తీరును. చావుపుట్టుకలను నీవు నమ్మినపుడు, అవి తప్పింపరాని విషయము లని యెఱిగికూడ వానికై యింతగా విచారపడుట తగదు.

అవ్యక్తాదీని భూతాని వ్యక్తమధ్యాని భారత
అవ్యక్తనిధనాన్యేవ తత్ర కా పరిదేవనా॥ 28

ఆదిలోఁ గనఁబడకుండు; నంతమందుఁ,
గనఁబడకపోవు; నడుమను గానవచ్చు;
నిట్టిదని, భూతముల, గతి, నెఱిఁగికూడఁ
బార్థుఁడా! దీనికై యింత వగవనేల?

తా :—'అర్జునా! ఈ భూతములు (మనకు గనఁబడునవి) నడుమ మాత్రమే మనకు గన్పించుచున్నవి. వీని కాదియేమో మనకు తెలియదు. అట్లే వాని యంతమును మనకు దెలియరానిది. ఈ భూతములగతి యిట్టిదని యెఱిఁగి కూడ దీనికై యింతగా నీవు విచారపడుట తగదు.'

ఆశ్చర్యవత్పశ్యతి కశ్చిదేన
మాశ్చర్యవ ద్వదతి తథైవ చాన్యః
ఆశ్చర్యవచ్చైన మన్యశ్శృణోతి
శ్రుత్వాప్యేనంవేద నచైవ కశ్చిత్॥ 29

అబ్బురమ్మని, కొంద,ఱీ, యాత్మఁ,గంద్రు,
అబ్బురమ్మని, కొంద,ఱీ, యాత్మ,నంద్రు,
అబ్బురమ్మని, కొంద,ఱీ, యాత్మ,వింద్రు,
తెల్లముగ, దీని, నెవ్వారు, తెలియకుంద్రు.

తా :—'ఈ ఆత్మనుగురించి పలువురు పలువిధములుగ జెప్పుదురు. కొందఱు దీని నాశ్చర్యముగ జూతురు. కొందఱు ఇది ఆశ్చర్యమైనదని చెప్పుదురు. మఱి కొందఱిది యబ్బురమైనదని విందురు. కాని వాస్తవముగ నెవ్వరును ఆత్మ స్వరూపమిట్టిదని యెఱిఁగినవారు లేరు.'

దేహీ నిత్యమవధ్యోఽయం దేహే సర్వస్య భారత
తస్మా త్సర్వాణి భూతాని న త్వం శోచితు మర్హసి॥ 30

ఎల్ల దేహమ్ములును సంహరింపఁబడిన
నాత్మమాత్ర మవధ్యమై యలరుగాన
నస్థిరములైన యట్టి దేహములఁగూర్చి
పార్థ! వగచుచునుండుట పాడిగాదు.

తా :—'పార్థ! దేహములన్నియు సంహరింపఁబడినను ఆత్మమాత్రము చంప బడనిదై శాశ్వతముగ నుండును. అస్థిరములయిన దేహములనుగురించి నీవు విచారించుట న్యాయముగాదు.'

స్వధర్మ మపి చావేక్ష్య న వికమ్పితు మర్హసి।
ధర్మ్యాద్ధి యుద్ధాచ్ఛ్రేయోఽన్యత్ క్షత్రియస్య న విద్యతే॥ 31

మఱియు నర్జున! నీస్వధర్మమ్ముఁగూర్చి
తలఁచినను గూడఁదగదిట్లు తల్లడిలఁగ
క్షత్రియున కెన్న ధర్మసంగరముకంటె
నుర్వి శ్రేయఃపథమ్ము వే ఱొండుగలదె?

తా :—'అర్జునా! ఇంకొక కారణముచేగూడ నీవు విచారించుట తగదు. నీ స్వధర్మము నాలోచింపుము. నీవు క్షత్రియుఁడవు. ధర్మయుద్ధము చేయుట క్షత్రియునకు స్వధర్మము. స్వధర్మమగు యుద్ధము చేయుటకంటె నింకొక శ్రేయఃపథము క్షత్రియునకు లేదు.

యదృచ్ఛయా చోపపన్నం స్వర్గద్వార మపావృతమ్
సుఖినః క్షత్రియాః పార్థ లభన్తే యుద్ధ మీదృశమ్॥ 32

పాఱఁదెఱచిన సురపుర ద్వారమనఁగ
నప్రయత్నముచేఁ గన్న యట్టియుద్ధ
మేమహారాజులకుఁ గల్గు నిద్ధరిత్రి
వారెపో భాగ్యవంతులు పాండుపుత్ర !

తా :—"పార్థ ! ఈ భూమిపై నే మహారాజులకు యుద్ధ మయాచితముగ ప్రాప్తించునో, వారి భాగ్యము కొనియాడదగినది. అప్రయత్నముచే లభించిన యుద్ధము తెఱచియుంచిన స్వర్గద్వారమునకు పోల్పదగి ది.

అథ చేత్త్వ మిమం ధర్మ్యం సంగ్రామం న కరిష్యసి
తతస్స్వధర్మం కీర్తిం చ హిత్వా పాప మవాప్స్యసి॥ 33

ధర్మ్యసమ్మతమై నీకుఁ దగినయట్టి
సమరమును దీనినీవింక సలుపవేని
నీ స్వధర్మ ఫలమ్మును నీయశమ్మ
పోవుటయెగాక పాపమ్మ పొందునిన్ను.

తా :—'ఈ యుద్ధము నీకు ధర్మ్యసమ్మతమైనది, నీవు చేయదగినది. ఈ యుదమును నీవు చేయకపోయినచో నీ స్వధర్మమును నీవు చేయనివాఁడవగుదువు. నీకు కీర్తి పోవును. అంతియేగాక నిన్ను పాపము పొందును.

అకీర్తిం చాపి భూతాని కథయిష్యన్తి తేఽవ్యయామ్
సంభావితస్య చాకీర్తి ర్మరణా దతిరిచ్యతే॥ 34

నీకు నపకీర్తి స్థిరముగా నిలిచిపోవు
నెవరినోటను జూచిన నిదియె యుండు
గౌరవమ్మ్మగ బ్రబికిన ఘనునకింక
నింతకంటెను మించిన మృత్యువున్నె ?

తా :—'యుద్ధమును మానితివన్న అపకీర్తి స్థిరముగా నిలిచిపోవును. అందఱును నిన్నుగుఱించి చెప్పుకొందురు. గౌరవముగ బ్రతికిన ఘనునకు అపకీర్తి పాలగుటకంటె వేఱుమరణము కావలెనా ?'

భయాద్రణా దుపరతం మన్యన్తే త్వాం మహారథాః
యేషాం చ త్వం బహుమతో భూత్వా యాస్యసి లాఘవమ్ ॥

ఏ మహారథు, లిప్పుడు, నిన్, హెచ్చుగాను
మెచ్చుచుందురొ, వారె, వివ్వచ్చ ! నీవు
బవరమునకును జంకిన, పందవనుచు,
నెంచి, చులకనగాఁ జూతు, రింక, నిన్ను.

తా :—'అర్జునా ! మహారథులయిన వారందఱు నిన్ను గొప్పగా చెప్పుకొను చున్నారు. వారలే నిన్ను యుద్ధమునకు జంకిపోయిన పిరికిపందవని ఎంతో చులకనగ నిన్ను చూతురు. నిన్నుగురించి చెప్పుదురు.

అవాచ్యవాదాంశ్చ బహూన్ వదిష్యన్తి తవాఽహితాః
నిన్దన్త స్తవ సామర్థ్యం తతో దుఃఖతరం ను కిమ్॥ 36

నీ పరాక్రమములనెల్ల, నీదు రిపులు,
మించి, పరిపరిగతుల దూషించుచుండ
నకట ! యనరాని మాటల, నాడుచుండ
వినుటకంటెను, దుఃఖమ్మ్మ, వేఱుకలదె ?

తా :—'నీ శత్రువులు నీ పరాక్రమమును పరిపరివిధములుగ దూషించుచుండగ, అనరాని మాటల ననుచుండగ వానిని వినుటకంటె వేఱు దుఃఖము కావలయునా ?

హతో వా ప్రాప్స్యసి స్వర్గం జిత్వా వా భోక్ష్యసే మహీమ్
తస్మా దుత్తిష్ఠ కౌన్తేయ యుద్ధాయ కృతనిశ్చయః॥ 37

పార్థ ! చంపంగఁబడితివా, స్వర్గమబ్బుఁ
బోర, గెల్చితివేని, భూభోగమబ్బుఁ,
గానఁ, గృతనిశ్చయుండవై, కడఁకతోడ,
బవరమొనరింపఁ, గౌంతేయ ! వడిగ, లెమ్మ్మ.

తా :—'అర్జునా ! యుద్ధమున జచ్చితివా ? వీరస్వర్గము నలంకరింతువు. కాక నీవే యుద్ధమున గెలిచినచో రాజ్యభోగము లభించును. ఎట్లయిన మేలె; కావున నీవు నిశ్చయముతో యుద్ధముచేయుటకు సిద్ధపడుము.'

సుఖదుఃఖే సమే కృత్వా లాభా లాభౌ జయాజయౌ
తతో యుద్ధాయ యుజ్యస్వ నైవం పాప మవాప్స్యసి॥ 38

కన్నసుఖమును, మఱియు దుఃఖమ్మ్మగన్న,
జయముఁగన్ననను, మఱి, యపజయముఁగన్న
గన్నలాభమ్మ్మ, నష్టముంగన్నఁ, బార్థ !
గనుచు సమముగఁ, బోరుము, గాంచ వఘము.

తా :—'సుఖదుఃఖములను, జయాపజయములను, లాభనష్టములను లెక్కచేయక అర్జునా ! నీవు సమబుద్ధితో యుద్ధముచేయ నారంభించినచో నీకేపాపమును గలుగదు.'

ఏషా తేఽభిహితా సాంఖ్యే బుద్ధిర్యోగే త్విమాం శృణు
బుద్ధ్యా యుక్తో యయా పార్థ కర్మబన్ధం ప్రహాస్యసి॥ 39

ఎట్టిబుద్ధికి, నాత్మ్మ, దా, నెఱుకపడునో,
యట్టి సాంఖ్యమ్మ్మఁజెప్పితి, నెట్టిబుద్ధి
కలిగినన్, గర్మ్మబంధమ్మ్మ తొలఁగఁగలదో,
యట్టి, యోగమ్మ్మఁ, జెప్పెద, నాలకింపు.

తా :—'అర్జునా ! ఇంతవఱకు ఆత్మ్మ నెఱుగుటకు సాధనమగు సాంఖ్యమును బోధించితిని. ఇకమీఁదట కర్మ్మబంధము తొలగుటకు సాధనమగు యోగమును బోధచేసెదను ఆలకింపుము.

నేహాభిక్రమనాశోఽస్తి ప్రత్యవాయో న విద్యతే
స్వల్పమప్యస్య ధర్మస్య త్రాయతే మహతో భయాత్॥ 40

ఇట్టియోగాన నగు కర్మ మెప్పుడుఁ జెడదు;
దీన నపచారముండదు, దీనిఁ బట్టి
కొంచెముగ నాచరించినన్, గొప్పదైన
సంసృతిభయమ్మునుండి, రక్షణము గలుగు.

తా :—ఇట్టి యోగమునగు కర్మమెప్పుడుచెడదు. దీనివలన నపచార ముండదు. దీనిని కొంచెముగ నాచరించినను పుట్టుకయను గొప్పభయమునుండి రక్షింప బడుదురు.

వ్యవసాయాత్మికా బుద్ధి రేకేహ కురునన్దన
బహుశాఖా హ్యవన్తాశ్చ బుద్ధయోఽవ్యవసాయినామ్॥ 41

అర్జునా ! నిశ్చయాత్మకమైనబుద్ధి,
యొక్కరీతిని బరఁగుచు నుండుఁగాని,
నిశ్చయములేని బుద్ధు లనేకగతుల,
వసుధ శాఖోపశాఖలఁ బర్వుచుండు.

తా :—'అర్జునా! నిశ్చయముగల్గిన బుద్ధి యొక్కటిగఁ బ్రకాశించుచుండును. నిశ్చయములేని బుద్ధు లనేకగతులుగ శాఖోపశాఖలుగ నొప్పుచుండును.

యామిమాం పుష్పితాం వాచం ప్రవద న్త్యవిపశ్చితః
వేదవాదరతాః పార్థ నాన్య దస్తీతి వాదినః॥ 42
కామాత్మాన స్స్వర్గపరాః జన్మ కర్మఫలప్రదామ్
క్రియావిశేషబహుళాం భోగైశ్వర్య గతిం ప్రతి॥ 43
భోగైశ్వర్యప్రసక్తానాం తయాఽపహృతచేతసామ్
వ్యవసాయాత్మికా బుద్ధి స్సమాధౌ న విధీయతే॥ 44

వేదములు యర్థవాదమున్ విప్పిచెప్పి
నాకమునుమించు సుఖము లేదనుచుఁ దెలిపి
యీషణత్రయ కాములై యెఱుక లేక
వివిధకర్మకలాపమున్ వృద్ధిపఱచి
జన్మకర్మములకు నీడ్చి జనులనెల్ల
భోగపరులుగఁ జేసెడి మూఢజనుల
పూలఁబోలిన పలుకుల పొలుపుఁగాంచి
మోసపోవుచునుండెడి భోగులకును
బొసఁగునె సమాధినిశ్చయ బుద్ధి? పార్థ!

తా :—పార్థ! సమాధినిశ్చయబుద్ధి కలుగుట సులభముకాదు. మూఢజనులు పూలనుబోలిన మెత్తనిమాటలతో వేదముల యర్థమునుజెప్పి, స్వర్గమును మించిన సుఖము లేదనిచెప్పి ఈషణత్రయమున కోరిక గలవారై కర్మకలాప మును బెంచి జనులనందఱను జన్మకర్మములకు నీడ్చి భోగపరులుగ జేయు చున్నారు. ఆ మెత్తని మాటలకు మోసపోయిన భోగులకు సమాధి నిశ్చయబుద్ధి యెట్లుగలుగును?

త్రైగుణ్యవిషయా వేదాః నిస్త్రైగుణ్యో భవార్జున
నిర్ద్వన్ద్వో నిత్యసత్త్వస్థో నిర్యోగక్షేమ ఆత్మవాన్॥ 45

వేదములు దెల్పుఁ ద్రైగుణ్య విషయములను
ద్వంద్వములనోర్చి నిత్య సత్త్వస్థుఁడవయి
యోగమును క్షేమ మనుమాట నుడిగి నీవు
వీడి త్రిగుణమ్ములను బ్రహ్మవిదుఁడ వగుము.

తా :—'అర్జునా! వేదములు తెల్పుచున్న త్రిగుణములను నీవువిడచి, ద్వంద్వము లకు అతీతుడవయి, యోగము, క్షేమమనుమాట వదలి, నిత్య సత్త్వస్థుడ వయి నీవు బ్రహ్మము నెఱిఁగినవాఁడవగుము.'

యావానర్థ ఉదపానే సర్వత స్సంప్లుతోదకే
తావాఁ సర్వేషు వేదేషు బ్రాహ్మణస్య విజానతః। 46

అంతటను నీరు పూర్ణమై యలరుచుండ
నెంతఫలకారియై నూయి, యెసగఁగలదొ;
బ్రహ్మవిదుఁడయి, పరఁగెడు బ్రాహ్మణునకు
సర్వవేదమ్మ, లంతయే సాయపడును.

తా:—'అంతటను నీరు సమృద్ధిగా దొరకుచున్నప్పుడు నూయియొక్క యుపయోగ మేమి యుండును? అట్లే బ్రహ్మము నెఱిఁగిన బ్రాహ్మణునకు వేదములు గూడ నంతమాత్రమే సాయపడును.'

కర్మణ్యేవాధికారస్తే మాఫలేషు కదాచన।
మాకర్మఫల హేతుర్భూ ర్మాతే సఙ్గోఽస్త్వకర్మణి॥ 47

కర్మమొనరింప, నీ, వధికారి, గాని,
ఫలమునకుఁగాదు; కావున, ఫలముఁగోరి
యాచరింపకు, గర్మ; మట్లనుటవలనఁ
గర్మమును, జేయకుండుటగాదు, పార్థ!

తా:—పార్థ! కర్మనుచేయుటకు మాత్రము నీకధికారమున్నది. ఫలమునకు నీకెట్టి యధికారములేదు. కావున నీ వే కర్మమొనరించినను ఫలముగోరి చేయకు. అట్లని కర్మమును చేయుటయే మానరాదు.

యోగస్థఃకురుకర్మాణి సఙ్గం త్యక్త్వా ధనఞ్జయ।
సిద్ధ్యసిద్ధ్యోస్సమో భూత్వా సమత్వం యోగ ఉచ్యతే॥ 48

అబ్బినను, సిద్ధి, మఱి, యది యబ్బకున్న,
సమముగా బుద్ధిఁ జూచుచు, సంగ, మెడలి,
కర్మములఁ, జేయవలయు, యోగాననుండి;
యట్టి సమబుద్ధినే, యోగమంద్రు, పార్థ!

తా:—అర్జునా! సిద్ధి పొందినను, పొందకపోయినను సమబుద్ధితో జూచుచు సంగమును వదలి కర్మలను యోగముననుండి చేయవలయును. జయాపజయములు సిద్ధించుట సిద్ధిలేకపోవుటయందు సమానమగు బుద్ధినిగలిగి యుండుటనే యోగమందురు.

దూరేణ హ్యావరం కర్మ బుద్ధియోగా ద్ధనంజయ ।
బుద్ధౌ శరణ మన్విచ్ఛ కృపణాః ఫలహేతవః॥ 49

కామ్య కర్మము, బుద్ధియోగముననుండి
దూరమగుట, నికృష్టమున్, దూషితమ్ము,
కామ్యకర్మలు, దైన్యమున్ గాంత్రు, గాన,
బుద్ధియోగమ్ము నాశ్రయింపుము, కిరీటి !

తా:—'ధనంజయ ! కామ్యమగు కర్మము (అనగా ఫలము గోరిచేయుట) బుద్ధి యోగమునకు దూరమగుటయే. అది నికృష్టము. దూషింపబడునది. కామ్య కర్మలు చేసినవారు మిక్కిలి దైన్యమును పొందుదురు. కావున నీవు బుద్ధి యోగము నాశ్రయింపుము.'

బుద్ధియుక్తో జహాతీహ ఉభే సుకృత దుష్కృతే ।
తస్మాద్యోగాయ యుజ్యస్వ యోగః కర్మ సు కౌశలమ్॥ 50

బుద్ధియోగమ్మచేతను, గొలుచువాఁడు,
వదలియుండును, బుణ్యపాపములు రెండు,
గానఁ, గడఁగుము, బుద్ధియోగమున, కీవు,
కర్మములయందు, నిద్ధియే, కౌశలంబు.

తా:—బుద్ధియోగముచే నొప్పువాఁడు పుణ్యపాపములను రెంటిని వదలియుండును. కావున నీవు కర్మములలో బుద్ధియోగమునకే !పూనుకొనుము. !అదియే తెలిపిగల పని.

కర్మజం బుదియుక్తాహి ఫలం త్యక్త్వా మనీషిణః
జన్మబంధ వినిర్ముక్తాః పదం గచ్ఛ న్త్యనామయమ్ ॥ 51

బుద్ధియోగ మొన్మనర్చెడు బుద్ధిమంతు
లెల్లరును; గర్మఫలముల నెల్లవీడి,
జన్మబంధవిముక్తులై, సర్వదుఃఖ
విరహితంబగు పదమున, వెలయఁగలరు.

తా:—బుద్ధియోగము నొనర్చెడు బుద్ధిమంతు లెల్లరును కర్మఫలములను వదలి, జన్మబంధమునుండి విముక్తి పొందినవారై, ఎట్టి దుఃఖములు లేని స్థానమున ప్రకాశించు చుందురు.

యదా తే మోహకలిలం బుద్ధి ర్వ్యతితరిష్యతి
తదా గంతాసి నిర్వేదం శ్రోతవ్యస్య శ్రుతస్య చ ॥ 52

మోహకలుషంబు నెపుడు నీ బుద్ధి దాఁటు,
నపుడు, వినఁదగియున్నట్టి యర్థమందు,
నంతవఱకును వినియున్న యర్థమందు,
నబ్బురంబగు వైరాగ్య మబ్బుఁ, బార్థ!

తా:—'పార్థ! నీ బుద్ధి మోహమనెడి కలుషము నెపుడు దాటునో, యపుడు వినదగిన యర్థమునందును, అంతవఱకు వినియున్న యర్థమందును నాశ్చర్యమగు వైరాగ్యమబ్బును.

శ్రుతి విప్రతిపన్నాతే యదా స్థాస్యతి నిశ్చలా
సమాధా వచలా బుద్ధి స్తదా యోగ మవాప్స్యసి॥ 53

వేదశాస్త్రోపదేశముల్ వినుటవలనఁ
జలనమొందిన, నీబుద్ధి, చలన ముడిగి,
స్థిరత నెపుడు సమాధిలోఁ జెందు, నపుడు
పార్థుఁడా ! యోగసిద్ధిని బడయుదీవు.

తా:—నీబుద్ధిచలనము వేదశాస్త్రోపదేశములు వినుటవలన స్థిరత్వమునొంది ఎప్పుడు సమాధిస్థితి నొందునో అప్పుడు నీవు యోగసిద్ధిని పొందుదువు.

అర్జున ఉవాచ:—

స్థితప్రజ్ఞస్య కా భాషా ? సమాధిస్థస్య కేశవ
స్థితధీఃకిం ప్రభాషేత ? కిమాసీత వ్రజేత కిమ్ ? 54

అనిన నర్జునుం డిట్లనియె.

మాధవా ! నాకుఁ దెలుపు సమాధియందుఁ
బరఁగుచుండెడు నా స్థితప్రజ్ఞు నెఱుఁగు
గుఱుతు లెయ్యవి ? యతఁ డెట్లు కూరుచుండుఁ ?
బలుకునెయ్యది ? దేనిని బడయు నతఁడు ?

తా:—స్థితప్రజ్ఞునుగూర్చి మాధవుఁడు పలుకుచుండుటవిని యర్జునుఁడిట్లనియె.
"మాధవా ! సమాధిస్థితియందుండు స్థితప్రజ్ఞుని తెలియదగిన గుర్తు లెయ్యవి ?
ఆతఁడెట్లు కూరుచుండును ? ఏమి పలుకును ? దేనిని పొందును ?"

విశే:—యోగఫలము సిద్ధించుటకు స్థితప్రజ్ఞ ముఖ్యమని యెఱిగి అర్జునుఁడు దానిని గూర్చి ప్రశ్నించుచున్నాఁడు. ఎట్టివారినైనను గుర్తెరుగుటకు వాచిక, కాయిక వ్యాపారములు ముఖ్యములను సామాన్యన్యాయ మిట పాటింపఁబడినది.

శ్రీ భగవానువాచ:—

ప్రజహాతి యదా కామాన్ సర్వాన్ పార్థ మనోగతాన్ ।
ఆత్మన్యే వాత్మనా తుష్టః స్థితప్రజ్ఞస్తదోచ్యతే ॥ 55

శ్రీ కృష్ణభగవానుం డిట్లనియె:—

ఆత్మయగు బ్రహ్మమందుఁ దా నాత్మచేత
నతిశయంబగు నానంద మందుచుండి
మదిని గామమ్ములెల్లను వదలువాని
ధార్య లవనిన్ స్థితప్రజ్ఞుఁడంద్రు పార్థ!

తా:—స్థితప్రజ్ఞుని లక్షణములను శ్రీకృష్ణుఁడర్జునున కిట్లువివరించి చెప్పుచున్నాఁడు. 'పార్థ! మనోగతము లయిన కామముల నన్నిటిని విడిచిపెట్టి ఎవడు ఆత్మ స్వరూపమునందు సంతుష్టి చెందునో, అతడు స్థితప్రజ్ఞుడు.'

విశే:—సకల కామములని చెప్పుటచే భార్య, పుత్త్రులు, ధనము లను ఈషణత్రయ ములను నభిప్రాయ మిమిడియున్నది. స్థితప్రజ్ఞుని బాహ్యలక్షణములు ముఖ్యముగావనియు, మానసికస్థితి యొక్కటియే ముఖ్యమనియు శ్రీకృష్ణుఁడు తరువాతి శ్లోకములలో వివరించు చున్నాడు.

దుఃఖే ష్వనుద్విగ్నమనా స్సుఖేషు విగతస్పృహః ।
వీతరాగభయక్రోధః స్థితధీ ర్ముని రుచ్యతే॥ 56

కలుగు దుఃఖమ్ములకు, మదిఁ గలఁగకుండఁ,
బొందు సుఖములకును, మదిఁ, బొంగకుండఁ,
గోప, రాగ, భయమ్ముల గొనని, మునిని,
ధార్య, లవనిన్, స్థితప్రజ్ఞు, డంద్రు, పార్థ!

తా:—తనకు గలిగిన దుఃఖములకు మనస్సు కలతఁజెందని వాఁడును, కలిగిన సుఖ ములకు మనసులో నుబ్బిపోకుండ నుండువాడును, అనురాగము, భయము క్రోధము చెందని మునిని స్థితప్రజ్ఞుఁడని చెప్పుదురు.

విశే:—దుఃఖములు ఆధ్యాత్మికము, ఆధిదైవికము, ఆదిభౌతికము అనునవి. సుఖము లనగా ప్రకృచ్ఛందన వనితాది సుఖములు.

యస్సర్వత్రా నభిస్నేహ స్తత్తత్ప్రాప్య శుభాశుభమ్।
నాభినన్దతి న ద్వేష్టి తస్య ప్రజ్ఞా ప్రతిష్ఠితా॥ 57

ధరణి, నన్నిటఁ, దాఁ, దటస్థముగనుండి,
శుభముగల్గినఁ, బ్రీతిని జూపకుండి,
అశుభమబ్బిన, ద్వేషమ్మ్న, నందకుండు
నతని, ప్రజ్ఞనె, సుస్థితమండ్రు, పార !

తా:—'అర్జునా ! అన్నిటియందును ఎవడు దటస్థముగనుండి శుభాశుభములు సంభవించినపుడు ప్రీతిని చెందకుండను, ద్వేషముపొందకుండ నుండునో అట్టివానిని స్థితప్రజ్ఞుడందురు.

యదా సంహరతే చాయం కూర్మోఽంగానీవ సర్వశః
ఇన్ద్రియాణీన్ద్రియార్థేభ్య స్తస్య ప్రజ్ఞా ప్రతిష్ఠితా॥ 58

అన్నివైపులఁ బర్విన, యంగములను,
నీడ్చుకొను, కూర్మమునుఁబోలె, నింద్రియముల,
నెల్లవిషయమ్మ్నలందుండి, యీడ్చుకొనెడు
నతనిప్రజ్ఞనె, సుస్థితమండ్రు, పార్థ !

తా:—"పార్థ ! వ్యాపించియుండు ఇంద్రియములన్నిటిని తాబేలు ముడుచుకొను విధమున ఎవడు తన యవయవములను విషయసుఖములనుండి మఱలింప గలుగునో అతని ప్రజ్ఞను స్థిరమైనదిగ చెప్పుదురు."

విశే.—ఇంద్రియములన శ్రోత్రాది ఇంద్రియములు, విషయములన శబ్దాది విషయములు. నేర్పుగా ఇంద్రియముల నెవరు నిగ్రహింపగలుగుదురో వారినే స్థితప్రజ్ఞులని చెప్పుదురు.

విషయా వినివర్తన్తే నిరాహారస్య దేహినః
రసవర్జం రసోఽప్యస్య పరం దృష్ట్వా నివర్తతే ॥ 59

వీడినన్ దిండి, విషయముల్ వీడుఁగాని;
విషయముల వాంఛ, దేహిని, వీడఁగలదె;
కాని, పరమాత్మ, నాత్మలోఁ, గాంచఁగానె
వాంఛయే, వీడు, నీ, స్థితప్రజ్ఞునకును.

తా:—ఇంద్రియములకు విషయము లాహారములు. విషయములను వీడినందువలన విషయరసమును గ్రోలుట మాని ఇంద్రియములు విషయములయెడ పరాఙ్ముఖత చెందును. అంతమాత్రముచేత దేహికి విషయవాంఛ నశింపజాలదు. కాని ఆత్మజ్ఞానముచే పరబ్రహ్మమును తెలిసికొనిన వెంటనే విషయవాంఛ నశించిపోవును.

విశే:—'నిరాహార' మన ఉపవాసమని గాదు. విషయరసము గ్రహింప కుండుట. 'పరం' అను దానికి ఉత్కృష్టమగు ఆత్మ యని భావము.

యతతో హ్యపి కౌన్తేయ పురుషస్య విపశ్చితః
ఇన్ద్రియాణి ప్రమాదీని హరన్తి ప్రసభం మనః॥ 60

బ్రహ్మమునుబొంద, యత్నించు వాఁడె కాని,
యెంతపండితుఁడేకాని, యింద్రియములు,
వానిమానసమును, లాగివైచుచుండుఁ,
బబలబలవంతములుగానఁ, బాండుపుత్ర !

తా:—పాండుపుత్ర ! బ్రహ్మజ్ఞానమునుబొంద యత్నించువాఁడైనను, ఎంతపండితుడైనను వానిమనసును ఇంద్రియములు లాగివైచును. ఇంద్రియములు మిక్కిలి బలీయములు.

విశే:—ఈ గీతమున ఇంద్రియముల దుష్టస్వభావము వివరింపఁబడినది. 'ప్రమాదీని' యనుటచే నొక సుడిగుండ మెట్లు తనలోనికి లాగుకొనునో ఇంద్రియములంత బలముగా తమవైపునకు లాగుకొనునని భావము.

తాని సర్వాణి సంయమ్య యుక్త ఆసీత మత్పరః ।
వశే హి యస్యేన్ద్రియాణి తస్య ప్రజ్ఞా ప్రతిష్ఠితా॥ 61

ఎల్లయింద్రియముల నిగ్రహించి, యోగి
యుల్లమంతను, నాలోన నుంచవలయు
నెవనివశమున నుండునో యింద్రియమ్ము,
లతనిప్రజ్ఞనె, సుస్థితమంద్రు పార్థ !

శా:— "యోగియగువాఁడు ఇంద్రియముల నన్నిటిని నిగ్రహించి మనస్సును నాయందే యుంచవలయును. ఇంద్రియము లన్నియు నెవని వశమున నుండునో వానినే స్థితప్రజ్ఞుఁడని చెప్పుదురు.

ధ్యాయతో విషయాన్ పుంస స్సఙ్గస్తే షూపజాయతే ।
సంగాత్సంజాయతే కామః కామాత్క్రోధోఽభిజాయతే॥ 62

వినుము, పురుషుండు దనలోన విషయములను
ధ్యానమొనరింప, నావిషయమ్ములందుఁ
గలుగు నాసక్తి, దానిచేఁ గలుగుఁ గోర్కె,
కోర్కెచేతను గలుగును, గ్రోధ, మిలను.

శా:—పురుషుఁడు దనలో విషయములనుగుఱించి ధ్యానమొనరింపగా నా విషయ
ములనే పొందును. దానివలన ఆసక్తికలుగును. సంగమువలన కోరికలు
గలుగును. కామమువలన క్రోధము కలుగును.

క్రోధాద్భవతి సమ్మోహ స్సమ్మోహా త్స్మృతివిభ్రమః ।
స్మృతిభ్రంశా ద్బుద్ధినాశో బుద్ధినాశా త్ప్రణశ్యతి॥ 63

దాన సమ్మోహము జనించు; దానిచేత
స్మృతికి విభ్రమ మొదవును; స్మృతియడంగ
బుద్ధిచెడిపోవు, నట్లు లా బుద్ధిపోవఁ,
జిట్టచివఱకుఁ, దానె నశించుఁ, బార్థ !

తా:—క్రోధముచే అవివేకము కలుగును. అందుచే స్మృతికి భంగము కలుగును. స్మృతి నాశమువలన కార్యాకార్య వివేకజ్ఞానము నశించును. బుద్ధినాశముచే చిట్టచివరకు మానవుడు తానే నశించిపోవును.

విశే:—విషయలోలత్వము సర్వఅనర్థములకు దారితీయుగలదను విషయము నిరూపింపబడినది. కార్యము, అకార్యము తెలిసికొనలేక అకార్యములకు లోనై చెడుటయే నాశముగా చెప్పబడినది.

రాగద్వేషవియు క్తైస్తు విషయా నింద్రియైశ్చరన్
ఆత్మవశ్యై ర్విధేయాత్మా ప్రసాద మధిగచ్ఛతి॥ 64

ప్రియము, నప్రియమును, వీడి, విషయములను
ఆత్మవశ్యములగు నింద్రియములచేతఁ
దా ననుభవించు స్వాధీన మానసుండు,
నిర్మలుండయి, యెంతయు నెగడుఁ బార్థ

తా:—'అర్జునా ! అంతఃకరణమును స్వాధీనమందు గలవాఁడయి, రాగద్వేషములను వీడి ఇంద్రియములను నిగ్రహించుకొనగలిగినవాఁడు నిర్మలుడయి చిత్త స్వాస్థ్యమును పొందగలుగుచున్నాఁడు.

ప్రసాదే సర్వదుఃఖానాం హాని రస్యోపజాయతే
ప్రసన్న చేతసో హ్యాశు బుద్ధిః పర్యవతిష్ఠతే॥ 65

అట్టి నిర్మలచిత్తున, కనఘుమతికి
నఖిలదుఃఖమ్ము, లొక్కటి నంతరించు
నా ప్రసన్నాత్ము డగునట్టి, యలఘుమతికి
శీఘ్రముగ బుద్ధి స్థిరమయి చెలఁగుఁ, బార్థ !

తా:—"నిర్మలమయిన చిత్తముగలవానికి అన్నిదుఃఖములు నొక్కమారుగా నంతరించును. ప్రసన్నమగు ఆత్మగలఆయతికి త్వరలో స్థిరమయినబుద్ధికలుగును.

నాస్తి బుద్ధి రయుక్తస్య న చాయుక్తస్య భావనా,
న చాభావయత శ్శాన్తి రశాన్తస్య కుత స్సుఖమ్ ॥ 66

ఇంద్రియమ్ముల నిటు నిగ్రహింపకున్న
బుద్ధిగలుగదు; నిశ్చయబుద్ధిలేక
భక్తిగుదురదు; నిశ్చలభక్తిలేక
శాంతిలే; దదిలేకున్న సౌఖ్యమున్నె !

తా:—ఇంద్రియములను నిగ్రహింపలేక పోయినచో బుద్ధి కుదురదు. నిశ్చయమయినబుద్ధి లేకపోయిన భక్తి యేర్పడదు. నిశ్చలమగు భక్తి లేకపోయిన శాంతిలేదు. శాంతిలేనిదే సుఖము కలుగుట సున్న.

విశే:—ఇంద్రియ నిగ్రహ మెంతసుఖ్యమో, దానివలన నెవ్వి సాధ్యములో తెలుపబడినవి. ఈ విషయమునే త్యాగరాజు 'శాంతములేక సౌఖ్యములేదు-' అను కీర్తనలో గ్రహించినారు.

ఇంద్రియాణాం హి చరతాం యన్మనోఽను విధీయతే
తదస్య హరతి ప్రజ్ఞాం వాయుర్నావ మివాంభసి॥ 67

స్వేచ్ఛగాబోవుచుండెడు, నింద్రియముల
వెంట, మనసును బోనిచ్చు, విషయలోలు
ప్రజ్ఞ, నశియించు; నీటిపై, వాతహతిని
నావకరణి.

తా:—విషయలోలుడైన మానవుఁడు స్వేచ్ఛగాబోవు తన యింద్రియములవెంట మనసును బోవనిచ్చును. అందుచేత నీటిపై వాయువుచే దెబ్బతిని పోవు నావవలె మానవుని ప్రజ్ఞకూడ నశియించి పోవును.

తస్మాద్యస్య మహాబాహో నిగృహీతాని సర్వశః
ఇంద్రియా ణీన్ద్రియార్థేభ్య స్తస్య ప్రజ్ఞా ప్రతిష్ఠితా॥ 68

కాన, విరివిగ, నంతటఁ గ్రమ్మ్రాయుండు
నెల్లవిషయమ్ములందుండి, యింద్రియముల,
నేర్పుమీఱఁగఁ జక్కగా నిగ్రహించు
నతని ప్రజ్ఞనె, సుస్థితమండ్రు, పార్థ!

తా:—కావున నో అర్జునా! విరివిగ నంతట వ్యాపించియుండు నెల్లవిషయముల నుండి ఇంద్రియములను నేర్పుతో చక్కగా నిగ్రహించు నతని ప్రజ్ఞను స్థితప్రజ్ఞగా చెప్పుదురు.

విశే:—ఇంద్రియ నిగ్రహముచేతనే స్థితప్రజ్ఞునకు గౌరవము గలుగునని యింతవరకు నిరూపింపఁబడినది.

యానిశా సర్వభూతానాం తస్యాం జాగర్తి సంయమీ
యస్యాం జాగ్రతి భూతాని సా నిశా పశ్యతో మునేః॥ 69

ప్రాణులకునెల్ల, రాత్రిగాఁ బరగుచుండు
సమయమున, మేలుకొనును, సంయమివరుండు,
ప్రాణులెల్లను, మేల్కొ-ను, పగటివేళ,
బ్రహ్మమును జూచు మూనికి, రాత్రి యగును.

తా:— స్థితప్రజ్ఞుడయినవాఁడు మిగిలినప్రాణులకు రాత్రియగుసమయమున మేలుకొని యుండును. ప్రాణులెల్ల మేల్కొ-నియుండు పగటివేళమాత్రము బ్రహ్మజ్ఞానము నెఱిగిన మూనికి రాత్రియై యొప్పును.

విశే:—స్థితప్రజ్ఞునకును తదితరులకు గల భేదము ఈశ్లోకమున వివరింపబడినది. ఇచట 'నిశా' అనగా రాత్రియని కాదు. చీకటి, అజ్ఞానము అని భావము. అజ్ఞానులకు దెలియని పరమార్థమును స్థితప్రజ్ఞుడెఱుగును. లౌకిక విషయ ములయం దాతడు తన ప్రజ్ఞ చొరనీయడని భావము. ఆతడు బాహ్య ప్రపంచమునకు విలక్షణముగా నుండును. లోకములోనివారు విషయ సుఖములయందు, కాంతా కనకములయందు క్రీడింతురు; బ్రహ్మజ్ఞానులయిన వారు భగవంతునియందు, భగవద్భక్తియందు కాలమును వెళ్ళబుచ్చుచు లోకమునకు భిన్నముగ నడచుచుందురు. పగలు జ్ఞానమును, తెలివిని తెలుపగా రాత్రి అంధకారమునకు, అజ్ఞానమునకు చిహ్నము.

ఆపూర్యమాణ మచల ప్రతిష్ఠం
సముద్రమాపః ప్రవిశ న్తి యద్వత్
తద్వత్కామా యం ప్రవిశ న్తి సర్వే
సశా న్తి మాప్నోతి న కామకామీ॥ 70

దండిగానిండి, మేరను దప్పకుండు
సంద్రమున, నీరు సొచ్చెడుసరణిఁ, జొచ్చి
కామము లడంగు నెవనిలో, నామహాత్మఁ
డొందుశాంతిని; గామి, దా నొందలేడు.

తా:—అంతటనిండియుండి, మేరనుతప్పకయుండు సముద్రములో ఎన్నివిధములైన జలములు వచ్చిచేరినను సముద్రము చలింపదు. జలములన్నియు నందు నామ రూపములులేక నశించును. అట్లే యేపురుషుని అంతఃకరణమున కోర్కెలన్నియు నశించిపోవునో ఆ మహాపురుషుఁడే శాంతిరూపమగు ముక్తిని పొందగలడు.

విశే:—కోర్కెను పెంచుకొని వాని పరిపూర్తికై తాపత్రయ పడువారికి శాంతి రూపమగు ముక్తిలేదని భావము.

విహాయ కామా న్యస్సర్వా న్పుమాంశ్చరతి నిస్స్పృహ:
నిర్మమో నిరహఙ్కార స్స శా న్తి మధిగచ్ఛతి॥ 71

సర్వకామమ్ములను వీడి, సర్వమందు,
గేవల తటస్థభావముం గీలుగొలిపి,
కల యహంకార మమకారములనుగూడ
విడువగలవాడె, శాంతిని బడయఁగలఁడు.

తా:—ఎవడు కామరూపములను ఈషణత్రయములనువిడచి, సర్వకర్మములనువిడచి తటస్థభావముతో అహంకార మమకారములను విడువగలడో అతడే స్థిత ప్రజ్ఞుడయి, సంసారదుఃఖమును పోగొట్టి శాంతిరూపమగు బ్రహ్మభావమును పొందగలుగుచున్నాడు.

ఏషా బ్రాహ్మీ స్థితిః పార్థ నైనాం ప్రాప్య విముహ్యతి।
స్థిత్వాఽస్యా మన్తకాలేఽపి బ్రహ్మనిర్వాణ మృచ్ఛతి॥ 72

పార ! యీ స్థితియేసుమ్మ, బ్రహ్మనిష్ఠ,
మోహ, మీ, బ్రహ్మనిష్ఠునిఁ బొందదెప్పుడు;
అంత్యకాలమ్మునను, బ్రహ్మమందె నిలిచి,
బ్రహ్మనిర్వాణపదమును బడయు నతఁడు.

తా:—"అర్జునా ! కర్మసన్న్యాసముతో గూడిన స్థితియే బ్రహ్మనిష్ఠ. ఈ నిష్ఠలో నున్నవానిని మోహము చెందబోదు. ప్రాణముపోవువేళయందైనను ఈ స్థితిని పొందగలిగినవాఁడు బ్రహ్మనిర్వాణమును పొందును.

విశే:—'అంతకాలేపి' యనుచోట ప్రాణముపోవు సమయమనియు, అంత్య వయస్సనియు గ్రహింపవచ్చు. అట్టిసమయమున బ్రహ్మచర్యమునుండియు బ్రహ్మనిష్ఠగలవారికి బ్రహ్మభావము కుదురునని చెప్పుట ఆశ్చర్యముకాదు.

ఇతి శ్రీ భగవద్గీతా సూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం
యోగశాస్త్రే శ్రీకృష్ణార్జునసంవాదే
సాఙ్ఖ్యయోగో నామ
ద్వితీయోఽధ్యాయః

ఇది ఉపనిషదర్థమున్ దెలుపునదియు, బ్రహ్మవిద్యయును
యోగశాస్త్రమును, కృష్ణార్జునసంవాదంబు ను
భగవద్గీతలతో సాంఖ్యయోగమను
రెండవఅధ్యాయము

# శ్రీమద్భగవద్గీతా

## తృతీయోఽధ్యాయః

## కర్మయోగః.

అర్జునఉవాచ:—

జ్యాయసీ చే త్కర్మణ స్తే మతా బుద్ధి ర్జనార్దన।
తత్కిం కర్మణి ఘోరే మాం నియోజయసి కేశవ॥ 1

అర్జునుండిట్లనియె:—

కర్మమున్, జ్ఞాన మనెడు మార్గమ్ములందుఁ
గర్మమునకంటె జ్ఞానమే ఘనమటంచు
నీకుఁదోఁచిన, నన్నెల నీరజాక్ష !
ఘోరకార్యమ్మునకుఁ బురికొల్పె దీవు ?

తా:—"ఓయి కృష్ణా! కర్మము, జ్ఞానమునను రెండింటిలో జ్ఞానమే శ్రేష్ఠమయిన దని నీవింతవఱకు చెప్పితివి. అట్టిచో కర్మను చేయుమని నీవు నన్నెల పురికొల్పుచున్నావు ?

విశే:—అర్జునుని యీప్రశ్న మూలమున భగవానుఁడు మిగిలిన పదునాఱు అధ్యాయముల గ్రంథము వివరించుట జరిగినది. భగవానుఁడు బోధించిన జ్ఞానయోగమును గ్రహించి, సాంఖ్యయోగము జ్ఞానయోగములకు సంబంధించి అర్జునుడీ సందేహమును దెలిపి దానిని నివృత్తిచేసికొనుచున్నాఁడు.

వ్యామిశ్రేణైవ వాక్యేన బుద్ధిం మోహయసీవ మే।
తదేకం వద నిశ్చిత్య యేన శ్రేయోఽహ మాప్నుయామ్॥ 2

సంశయాస్పదమైన భాషణముచేత
నేలమోహింపఁజేసెద, విట్లు నన్ను ?
దేనిచే శ్రేయమబ్బునో దాని నాకుఁ
బలుకు, మొక్కటి నిశ్చయపఱచి కృష్ణ !

తా:—"సంశయముతో గూడిన సందిగ్ధ వాక్యములతో నన్నేల బాధించెదవు ? ఓ కృష్ణా ! నిశ్చయమైనది, నాకు శ్రేయము గలిగించునదియునగు నొక్క వాక్యమును పలుకుము.

శ్రీ భగవా నువాచ:—

లోకేఽస్మిన్ ద్వివిధా నిష్ఠా పురా ప్రోక్తా మయాఽనఘ।
జ్ఞానయోగేన సాంఖ్యానాం కర్మయోగేన యోగినామ్॥ 3

శ్రీకృష్ణ భగవానుండిట్లనియె:—

ముందు, నా చేత, నీ లోకమందుఁ, బార్థ !
చెప్పఁబడె ద్వివిధమగునిష్ఠ, దప్పుగాదు;
కర్మపరులకుఁ గర్మయోగమును దెలిపి,
జ్ఞానయోగము బలికితి, జ్ఞానులకును.

తా:—"పాపరహితుడవైన ఓ అర్జునా ! ముందు (అనగా సృష్ట్యాదియందు) నేను రెండువిధములగు బ్రహ్మనిష్ఠను దెలిపితిని. సాంఖ్యులకు జ్ఞానమును దెల్పి, యోగులయినవారికి కర్మమును దెల్పితిని.

విశే:—కర్మకంటె జ్ఞానము శ్రేష్ఠమని యర్జునుఁడు గ్రహించినప్పటికిని 'కర్మణ్యే వాధికారస్తే' యను వాక్యమును స్పష్టముగ నుండునట్లు జ్ఞాన కర్మాధికారమునగల గుణదోషములను ఈ మూడవ యధ్యాయమున బోధించుచున్నాడు.

న కర్మణా మనారమ్భా న్నైష్కర్మ్యం పురుషోఽశ్నుతే
న చ సన్న్యసనా దేవ సిద్ధిం సమధిగచ్ఛతి॥ 4

కర్మ్ములు నాచరింపని కారణమునఁ
బురుషునకుఁ గర్మ్మశూన్యత పొసఁగఁబోదు,
కర్మ్ములనెల్ల వీడెడి కారణమునఁ,
బురుషునకుఁ గర్మ్మసిద్ధియుఁ గలుగఁబోదు.

తా:—కర్మ్మల నాచరింపకపోవుటచేత పురుషునకు కర్మ్మశూన్యతకలుగదు. కర్మ్ములు వీడిన కారణముచేతనే పురుషులకు కర్మ్మసిద్ధియు కలుగబోదు.

విశే:—చిత్తశుద్ధిలేని కర్మ్మసన్న్యాసమువలని ప్రయోజనములేదని భావము. కర్మ్మను ప్రారంభింపకపోవుటచే కర్మ్మనాశమును, కర్మ్మసన్న్యాసమువలన ప్రయోజనమునులేదు.

న హి కశ్చిత్ క్షణమపి జాతు తిష్ఠత్యకర్మ్మకృత్ ।
కార్యతే హ్యవశః కర్మ్మ సర్వ్వః ప్రకృతిజై ర్గుణైఃll 5

ఎవ్వఁడే నొక్కక్షణమైన, నెప్పుడైన
నూరకయె కర్మ్మమొనరింప కుండఁగలఁడె?
ప్రకృతిగుణముల, కందఱు వశ్యులగుట
సలుపుచుందురు కర్మ్ముల్, సర్వ్వజనులు.

తా:— అన్నిప్రాణులును ప్రకృతికి వశులై ఒక్కక్షణముకూడ ఊరకుండక కర్మ్మలను చేయుచునే యుండును.

విశే:—'ప్రకృతి' యనగా జన్మకు కారణమగు పూర్వ్వమునుండి సంపాదింపబడిన గుణకర్మ్మలు. కర్మ్మ; మూడు విధములు. మనోవాక్కాయకర్మ్మలు. ప్రతి ప్రాణియు ఒక్క సుషుప్తిలో తప్ప జాగ్రత్స్వప్న సమయములలో పై మూడు కర్మ్మలలో నేదియో యొకటి చేయుచునే యుండును.

కర్మేన్ద్రియాణి సంయమ్య య ఆస్తే మనసా స్మర౯।
ఇన్ద్రియార్థా౯ విమూఢాత్మా మిథ్యాచార స్స ఉచ్యతే॥ 6

నిఖిలకర్మేంద్రియమ్ములన్ నిగ్రహించి,
చిత్తమున విషయమ్ములన్ జింతసేయు
వానిని, వివేకశూన్యుని, వసుధయందు
వంచకుండని చెప్పఁగా వలయుఁ, బార్థ!

తా:—నిజముగా విషయవాంఛ నశింపకపోయినను ఆడంబరముకొఱకు కర్మలను త్యజించినవానివలె అభినయించుచు చిత్తమునమాత్రము విషయలోలత్వము గలిగినవానిని కపటసన్న్యాసిగ చెప్పవలయును. అట్టి పాపాచారముకంటె కర్మనాచరించుటయె మేలుగా కన్పించును.

యస్త్విన్ద్రియాణి మనసా నియమ్యారభతేఽర్జున।
కర్మేన్ద్రియైః కర్మయోగ మసక్త స్స విశిష్యతే॥ 7

అతులమతిచేత జ్ఞానేంద్రియముల నోర్చి,
యాస్థలేకయె, కర్మేంద్రియములచేత
నెమ్మిమీఱఁగఁ, గర్మయోగమ్మ సలుపు
వాని, నుత్తమునిగ, నెంచవలయుఁ, బార్థ!

తా:—"ఓ అర్జునా! మనస్సుచేత జ్ఞానేంద్రియములనోర్చి ఆసక్తిలేక కర్మేంద్రియముల జయించి కర్మయోగము సలుపువానిని ఉత్తముడైనవానిగ నెంచుకొనవలయును.

నియతం కురు కర్మ త్వం కర్మ జ్యాయో హ్యకర్మణః
శరీరయాత్రాఽపి చ తే న ప్రసిద్ధ్యే దకర్మణః॥ 8

నియతకర్మ్మమ్ములను, భార్థ! నెఱపవలయు;
గర్మ్ముల మానుకంటెను, గర్మ్ములను
సలుపుటయె శ్రేష్ఠమైయొప్పు; సలుపకున్న
జక్కగా దేహయాత్రయు జరుగకుండు.

తా:—"పార్థ! నియతమయిన కర్మలను (అనగా నిత్య నైమిత్తిక కర్మలను) చేయుము. కర్మలను మానుటకంటె కర్మ నాచరించుటయె శ్రేష్ఠమై యొప్పును. కర్మలను చేయుట మానినచో శరీరయాత్రగూడ నడుచదు."

విశే:—నియతకర్మ యనగా తన వర్ణాశ్రమధర్మమునను సరించిన కర్మయని యభి ప్రాయము. శరీరయాత్ర యనగా దేహధారణకగు ఆహార పానీయములని భావము. పురుషులను శాస్త్రీయవ్యాపారములందుంచి ఐహిక ఆముష్మిక నిశ్శ్రేయసములను బొందజేయుటయే నియతకర్మ తాత్పర్యము. దానివలన క్రమముగ చిత్తశుద్ధి కలుగును. దానివలన జ్ఞానాధికారము కలుగును. ఇదియే కర్మయోగ రహస్యము.

యజ్ఞార్థా త్కర్మణోఽన్యత్ర లోకోఽయం కర్మబన్ధనః।
తదర్థం కర్మ కౌన్తేయ ముక్తసఙ్గ స్సమాచర॥ 9

యజ్ఞమును గూర్చి కాక, యన్యమ్ములనకును
సలుపు కర్మమ్ము, బంధమున్ గలుగఁజేయుఁ
గాన, ఫలకాంక్ష మనసున మాని, పార్థ!
యజ్ఞమును గూర్చియే కర్మ మాచరింపు.

తా:—అర్జునా! ఈశ్వరార్పణబుద్ధితో జేయు కర్మమువలన బాధకలుగదు. ఇతరము లగు కర్మములు బంధమును గలుగజేయును. కావున నీవు ఫలకాంక్షవదలి నియతమగుకర్మను ఆచరింపుము.

సహయజ్ఞాః ప్రజాస్సృష్ట్వా పురోవాచ ప్రజాపతిః ।
అనేన ప్రసవిష్యధ్వ మేష వోఽస్త్విష్టకామధుక్॥ 10

యజ్ఞములతోడఁ, బ్రజల, సృష్ట్యాదియందు
బ్రహ్మసృజియించి, పలికెను బ్రజల, మీరు
యజ్ఞములచేతఁ గాంచు, డయ్యవియె మీకుఁ
బిదుకగాఁగల, వెల్ల యభీష్టములును.

తా:—సృష్టి మొదటిలో బ్రహ్మ ప్రజలను యజ్ఞములతో గూడినవారుగా సృజించి వారితో నిట్లు పలికెను. "మీరు యజ్ఞములు చేయుచు అభివృద్ధి నొందుడు. అవియే మీ కోరికల నన్నిటిని తీర్చును."

దేవాన్భావయతా నేన తే దేవా భావయన్తు వఃI
పరస్పరం భావయన్త శ్రేయః పర మవాప్స్యధ॥ 11

దేవతల గౌరవింపుడు, దీనిచేత,
వార లిత్తురు, మీగోరు వాంఛితముల,
వారలను మీరు, మిమ్ముల వారు, నిట్లు
ప్రేమఁ జూచిన, నుత్తమశ్రేయ మబ్బు.

తా:— ఈ యజ్ఞముచేత మీరు ఇంద్రాదిదేవతలను తృప్తిపరపుడు. వారు మీకోరికలను ఫలింపజేయుదురు. ఈ విధముగ మీరు పరస్పరము వృద్ధి నొందించుకొనుచు ఉత్తమమగుశ్రేయస్సు నొందగలరు.

విశే:—యజ్ఞములచే దేవతలను తృప్తినొందించుటచే వారు మానవులకు వర్షరూప మగు కామ్యములను ఫలింపజేయుదురు.

ఇష్టాన్ భోగాన్ హి వో దేవా దాస్యన్తే యజ్ఞభావితాః
తైర్దత్తా నప్రదాయైభ్యో యో భుంక్తే స్తేన ఏవ సః ॥ 12

యజ్ఞములచేత గౌరవమంది మీకు,
నిష్టభోగాల, దేవత లిచ్చుచుండ్రు;
వారిచేఁ గొన్నవానిని, వారి కిడక,
దుడుకుదనమునఁ దినువాఁడు, దొంగకాడె ?

తా:—'యజ్ఞములలో మీచే గౌరవములందుకొని దేవతలు మీకు ఇష్టభోగములను (దార, పుత్త్రాదులను) ఇత్తురు. దేవతలచేబొందిన భోగములను వారికొఱకు సమర్పింపకుండ అనుభవించువారు దొంగలగుదురు.'

యజ్ఞశిష్టాశిన స్సన్తో ముచ్యన్తే సర్వకిల్బిషైః
భుంజతే తే త్వఘం పాపా యే పచన్త్యాత్మ కారణాత్ ॥ 13

యజ్ఞశేషాన్నభోజన మాచరించు
సజ్జనుల సర్వపాపముల్, సమసిపోవుఁ;
గూడు దమకొఱకే వండికొనుచునుండు
నట్టి పాపులు, పాపమ్ము ననుభవింత్రు.

తా:—యజ్ఞములుచేసి వానిలో మిగిలినశేషమును భుజించునట్టిమానవులు సమస్త పాపములనుండి విముక్తి పొందుచున్నారు. దేవతల ప్రీతికొఱకు గాక కేవలము తమపొట్టకొఱకుమాత్రము వండుకొనువారు పాపమునే భుజించుచున్నారు.

అన్నా ద్భవ న్తి భూతాని పర్జన్యా దన్నసమ్భవః ।
యజ్ఞా ద్భవతి పర్జన్యో యజ్ఞః కర్మసముద్భవః ॥ 14

ప్రాణులన్నియు నన్నమ్మువలనఁబుట్టు;
నన్న మో వర్షమున నిల నమరుచుండు;
వర్షమంతయు యజ్ఞమ్మువలన నబ్బు;
దలఁప యజ్ఞమ్ము కర్మమ్మువలనఁ గలుగు.

తా:—ప్రాణులన్నియు నన్నమ్మువలన పుట్టును. అన్నము వర్షమువలన గలుగు చున్నది. ఆ వర్షము యజ్ఞమువలన గలుగుచున్నది. యజ్ఞములు కర్మవలన నగుచున్నవి.

కర్మబ్రహ్మోద్భవం విద్ధి బ్రహ్మాక్షరసముద్భవమ్ ।
తస్మాత్సర్వగతం బ్రహ్మ నిత్యం యజ్ఞే ప్రతిష్ఠితమ్॥ 15

వేదమునఁ గల్గెఁ గర్మమ్ము, వేద మెన్న
నక్షరుండగు నా బ్రహ్మమందుఁ బుట్టె,
వినుము సర్వగతంబైన వేద, మెల్ల
నిత్యముగ యజ్ఞమందుఁ దా నిలిచియుండు.

తా:—కర్మము వేదమువలన బుట్టినదిగా యెఱుఁగుము. వేదము అక్షరరూపమగు పర మాత్మవలన బుట్టుచున్నది. కావున సర్వకారణమగు పరమాత్మ సర్వవ్యాపకమై ఎల్లప్పుడు యజ్ఞమునందు స్థిరముగా నుండును.

ఏవం ప్రవర్తితం చక్రం నానువర్తయతీహ యః।
అఘాయు రింద్రియారామో మోఘం పార్థ! స జీవతి॥ 16

పార్థ! యిట్లు లుపక్రమింపంగఁబడిన
కర్మచక్రమునను బట్టి కడపనట్టి
వాని, యాయువు; పాప సంభరితమగును
ఆ విషయలోలు జన్మంబు వ్యర్థమగును.

తా:—ఓ పార్థ! పై చెప్పిన ప్రకారముగ ఈశ్వరునిచే ప్రవర్తింపబడు జగచ్చక్రము (కర్మచక్రము) ఈ లోకమునందు అనుసరింపకుండువాని జీవితము పాపముతో కూడుకొన్న దగును. విషయలోలు డయిన వాని జన్మము వ్యర్థ మగును.

విశే:—శ్రుతి స్మృతులయందు చెప్పబడిన రీతిగ కర్మాధికారముగలవాడు తనకు నియమింపబడిన కర్మ నాచరించి తీరవలయును.

యస్త్వాత్మరతి రేవ స్యా దాత్మతృప్తశ్చ మానవః
ఆత్మన్యేవచ సన్తుష్ట స్తస్య కార్యం న విద్యతే॥ 17

ఆత్మలో రతి, మఱి యాత్మయందె తృప్తి,
యాత్మలోపల సంతుష్టి నందుచుండు,
మానవున, కాత్మవిదునకు, గానరాదు,
సలుపవలసిన కర్మంబు, సవ్యసాచి!

తా:— ఆత్మజ్ఞాన సంపదగలిగినవానికి ఆత్మయందే ప్రీతి, ఆత్మయందే తృప్తి, ఆత్మలోపలనే సంతుష్టి కలిగియుండుటచే వానికి సలుప వలసిన కర్మలే కన్పింపవు.

విశే:—ఆత్మజ్ఞానికూడ కర్మల నాచరింపవలయునా? యను విశేషము నీ గీతము స్పష్టము చేయుచున్నది. ఆత్మజ్ఞాను డగు సన్న్యాసికి యజ్ఞములతో నెట్టి యవసరమును లేదని తాత్పర్యము.

నైవ తస్య కృతేనార్థో నాకృతే నేహ కశ్చన।
నచాస్య సర్వభూతేషు కశ్చి దర్థవ్యపాశ్రయః ॥ 18

అట్టి యా బ్రహ్మనిష్ఠున కవనియందుఁ
గర్మమొనరింపఁ, బుణ్యమున్, గర్మములను
సలుపకుండిన, పాపమున్, గలుగఁబోదు,
ఆశ్రయింపఁడు, దేనినే నాస్థ నతఁడు.

తా:—బ్రహ్మజ్ఞాన నిష్ఠుడయినవాని కీ భూమియందు పొందదగు ప్రయోజనములేదు. కావున ప్రయోజనములకు సాధనభూతములగు కర్మలతో పనిలేదు. ఆతడు దేనిని ఆస్థతో ఆశ్రయింపఁడు. గావున ఇహలోక ప్రయోజనములతో నతనికి పనిలేదు.

తస్మా దసక్త స్సతతం కార్యం కర్మ సమాచర
అసక్తో హ్యాచరన్ కర్మ పరమాప్నోతి పూరుషః ॥ 19

సక్తిలేకయె కర్మముఁ సలుపువాఁడె
పొందఁగలుఁగుచునుండును మోక్షపదవి;
గాన ఫలసంగమును మాని, కర్మమీవు
సలుపుచుండుము, సతతమ్ము, సవ్యసాచి !

తా:—ఫలాపేక్షలేని కర్మను ఆచరించినవాడె మోక్షమును పొందును. కావున నీవును ఫలము ఎట్లుండునోయని ఆశింపక నిష్కామముగ కర్మమును చేయుము.

విశే:—'పరమాప్నోతి' యనుటచే ఉత్కృష్టమయిన పురుషార్థమును పొందునని భావము. ఉత్తమమగు పురుషార్థమే మోక్షము.

కర్మణైవ హి సంసిద్ధి మాస్థితా జనకాదయః ।
లోకసఙ్గ్రహ మేవాపి సంపశ్యన్ కర్తు మర్హసి॥ 20

జనకుఁడే మొదలగువారు జగమునందుఁ
గర్మమొనరించి సిద్ధిని గాంచలేదె ?
అట్లె, నీవును, సనాతనార్గమందు జనుల
ననుపఁ, గర్మమ్ములొనరింపనొప్పుఁ, బార్థ !

తా:—జనకుడు మొదలగువారు కర్మము నొనరించుటచేతనే సిద్ధిని పొందిరి. అట్లే నీవును కర్మనాచరించి మోక్షమును పొందుము. లోక సంగ్రహముకొఱకైనను నీవు కర్మనాచరింపవలయును.

—జనకాదులు అజ్ఞు లనుకొందువేమొ, వారును లోకసంగ్రహము కొఱకు కర్మనాచరించిరి. నీవు నట్లుచేయుమని శ్రీకృష్ణుఁ డర్జునుని ప్రోత్సహించుచున్నాడు.

యద్య దాచరతి శ్రేష్ఠ స్తత్త దేవేతరో జనః
స యత్ప్రమాణం కురుతే లోక స్తదనువర్తతే. 21

దేని నుత్తముఁడొనరించు, దాని నితర
జనులుగూడ ననుష్ఠింత్రు జగమునందు;
మఱియు, దేనిని గొనునో ప్రమాణముగను,
దానినే కొని వర్తింత్రు ధర్మమనుచు.

తా:—లోకములో ఉత్తముఁడైనవాఁడు దేని నాచరించునో ఇతరులయిన జనులు కూడ దాని నాచరింతురు. మఱియు ఉత్తముఁడు దేనిని ప్రమాణముగా గొనునో ఇతరులును దానినే ప్రమాణముగగొని అదియే ధర్మమని ఆచరింతురు.

విశే:—లోకసంగ్రహముకొఱకైన కర్మల నాచరింపవలయుననుటకు ప్రబలమగు హేతువును వివరించుచున్నాడు.

నమేపార్థాస్తి కర్తవ్యం త్రిషు లోకేషు కించన,
నానవాప్త మవాప్తవ్యం వర్త ఏవ చ కర్మణి॥ 22

అర్జునా ! మూడులోకములందుఁగూడ,
నేదియును, జేయఁదగినది, లేదు, నాకు,
బొందఁదగినది; లేదు, నే, బొందనిదియు,
గాని, చేయుచునున్నాఁడ గర్మములను.

తా :—అర్జునా ! మూడులోకములందు నేను చేయదగినదిలేదు. పొందదగినదిలేదు. నేపొందనిదికూడ నేదియులేదు. కాని నేను కర్మలను చేయుచునే యున్నాను.'

యదిహ్యహం నవర్తేయం జాతు కర్మణ్యతన్ద్రితః
మమ వర్త్మానువర్తన్తే మనుష్యాః పార్థ సర్వశః॥ 23

ఊర్వీలో, నెప్పుడేనియు, నొక్కవేళ
నిలిచి, కర్మములో, నేను మెలఁగకున్న,
నన్నివిధముల, నందఱు, నన్ని యెడల,
ననుసరింతురు, నా మార్గమును, గిరీటి !

తా:—ఓ పార్థ! ఈ లోకమున ఎప్పుడే నొక్కవేళనైనను నేను కర్మల నాచరింపక పోయినచో మిగిలినవారందఱు అన్నివిధముల, నన్నియెడల, నన్నే యనుసరింతురు. నా మార్గమునే వారు అనుకరింతురు.

ఉత్సీదేయు రిమే లోకా న కుర్యాం కర్మ చే దహమ్,
సజ్కరస్య చ కర్తా స్యా ముపహన్యా మిమాః ప్రజాః॥ 24

ఊరకయె, కర్మమును సల్పకుందునేని,
లోకములు చెడిపోవును; లోకమందు
వర్ణసంకరమగుటకు, వాస్తవముగ
గర్త, నే నౌదు; జననాశకరుఁడ నౌదు.

తా:—'నేను కర్మను చేయక పోయినచో లోకములోని వారందరు కర్మలుచేయుట మానుదురు. వర్ణసంకరము కలుగును; దానికి కారకుఁడను నే నగుదును. జననాశనమునకు గూడ నేనే కారకుఁడ నగుదును.

విశే:— యుద్ధములో పురుషులు చచ్చుటచే వర్ణసాంకర్యము గలుగునని అర్జునుడు పలికెను. స్వధర్మమును చేయకపోవుటచేత వర్ణసాంకర్యము గలుగును గావున ధర్మము నాచరించి తీరవలయునని శ్రీకృష్ణుడు పలుకుచున్నాఁడు.

సక్తాః కర్మణ్యవిద్వాంసో యథా కుర్వన్తి భారత!
కుర్యా ద్విద్వాం స్తథాఽసక్త శ్చికీర్షు ర్లోకసజ్గ్రిహమ్॥ 25

అజ్ఞుఁడగువాఁడు, పార్థ! యీ యవనియందు,
సక్తితోఁ, గర్మముల నెట్లు సలుపు, నట్లె,
ప్రజలమేలును గోరెడు, బ్రహ్మవిదుఁడు,
సంగమునువీడి, కర్మముల్ సలుపవలయు.

తా:— అర్జునా! ఈలోకములో అజ్ఞానియగువాఁడు సక్తిగలిగి కర్మలన్నిటిని చేయును. అట్లే బ్రహ్మజ్ఞాని యగువాఁడును ప్రజలమేలునుగోరి సంగము లేక కర్మలను చేయవలయును.

న బుద్ధిభేదం జనయే దజ్ఞానాం కర్మసఙ్గినామ్,
జోషయే త్సర్వకర్మాణి విద్వాన్ యుక్తస్సమాచరన్॥ 26

కర్మములయందు, నాస్త కలిగియుండు,
పామరులబుద్ధి చెఱుపక, పండితుండు,
సర్వసత్కర్మములఁ, దాను సలుపుచుండి,
వారిఁ బ్రేరేపవలయును, వానియందు.

తా:—పండితుఁడయినవాడు నిగ్రహము కలిగియుండి సర్వకర్మలను దాను చేయుచు పామరుల నందఱను కర్మలు చేయుటకు ప్రేరేపింపవలయును. ఆసక్తితో కర్మలను చేయు అజ్ఞానులకు కర్మలయందు భేదభావమును జ్ఞానులు కలిగింపక వారిని ప్రేరేపించు విధముననే తాము కర్మల నాచరింపవలెను.

ప్రకృతేః క్రియమాణాని గుణైఃకర్మాణి సర్వశః
అహఙ్కారవిమూఢాత్మా కర్తాహ మితి మన్యతే॥ 27

ప్రకృతి, తన గుణములచేత, బార్థ! వినుము
సర్వకర్మములను దానె సలుపుచుండఁ
గడు నహంకారమున, బుద్ధి చెడినవాఁడు
దానె చేసెడివాఁడని తలఁచుచుండు.

తా:—అర్జునా! ప్రకృతి శక్తులయొక్క మాయాశక్తిచే అన్ని విధములయిన కర్మలును చేయబడుచున్నవి. అహంకారముతో గూడుకొనిన అజ్ఞాని తానే సకల కార్యములకు తానే కర్తనని అనుకొనుచుండును.

విశే:—'ప్రకృతేః' అనగా సత్త్వరజస్తమో గుణములతో గూడిన దేహేంద్రియ మనోబుద్ధులని భావము. 'అహంకార విమూఢాత్మా' అను దానిచే దేహేంద్రియ సంఘాతమునే ఆత్మగాఁ దలఁచువాడని యర్థము.

తత్వవిత్తు మహాబాహో ! గుణకర్మ విభాగయోఃగుణా గుణేషు వర్తన్త ఇతి మత్వా న సజ్జతే॥ 28

గుణములను, గర్మములను బాగుగ నెఱుంగు
తత్వ విదు, డింద్రియమ్ములు దగులువడును;
విషయముల నని తెలిసి, పవిత్రమతిని
నింద్రియాసక్తి వీడి, వర్తించుచుండు.

తా :—తత్వమును బాగుగ నెఱిగినవాడు గుణముల గూర్చియు, కర్మలగూర్చియు బాగుగ నెఱుగునుగాన ఇంద్రియములు విషయములయందు దగుల్కొనునని గ్రహించును. ఆత్మ యెంతమాత్రము సంక్రమింపదని యెఱుగును గాన ఇంద్రియాసక్తిని విడచి వర్తించుచుండును.

ప్రకృతే ర్గుణసమ్మూఢా స్సజ్జన్తే గుణకర్మసు
తా నకృత్స్నవిదో మన్దాన్ కృత్స్నవి న్నవిచాలయేత్॥ 29

ప్రకృతి గుణములచే, మతి భ్రమ జనించి,
విషయముల, కింద్రియములకు, వివశులైన
పామరులబుద్ధిఁ జెఱుపంగఁ, బాడికాదు
వీడిసత్కర్మముల, బ్రహ్మవిదుఁడు పార్థ !

తా:—పార్థుఁడా ! ప్రకృతియొక్క మాయాశక్తిచే, వికారములచే మోహము చెందినవారు ఇంద్రియ వ్యాపారరూపములగు కర్మలయందే ఆసక్తిచెందుదురు. కర్మఫలమును మాత్రమే తెలిసికొనిన అట్టి అజ్ఞానులకు భేదబుద్ధికలిగించు నట్లుగ ఆత్మజ్ఞానులగువారు సత్కర్మలను చేయుట మానరాదు.

విశే:—లోకసంగ్రహమునకై కర్మలుచేయుట ఆత్మజ్ఞానులకు ముఖ్యమని వివరించుచున్నాడు.

మయి సర్వాణి కర్మాణి సన్న్యస్యాధ్యాత్మచేతసా
నిరాశీర్నిర్మమో భూత్వా యుద్ధ్యస్వ విగతజ్వరః॥ 30

మత్పరంబుగ, సర్వకర్మములొనర్చి,
చిత్తము, వివేకమునకు, నాయత్తపఱచి,
యాశ, నభిమానమును, వీడి, లేశమైన
చింతనొందక, యుద్ధమ్మునేయ, లెమ్ము.

తా:— అధ్యాత్మజ్ఞానముచే (ఆత్మ - అనాత్మవిచారము) సర్వకర్మములను నా పరముగ నొనర్చి (అనగా సర్వజ్ఞుడు, సర్వాత్మయు నగు పరమేశ్వరునియం దర్పించి) ఆశను, మమకారమును విడచిపెట్టి, తాపమును వదలిపెట్టిన వాడవయి, యుద్ధముచేయుటకు పూనుకొనుము.

యే మే మత మిదం నిత్య మనుతిష్ఠన్తి మానవాః
శ్రద్ధావన్తోఽనసూయన్తో ముచ్యన్తే తేఽపి కర్మభిః॥ 31

శుద్ధమౌశ్రద్ధగల్గి, యసూయవీడి
యెప్పుడును విడువకుండఁగ, నొప్పు మీఱి,
నేను, జెప్పినయట్లు, వర్తించుచుండు
వారికిన్, గర్మబంధముల్ దలగిపోవు.

తా:—ఎవరు నేనుచెప్పిన యీ యాశయమును శ్రద్ధతోను, అసూయ లేకుండగను ఎల్లప్పుడు కర్మము నాచరింతురో వారును సకల కర్మ బంధములనుండి విముక్తి పొందుదురు.

NARLA MEMORIAL LIBRARY
V.R NARLA
D. P. R. I.
Acc. No.

యే త్వేత దభ్యసూయన్తో నానుతిష్ఠన్తి మే మతమ్ ।
సర్వజ్ఞాన విమూఢాం స్తాగ్ విదినష్టా నచేతసః॥ 32

నేను దెలిపిన, మతము, నిందించి, యిందు
నడువకుండెడు వారలు, నష్టమతులు;
లేశమైనను, జ్ఞానమ్ము లేనివారు;
ఎంతయు వివేకహీనులం, చెఱుగు, మీవు.

తా:—నేను తెలిపిన యీ మతమును ఎవరు అసూయాపరులై శ్రద్ధతో అనుష్ఠింప కుందురో, వారందఱిని అజ్ఞానులుగను, వివేకములేని వారనియు, నష్టపోయిన వారనియు తెలిసికొనుము.

విశే:—ఫలమునం దాసక్తిమాని, ఈశ్వరార్పణ బుద్ధితో ఎవరి వర్ణాశ్రమ ధర్మము లను వారు ఆచరించి తీరవలయును అని శ్రీకృష్ణు డర్జునునకు బోధించు చున్నాడు.

సదృశం చేష్టతే స్వస్యాః ప్రకృతే ర్జ్ఞానవానపి ।
ప్రకృతిం యాన్తి భూతాని నిగ్రహః కిం కరిష్యతి॥ 33

పరమ సుజ్ఞానియును, దన ప్రకృతిఁబట్టి
నడచుచుండును, ప్రాణులున్, విడువకుండ,
బరఁగుచుండును, దమతమ ప్రకృతిఁబట్టి,
యింక, నింద్రియ నిగ్రహమేల ? యనకు.

తా :—జ్ఞానవంతులయిన వారు తమ ప్రకృతినిబట్టియే నడచుకొనుచుందురు. ప్రాణులన్నియు కూడ తమ తమ ప్రకృతినిబట్టియే నడుచుకొనుచుండును గదా ! అట్టిచో ఇంద్రియ నిగ్రహమెందుల ? కని నీవు ప్రశ్నింపకుము.

విశే :—జ్ఞానవంతులు పూర్వకర్మజన్మ పరిపాకమునుబట్టి యలవడిన దేహ, ఇంద్రియ, మనోబుద్ధులు కలవారై వర్తింతురు.

ఇన్ద్రియ స్యేన్ద్రియస్యార్థే రాగద్వేషౌ వ్యవస్థితౌ
తయోర్న వశ మాగచ్ఛే త్తౌ హ్యస్య పరిపన్థినౌ॥ 34

విషయములయందు రాగమున్, ద్వేష మనెడి
రెండు, నివి యింద్రియమ్ముల కుండు, గాన
వశముకారాదు వానికి; వాని కెవఁడు
వశుఁడగునో, వాని కవి రెండు వైరులగును.

తా:—ఇంద్రియములనుబట్టి విషయము లేర్పడును. వానివలన రాగము, ద్వేషము ననునవి ఏర్పడును. కావున పురుషులు వానికి లోనయిపోగూడదు. రాగ ద్వేషములకు లోనయినవారికి అవి రెండే విరోధులగును.

విశే:—రాగద్వేషములు సకల ప్రవృత్తులకు మూలము. ప్రవృత్తి వలన బంధము కల్గును. బంధము కల్గించు ప్రవృత్తి లేకుండుటకు రాగద్వేషములు మాన్పుకొనవలెను.

శ్రేయాన్ స్వధర్మో విగుణః పరధర్మా త్స్వనుష్ఠితాత్
స్వధర్మే నిధనం శ్రేయః పరధర్మో భయావహఃll 35

బాగుగా నాచరింపంగఁ బడినఁగూడ;
మేలుగా దన్యధర్మమ్ము; మృత్యువైన,
న్యూనమైన, స్వధర్మమే యుత్తమమ్ము,
యన్యధర్మము, దలఁప, భయంకరమ్ము.

తా:—బాగుగా ఆచరింపబడినదైనను పరధర్మముకంటె గుణరహిత మయినను స్వధర్మమే మేలు. తనధర్మము నాచరించుచు మరణించుటే ఉత్తమము. పరధర్మము నాచరించుటచేత భయముతప్ప యింకేమియు మేలులేదు.

విశే:—రాగద్వేషములును, విషయాభిలాషయు నశించుటకు ఇంద్రియ నిగ్రహము ముఖ్యము. వానిని క్రమమగు వ్యాపారమున ప్రవేశపెట్టుటకయి స్వధర్మము నాశ్రయింప వలయును. పరధర్మము నాశ్రయింపరాదనియు, స్వధర్మా చరణమే ముఖ్యమనియు శ్రీకృష్ణుడు వివరించినాడు.

అర్జునఉవాచ:—

అథ కేన ప్రయుక్తోఽయం పాపం చరతి పూరుషః
అనిచ్ఛన్నపి వార్ష్ణేయ బలాదివ నియోజితః ॥ 36

అర్జునుండిట్లనియె:—

చేయుటకు నిచ్ఛలేకున్న, చేఁతయందు,
బంటు, బలవంతపఱుపంగఁ బడెడునట్లు,
దేహి, పాపము సలుపఁగా, దేనిచేతఁ
బ్రేరణము సేయఁబడుచుండుఁ, గృష్ణ ! చెపుమ.

అర్జునుఁడిట్లనుచున్నాఁడు :

తా:—"ఓకృష్ణ ! ఇష్టములేకపోయినను బలవంతముగ నొకపనిచేయుటకు నియమింపఁబడు సేవకునివలె ఈ పురుషుడు పాపముచేయుటకు దేనిచేత ప్రోత్సహింపబడుచున్నాడో తెలుపుము.

విశే:—అర్జునుడు తన ప్రవృత్తికి మూలకారణము తెలిసికొనగోరి యీ ప్రశ్న నడిగెను. బలవంతముగ నొకపనిని చేయుటకు నియమింపబడిన సేవకునివలె దేహి పాపములుచేయుటకు దేనిచే ప్రోత్సహింపబడుచున్నాడనునది ప్రశ్న. సేవకుడు తనకిష్టము లేకపోయినను పనిని చేయవలయును. అట్లే దేహి ప్రేరేపింపబడినపనిని తప్పకచేయును. ఆ ప్రేరణమును తెలుపుమని అర్జునుడు ప్రశ్నించుచున్నాఁడు.

శ్రీభగవానువాచ :—

కామ ఏష క్రోధ ఏష రజోగుణసముద్భవః
మహాశనో మహాపాప్మా విద్ధ్యేన మిహ వైరిణమ్॥ 37

శ్రీకృష్ణ భగవానుండిట్లనియె:

జననము, రజోగుణమ్మున గనినయట్టి,
యతిశయంబుగ భోగేచ్ఛ నందినట్టి,
పాపకోప స్వరూపమై పరఁగునట్టి,
కామమే, వైరి, మోక్షమార్గమునఁ, బార్థ!

శ్రీకృష్ణు డిట్లనియె:

తా:—"అర్జునా! మోక్షమార్గమునకు శత్రువేదియో తెలిసికొనుము. కామము ముఖ్యమయినశత్రువు. రజోగుణము కారణముగగలిగిన కామము, క్రోధము, అధికతృష్ణ - యివన్నియు పాపమునకు మూలకారణములు. మోక్షమును పొందుటకు ముఖ్యమగు ఆటంకములు.

విశే:—అన్ని యనర్థములకు మూలకారణము కామమేయని యీదిగువ శ్లోకము లలో వివరించుచున్నాడు.

ధూమేనావ్రియతే వహ్ని ర్యథాఽదర్శో మలేన చ
యథోల్బేనావృతో గర్భ స్తథా తేనేదమావృతమ్॥ 38

కమ్మ్రచును, బొగ వహ్నిని గప్పునట్లు,
కమ్మ్రచును, ధూళి యద్దమున్ గప్పునట్లు
కమ్మ్రచును, మావి శిశువును గప్పునట్లు
కమ్మి, కామమ్మి, జ్ఞానమున్ గప్పుఁ, బార్థ!

తా:— అర్జునా! పొగ నిప్పునుగప్పినట్లుగా, మలినము అద్దమును క్రమ్మినట్లు, గర్భములోనున్న శిశువును మావి క్రమ్మినట్లు, కామము జ్ఞానమును గప్పి వేయును.

ఆవృతం జానమేతేన జ్ఞానినో నిత్యవైరిణా
కామరూపేణ కౌన్తేయ దుష్పూరేణానలేన చ॥ 39

ఎన్నటికిఁగూడఁ, బూర్ణమై యెసఁగనట్టి,
యెంతకును, దృప్తియనునది యెఱుఁగనట్టి
జ్ఞానికిని, నిత్యశత్రువై చనెడునట్టి,
కామమను నిది, జ్ఞానమున్ గప్పుఁబార్థ !

శా:—'పార్థ! ఈ కామము జ్ఞానమును కప్పివేయును. ఈకామమునకు పూర్ణత్వ
మను స్థితిలేదు. తృప్తియెఱుగదు. సహజముగనిది జ్ఞానులకు శత్రువు.
అగ్నితో సమానమైనది. జ్ఞానుల జ్ఞానమును ఈకామము కప్పివేయును.

ఇన్ద్రియాణి మనో బుద్ధి రస్యాధిష్ఠానముచ్యతే
ఏతైర్విమోహయత్యేష జ్ఞానమావృత్య దేహినమ్॥ 40

ఎన్న, మనసును, మఱియు, బుద్ధీంద్రియములు,
కామమున కాశ్రయమ్మ్లలు, గానఁ, బార్థ!
వీనిచే, జ్ఞానమునుగప్పి, వివిధగతుల,
మోహపఱచు గామమ్మ్ల, పురుషు, నిలను.

శా:—ఈ కామమున కాశ్రయములుగా నుండునవి మనస్సు, బుద్ధి, ఇంద్రియములు.
కావునసే కామము వీని మూలమున జ్ఞానమును కప్పివేసి పురుషులను పలు
విధములుగ మోహపఱచును.'

తస్మాత్త్వమిన్ద్రియాణ్యాదౌ నియమ్య భరతర్షభ!
పాప్మానం ప్రజహి హ్యేనం జ్ఞాన విజ్ఞాననాశనమ్ ॥ 41

కాన, నోయర్జునా! నీవు కడంకతోడం,
దొలుతొలుత, నెల్లయింద్రియములను గెల్చి,
జ్ఞాన విజ్ఞాన నాశకమైనయట్టి,
పాపరూపపుం గామమున్, మాపవలయు.

తా:—కావున ఓ అర్జునా! నీవు పూనికతో మొట్టమొదట గా ఇంద్రియముల నెల్ల జయించి జ్ఞాన విజ్ఞానములను నశింపజేయునట్టిదియు, పాపరూపము గలదియు నగు కామమును రూపుమాపవలయును.

విశే:—కామముకంటె ప్రబలశత్రువు మఱియొకటి లేదని పై నాల్గు శ్లోకములలో నిరూపించినాఁడు. క్రోధమునకుగూడ మూలము కామమే. ఇంద్రియములు ముఖ్యసాధనములు గావున వానిని నిగ్రహించినచో కామమును జయించుట సాధ్యమగునని తెలుపుచున్నాఁడు.

ఇన్ద్రియాణి పరాణ్యాహు రిన్ద్రియేభ్యః పరం మనః
మనసస్తు పరా బుద్ధి ర్యో బుద్ధేః పరతస్తు సః ॥ 42

ఇంద్రియమ్ములు శ్రేష్ఠమ్ము, లింద్రియముల
కంటెను మనస్సు, మనసునకంటె బుద్ధి,
బుద్ధికంటెను, శ్రేష్ఠమై పొలుచుచుండు,
నాత్మయని, తత్త్వకోవిదులంద్రు, పార్థ!

తా:—అర్జునా! ఇంద్రియములు ముఖ్యసాధనములు, ఇంద్రియములకంటెను మనస్సు, దానికంటె బుద్ధి, బుద్ధికంటెను శ్రేష్ఠమయినది ఆత్మయని ఆత్మతత్త్వము నెఱిఁగినవారు చెప్పుదురు.

ఏవం బుద్ధేః పరం బుద్ధ్వా సంస్తభ్యాత్మాన మాత్మనా ।
జహి శత్రుం మహాబాహో కామరూపం దురాసదమ్ ॥ 43

బుద్ధిపై, నివ్విధంబునఁ, బొలుచుచుండు
నాత్మనునెఱింగి, యాత్మచే, నాత్మనోర్చి
కామమే రూపముగఁదాల్చి, కామమనెడు,
చంప దుస్సాధ్యమౌ రిపున్, జంపు, పార్థ !

తా:—'అర్జునా ! బుద్ధికంటెను శ్రేష్ఠమగు పరమాత్మను తెలిసికొని ఆత్మచేత ఆత్మను నిగ్రహించి, జయింపరానిదియు కామమే రూపముగా గల కామమను అంతశ్శత్రువును జయింపుము.

విశే:—ఆత్మజ్ఞానము పొంది ఇంద్రియములను, మనస్సును, బుద్ధిని స్వాధీనము చేసికొనవలయును.

ఇతి శ్రీ భగవద్గీతా సూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే
శ్రీకృష్ణార్జున సంవాదే కర్మయోగోనామ
తృతీయోఽధ్యాయః.

ఇది ఉపనిషదర్థముండెలుపునదియు, బ్రహ్మవిద్యయును, యోగశాస్త్రమును,
శ్రీకృష్ణార్జున సంవాదంబునను భగవద్గీతలలో కర్మయోగమను
మూడవ యధ్యాయము.

# శ్రీమద్భగవద్గీతా

## చతుర్థోఽధ్యాయః

## జ్ఞానయోగః

శ్రీభగవానువాచ:—

ఇమం వివస్వతే యోగం ప్రోక్తవానహమవ్యయమ్
వివస్వాన్ మనవే ప్రాహ మనురిక్ష్వాకవేఽబ్రవీత్॥ 1

శ్రీకృష్ణభగవానుం డిట్లనియె :

అర్జునా ! కర్మయోగము నవ్యయమును
దీనిఁజెప్పితి, సూర్యునకేను; బిదప
మనువునకుఁదెల్పె నాతఁడు; మనువునంత
వరుసదప్పక వినిచె నిక్ష్వాకునకును.

తా:—శ్రీకృష్ణభగవానుఁ డిట్లనియె :
"ఎప్పుడును నశింపనిదియు, నిత్యమునైన యీ యోగమును నేను వివస్వంతునకు (సూర్యునకు) చెప్పితిని. పిదప నాతఁడు మనువునకుఁదెల్పెను. మనువు ఇక్ష్వాకునకు చెప్పెను.

ఏవం పరమ్పరాప్రాప్త మిమం రాజర్షయో విదుః
సకాలేనేహ మహతా యోగో నష్టః పరన్తప॥ 2

ఇట్టులు, పరంపరగ, వచ్చినట్టి, దీని
నెఱుఁగఁగల్గిరి, రాజర్షులెల్ల, నంతఁ
గాలమెంతయుఁ గడవ, నీ, కర్మయోగ
మంతరించెను, లోకమ్మునందుఁ, బార్థ!

తా:—"పరంపరగా ప్రాప్తమయిన యీ యోగమును రాజర్షులు తెలిసికొనిరి. శత్రువులను తపింపజేయు ఓఅర్జునా! కాలము గడవగ నీ యోగము లోకమునందు నశించెను."

స ఏవాయం మయా తేఽద్య యోగః ప్రోక్తః పురాతనః
భక్తోఽసి మే సఖా చేతి రహస్యం హ్యేతదుత్తమమ్॥ 3

దీని, నెంతయుఁ బ్రాచీనమైన దాని,
నుత్తమంబును, గూఢమై, యెప్పుదాని,
భక్తుఁడు, సఖుండవగుటను, బార్థ ! నీకు
ప్రీతిమీఱంగఁ దెలియజెప్పితిని, నేడు.

తా:— అన్ని రహస్యములలో నుత్తమమయినదానిని, ప్రాచీనమయినదానిని నా భక్తుఁడవును, స్నేహితుఁడవును నగు నీ కిప్పుడు ప్రీతితో నుపదేశించుచున్నాను.

అర్జున ఉవాచ :—

అపరం భవతో జన్మ పరం జన్మ వివస్వతః।
కథ మేత ద్విజానీయాం త్వమాదౌ ప్రోక్తవానితి॥ 4

అర్జునుండిట్లనియె :—

నీవు, తరువాతివాఁడవు; నీకు ముందు
బుట్టె సూర్యుండు సృష్టికి మొదట; నీవు
దీని నతనికి, నెవ్విధిదెలిపినావొ ?
యెఱుగరాకున్న, దచ్యుతా ! యెఱుఁగజెపుమ.

తా :—అర్జునుఁడీ పరంపరవిషయమై సందేహముకలిగి శ్రీకృష్ణునితో నిట్లనియె.

"నీవీ కాలమునఁ బుట్టితివి. వివస్వంతుఁడు నీకు పూర్వకాలమునఁబుట్టెను. ఈ యోగమును నేను వివస్వంతునకు చెప్పితినను నీమాట నాకుసందేహము గలిగించుచున్నది. నాకు తెలియజెప్పుము."

శ్రీ భగవానువాచ:—

బహూని మే వ్యతీతాని జన్మాని తవ చార్జున
తా న్యహం వేద సర్వాణి న త్వం వేత్థ పరన్తప॥ 5

శ్రీకృష్ణభగవానుం డిట్లనియె:—

పార్థ ! నీవును, నేనును, వసుధమీఁద
నెత్తినారము జన్మమ్ము లెన్నియేని;
వానినెల్ల నెఱుంగుదు, నేనె, కాని
నీవు వానిని దెలియంగ లేవు, నిజము.

తా:—శ్రీకృష్ణ భగవానుఁ డిట్లనియె. "ఓ యర్జునా ! నీవును నేనును అనేక జన్మము లెత్తితిమి. వాని నన్నిటిని నే నెఱుగుదును. ఓ పరంతపా ! నీ వెఱుగవు" (ఇదియే మనకిద్దఱకునుగల భేదమని తెలియుము.)

అజోఒపి సన్నవ్యయాత్మా భూతానామీశ్వరోఒపిసన్
ప్రకృతిం స్వామధిష్ఠాయ సమ్భవా మ్యాత్మమాయయా॥ 6

పుట్టుకయు నాశనములేని యట్టివాఁడ,
నెల్ల భూతమ్ములకుఁ గూడ, నీశ్వరుండ;
నైన నాదైవప్రకృతిని నంది, నాదు
మాయచేతను గాంతు, జన్మమ్ము పార్థ !

తా:—"నేను పుట్టుక, నాశనము లేనివాడను, ఎల్ల భూతములకు నేను ఈశ్వరుఁడను (అధిపతిని). నా యాత్మస్వరూపమెప్పుడును మారకపోయినను నాప్రకృతి నధిష్ఠించిన మాయచేత నేను జన్మమును గాంచుచున్నాను."

యదా యదా హి ధర్మస్య గ్లాని ర్భవతి భారత
అభ్యుత్థాన మధర్మస్య తదాఽఽత్మానం సృజామ్యహమ్ ॥ 7

ధర్మమునకును హాని, యధర్మమునకు
నధికతరవృద్ధి, గలిగినయప్పుడెల్ల,
నేను, నాచేత, ననున్ను సృజించుకొనెద;
భరతవంశ పవిత్ర! యో పాండుపుత్ర!

తా:— "భరతవంశ పవిత్రుండవగు ఓ అర్జునా! ఎప్పుడెప్పుడు ధర్మమునకు హాని కలిగి, అధర్మము విచ్చలవిడిగ తలయెత్తునో అప్పుడు నేను నన్ను నాచేత సృష్టించుకొని అవతరించుచుందును."

పరిత్రాణాయ సాధూనాం వినాశాయ చ దుష్కృతాం
ధర్మసంస్థాపనార్థాయ సమ్భవామి యుగే యుగే॥ 8

ఎల్లసాధుల, నరసి, రక్షించుకొఱకు,
నెల్లపాపులఁ, బట్టి, వధించు కొఱకు,
విడక, ధర్మమ్మ్ర నిలను స్థాపించు కొఱకు,
యుగయుగమునందు, జన్మించుచుందుఁ, బార్థ!

తా:—"ఓపార్థుడా! సాధువుల నందఱిని రక్షించుటకును, పాపులనుబట్టి చంపుట కొఱకును, ధర్మమును భూమిపై స్థాపించుటకును నేను ప్రతియుగమున జన్మించెదను.

జన్మ కర్మచ మే దివ్య మేవం యో వేత్తి తత్త్వతః।
త్యక్త్వా దేహం పునర్జన్మ నైతి మామేతి సోఽర్జున॥ 9

తెలియు నెవ్వఁడు, పార్థ ! నా దివ్యమైన
జన్మమును, గర్మ, మిట్లు, నిశ్చయముగాను,
వాఁడు, తనదైన దేహమ్ము వీడి, మరల
నెన్నఁడును జన్మమొందక, నన్నె పొందు.

తా :—'ఓ అర్జునా ! నా దివ్యమగు జన్మల రహస్యమును, కర్మమును నిశ్చయముగా నెవ్వడు తెలిసికొనునో వాఁడు తన దేహమును వీడి మఱల జన్మము లేకుండ నన్నే పొందును.'

వీతరాగ భయక్రోధాః మన్మయా మా ముపాశ్రితాః
బహవో జ్ఞాన తపసా పూతా మద్భావ మాగతాః॥ 10

కోప, భయ, రాగములు వీడి, కొలిచి నన్ను
మగ్న మొనరించి, నా యండె, మానసమ్ము
జ్ఞానతపమునఁ, బూతాత్మలైనవారు
పలువు రొందిరి నా స్వరూపమును, పార్థ !

తా:—"కోపము, భయము, రాగము విడిచిపెట్టి నాయందె తమమనస్సును నిల్పి జ్ఞానమనెడి తపస్సుచే శుద్ధులయినవారు పలువురు నా స్వరూపమునే పొందిరి.

యే యథా మాం ప్రపద్యన్తే తాం స్తథైవ భజామ్యహమ్ ।
మమ వర్త్మానువర్తన్తే మనుష్యాః పార్థ సర్వశః॥ 11

ఎవ్వ, రేవిధి, నన్నెంతు, రవ్విధమున,
నాగ్రహింపక, వారి, ననుగ్రహింతు,
నన్నివిధములచేతను, నంద, జెలను,
ననుసరింతురు, నా మార్గమునె, కిరీటి!

తా:—ఎవ్వరేవిధమున నన్ను భజింతురో ఆ విధముగనే వారికి దగిన ఫలముల నిత్తును. ఓ పార్థా! ఎట్టులైన నంద అన్నివిధముల నా మార్గమునే యనుసరింతురు.

కాంక్షన్తః కర్మణాం సిద్ధిం యజన్త ఇహ దేవతాః
క్షిప్రం హి మానుషే లోకే సిద్ధి ర్భవతి కర్మజా॥ 12

కర్మఫలసిద్ధి కోరెడు, కామ్యపరులు
భక్తితోడ భజింత్రు, దేవతల నెప్పుడు
కర్మఫలసిద్ధి మర్త్యలోకమ్మునందు
గడువడిగఁ గల్గుచుండునుగాదె పార్థ!

తా:—ఓ అర్జునా! మానవలోకమునందు కర్మఫలము శీఘ్రముగనే గలుగుచున్నది. కర్మఫలమును గోరెడి కామ్యపరులు మర్త్యలోకమున దేవతల నెక్కుడుగ భజింతురు.

చా తుర్వ ర్ణ్యం మయా సృష్టం గుణకర్మవిభాగశ ః ।
తస్య క ర్తార మపి మాం విద్ధ్యక ర్తార మవ్యయమ్ ॥ 13

కర్మ గుణముల విభజించి, క్రమముగాను
సృష్టి యొనరించి, వర్ణ చతుష్టయమును,
గ ర్తనై నను, నన్ను నక ర్తగాను,
నవ్యయునిగాను, దెలియుము, సవ్యసాచి !

తా:—ఓ సవ్యసాచి ! గుణము కర్మము వీని భేదములనుబట్టి బ్రహ్మ క్షత్రియ వైశ్య శూద్రు లను నాలుగు వర్ణములను నేను సృష్టించితిని. వానికి నేను క ర్తనయినను, అక ర్తగాను, అవ్యయునిగాను నన్ను దెలిసికొనుము.

న మాం కర్మాణి లిమ్పన్తి న మే కర్మఫలే స్పృహా
ఇతి మాం యోఽభిజానాతి కర్మభి ర్న స బధ్యతే॥ 14

కర్మములు, నన్ను, నంటవు, కర్మఫలము
లందు, నా, కిచ్ఛ, లేకుంట, ననుచు, మదిని
నన్ను, నెవ్వ, డెఱుంగుచు నున్నవాఁడో,
వాఁడు, కర్మములను గట్టుఁబడఁడు, పార్థ !

తా:—"పార్థ ! ఫలముగోరి కర్మలను చేయకపోవుటచే కర్మములు నన్నంటవు. నన్నిట్టి వానినిగ దెలిసికొని మనసున ధ్యానించువారిని గూడ కర్మములు బంధింపవు.

ఏవం జ్ఞాత్వా కృతం కర్మ పూర్వైరపి ముముక్షుభిః
కురు కర్మైవ తస్మాత్త్వం పూర్వైః పూర్వతరం కృతమ్

పూర్వులు, ముముక్షు, లీరీతి బుద్ధి నెఱిఁగి,
కర్మములఁ జేసి యుండిన కారణమున;
నట్టి పూర్వు, లనాదిగ నాచరించి
నట్లు, నీవును, గర్మమ్ము నాచరింపు.

తా:— ముముక్షువులయిన పూర్వులు సైతము ఈ కర్మలు తమ్ము బంధింపవన్న విషయము నెఱిగి కర్మలను జేసిరి. కావున నీ పూర్వులును వారి పూర్వులును జేసిన కర్మలనే నీవును చేయుము.

కిం కర్మ కి మకర్మేతి కవయోఽప్యత్ర మోహితాః
తత్తే కర్మ ప్రవక్ష్యామి యద్జ్ఞాత్వా మోక్ష్యసేఽశుభాత్॥ 16

కర్మమెద్దియొ, మఱియు నకర్మమెదియొ,
తెలియకున్నారు బుద్ధిమంతులునుగూడ;
దీనిఁ దెలిసిన, నశుభమ్ము దీఱుఁగానఁ
దెలిపెద నకర్మ కర్మముల్ దెల్లముగను.

తా:—"ఏది కర్మయో, ఏది అకర్మయో తెలిసికొనుటలో బుద్ధిమంతులైనవారుగూడ మోహమున బడుచున్నారు. ఆ భేదమును తెలిసికొనుటచే నశుభములు తొలగిపోవునుగాన తేటతెల్లముగ నా భేదమును తెలుపుచున్నాను."

కర్మణో హ్యపి బోద్ధవ్యం బోద్ధవ్యం చ వికర్మణః
అకర్మణశ్చ బోద్ధవ్యం గహనా కర్మణో గతిః॥ 17

దేనినిఁ, గర్మమందురో తెలియవలయు;
దేనిని, వికర్మమందురో తెలియవలయు;
దేనిని, నకర్మమందురో తెలియవలయుఁ;
గర్మముల గతి, గహనమ్మ్ గానఁ, బార్థ!

తా:— 'ఓపార్థ! కర్మముల గతి మిక్కిలి గహనమగు విషయము. కావున ముందుగ కర్మయనఁనేమి? వికర్మ (విపరీతమగుకర్మ) యనఁనేమి? అకర్మ (కర్మలను చేయకపోవుట) యనఁనేమి? దీనిని స్పష్టముగఁ దెలిసికొనవలయును.

కర్మ ణ్యకర్మ యః పశ్యే దకర్మణి చ కర్మ యః
స బుద్ధి మా న్మనుష్యేషు స యు క్తః కృత్స్నకర్మకృత్॥ 18

కర్మమందుఁ, నకర్మమున్, గనెడువాఁడు,
కర్మము నకర్మమందుఁ, దాఁ, గనెడువాఁడు,
మానవులయందుఁ గడు బుద్ధిమంతుఁ డతఁడు
యు క్త కర్మమొనర్చిన యోగి, యతఁడు.

తా:—కర్మయం దకర్మను, అకర్మయందు కర్మను ఎవరు చూడఁగలుగుదురో వారే మానవులందఱిలోను జ్ఞానులు. వారే యోగముతోకూడినవారు, సర్మకర్మలు చేయువారునై యుందురు.

యస్య సర్వే సమారమ్భాః కామ సజ్కల్ప వర్జితాః।
జ్ఞానాగ్ని దగ్ధ కర్మాణం త మాహుః పండితం బుధాః॥ 19

కామ సంకల్పముల నెల్ల, గడకునెట్టి,
సర్వకర్మమ్ములను, ధర సలుపువాని,
కర్మములనెల్ల, జ్ఞానాగ్నిఁ గాల్చువానిఁ,
బండితుండని, బుధులెల్లఁ బలుకుచుంద్రు.

తా:—ఎవరు తాముచేయు ప్రతిపనిని ఫలాపేక్షలేక చేయుదురో వారే జ్ఞాన మనెడి అగ్నిచే కర్మలను దగ్ధముచేసినవారు. వారినే పండితులని విబుధులు చెప్పుదురు.

త్యక్త్వా కర్మ ఫలాసఙ్గం నిత్యతృప్తో నిరాశ్రయః।
కర్మణ్యభిప్రవృత్తోఽపి నైవ కిఞ్చి త్కరోతి సః॥ 20

కర్మఫలములయందు, సంగమ్ము వీడి,
సతత సంతృప్తుఁడును, నిరాశ్రయుఁడు నగుచు,
గర్మమందుఁ, బ్రవృత్తిని గలుగువాని,
ధర, నకర్మనిగా, నెంచఁదగును, పార్థ!

తా:—కర్మఫలములయం దాసక్తిని వదలి ఎల్లప్పుడును తృప్తిగలిగి, నిరాశ్రయుడయి అనగా ఈ ఫలితమునుగోరి ఈ పనిని చేయుచున్నాను అని కర్మఫలములకు సాధనమయిన ఆశ్రయభూతమగు బుద్ధిని వదలి కర్మలను చేయువానిని యేమియుచేయని అకర్మనిగా నెంచుకొనవలెను.

నిరా శీ ర్యతచిత్తా త్మా త్య క్త సర్వపరి గ్రహః
శారీరం కేవలం కర్మ కుర్వ న్నాప్నో తి కిల్బిషమ్॥ 21

కాంక్షలను మాని, చి త్తనిగ్రహ మొనర్చి,
మాని మమతను, దేహసంబంధ మైన
కర్మములమాత్ర, మొనరింప గడఁగుచుండు
వాని నంటదు పాపమ్ము, పాండుపుత్ర !

తా:— కర్మఫలా పేక్షను వదలినవాడును, చి త్తమును వశపఱచుకొనినవాడును, సర్వపరి గ్రహమును వదలినవాడును అయి ఎవడు శారీరకములు అనగా కర్మేంద్రియములకు సంబంధించినవి మాత్రమే, యగు కర్మలను చేయు చున్నాడో, వానికి కర్మలనుచేసినపాప మంటదు.

యదృచ్ఛా లాభసన్తుష్టో ద్వన్ద్వాతీతో విమత్సరః
సమ స్సిద్ధావసిద్ధౌ చ కృత్వాపి న నిబధ్యతే॥ 22

ప్రా ప్తమగుదానితో నె, సంతృ ప్తిఁ గనుచు,
ద్వంద్వముల వీడి, విగత మత్సరుఁడు నగుచు,
సమముగా, దన లాభనష్టములఁ గనెడు
వానిఁ గట్టదు, కర్మ మేపగిది, పార్థ !

తా:—ఓయీ పార్థ ! తనకు ప్రా ప్తించినదానితోనే సంతుష్టిపడెడువానిని, ద్వంద్వములకు అతీతుడయినవానిని, మాత్సర్యములేనివానిని, కర్మలు ఫలించినను ఫలింపకపోయినను సమముగా జూచుకొనువానిని వాడు చేసిన కర్మలు ఏమాత్రము బంధింపవు.

గతసఙ్గస్య ముక్తస్య జ్ఞానావస్థిత చేతసః।
యజ్ఞా యాచరతః కర్మ సమగ్రం ప్రవిలీయతే॥ 23

సంగమునువీడి, ముక్తసంసారుఁ డగుచు,
చిత్తమును, బ్రహ్మమందు సుస్థిరముజేసి,
కేవలము, యజ్ఞమునకయి, క్రియలొనర్చు
వాని, కర్మమ్ములెల్ల రూపడఁగు, పార్థ !

తా:—పార్థ! సంగమును వదలి, ముక్తుడయి (రాగద్వేషములను విడచి) చిత్తమును జ్ఞానమందే సుస్థిరముచేసిన వాడయి కేవలము యజ్ఞముకొరకయి మాత్రము కర్మముచేయువాని కర్మములు సమగ్రముగ లీనమగును. అనగా స్వార్థఫలముకంటె మిన్నయగు మోక్షము వానికి గలుగునని భావము.

బ్రహ్మార్పణం బ్రహ్మహవి ర్బ్రహ్మాగ్నౌ బ్రహ్మణా హుతమ్
బ్రహ్మైవ తేన గన్తవ్యం బ్రహ్మ కర్మ సమాధినా॥ 24

బ్రహ్మమయ మగ్ని; ద్రవ్యమ్ము బ్రహ్మమయము;
బ్రహ్మయును, హోమమునుగూడ బ్రహ్మమయము;
బ్రహ్మకర్మసమాధిచేఁ బడయఁదగిన
వాఁడునుంగూడ బ్రహ్మమే పాండుపుత్ర !

తా:—అర్పణమునేయుట యనుక్రియ బ్రహ్మము; హవిస్సు (అనగా అర్పింపబడు ద్రవ్యము) బ్రహ్మము; బ్రహ్మాగ్నియందు బ్రహ్మచే హోమముచేయబడునవి బ్రహ్మము. ఈరీతిగ కర్మము అంతయు బ్రహ్మమయమని దృఢబుద్ధిగలవారు బ్రహ్మమునే పొందుదురు.

దైవమేవాపరే యజ్ఞం యోగినః పర్యుపాసతే।
బ్రహ్మాగ్నా వపరే యజ్ఞం యజ్ఞేనైవోపజుహ్వతి॥ 25

యోగులొకవారు కొంద, ఱీ యుర్వ్యాయందు,
హవ్యముల, యజ్ఞ మొనరింతు, రగ్నియందు,
యోగులొ, మఱికొంద, ఱీ యుర్వ్యాయందు,
నాత్మనే, బ్రవేల్చుచుందు్ర, బ్రహ్మాగ్నియందు.

తా :—కొందఱు యోగులు (కర్మయోగులు) బ్రహ్మబుద్ధికిబదులు దేవాదుల నుద్దేశించి యజ్ఞమును చేయుచున్నారు; మఱికొందఱు బ్రహ్మాగ్నిలో యజ్ఞములచేతనే యజ్ఞములను బ్రవేల్చుచున్నారు.

శ్రోత్రాదీనీన్ద్రియా ణ్యన్యే సంయమాగ్నిషు జుహ్వతి
శబ్దాదీ న్విషయానన్య ఇన్ద్రియాగ్నిషు జుహ్వతి ॥ 26

ఇంకఁ గొందఱు, శ్రోత్ర ముఖ్యేంద్రియములఁ,
బ్రీతితో, నిగ్రహాగ్నిని బ్రవేల్చుచుందు్ర;
విడక, కొందఱు శబ్దాదివిషయములను,
వేడ్క-తో, నింద్రియాగ్నిని బ్రవేల్చుచుందు్ర.

తా:—కొందఱు శ్రోత్రము మొదలగు నింద్రియములను నిగ్రహరూపమగు అగ్ని యందు బ్రవేల్చుచున్నారు. మఱికొందఱు ఇంద్రియరూపమగు నగ్నిహోత్ర మున శబ్దము మొదలగువిషయములను హోమముచేయుచున్నారు.

సర్వాణీన్ద్రియకర్మాణి ప్రాణకర్మాణి చాపరే
ఆత్మ సంయమ యోగాగ్నౌ జుహ్వతి జ్ఞానదీపితే ॥ 27

ఇలను, గొందఱు; ప్రాణ సర్వేంద్రియముల
కర్మములనెల్ల, నెంతయుఁ గడఁకతోడ,
నిత్యమును వేల్చి, జ్ఞానసందీప్తమైన,
యాత్మనిగ్రహమనెడి యోగాగ్నియందు.

తా:—మఱికొందఱు ప్రాణములయొక్కయు, ఇంద్రియములయొక్కయుకర్మముల
నన్నింటిని జ్ఞానముచే ప్రజ్వలితమయిన ఆత్మనిగ్రహమనెడి యోగాగ్నిలో
హోమము చేయుచున్నారు.

ద్రవ్యయజ్ఞాస్తపోయజ్ఞా యోగయజ్ఞాస్తథాఽపరే
స్వాధ్యాయ జ్ఞానయజ్ఞాశ్చ యతయ స్సంశితవ్రతాః ॥ 28

ధనముచేతను, గొందఱు తపముచేత,
నమలయోగానఁ గొంద, ఱధ్యయనమునను,
నిగ్రహమ్మునఁ, గొందఱు, నియమములను,
యఙ్ఞముల నాచరింతు, రీ యవనియందు.

తా:—సంయమనము చేయుచు తీక్ష్ణవ్రతాచరణు లయిన పురుషులు కొందఱు
ద్రవ్యరూప యజ్ఞమును, కొందఱు తపోరూప యజ్ఞమును, ఇంకొకరు
యోగరూపమగు యజ్ఞమును, ఇంకొక్కరు స్వాధ్యాయరూప యజ్ఞమును,
కొందఱు జ్ఞానయజ్ఞమును ఆచరించుచున్నారు.

అపానే జుహ్వతి ప్రాణం ప్రాణేఽపానం తథాపరే
ప్రాణాపాన గతీ రుద్ధ్వా ప్రాణాయామపరాయణాః ॥ 29

ప్రాణమందు నపాన, మపానమందుఁ
బ్రాణమును బ్రవేల్తు కొందఱు, వానిగతుల,
వెరవుతోనిల్పి, కొందఱు బ్రవేల్చుచుండ్రు,
పార్థ! వినుము ప్రాణాయామపథమునందు.

తా:—కొందఱు ప్రాణాయామము నాచరించుటలో తత్పరులయి ప్రాణ, అపాన వాయువుల గతులను నిరోధింతురు. కొందఱు ప్రాణవాయువును అపానమునందు, అపానమును ప్రాణమునందును హోమము చేయుచున్నారు.

అపరే నియతాహారాః ప్రాణాన్ ప్రాణేషు జుహ్వతి
సర్వేఽప్యేతే యజ్ఞవిదో యజ్ఞక్షపిత కల్మషాః ॥ 30

నేర్పున, న్గొంద, ఆహారనియతిచేతఁ,
బ్రాణములయందు, బ్రవేల్తురు, ప్రాణములను
యజ్ఞవిదులైన వీ రెల్ల, యజ్ఞవిధుల
నిఖిలపాపవిముక్తులై, నెగడుచుండ్రు.

తా:—కొందఱు ఆహారనియమమునందలి నేర్పుచేత ప్రాణములను ప్రాణముల యందు బ్రవేల్చుచున్నారు. వీరందఱు తాము యజ్ఞములనుదెలిసి యజ్ఞవిధుల చేత అన్నిపాపములనుండి విముక్తులగుచున్నారు.

యజ్ఞశిష్టా మృతభుజో యాన్తి బ్రహ్మ సనాతనమ్
నాయం లోకోఽస్త్యయజ్ఞస్య కుతోఽన్యః కురుసత్తమ॥ 31

యజ్ఞ శేషామృతముఁ, గొనునట్టివారు,
బడయుచుందురు, శాశ్వతబ్రహ్మపదవి;
యజ్ఞ మొకటేనియును జేయనట్టివాని,
కిందు, సుఖముండదన్న, నిం, కందుఁ గలదె ?

తా:— యజ్ఞమునుచేయగా మిగిలినయాహారమును భుజించినవారు సనాతనమగు బ్రహ్మమునుబొందుచున్నారు. యజ్ఞముచేయనివారి కిహలోకమే లేదన్నచో ఓ కురుశ్రేష్ఠా ! వారికి పరలోక మెక్కడిది ?

ఏవం బహువిధా యజ్ఞా వితతా బ్రహ్మణో ముఖే
కర్మజా న్విద్ధి తాన్ సర్వా నేవం జ్ఞాత్వా విమోక్ష్యసే॥ 32

వేదములగుండ, నీ రీతి, విస్తరింపఁ
బడియె, బహువిధయజ్ఞముల్ వసుధయందుఁ,
గర్మరూపమ్మ్ములివి యను, మర్మమెఱుఁగఁ,
గర్మబంధవిముక్తి కాఁగలదు, పార్థ!

తా:—ఈ విధముగ అనేకములయిన యజ్ఞములు బ్రహ్మముఖమునుండి వేదముల గుండ వెలువడినవి. అవి యన్నియు కర్మలవలన వెలువడినవని తెలిసికొనుము. నీవు దీనిని తెలిసికొంటివేని విముక్తుడ వగుదువు.

శ్రేయాన్ ద్రవ్యమయా ద్యజ్ఞాత్ జ్ఞానయజ్ఞః పరంతప
సర్వం కర్మాఖిలం పార్థ జ్ఞానే పరిసమాప్యతే॥ 33

ద్రవ్యమయ యజ్ఞమునకంటెఁ, దలఁచిచూడ,
జ్ఞానయజ్ఞమెన్న, శ్రేష్ఠ, మీ జగతియందు,
సర్వకర్మఫలమ్మున్న, లా జ్ఞానమందె
పరిణమించుచు నుండును, బార్థ ! వినుము.

తా:—ఓయి పార్థ ! బాగుగ ఆలోచించినచో ద్రవ్యముతోగూడిన యజ్ఞముకంటె జ్ఞానయజ్ఞమే సర్వవిధముల శ్రేష్ఠమగును. ఏలనందువా ? సర్వకర్మముల ఫలములకును అన్నియజ్ఞములకును జ్ఞానమే పర్యవసానము.

తద్విద్ధి ప్రణిపాతేన పరిప్రశ్నేన సేవయా
ఉపదేక్ష్యన్తి తే జ్ఞానం జ్ఞానిన స్తత్త్వదర్శినః ॥ 34

తత్త్వవేత్తల, జ్ఞానుల దరిని, జేరి
భక్తి సాష్టాంగ మొనరించి, ప్రశ్న చేసి,
సలిపి శుశ్రూష, చక్కగాఁ దెలిసికొనుము,
వారుబోధించు జ్ఞానమ్ము, బాండుపుత్ర !

తా:—పాండుపుత్ర ! అట్టిజ్ఞానమును తత్త్వజ్ఞానుల దరినిజేరి ప్రణిపాతముచేతను, ప్రశ్నచేతను, శుశ్రూషచేతను వారుపదేశించు విషయములను దెలిసికొనుము.

యత్ జ్ఞాత్వా న పున ర్మోహ మేవం యాస్యసి పాండవ !
యేన భూతాన్యశేషేణ ద్రక్ష్య స్యాత్మ న్యథో మయి ॥ 35

దీనిఁదెలిసిన, మరల నీ మానసమున,
మోహ మిది పుట్టఁగాఁబోదు, భూతకోటు
లెల్ల, నీలోనఁ గనఁబడు, నెలమిమీఁఱి,
నంతనంతను, నాలోనఁ గాంతు వీవు.

తా :—ఓ పాండవా! అట్టిజ్ఞానమును నీవు పొందినపిదప, నీకు ఇట్టిమోహము ఎన్నటికిని గలుగదు. అన్ని భూతములను నీలో నీవు చూడగలవు. అంత నంత నాలోపలగూడ నన్నిభూతములను చూడగలవు.

అపి చేదసి పాపేభ్య స్సర్వేభ్యః పాపకృత్తమః
సర్వం జ్ఞానప్లవేనైవ వృజినం సన్తరిష్యసి ॥ 36

పాపులకునెల్ల మించిన పాపివైన,
నొప్పు, నీజ్ఞానమనియెడి తెప్పచేత,
సర్వపాపసముద్రమున్, సత్వరముగ,
సులభముగ, దాఁటిపోవంగఁగలవు, పార్థ !

తా:—పాపాత్ము లందఱిలోను పాపాత్ముఁడవైనప్పటికిని జ్ఞానమనెడి తెప్పచేత సర్వపాపసముద్రమును నీవు దాటగలవు.

యథైధాంసి సమిద్ధోఽగ్ని ర్భస్మసాత్కురుతేఽర్జున
జ్ఞానాగ్ని స్సర్వకర్మాణి భస్మసాత్కురుతే తథా॥ 37

అతిశయమ్మగ వెలిఁగెడు, నగ్ని యడరి,
కట్టెలను భస్మ మొనరించుకరణిఁ, బార్థ !
అతిశయమ్మగ వెలుఁగు, జ్ఞానాగ్ని, యడరి
కర్మములనెల్ల, భస్మమ్మగా నొనర్చు.

తా:—పార్థ ! బాగుగమండినయగ్ని కట్టెలను భస్మముచేయువిధముగ, జ్ఞానరూపమయినయగ్ని సర్వకర్మలను భస్మముచేసివేయును. (కర్మబంధములను నశింపజేయునని భావము.)

నహి జ్ఞానేన సదృశం పవిత్ర మిహ విద్యతే
త త్స్వయం యోగ సంసిద్ధః కాలే నాత్మని విన్దతి॥ 38

జ్ఞానమునకు, సమాన, మీ జగతిలేదు;
అంతకంటెఁ, బవిత్రమైనదియు లేదు;
కాలమున, యోగసిద్ధిని గన్నవాని
యాత్మలోపల, నీ జ్ఞాన మలరుఁ, బార్థ !

తా:—ఈ జ్ఞానమునకు సమానమైనది, దానివలె పవిత్రమయినది, లోకమందు ఇంకొకటి లేదు. యోగసిద్ధినిపొందినవాఁడు కాలక్రమమున స్వయముగ తనయందు జ్ఞానమును సంపాదించుకొనును.

శ్రద్ధావాన్ లభతే జ్ఞానం తత్పర స్సంయతేన్ద్రియః
జ్ఞానం లబ్ధ్వా పరాం శాన్తి మచిరేణాధిగచ్ఛతి ॥ 39

నిగ్రహము, శ్రద్ధయును, మఱి నిరతిగల్గు
వానికి, లభించు జ్ఞానమ్ము; జ్ఞానమునను
గలుగు, నుత్కృష్టతరమయి యలరుచుండు
శాంతిధామమ్ము, ఫల్గునా ! సత్వరముగ.

తా:—ఇంద్రియ సంయమనముచేతను, శ్రద్ధచేతను, తత్పరతచేతను జ్ఞానము సిద్ధించును. జ్ఞానమును పొందగలిగినవానికి ఉత్కృష్టతరమయిన శాంతి అచిరకాలమునసే లభించును.

అజ్ఞ శ్చాశ్రద్ధధానశ్చ సంశయాత్మా వినశ్యతి
నాయం లోకోఽస్తి నపరో న సుఖం సంశయాత్మనః ॥ 40

జ్ఞాన విశ్వాసములులేక, సంతతమును
సంశయించెడివాఁడు, నాశనముచెందు;
నట్టివా, డిహలోకమ్ము నందుగాని,
పరమునంగాని, సుఖమును బడయలేఁడు.

తా:—జ్ఞానము, శ్రద్ధ లేక ఎల్లప్పుడు సంశయమునొందువానికి వినాశము తప్పదు. సంశయము పొందియుండువారి కిహలోకము లేదు. పరలోకమును లేదు. శాంతియును లేదు.

యోగసన్న్యస్తకర్మాణం జ్ఞానసంఛిన్నసంశయమ్
ఆత్మవన్తం నకర్మాణి నిబధ్నన్తి ధనంజయ॥ 41

యోగమున, సర్వకర్మమ్ము లుడిగినట్టి,
జ్ఞానమున, సంశయమ్ములు చన్నయట్టి,
స్థిరతరంబైన మనసుచేఁ, జెలఁగునట్టి
వానిఁ, గట్టవు కర్మముల్, పాండుపుత్ర !

తా:— ధనంజయా ! యోగముచే సర్వకర్మలను విడచినవానిని, జ్ఞానముచే ఛేదింపబడిన సంశయములు గలవానిని, ఆత్మజ్ఞానముగలవానిని కర్మలు బంధింపనేరవు.

తస్మాదజ్ఞానసమ్భూతం హృత్స్థం జ్ఞానాసినాఽఽత్మనః
ఛిత్త్వైనం సంశయం యోగమాతిష్ఠోత్తిష్ఠ భారత॥ 42

కాన, నీబుద్ధియందు, నజ్ఞానమునను
గన్న సందేహమున్, జ్ఞానఖడ్గమునను
ఛేదనమొనర్చి, యోగసంసిద్ధిఁబడసి,
బవరమొనరింపఁగా లెమ్ము, వడిగఁ బార్థ !

తా:—ఓ భారత! యోగము నాశ్రయించి కర్మబంధములను వదలుకొని నీహృదయమం దజ్ఞానమూలమున గలిగిన సంశయమును జ్ఞానరూపమగు కత్తితోనఱికి వైచి యోగము నాశ్రయింపుము. యుద్ధముచేయుటకు లెమ్ము.

ఇతి శ్రీ భగవద్గీతా నూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం
యోగశాస్త్రే శ్రీకృష్ణార్జునసంవాదే
జ్ఞానయోగో నామ
చతుర్థోఽధ్యాయః.

ఇది ఉపనిషత్స్వరూపమును, బ్రహ్మవిద్యయును, శ్రీకృష్ణార్జున సంవాదంబును, భగవద్గీతయను యోగశాస్త్రమునందు జ్ఞానయోగమను పేరుగల నాల్గవ అధ్యాయము

# శ్రీమద్భగవద్గీతా

## పంచమోఽధ్యాయః

## కర్మసన్న్యాసయోగః

**అరున ఉవాచ:—**

సన్న్యాసం కర్మణాం కృష్ణ ! పునర్యోగం చ శంససి,
యచ్ఛ్రేయ ఏతయో రేకం తన్మే బ్రూహి సునిశ్చితమ్॥ 1

**అర్జునుం డిట్లనియె:—**

ఒక్కపరిఁ గర్మసన్న్యాస, మొక్కతూరి
కర్మయోగమున్న, సెప్పెదు, ధర్మమనుచు,
వీనిలో నేది శ్రేష్ఠమో, దాని నొకటి
నిశ్చయముచేసి, తెలుపుము; నీరజాక్ష !

**తా:**—అర్జునుఁడు శ్రీకృష్ణుఁడు వచించిన కర్మయోగమును విని యిట్లు ప్రశ్నించుచున్నాడు. 'కృష్ణా ! ఒకసారి కర్మలను సన్న్యసించవలయునని పలుకుదువు. మఱియొకసారి కర్మల నాచరింపుమని పలికితివి. ఈ రెండింటిలో ఏది నాకు శ్రేయస్సు గలిగించునదియో, శ్రేష్ఠమో నిశ్చయించి నాకు తెలుపుము.

**విశే:**—ఇంతవఱకు శ్రీకృష్ణుఁడు పలికినమాటలు విని, అర్జునుడు సందేహముతో గూడినవాడయి యిట్లు ప్రశ్నించెను.

శ్రీ భగవానువాచ :

సన్న్యాసః కర్మయోగశ్చ నిశ్శ్రేయసకరా వుభౌ
తయోస్తు కర్మసన్న్యాసా త్కర్మయోగో విశిష్యతే॥ 2

శ్రీ కృష్ణభగవానుం డిట్లనియె:—

కర్మసన్న్యాసమును, మఱి కర్మయోగ
మనెడు, రెండును, మోక్షసాధనములయ్యె
వీనిలో, గర్మయోగమే, వినుము, పార్థ!
యెంతయును శ్రేష్ఠతరమయి, యెసఁగుచుండు.

తా :—శ్రీకృష్ణుఁడు సమాధానము చెప్పుచు 'అర్జునా! అన్నికర్మలను విడచి పెట్టుటయు, నిత్యనైమిత్తికకర్మలను తప్పకచేయుటయు, ఈ రెండును జ్ఞానమును గల్గించి మోక్షమును గలిగించుటకు సాధనములే. అయినను, ఆ రెండింటిలో, జ్ఞానములేని కర్మసన్న్యాసముకంటె కర్మానుష్ఠానమే శ్రేష్ఠమై యొప్పుచున్నది.

విశే:—శ్రీకృష్ణునిమాటలలో పూర్వము చెప్పినవానికిని, తరువాత చెప్పిన దానికిని భేదములేదా? యని కొందఱు సందేహించవచ్చును. కర్మసన్న్యాసము జ్ఞానయోగమునకు మూలము. చిత్తశుద్ధి జ్ఞానమును గలిగించును. చిత్తశుద్ధి కలుగుటకు కర్మలనాచరించుట ముఖ్యము. కావున శ్రీకృష్ణుని మాటలలో భేదములేదు. విశేషాభిప్రాయమును గమనింపవలెను.

జ్ఞేయ స్స నిత్య సన్న్యాసీ యో న ద్వేష్టి నకాంక్షతి
నిర్ద్వన్ద్వో హి మహాబాహో సుఖం బన్ధా త్ప్రముచ్యతే ॥ 3

కాంక్షయును, ద్వేషమును లేని, కర్మపరుని
నెంచఁదగు నిత్యసన్న్యాసియంచుఁ, బార్థ !
ద్వంద్వములచేత ముక్తుఁడై, పరఁగువాని
కర్మబంధమ్ము, సులభమ్ముగాను, దెగును.

తా:—ఎవరు సుఖమునుగోరుచు దుఃఖమును ద్వేషింపకుందురో, అట్టికర్మయోగిని నిత్యసన్న్యాసిగా నెఱుగవలయును. రాగద్వేషములను కలిగియుండనివారిని సన్న్యాసియని భావించవచ్చును. ద్వంద్వములను విడచిన కర్మయోగియొక్క బంధములు సులభముగా దెగిపోవును.

సాంఖ్యయోగౌ పృథగ్బాలాః ప్రవదన్తి న పండితాః
ఏక మప్యాస్థిత స్సమ్య గుభయో ర్విన్దతే ఫలమ్॥ 4

కర్మసన్న్యాస, కర్మయోగమ్ములకును,
నిలను, మూఢులు వేర్వేరుఫలము లండ్రు;
గాని, యీరెంటిలో, దేనిఁ బూనియున్న,
నొక్కటేఫలమని పల్కుచుంద్రు, బుధులు.

తా:—అవివేకు లయినవారు కర్మసన్న్యాసమును, కర్మమును విడువక చేయుటయు విరుద్ధస్వభావము గలవని చెప్పుదురు. కాని ఆత్మజ్ఞానముగల విద్వాంసులు రెండింటియొక్క ఫలమొక్కటేయని తెలిసికొందురు. ఏయొక్కదానినైన లెస్సగా నాచరించినవాఁడు నిశ్శ్రేయసమును పొందుచున్నాడు.

విశే:—పైకి విరుద్ధములుగా దోచినను, కర్మసన్న్యాసము, కర్మయోగము రెండును మోక్షమునకు సోపానములు. సోపానములలో భేదమున్నను వానిచే బొందబడు స్థానమొక్కటియే యయినట్లు మోక్షమునకు సాంఖ్యము, యోగము కూడ సోపానములే.

యత్సాంఖ్యైః ప్రాప్యతే స్థానం తద్యోగైరపి గమ్యతే
ఏకం సాంఖ్యంచ యోగం చ యః పశ్యతి స పశ్యతి ॥ 5

సాంఖ్యయోగమ్మ్నచేత నే స్థానమబ్బుఁ,
గర్మ్మయోగమ్మ్నచే, నదే గలుగఁ గలదు;
సాంఖ్యకర్మ్మమ్మ్న లొకటిగా, స్వాంతమందుఁ
జూచువాఁడె, నిజమ్మ్నగాఁ జూచువాఁడు.

తా:—సాంఖ్యముచేత (అనగా కర్మసన్న్యాసముచే) నెట్టిమోక్షస్థానము కలుగునో, కర్మయోగముచే (నిత్యనైమిత్తికములగు స్వధర్మము నాచరించుటచే) నదే మోక్షము గలుగుచున్నది. తనమనసులో సాంఖ్యయోగమును, కర్మయోగమును నొక్కటిగ నెవడుచూచునో వాడే శాస్త్రమునుబాగుగ నెఱిగినవాడు.

సన్న్యాసస్తు మహాబాహో ! దుఃఖమాప్తు మయోగతః
యోగయుక్తో మునిర్బ్రహ్మ న చిరేణాధిగచ్ఛతి ॥ 6

కర్మ్మములులేని సన్న్యాసి, కష్టపడును;
కర్మ్మములు సేయుచుండి, యోగమ్మ్నందు,
మననశీలుఁడుగా, నుండు, మునివరుండు,
బ్రహ్మ్మపదవిని, జెచ్చెర, బడయఁ గలడు.

తా:—కర్మములు సన్న్యసించిన పారమార్థిక సన్న్యాసమువలన మోక్షమును పొందుట చాలకష్టము. కర్మములను ఈశ్వరార్పణమగుబుద్ధితో జేయు మని, ఈశ్వర స్వరూపమునే ధ్యానించు జిజ్ఞాసువు శీఘ్రముగ మోక్షమును పొందుచుండు. దీనినిబట్టి జ్ఞానరహితమగు కర్మసన్న్యాసముకంటెకర్మయోగమే శ్రేష్ఠమని స్పష్టము.

యోగయుక్తో విశుద్ధాత్మా విజితాత్మా జితేన్ద్రియః॥
సర్వభూతాత్మ భూతాత్మా కుర్వన్నపి న లిప్యతే 7

ఆత్మను జయించి, సర్వేంద్రియముల నోర్చి,
యఖిలభూతాత్ములడగువాని, నాత్మగనెడు
స్వచ్ఛమతి, యోగి, కర్మముల్ సలుపుచున్నఁ
గర్మములయందు, లిప్తుండుగాఁ, డతండు.

తా:—యోగము నభ్యసించి చిత్తశుద్ధి సాధించినవాడును, దేహమును ఇంద్రియ మనోబుద్ధులను జయించినవాడును సర్వభూతములను, తనయాత్మగా గుర్తెఱిగిన వాడును, లోకసంగ్రహముకొఱకు కర్మలనాచరించినప్పటికిని కర్మబంధము లాతనిని కట్టువడజేయవు.

నైవ కిఞ్చిత్కరోమీతి యుక్తో మన్యేత తత్త్వవిత్
పశ్యన్ శృణ్వన్ స్పృశన్ జిఘ్రన్నశ్నన్గచ్ఛన్ స్వపన్ శ్వసన్
ప్రలపన్ విసృజన్ గృహ్ణన్నున్మిషన్నిమిషన్నపి
ఇన్ద్రియాణీన్ద్రియార్థేషు వర్తన్త ఇతి ధారయన్ ॥ 8-9

వినుచు, నంటుచుఁ, గనుచు, మూర్కొనుచుఁ, దినుచుఁ,
బలుకు, చూర్చుచు, వదలుచుఁ, బట్టుకొనుచుఁ
గనులఁదెఱచుచు, మూయుచు, జనుచు, మఱియు
నిద్రపోవుచు నుండియు, నేను, వీని
నించుకేనియు, గావింప నింద్రియములు
విషయములయందుఁ, దగులు, నీవిధి, నటంచు
దత్త్వవిదుఁ, డెంచుచుండును, దథ్యముగను
నిశ్చయాత్మకబుద్ధిచే, నెగడుకతన.

తా:—చిత్తమును వశపఱచుకొని ఆత్మయొక్కజ్ఞానమును దెలిసికొనిన పరమార్థదర్శి తాను వినుచున్నను, తినుచున్నను, చూచుచున్నను, కనులు మూసినను, నిద్రించుచున్నను, అంటుచున్నను, శ్వాసించుచున్నను ఇవన్నియు విషయము లందు దగులొక్కనుఇంద్రియములు చేయుపనులేననియు, తా నెంతమాత్రము చేయుటలేదనియు తలంచును.

బ్రహ్మణ్యాధాయ కర్మాణి సఙ్గం త్యక్త్వా కరోతి యః
లిప్యతే న స పాపేన పద్మపత్ర మివామ్భసా ॥ 10

వదలి యాసక్తి, భగవదర్పణముగాఁగ
నఖలకర్మమ్ము లొనరించు నతని, నెపుడు,
నంట దే పాపమును, దామరాకునకును
నీరమంటనికరణి, కుంతీసుపుత్ర !

తా:—అన్నికర్మలను ఈశ్వరప్రీతికై చేయుచున్నానని మోక్షఫలమును గూడ వదలి చేయువానిని పాపములు చెందవు. తామరాకుచుట్టునున్ననీరు దాని నంటనివిధముగనే, పాపము లీ కర్మయోగి నంటజాలవు.

కాయేన మనసా బుద్ధ్యా కేవలై రింద్రియైరపి
యోగినః కర్మ కుర్వన్తి సఙ్గం త్యక్త్వాఽఽత్మశుద్ధయే ॥ 11

చిత్తముం బరిశుద్ధమున్ జేయుకొఱకు,
మాని సంగమ్ము, బుద్ధిచే, మనసుచేత,
నాత్మదేహమ్ముచే, నింద్రియములచేత,
గర్మముల నాచరించును, గర్మయోగి.

తా:—ఫలమందలి యాశను విడచి చిత్తశుద్ధిని సాధించుటకొఱకు మనస్సుచే, బుద్ధిచేత, మమకారములేని ఇంద్రియములచేత, శ్రౌతస్మార్తులచే, నిర్వచింప బడిన ధర్మమును యోగులు చేయుదురు.

విశే:—కర్మ నాచరించి, చిత్తశుద్ధిని సాధించి, మోక్షమును సాధింపవచ్చును గాన కర్మయోగము కూడ మోక్షసాధనము. సాక్షాత్తుగా సాధనమయినది సాంఖ్యము. కర్మయోగము చిత్తశుద్ధిమూలమున పరోక్షసాధనము.

యుక్తః కర్మఫలం త్యక్త్వా శాంతిమాప్నోతి నైష్ఠికీమ్
అయుక్తః కామకారేణ ఫలే సక్తో నిబధ్యతే॥ 12

యోగి, కర్మఫలాపేక్ష నుడిగియుంట,
నిష్ఠచే గన్న శాంతిచే, నెగడుచుండు;
యోగమును నాచరింపక యుండువాఁడు,
కామ్యఫలసక్తిచేతను, గట్టఁబడును.

తా:—తానుచేయు కర్మఫలమునకు లెక్కింపక అన్నికర్మలను ఈశ్వరార్పణముగా చేయుదునని కర్మలుచేయు యోగి చిత్తశుద్ధిని బొంది నిష్ఠాసంబంధముచే మోక్షమును పొందును. యోగము నాచరింపనివాడు కర్మల ఫలమునం దాసక్తి కలిగియుండుటచే కోరికలచేత కట్టుబడును.

సర్వకర్మాణి మనసా సన్న్యస్యాఽస్తే సుఖం వశీ
నవద్వారే పురే దేహీ నైవ కుర్వన్న్ కారయన్ ॥ 13

వశమునం దింద్రియమ్ములు వఱలు, సుమతి
యెల్లకర్మమ్ములను మాని, యెసఁగుచుండుఁ;
దన నవద్వారపురమగు తనువునందు,
సలుపఁ గొలుపక, సలుపక, సౌఖ్యముగను.

తా:—ఇంద్రియములను దనవశముచేసికొనిన ఆత్మజ్ఞాని, తాను సాధించిన జ్ఞాన నిష్ఠచే సర్వకర్మలను విడచి, సన్న్యాసియై తా నే కర్మనుచేయక, చేయ ప్రోత్సహింపక, తనదేహమనెడి నవద్వారపురమునందు సుఖముగానుండును.

విశే:—దేహీ ఇంద్రియలోలమగు యీ దేహమునందున్నను కర్మసన్న్యాసముచే నవద్వారపురము (తొమ్మిది రంధ్రములు గలిగిన యీ శరీరము) అనదగు శరీరమున సుఖముగానుండును. సన్న్యాసియయిన స్థితప్రజ్ఞుని రూపమే ఈ అధ్యాయముచివరివఱకు చెలుపబడును.

న కర్తృత్వం న కర్మాణి లోకస్య సృజతి ప్రభుః
న కర్మ ఫలసంయోగం స్వభావస్తు ప్రవర్తతే ॥ 14

ఈశ్వరుఁడు ప్రభువౌట, సృజింపకుండు,
కర్తలను, గర్మ్మలను, మఱి కర్మ్మఫలముఁ,
బ్రకృతియే, వీని నెల్ల,స్వభావముగను
సలుపుచుండును, దెలియు, మో సవ్యసాచి !

తా:—ఈశ్వరరూపమగు ఆత్మ (అనగా చిత్తశుద్ధిచే మోక్షమునందిన సన్న్యాసి) చేయుటగాని, చేయించుటగాని చేయదు. ఇట్లనుటచే లోకవ్యాపారములు ఎట్లుజరుగుచున్నవను ప్రశ్నవచ్చును. మాయరూపమగు ప్రకృతియే (ఆత్మ స్వరూపముకంటె భిన్నమగు అవిద్యయే) యీ కర్మ్మలకు, వానిఫలములకు కారణమగుచున్నది.

విశే:—ప్రకృతి, మాయ, మిథ్య, అవిద్య, అజ్ఞానము ఇవి సమానార్థకములు. లౌకికవ్యాపారమునకు కారణములు.

నాదత్తే కస్యచి త్పాపం న చైవ సుకృతం విభుః
అజ్ఞానేనావృతం జ్ఞానం తేనముహ్యన్తి జన్తవః॥ 15

ఈశ్వరుఁడు, విభుడౌటచే, నితనినెప్పుడు
నంటకుండును, బాపపుణ్యంబు లెవియు,
జ్ఞానమును నావరించి, యజ్ఞానముంట,
దానిచే, మోహమందును, ప్రాణు,లిలను.

తా:—ఆత్మభావమునుపొందిన సన్న్యాసి ఈశ్వరస్వరూపుఁడు, విభుఁడు. ఆకారణమున పాపపుణ్యములేవియు నాతని నంటవు. జ్ఞానము అజ్ఞానముచే ఆవరింపబడిన కారణముచే మోహమునుచెంది లౌకిక వ్యాపారములు తాను చేయుచున్నానని భ్రాంతిజెందును.

విశే:—పై రెండు గీతములవలన విభుఁడు, ఈశ్వరుఁడు అనబడు ఆత్మస్వరూపము నిర్వికారమగు జ్ఞానస్వరూపము. అజ్ఞానము ఆవరించియుండుటచే లౌకిక వ్యాపారములు గలుగుచున్నవి.

జ్ఞానేన తు తదజ్ఞానం యేషాం నాశిత మాత్మనః
తేషా మాదిత్యవజ్ఞానం ప్రకాశయతి తత్పరమ్॥ 16

జ్ఞానమును గప్పియున్న, యజ్ఞానమెల్ల
నించుకయులేక, పూ ర్తి నశించినప్పుడు,
తేజరిల్లుచు, జ్ఞాన, మాదిత్యకరణి,
శుద్ధ బ్రహ్మస్వరూపమున్, జూపుఁ, బార్థ !

తా :—జ్ఞానమును కప్పియున్న అజ్ఞానమంతయు పూ ర్తిగా నశించిపోయి, జ్ఞానము సూర్యునివలె ప్రకాశించి శుద్ధమగు బ్రహ్మస్వరూపమును ప్రకాశింప జేయును.

విశే :—అజ్ఞానము నశించుటకు జ్ఞానమొక్కటే సాధనమని తేలినది. అజ్ఞానము, కామము సమానార్థకములని గ్రహించవలెను. కామమెట్లు కలుగుచున్నదో తెలియుటే జ్ఞానము.

తద్బుద్ధయ స్తదాత్మాన స్తన్నిష్ఠా స్తత్పరాయణాఃి
గచ్ఛ న్త్యపునరావృత్తిం జ్ఞాననిర్ధూత కల్మషాఃి॥ 17

ఆ, పరబ్రహ్మము, నెఱింగి, యతనిఁ గాంచి
యతనిలో నిల్చి, యాస క్తి, నతనిఁ, గొల్చి
జ్ఞాన నిర్ధూత కల్మషులైనవారు,
పడయుదురు, మరలిరాకుండు పదవిఁ, బార్థ !

తా:—పరబ్రహ్మస్వరూపము నెఱిగిన జ్ఞానులు, ఆ స్వరూపమునే నిష్ఠతో గొలిచి, అతనియందే దృష్టిని నిలిపి తమ జ్ఞానముచే కల్మషముల నన్నిటిని పోగొట్టుకొనినవారై జన్మరహితమైన ముక్తిని పొందుదురు.

విద్యావినయసమ్పన్నే బ్రాహ్మణే గవిహస్తిని
శుని చైవ శ్వపాకేచ పణ్డితా స్సమదర్శినః॥ 18

వినయ విద్యలచే నొప్పు, విప్రునందు,
గోవునందును, గరియందుఁ, గుక్కయందు
శ్వానమును వండి భుజించు, శ్వపచునందుఁ,
బండితుఁడు, సమదృష్టితోఁ, బఱగుచుండు.

తా:—పండితులయినవారు ఉత్తములయిన బ్రాహ్మణులయందు, గోవులు, ఏనుగులందు, కుక్కలయందు, వాని మాంసమును వండి తిను నీచులయందును సమదృష్టిని ప్రకటించుచుందురు.

విశే:—ఈ గీతమున పండితుని లక్షణము వివరింపబడినది. ఉపాధులు మూడు విధములు. బ్రాహ్మణాదులు ఉత్తమోపాధులు. గవాదులు మధ్యమములు. సూకరాదులు నికృష్టములు. ఈ మూడింటియందు సమమును గనుగొనగల్గిన వాడే పండితుడు.

ఇహైవ తైర్జితస్సర్గో యేషాం సామ్యే స్థితం మనః
నిర్దోషం హి సమం బ్రహ్మ తస్మా ద్బ్రహ్మణి తే స్థితాః॥19

పొదలు, సమబుద్ధిచేతను, బొలుచువారు
నిర్వికారత, నంతటఁబర్వియున్న,
బ్రహ్మమున నుండ్రు, గావున, వారు, పార్థ!
జన్మముక్తినిగాంతు, రీ, జన్మమందె.

తా:— అర్జునా! సమమగు భావమును అనగా బ్రహ్మస్వరూపమును అన్ని ప్రాణులయందును జూడగలిగినవారు నిశ్చలమగు భావముచే జన్మబంధములను జయించి, ముక్తిని పొందగలుగుచున్నారు. వారు బ్రహ్మత్వస్థితినియీ జన్మమునసే పొందుదురు. ముక్తినిపొందుదురు.

నప్రహృష్యే త్ప్రియం ప్రాప్య నోద్విజే త్ప్రాప్యచాఽప్రియమ్
స్థిరబుద్ధి రసమ్మూఢో బ్రహ్మవి ద్బ్రహ్మణి స్థితః॥ 20

వీడి మోహమ్మ్న, స్థిరబుద్ధితోడ నుండ్రు,
బ్రహ్మమున బ్రహ్మవేత్తలు, వారలకును
బ్రియముగలిగిన, ముదము, నప్రియముగలుగ
భయమునుంగాని, కలుగదు, పాండుపుత్ర !

తా:—బ్రహ్మవేత్తలగువారు స్థిరమయిన బుద్ధితోనుండి మోహమును జెందక బ్రహ్మమునందే బుద్ధినిల్పి సర్వకర్మసన్న్యాసము నొందినవారు, ప్రియముగలిగినచో సంతోషింపరు. అప్రియముగల్గినచో విషాదమునొందరు.

బాహ్యస్పర్శే ష్వసక్తాత్మా విన్ద త్యాత్మని యత్సుఖమ్
స బ్రహ్మయోగయుక్తాత్మా సుఖ మక్షయ మశ్నుతే॥ 21

విషయములసక్తి లేనట్టి, విమలబుద్ధి,
యాత్మలోసుఖ, మెవ్విధి ననుభవించు,
నవ్విధిని, బ్రహ్మమునుగూడి నట్టిపురుషుఁ,
డాత్మలో, నక్షయసుఖమ్మ్న, నందుఁ బార్థ !

తా:—విషయములందు (అనగా బాహ్యవిషయములగు శబ్ద స్పర్శాదులయందు) ఆసక్తి లేనట్టి వారు ఆత్మస్వస్వరూపము నెఱిగి ఆనందమును పొందుచున్నారు. ఆ బ్రహ్మనిష్ఠలోనున్నవాఁడు ఆ ఆత్మసుఖమును శాశ్వతముగ పొందుచున్నాఁడు.

యేహి సంస్పర్శజా భోగా దుఃఖయోనయ ఏవ తే
ఆద్యన్తవన్తః కౌన్తేయ! న తేషు రమతే బుధః॥ 22

ఎవ్వెయిండ్రూడ, విషయ భోగమ్ములెల్లఁ,
దుదిమొదలు కల్గియుంటచే దుఃఖమునకుఁ
గారణములగుచుండును, గాన, బుధుఁడు,
వానియందు రమింపఁడు, పాండుపుత్ర!

తా:—'అర్జునా! విషయ ఇంద్రియ భోగములవలనగలుగు సుఖములన్నియు ఉత్పత్తి వినాశములు గలవి గావున దుఃఖమును గలిగించునవై యున్నవి. పండితుఁడయిన వాడు అటువంటి భోగములచే ఎంత మాత్రము ప్రీతి చెందడు.

శక్నోతీహైవ యస్సోఢుం ప్రాక్శరీర విమోక్షణాత్
కామ క్రోధోద్భవం వేగం సయుక్త స్సుఖీ నరః॥ 23

దేహమును వీడుటకుమున్నె, తివిరి, యెవఁడు,
కామమున, మఱిక్రోధానఁ గలుగుచుండు,
వడిని,నణఁపంగఁజాలునో, వాఁడె,పార్థ!
యింద్రియమ్ములనోర్చి, సుఖింపఁగలఁడు.

తా:—'పార్థ! ఏ నరుఁడు తనదేహమును వీడుటకుమున్నె కామక్రోధాదులవలన బుట్టు వేగమును నిగ్రహింపగలుగునో, ఆతడు జీవించియుండగనే ఇంద్రియ నిగ్రహమువలన బ్రహ్మభావమును బొంది సుఖింపగలుగుచున్నాడు.

యో ఽన్తస్సుఖోఽన్తరారామ స్తథా ఽన్తర్జ్యోతిరేవ యః
సయోగీ బ్రహ్మనిర్వాణం బ్రహ్మభూతో ఽధిగచ్ఛతి॥ 24

అనుభవించుచు, సుఖ, మంతరాత్మయందు,
రక్తినాడుచు, నంతరారామమందు,
వింతగా, నాత్మకాంతిచే వెలుఁగునట్టి,
బ్రహ్మమయుఁ, డొందు, నిర్వాణపదవిఁ, బార్థ!

తా:—ఏ జ్ఞానయోగి తన ఆత్మయందే సుఖముననుభవించుచు, తన ఆత్మయందే క్రీడించుచు, ఆవిధమునసే తన అంతరాత్మయే ప్రకాశమని గుర్తించినవాడును అగునో అట్టి అపరోక్ష ఆత్మజ్ఞాని జీవించియుండగనే బ్రహ్మభావమును పొందినవాడై మోక్షమును పొందుచున్నాడు.

లభన్తే బ్రహ్మనిర్వాణ మృషయః క్షీణకల్మషాః
ఛిన్నద్వైధా యతాత్మాన స్సర్వభూతహితే రతాః॥ 25

కలుషములఁబాసి, సంశయములను వీడి,
నేర్పువిూఱఁగఁ, జిత్తమున్ నిగ్రహించి
సర్వభూతహితమ్మున, సక్తిగలిగి,
యలరు ఋషులకు, నిర్వాణ మబ్బు, బార్థ!

తా:—పాపములనన్నిటిని నశింపజేసికొని, సంశయములనన్నిటిని బోగొట్టుకొని, ఇంద్రియనిగ్రహమును సాధించి, అన్నిభూతములయందును ప్రీతిగలిగిన (అనగా హింసనుమానినవారయి) సమ్యగ్దర్శులు మోక్షమునుపొందుదురు.

కామక్రోధ వియుక్తానాం యతీనాం యతచేతసామ్
అభితో బ్రహ్మనిర్వాణం వర్తతే విదితాత్మనామ్॥ 26

కామమును వీడి, క్రోధమున్ గడకునెట్టి,
కడఁకమీఱుఁగఁ, జిత్తనిగ్రహమొనర్చి,
యాత్మరూపంబు నెఱిఁగిన, యతివరులకు,
నంతటను, బ్రహ్మనిర్వాణ మలరుఁ, బార్థ!

తా:—ఎవరు కామక్రోధములను జయించి, ఇంద్రియనిగ్రహము నలవరచుకొని ఆత్మరూపమును తెలిసికొనగలుగుదరో వారికి అంతటను (అనగా దేహమును ధరించినను వీడినను) మోక్షము సిద్ధించుచున్నది.

స్పర్శాన్ కృత్వా బహిర్బాహ్యాం శ్చక్షు శ్చైవాన్తరే భ్రువోః
ప్రాణాపానౌ సమౌకృత్వా నాసాభ్యన్తరచారిణౌ॥ 27
యతేన్ద్రియ మనోబుద్ధి ర్మునిర్మోక్షపరాయణః
విగతేచ్ఛా భయక్రోధో యస్సదా ముక్త ఏవ సః॥ 28

విషయసుఖముల నెల్లను, వెలికిఁదఱిమి,
సూటిఁగనుబొమలకు మధ్య, చూపు నిలిపి,
నాసికాభ్యంతరమ్మునన్ సంచరించు,
ప్రాణము, నపానగతిని, సమానపఱిచి
యఖిలమానస బుద్ధీంద్రియముల నోర్చి,
ముక్తభయకోపకాముఁడై, పొదలుచుండి,
మోక్షమే కోరుచుండెడు, మునివరుండు,
నిత్యముక్తుఁడు వినుము, కుంతీకుమార!

తా:—విషయసుఖముల నన్నిటిని దూరముగఁజేసి, చూపును కనుబొమలకు మధ్యగా నిలిపి, ముక్కున చలించు ప్రాణాపానవాయువులను సమముగ నియమించి, మానసబుద్ధీంద్రియములను నిగ్రహించి, కామక్రోధములను జయించి మోక్షమందే ధ్యానము గలిగినవాడైన యోగి ఎల్లప్పుడు మోక్షము నొందును.

భోక్తారం యజ్ఞ తపసాం సర్వలోక మహేశ్వరమ్
సుహృదం సర్వభూతానాం జ్ఞాత్వా మాం శాన్తిమృచ్ఛతి॥ 29

యజ్ఞ తపములకును, భోక్తయైన నన్ను,
నఖిల లోక మహేశ్వరుఁడైన, నన్ను
నఖిల భూతోపకారకుఁడైన, నన్నుఁ
దెలిసికొను వానికే, శాంతి గలుగు, బార్థ !

తా:—యజ్ఞములయొక్కయు, తపస్సులయొక్కయు భోక్తనగు నన్ను, సమస్త లోకమునకు ప్రభువునగునన్ను, సమస్త భూతములకు ఉపకారకుడనయిన నన్ను తెలిసికొని పరమాత్మరూపమును ఎవరు ధ్యానింతురో వారు శాంతి రూపమగు ముక్తిని పొందుచున్నారు.

ఇతి శ్రీ భగవద్గీతా సూపనిషత్సు బ్రహ్మ విద్యాయాం
యోగశాస్త్రే శ్రీ కృష్ణార్జున సంవాదే
కర్మసన్న్యాసయోగోనామ
పఞ్చమోఽధ్యాయః.

ఇది ఉపనిషద్రూపమును, బ్రహ్మవిద్యయు, యోగశాస్త్రమును,
కృష్ణార్జున సంవాదము నను భగవద్గీతలో కర్మసన్న్యాస
యోగమను అయిదవ అధ్యాయము.

# శ్రీ మద్భగవద్గీతా

## షష్ఠోఽధ్యాయః.

## ఆత్మ సంయమ (ధ్యాన) యోగః

శ్రీభగవానువాచ :—

అనాశ్రితః కర్మఫలం కార్యం కర్మ కరోతి యః
స సన్న్యాసీ చ యోగీచ న నిరగ్ని ర్న చాఽక్రియః॥ 1

శ్రీకృష్ణభగవానుండిట్లనియె :

ఫలముఁ గోరక, కర్మమున్, సలుపుచుండు
వాఁడె, సన్న్యాసియును, మఱి వాఁడె యోగి;
కేవల మగ్నియును, మఱి క్రియల నుడుగఁ
గాఁడు సన్న్యాసియును, మఱి కాఁడు యోగి.

తా :—శ్రీకృష్ణు డర్జునునితో చెప్పుచున్నాఁడు. 'ఫలమును గోరక కర్మల నాచరించు కర్మయోగి సర్వమును త్యజించిన సన్న్యాసితో తుల్యుడుగ జెప్పబడును. అగ్నిహోత్రాదులను విడచినంతమాత్రమునను, క్రియలను మానినను సన్న్యాసిగాడు.' వానిని విడువకపోయినను ఫలమును గోరక కర్మలనాచరించువాఁడు సన్న్యాసి. అతఁడే యోగి.

విశే :—ధ్యానయోగమునకు కర్మయోగము బహిరంగసాధనము. కర్మయోగి చిత్తశుద్ధిని, జ్ఞానమును దానివలన మోక్షమును పొందునని చెప్పబడుచున్నది.

యం సన్న్యాస మితి ప్రాహు ర్యోగం తం విద్ధి పాణ్డవ
న హ్యసన్న్యస్త సఙ్కల్పో యోగీ భవతి కశ్చన॥ 2

అర్జునా ! దేని, బుధులు, సన్న్యాసమంద్రో,
గనుము, దానినె, కర్మయోగంబుఁగాగ,
ఫలమునందలి కోరిక, వదలకుండ,
నిలను, దాఁ, గర్మయోగి గాఁగలఁ డెవండు ?

తా:—అర్జునా ! పండితులయినవారు సన్న్యాసమని చెప్పుదానికిని, కర్మయోగమను దానికిని నెట్టి భేదము లేదు. ఫలమునందలి కోరికను విడచి కర్మలను చేయని వారెవరును కర్మయోగులని చెప్పబడరు.

విశే:—కర్మల నాచరించు కర్మయోగికిని సర్వకర్మ త్యాగియగు సన్న్యాసికిని సాదృశ్యము చెప్పబడినది. ఫలత్యాగము మాత్రమే వారిరువురకు గల సామ్యము.

ఆరురుక్షో ర్మునే ర్యోగం కర్మ కారణ ముచ్యతే
యోగారూఢస్య తస్యైవ శమః కారణ ముచ్యతే॥ 3

జ్ఞానయోగమ్ము నెక్కఁగా నున్న, మునికిఁ,
గర్మమే, సాధనంబండ్రు; కర్మమునను,
జానమందిన, మని, కిక, సాధనంబు
సర్వకర్మనివృత్తియే శమమె యండ్రు.

తా:—జ్ఞానమును బొందగోరువారికి కర్మానుష్ఠానము సాధనముగా చెప్పబడినది. నిష్కామకర్మలచే జ్ఞానమును సాధించిన పిమ్మట యోగారూఢులయినవారు మోక్షమును బడయుటకు శమము సాధనము. శమమనగా సర్వకర్మ సన్న్యాసము.

విశే:—కర్మయోగము, కర్మసన్న్యాసముగూడ నొకరిచేతనే అవస్థాభేదములచే నాచరింపబడవలయునని చెప్పబడినది.

యదా హి నేన్ద్రియార్థేషు న కర్వస్వనుషజ్యతే
సర్వసజ్కల్ప సన్న్యాసీ యోగారూఢ స్త దోచ్యతే॥ 4

అఖిల విషయమ్ములందలి, యాస్థ మాని
సకలకర్మమ్ములందు, నాస క్తివదలి,
యున్నయప్పుడు, వానిని, నుర్వి, బుధులు
సకల సంకల్పరహితుఁడౌ, జ్ఞాని, యండ్రు.

తా:—ఐహికము, ఆముష్మికములగు ఫలములనాశించి కర్మలను చేయవలెనను సంకల్పమునుమాని, శబ్దాదివిషయములందును, నిత్యనైమిత్తికాది కర్మల యందును ఆస క్తినివదలి యెవ్వరుందురో వారిని యోగారూఢులని, సర్వ కర్మసన్న్యాసులని చెప్పుదురు.

విశే:—సర్వకర్మసన్న్యాసమునకు తగినతరుణ మిగీతమున చెప్పబడినది. అప్పుడే యెవరయినను ధ్యానయోగము నాశ్రయించుటకు అర్హులు.

ఉద్ధరే దాత్మనాత్మానం నాత్మాన మవసాదయేత్
ఆత్మైవ హ్యాత్మనో బన్ధు రాత్మైవ రిపురాత్మనః॥ 5

తన్ను దా నుద్ధరించుకోఁదగును గాని,
తన్నుబడఁద్రోసికొనుట యు క్తంబుగాదు;
ఆత్మయే బంధువును, మఱి యాత్మ,తనకు
వైరియునుగూడ నగుచుండుఁ, బాండుపుత్ర!

తా:—'అర్జునా'! ప్రతిమానవుడును తనయాత్మచే తన నుద్ధరించుకొనవలెగాని క్రిందికిబడద్రోసికొనగూడదు; తనకుతానే బంధువు. తనకు శత్రువుకూడ తనయాత్మయేయని తెలిసికొనవలెను.

విశే:—మనుష్యుడు బాగుపడుటకుగాని చెడుటకుగాని, కారణము తానే. హితులు గాని, శత్రువులుగాని వేరెవరోయుండు రనుకొనరాదు. తనకుతాన బంధువు; తనకుతానే శత్రువు.

బన్ధురాత్మాఽత్మన స్తస్య యేనాత్మైవాత్మనా జితః
అనాత్మన స్తు శత్రుత్వే వర్తేతాత్మైవ శత్రువత్ ॥ 6

ఇంద్రియమ్ములన్నెల్ల, జయింపఁగలుగు
నట్టి, యాత్మయె, తనబంధు వగును; మఱియు,
నింద్రియమ్ములనెల్ల, జయింపలేని
యట్టి, యాత్మయె, తనశత్రు వగును, పార్థ !

తా:—'పార్థ! ఇంద్రియములనన్నిటిని జయింపగల్గుటకు తోడ్పడునట్టి యాత్మయే మనుష్యునకు బంధువు. ఇంద్రియ నిగ్రహమునకు తోడ్పడని యాత్మయే తనకు శత్రువని మనము గ్రహింపవలెను.

జితాత్మనః ప్రశా న్తస్య పరమాత్మా సమాహితః
శీతోష్ణసుఖదుఃఖేషు తథా మానావమానయోఃll 7

స్వాంతమునుగెల్చినట్టి, ప్రశాంతమతికిఁ,
గలుగు శీతోష్ణదుఃఖ సుఖమ్ములందు,
మానమందును, మఱి యవమానమందు,
నొక్క పరమాత్మయే, దోఁచుచుండుఁ, పార్థ !

తా:—చిత్తమును గెలిచి (ఇంద్రియముల నన్నిటిని వశపఱచుకొనిన) నిర్మలమగు అంతఃకరణము గలవానికి, పరమాత్మస్థితిగలిగి శీతోష్ణముల యందు, సుఖ దుఃఖములయందు, మానావమానములయందును వికారముగలుగని చిన్మాత్ర భావము తోచును.

జ్ఞానవిజ్ఞాన తృప్తాత్మా కూటస్థో విజితేన్ద్రియః
యు క్త ఇత్యుచ్యతేయోగీ సమలోష్టాశ్మకాఞ్చనః॥ 8

జ్ఞానవిజ్ఞానతృప్తుఁడై, చలనలేక,
యింద్రియమ్ములనెల్ల,జయింపఁగలిగి
సమముగా, స్వర్ణలోష్ఠపాషాణములను,
నెంచువానిని, యోగిగా నెంత్రు పార్థ !

తా :—"శాస్త్రజ్ఞానముచేతను, విశేషమయిన అనుభవజ్ఞానముచేతను తృప్తినొందిన యంతఃకరణము గలవాఁడును, ఇంద్రియనిగ్రహము గలవాఁడును, మట్టిబెడ్డ, రాయి, బంగారము మూడింటియందు సమానమగు భావము గలిగి మనో వికారములు లేనివానిని సన్న్యాసియని చెప్పుదురు.

సుహృన్మిత్రా ర్యుదాసీన మధ్యస్థ ద్వేష్యబన్ధుషు
సాధు ష్వపిచ పాపేషు సమబుద్ధి ర్విశిష్యతే॥ 9

మిత్రులందును, మఱియును శత్రులందుఁ,
దగ నుదాసీనులందు, మధ్యస్థులందుఁ,
బరమసాధులయందును, బాపులందు,
నొక్క–సమబుద్ధిగలవాఁడె, యోగి, పార్థ !

తా :—"అర్జునా! స్నేహితులయందు, శత్రువులయందు ఉదాసీనభావము వహించిన వారియందు, మధ్యస్థముగా నుండువారియందు, సాధువులయందును, పాపుల యందును సమానమగు బుద్ధి గలిగినవారిని యోగియని చెప్పుదురు.

యోగీ యుంజీత సతత మాత్మానం రహసి స్థితః
ఏకాకీ యతచిత్తాత్మా నిరాశీ రపరిగ్రహః॥ 10

యోగి, యేకాంతసీమను, నొంటినుండి,
వదలి యాశల, మదిఁ, దనవశమునందు
నుంచుకొని, బంధనమ్ములఁ ద్రెంచివైచి,
యాత్మ, బరమాత్మలోఁజేర్చి, యలరవలయు.

తా :—యోగి యయినవాఁడు ఏవిధమున నుండవలయునో వివరించుచున్నాడు. ఎల్లప్పుడు ఏకాంతమునందున్నవాఁడై సర్వసంగపరిత్యాగమునుచేసి, ఆశను వదలిపెట్టి, చిత్తమునుస్వాధీనముననుంచుకొని బంధనములన్నిటిని తెగదెంపులు చేసికొని ఆత్మను పరమాత్మయందు లగ్నము చేసికొనియుండవలయును.

శుచౌదేశే ప్రతిష్ఠాప్య స్థిర మాసన మాత్మనః
నాత్యుచ్ఛ్రితం నాతినీచం చైలాజినకుశోత్తరమ్॥ 11

తత్రైకాగ్రం మనః కృత్వా యతచిత్తేన్ద్రియక్రియః
ఉపవిశ్యాసనేయుంజ్యా ద్యోగ మాత్మ విశుద్ధయేః॥ 12

ఎత్తు, పల్లమ్ములుండక, యెసఁగుచుండు
శుభ్రమైనట్టి నెలవున, సుస్థిరముగ,
దర్భ, వస్త్రాజినమ్ములఁ, దగినయట్లు
లాసనమ్మునుఁ, జక్కగా, నలవరించి,
అందుఁగూర్చుండి, మనసు, నేకాగ్రపఱచి,
యింద్రియమ్ముల, వృత్తుల, నెల్ల, నోర్చి
యెంతయును, నాత్మ, శుద్ధమై యెసఁగుకొఱకు,
బాగుగా, యోగ, మభ్యసింపంగవలయు.

తా :—ఎత్తు పల్లములులేని శుభ్రమయిన స్థలమున స్థిరముగ దర్భయును, నార బట్టలును, చర్మమును గూడుకొనిన యాసనమున గూర్చుండి ఏకాగ్రమయిన మనస్సుతో ఇంద్రియములను జయించి చిత్తశుద్ధియు, జ్ఞానమును కలుగుటకై యోగమును అభ్యాసము చేయవలెను.

సమం కాయశిరోగ్రీవం ధారయ న్నచలం స్థిరః
సంప్రేక్ష్య నాసికాగ్రం స్వందిశశ్చా ఒనవలోకయన్ 13
ప్రశాన్తాత్మా విగతభీ ర్బ్రహ్మచారివ్రతే స్థితః
మనస్సంయమ్య మచ్చిత్తో యుక్త ఆసీత మత్పరః॥ 14

కాయమును, మస్తకంబును, గంతతలము
సమముగా, సుస్థిరంబుగ, సలిపి, నిలిపి,
దిక్కు-దిక్కులయందును, దిరుగనీక,
సూటిగా, నాసికాగ్రానఁ, జూపు నునిచి,
వీడి, భయమును, శాంతముం గూడియుండు,
బ్రహ్మచర్యవ్రతంబున, వదలకుండి,
గెలిచి, మనసును, నాలోన గీలుకొలిపి
యోగి, దా, మత్పరుండయి, యుండవలయు.

తా:—యోగము నభ్యసించువిధమును ఇంకను వివరించుచున్నాఁడు.

'శరీరము, శిరస్సు, కంఠప్రదేశము, మూడును సమముగా స్థిరముగానుండు నట్లు నిలిపి, దృష్టిని దిక్కులకు బోనీయక సూటిగా ముక్కుకొనయందుండు నట్లు చేయవలయును. భయమును విడచిపెట్టి శాంతముతో గూడియుండి, బ్రహ్మచర్యవ్రతము నాచరించుచు మనసును భగవంతునియందే నిలిపి పరమాత్మ సాక్షాత్కారమునకై యత్నింపవలయును.

యుంజన్నేవం సదాత్మానం యోగీ నియతమానసః
శాన్తిం నిర్వాణపరమాం మత్సంస్థా మధిగచ్ఛతి॥ 15

ఓర్చి, మనసును నాయందు నునిచి, యిట్లు
యోగమును నభ్యసించెడి, యోగివరుఁడు,
సతము, నావశముననుండి, శాంతినిడెడు,
పరమనిర్వాణపదమును, బడయఁగలఁడు.

తా:—పైన వివరించిన విధముగ శ్రమకోర్చుకొని తనయంతఃకరణమును పరమాత్మ యందే లగ్నముచేసి, ఎల్లప్పుడు ధ్యాననిష్ఠయందున్నవాడు శాంతిని, దాని మూలమున మోక్షపదవిని బొందును.

నాత్యశ్నతస్తు యోగోఽస్తి నచైకాన్త మనశ్నతః
న చాతిస్వప్నశీలస్య జాగ్రతో నైవ చార్జున॥ 16

తిండిపోతును, మఱియుఁ బస్తుండువాఁడు,
ఎప్పుడును, విడువకుండ నిద్రించువాఁడు,
కనులుమూయక, సతము మే ల్కొనెడువాఁడు,
పడయఁజాలఁడు, యోగము, బాండుపుత్ర !

తా:—అర్జునా ! ఈ యోగమును పొందుస్థితి మిక్కిలి తిండిపోతయిన వానికిగాని, పస్తుండువానికిగాని లభింపదు. ఎల్లప్పుడు నిద్రపోవువానికిగాని, ఎల్లవేళల మేలుకొని యుండువానికిగాని లభింపదు.

యుక్తాహార విహారస్య యుక్తచేష్టస్య కర్మసు
యుక్తస్వప్నావబోధస్య యోగో భవతి దుఃఖహా॥ 17

తగినయట్టి విహారము, దగిన తిండి,
తగినవ్యాపారమును మఱి తగిననిద్ర
తగినమెలకువ, గల్గు నాతనికె యబ్బు
దుఃఖహరమగు యోగమ్ము, దుర్లభమ్ము.

తా:—యోగము లభించుట తేలికయిన పనిగాదు. నియమముతోకూడిన ఆహారమును విహారమును గలిగినవారికిని, నియమముతో గూడిన నిద్రయు మెలకువయును గల్గినవారికే యోగము సిద్ధించును. ఈ యోగము లభించినచో అట్టి ధ్యాన నిష్ఠవలన దుఃఖమంతయు పోవును.

విశే:—16, 17 శ్లోకములలో యోగము ననుష్ఠించువారికి కొన్ని ముఖ్యమగు సూచనలు చెప్పబడినవి. రోగనివారణకు ఔషధసేవయెట్లో మనోరుగ్మతకు యోగానుష్ఠానము ముఖ్యమగు ఔషధము.

యదా వినియతం చిత్త మాత్మ న్యేవా ఽవతిష్ఠతే
నిస్పృహ స్సర్వకామేభ్యో యుక్త ఇత్యుచ్యతే తదా॥ 18

తనకు వశమై మెలంగెడు తనమనస్సు,
నా పరబ్రహ్మమునఁ జేర్చి, యఖిలమైన
కామములకాంక్ష వీడంగఁ గలిగినప్పు,
డతని, యోగిగ నెన్నుదు, రవని; బుధులు.

తా:—చిత్తమును వశపఱచుకొని, లగ్నమయిన మనస్సును పరబ్రహ్మమును ధ్యానించుటకు వినియోగముచేయుచు బాహ్యమైన చింతలను విడచి ఆత్మ స్వరూపమువైపునకు దృష్టిమరల్చి, సమస్తములగు కోరికలనుండి మనసును మళ్ళించి, నిష్ఠగా ధ్యానముచేయువానినే యోగియని చెప్పుదును.

విశే:—నిష్ఠయొక్క ఫలములభించుట కనుకూలమగు సమయ మిందు సూచింపబడినది.

యథాదీపో నివాతస్థో నేఙ్గతే సోపమా స్మృతా
యోగినో యతచిత్తస్య యుంజతో యోగమాత్మనః॥ 19

చిత్తమును బ్రహ్మమం, దిట్లు చేర్చునట్టి,
యోగ మొనరించుచుండెడి, యోగి యాత్మ,
వాతహతిలేక, వెలిఁగెడు జ్యోతివోలె,
నుండు, నిశ్చలముగనంద్రు, పాండుపుత్ర !

తా:—ఈవిధముగా చిత్తమును బ్రహ్మమందుచేర్చి యోగాభ్యాసము చేయు యోగి యొక్క ఆత్మ నిశ్చలముగ నుండును. గాలిలేనిచోట దీపమునుపెట్టిన అది చలింపదు. అట్లే యోగియాత్మకూడ నిశ్చలముగనుండును.

యత్రోపరమతే చిత్తం నిరుద్ధం యోగసేవయా
యత్ర చైవా త్మనాఽత్మానం పశ్య న్నాత్మని తుష్యతి॥ 20

సుఖ మాత్యన్తికం యత్తద్బుద్ధిగ్రాహ్య మతీన్ద్రియమ్
వేత్తి యత్ర న చైవాయం స్థిత శ్చలతి త త్త్వతః॥ 21

యం లబ్ధ్వా చాపరం లాభం మన్యతే నాధికం తతః
యస్మిన్ స్థితో న దుఃఖేన గురుణాపి విచాల్యతే॥ 22

తం విద్యా ద్దుఃఖసంయోగ వియోగం యోగసంజ్ఞితమ్
స నిశ్చయేన యో క్తవ్యో యోగో ఽనిర్విణ్ణచేతసా॥ 23

సఙ్కల్పప్రభవాన్ కామాం స్త్యక్త్వా సర్వా నశేషతః
మనసై వేన్ద్రియగ్రామం వినియమ్య సమ న్తతః॥ 24

చిత్తము, నిరుద్ధమై,యెటఁ జెలఁగుచుండు;
ఆత్మసంతుష్టి, యెచ్చట నందుచుండు,
ఇంద్రియాతీతమై, కడు నెసఁగుసుఖము,
బుద్ధిచే, యోగి యెచ్చటఁ బొందుచుండు,

యోగి, యెక్కడఁ, దనత త్త్వ ముడుగకుండు,
దేనిఁబడసిన పిదప, నెద్దానినైన,
ఘనముగా, యోగి మదిలోనఁ గాంచకుండు,
దేననుండిన,నెంతదుఃఖానికైన,

నించు కేనియు, యోగి, చలింపకుండు,
దానినే, దుఃఖరహితమై తనరుదాని,
దృఢముగా, యోగమని, నీవు దెలియవలయు;
మదినిసంకల్పమునఁ బుట్టి పొదలునట్టి,

వాంఛితమ్ములన నెల్లను, వదలిపెట్టి,
నెమ్మదిగ, నింద్రియమ్ముల నిగ్రహించి,
ధైన్య సంశయములనెల్లఁ దలఁగఁద్రోసి,
యోగ,మభ్యాసమొనరింప, నూనవలయు.

తా :—చిత్తము యోగానుష్ఠానముచే నిరోధింపబడి ఏ ఉపశమనమును పొందునో శుద్ధమయిన అంతఃకరణముచే ఆత్మానందమును పొందునో, ఇంద్రియములకు అతీతమగు సుఖమును బుద్ధిచే నెప్పుడు పొందునో అప్పుడు యోగి తన అభ్యాసముచే మిక్కిలిగా పొందదగిన యోగమును పొందును. ఇంచుకైనను చలింపకుండ, యోగి దుఃఖరహితమైన, దృఢమైన యోగమును పొందునని తెలిసికొనుము.

కోరికల నన్నిటిని వదలిపెట్టి, ఇంద్రియములన్నిటిని మెల్లగా నిగ్రహించి సంశయములను, దీనావస్థను విడచి యోగమును అభ్యాసము చేయుటకు పూనుకొనవలయును.

విశే :—దుఃఖసంయోగమును దొలగించుటయే మహాఫలముగాగలదని యీ గీతముల తాత్పర్యము. అందుచే నట్టి యోగము ముఖ్యముగా నాచరింపదగినది.

శనైశ్శనై రుపరమే ద్బుద్ధ్యా ధృతిగృహీతయా
ఆత్మసంస్థం మనః కృత్వా న కిఞ్చి దపి చిన్తయేత్ ॥ 25

అన్నిచింతలమాని, ధైర్యమ్మ్మ బూని,
యుల్లమును, బుద్ధిచేతను మెల్లగాను,
నాత్మలోపలఁ జొప్పించి, యాత్మయందె
యింప్రమీఱుఁగ, సతము, క్రీడింపవలయు.

తా:—ధైర్యముచే నిగ్రహింపబడిన చింతలను గలిగి మెల్లగా బుద్ధిచేత మనస్సును ఆత్మయందు చొప్పించి, దానిని ఆత్మస్వరూపమును గనుగొనుటయందే లగ్నమగునట్లుచేసి యితర చింతలను మాని యుండవలెను.

యతో యతో నిశ్చరతి మన శ్చఞ్చల మస్థిరమ్
తత స్తతో నియమ్యైత దాత్మన్యేవ వశం నయేత్॥ 26

అస్థిరమ్మ్మును, జంచలమైన, చిత్త
మెచట నెచ్చటఁ జరియించు, నచటనుండి,
దానిని మరల్చి, తనకు, స్వాధీనముగను
జేసికోవలె, యోగమ్మ్మ సేయువాఁడు.

తా:—మనస్సు మిక్కిలి చంచలమగు స్వభావము గలది. అస్థిరమగు స్వభావముతో గూడిన దానిని అది చలియించు వివిధ విషయములనుండి మరల్చి స్వాధీనము లోనికి దెచ్చుకొని యోగము చేయువారు స్థిర చిత్తముతో యోగాభ్యాసము చేయవలయును.

విశే:—పై మూడు గీతములందును యోగముయొక్క విశిష్టవిధానము నిరూపింపబడినది.

ప్రశాన్తమనసం హ్యేనం యోగినం సుఖ ముత్తమమ్
ఉపైతి శాన్తరజసం బ్రహ్మభూత మకల్మషమ్॥ 27

బ్రహ్మమయుఁడు, రజోగుణవర్జితుండు,
పాపరహితుండు, శాంతభావమ్మువాఁడు,
నైన, యోగిని, నుత్తమమైన సుఖము,
తనకుఁ దా, వచ్చి, పొందును, దథ్యముగను.

తా:—పాపములనుండి తొలగినవాఁడును, రజోగుణము విడచినవాఁడును, శాంత స్వభావముకలవాఁడును, ఆత్మను బ్రహ్మను కనుగొనుటయందు లగ్న మొనర్చి యోగాభ్యాసము చేయు యోగికి ఉత్తమమైన సుఖము తనంత తానే వచ్చును.

యుంజన్నేవం సదాఽత్మానం యోగీ విగతకల్మషః
సుఖేన బ్రహ్మ సంస్పర్శ మత్యన్తం సుఖ మశ్నుతే॥ 28

మానసము, నిట్లు, తనను స్వాధీనముగను
జేసికొని, పాపములనెల్లఁ బాసి, యోగి,
యాత్మఁ బరమాత్మ, గనుచు, నత్యంతమైన
సుఖముఁ బొందుచు నుండును, సులభముగను.

తా:—పైవిధముగా తన మనస్సును తన స్వాధీనములో నుంచుకొని, పాపముల నన్నిటిని విడచి, పరమాత్మను చూచుచున్న యోగి సులభముగ మిక్కిలి సుఖమును బొందుచుండును.

విశే:—పై రెండు శ్లోకములందును యోగఫలము వివరింపబడినది.

సర్వభూతస్థ మాత్మానం సర్వభూతాని చాత్మని
ఈక్షతే యోగయుక్తాత్మా సర్వత్ర సమదర్శనః॥ 29

సర్వమునఁ, బరమాత్మను, సమముగాను
గనుచు, నాత్మను, యోగానఁజొనుపు, యోగి
తన్నుఁజూచును, సర్వభూతమ్ములందు
నన్నిభూతములను, దనయందుఁజూచు.

తా:—అన్నిటియందును సమభావముతో వర్తించుయోగి సర్వభూతములందును తనను జూచును. తనయం దన్ని భూతములను జూచును. ఆత్మను పరమాత్మయందు లగ్నముచేయు యోగి అన్నిభూతములందును పరమాత్మస్వరూపమును జూచును.

యో మాం పశ్యతి సర్వత్ర సర్వంచ మయి పశ్యతి
తస్యాహం న ప్రణశ్యామి సచ మే న ప్రణశ్యతి॥ 30

అన్నిటనుగూడ, నెప్పుడు, ననున్నుఁగనుచు,
నన్నిటినిగూడ, నెపుడు నాయందుఁ, గనునొ,
వాని, కెన్నడు, నేఁగనఁబడకపోను,
వాఁడు, నా కెన్నడును గనఁబడకపోడు.

తా:—అన్నిభూతములయందును పరమాత్మస్వరూపమును. పరమాత్మయందు సర్వమును జూడగలిగినయోగి పరమాత్మను సాక్షాత్కారముపొందును. పరమాత్మకూడ ఆ యోగిని జూచుచుండును. అట్టియోగి పరమాత్మరూపమునే పొందునని భావము.

విశే:—పై రెండుశ్లోకములలో జీవుఁడు, ఈశ్వరుడు భేదములేనివారను భావము శ్రీకృష్ణునిచే బోధింపబడినది.

సర్వభూతస్థితం యో మాం భజ త్యేకత్వ మాస్థితః
సర్వథా వర్తమానోఒపి స యోగీ మయి వర్తతే॥ 31

సర్వభూత స్థితుండయి పర్వ, నన్ను,
వీడ, కేకత్వమునను, సేవించు, యోగి,
యెన్ని విధముల, వర్తించుచున్నఁ గూడ,
నెంచ, నాయందె, యతఁడు వర్తించుచుండు.

తా:—సర్వభూతములయందున్న పరమాత్మను ఒక్కనిగాధ్యానము చేయుయోగి ఎన్నివిధములుగా వర్తించినను పరమాత్మనే పొందును. అనగా ముక్తిని పొందునని భావము.

ఆత్మౌపమ్యేన సర్వత్ర సమం పశ్యతి యోఒర్జున
సుఖం వా యది వా దుఃఖం సయోగీ పరమో మతఃమ॥ 32

తనకు. సుఖదుఃఖములు నెట్లో, ధరణియందు,
నఖిలభూతమ్ములకుఁ గూడ, నట్లెయనుచు,
దలఁచుచుండెడువాఁడె, యుత్తముఁడటంచుఁ
దెలియుచుండుము, నీవు, కుంతీకుమార !

తా:—ఎవడు సర్వభూతములను తనతోపాటు సమముగ చూచునో, అనగా తన సుఖమువంటిదే యితరుల సుఖము, ఇతరులకు గలిగిన దుఃఖము తనకు గలిగి నట్లుగా చూచుకొనునో (ఇతర ప్రాణులకు హింసకలుగకుండ వర్తించునో) అట్టి బ్రహ్మనిష్ఠుడు శ్రేష్ఠుడగు యోగియని గ్రహింపవలయును.

విశే:—ఇట్టిది స్థితప్రజ్ఞులయొక్క లక్షణము.

అర్జునఉవాచ:—

యోఽయం యోగ స్త్వయా ప్రోక్త స్సామ్యేన మధుసూదన
ఏతస్యాహం న పశ్యామి చఞ్చలత్వాత్ స్థితిం స్థిరామ్ ॥

అర్జునుం డిట్లనియె :

పూని, నీవు, నిదర్శనపూర్వకముగఁ
చెప్పినాడవు, యోగంబు నొప్పుమీఱఁ
గాని, దాని నిజస్థితి, గాననైతి,
నుల్లమిది, చంచలంబయి యుంటఁ, గృష్ణ !

తా:—"శ్రీకృష్ణుని బోధ నంతనువిని అర్జునుఁ డిట్లనుచున్నాఁడు.

"ఓ కృష్ణా ! నీవు యోగమునంతటిని నేర్పుతో నిదర్శన పూర్వకముగ చెప్పితివి. నామనసు చంచలమయి యుండుటచే నేను దాని నిజస్వరూపమును గ్రహింపలేక పోయితిని.

చంచలం హి మనః కృష్ణ ప్రమాధిబలవద్దృఢమ్
తస్యాహం నిగ్రహం మన్యే వాయోరివ సుదుష్కరమ్॥ 34

బలయుతమ్మ్మును, దృఢము, చంచలము, మనసు,
అతిప్రమాదమ్మ్మలకు, నిలయమ్మ్మ, మనసు
గాలినెట్టులో, దీనిని గట్టుటయ్రె,
తద్దయును, దుష్కరంబని తలఁతుఁ, గృష్ణ !

తా :—కృష్ణా ! ఈ మనసు మిక్కిలి చంచలమయినది. శరీరమును ఇంద్రియములను వికారము చెందించి ప్రమాదములకు దారితీయునది, నిగ్రహించుటకు శక్యము కానిది. గాలిని బంధించుట ఎంత కష్టమో మనసును నిగ్రహించుట కూడ అంతటి కష్టముగా కన్పించుచున్నది.

శ్రీ భగవానువాచ :—

అసంశయం మహాబాహో! మనో దుర్నిగ్రహం చలమ్
అభ్యాసేనతు కౌన్తేయ వైరాగ్యేణ చ గృహ్యతే॥ 35

శ్రీ కృష్ణభగవానుం డిట్లనియె :—

చంచలమ్మ్మ, మనస్సు, సంశయము లేదు,
గట్టుటయుఁగూడ, మిగుల దుష్కరము, పార్థ !
గాని, దేవచ్చు, దాని, స్వాధీనమునకుఁ
బ్రతిదినాభ్యాసమునను, వైరాగ్యమునను.

తా :—అర్జునుని మాటలకు సమాధానముగ శ్రీకృష్ణుఁ డిట్లనుచున్నాఁడు:
"పార్థ ! నీ వనినట్లుగ మనసు మిక్కిలి చంచలమయినది. దానిని నిగ్రహించుటగూడ మిక్కిలి కష్టముతో గూడినపని యనుటలో సందేహము లేదు. కాని నిత్యము చేయు అభ్యాసముచేతను, వైరాగ్యముచేతను దానిని (మనసును) స్వాధీనములోనికి తెచ్చుటకు వీలగును.

అసంయతాత్మనా యోగో దుష్ప్రాప ఇతి మే మతిః
వశ్యాత్మనాతు యతతా శక్యోఽవాప్తు ముపాయతః ॥ 36

ఉల్లమును, దన వశమునం దుంచుకొనని
వాని కీ యోగ, మతి దుర్లభమ్మ్మ; గాని,
మనసును, వశమ్మ్మలోపల నునిచికొనిన
వాఁడు, సాధించు, దీని నుపాయముగను.

తా:—మనసును తన స్వాధీనమునం దుంచుకొనినవానికి యీ యోగము సులభముగ సాధ్యమగును. లేనివానికి యీ యోగము సాధ్యమగుట మిక్కిలి దుర్లభము.

అర్జున ఉవాచ :—

అయతిః శ్రద్ధయోపేతో యోగా చ్చలితమానసః
అప్రాప్య యోగసంసిద్ధిం కాం గతిం కృష్ణ గచ్ఛతి ॥ 37

అరుసుం డిటనియె :—

శ్రద్ధయుండియు, నియమమ్మ్ర సడలు కతనఁ,
జిత్తమది, యోగముననుండి చెదరెనేని,
వాఁడు, యోగఫలంబును బడయకుండ,
నెట్టిగతి వట్టునో, కృష్ణ ! యెఱుఁగఁజెప్పుమ.

తా:—అర్జునుఁడు మఱల శ్రీ కృష్ణునిట్లు ప్రశ్నించుచున్నాఁడు:

'కృష్ణా ! శ్రద్ధ గలిగినప్పటికిని యోగము ననుష్ఠించుటలో లోపము కలిగినచో వాడు యోగఫలమును పొందలేడు కదా ! యోగభ్రంశము చెందిన వానికి ఎట్టి గతి గలుగును ?

కచ్చి న్నోభయవిభ్రష్ట శ్ఛిన్నాభ్ర మివ నశ్యతి
అప్రతిష్ఠో మహాబాహో విమూఢో బ్రహ్మణః పథి॥ 38

బ్రహ్మమార్గమ్మునందుండి పడినవాఁడు,
వనజలోచన ! యుభయ విభ్రష్టుఁడగుచు,
నాశ్రయములేక, చెదరిన యభ్రమట్లు,
అక్కటక్కట ! నాశన మందుగాడె !

తా :—'కృష్ణ ! బ్రహ్మమార్గము ననుసరింపలేక చలించినవాఁడై ఉభయభ్రష్టుడయి పోయి వాడు చెడిపోడా ! ఆశ్రయములేక చిందరవందర లయిపో యి మేఘమువలె, వాడు ఆశ్రయములేని వాడగునుగదా ? యని ప్రశ్నించు చున్నాఁడు.

విశే :—కర్మలను విడచుటచే వానికిని, ఇటు జ్ఞాననిష్ఠను పొందలేక పోవుటచేతను ఉభయ భ్రష్టత్వము పొందునను సందేహము సూచింపబడినది.

ఏత న్మే సంశయం కృష్ణ ! చ్ఛేత్తు మర్హ స్యశేషతః
త్వ దన్య స్సంశయ స్యాస్య చ్ఛేత్తా న హ్యుపపద్యతే॥ 39

దీని, నాసంశయమ్మ్మును దీర్చువై వ,
నీవె తగినట్టివాఁడవు, నీరజాక్ష !
దీని, నాసందియంబును దీర్చుటకును,
అన్యఁ డెవ్వండు, నీకంటె నర్హుఁడుండు ?

తా:—కృష్ణా ! ఈ నాసంశయమును తీర్చుటకు నీవొక్కఁడవే తగినవాఁడవు. నీకంటె యింకొక రెవ్వరు నాసందేహమును తీర్పగలిగినవారు లేరు.

విశే:—అర్జునుఁడు మైమూడు శ్లోకములవలన కర్మసన్న్యాసముచేసి ధ్యాననిష్ఠ పొందలేనియోగి ఉభయభ్రష్టుఁడగునా లేక వానికి గల గతియేమి? యని ప్రశ్నించి తన సందేహములు తీర్పగోరుచున్నాఁడు.

శ్రీభగవా నువాచ :—
పార్థ ! నై వేహ నాఽముత్ర వినాశ స్తస్య విద్యతే
నహి కల్యాణకృ త్కశ్చి ద్దుర్గతిం తాత ! గచ్ఛతి॥ 40

శ్రీకృష్ణభగవానుండిట్లనియె —

వాని కీ లోకమందును, బరమునందు,
నాశనములేదు, పార్థ ! యెన్నఁడుగూడ,
మంచి కార్యమ్ము చేసిన, మానవునకు,
నెన్నఁడైనను, దుర్గతి యున్నె ? చెపుమ !

తా :—అర్జునుఁడడిగిన సందేహమునకు శ్రీకృష్ణుఁడిట్లు సమాధానము చెప్పుచున్నాఁడు. అర్జునా ! యోగము నభ్యసించుచు భ్రష్టుఁడయినవానికి ఈ లోకమునగాని పరలోకమునగాని నాశనము లేదు. మంచిపనులు చేసిన మానవులకెప్పుడు దుర్గతి యనునది కలుగనే కలుగదు.

ప్రాప్య పుణ్యకృతాం లోకా నుషిత్వా శాశ్వతీస్సమాః
శుచీనాం శ్రీమతాం గేహే యోగభ్రష్టోఽభిజాయతే॥ 41

అర్జునా! యోగవిభ్రష్టుఁ డైనవాఁడు,
నెమ్మిమీఱుంగఁ, బుణ్యలోకమ్ములందు
వాసమొనరించుచు, ననేక వత్సరములు,
మరల జన్మించు, మంచి, శ్రీమంతునింట.

తా:—'యోగభ్రష్టుఁడయినవాఁడు చాలకాలము పుణ్యలోకమున నివసించి అటు పిమ్మట పవిత్రులగు శ్రీమంతులయింట బుట్టును.

అథవా యోగినా మేవ కులే భవతి ధీమతామ్
ఏతద్ధి దుర్లభతరం లోకే జన్మ య దీదృశమ్॥ 42

అట్లుకాదేని, ధీమంతు లైనయట్టి,
యోగిజనముల కులమున నుద్భవించు,
నర్జునా! యిట్టిపుట్టుక, యవనియందు
దొరకగలుగుట, యెంతయు దుర్లభంబు.

తా:—అట్లు కాకపోయినచో బుద్ధిమంతులైన యోగిజనముల యింటిలో పుట్టును. ఈ లోకమున శ్రీమంతుల యిండ్లలో బుట్టుటకంటె ఆచారులగు కులీనుల యిండ్లయందు పుట్టుట మిక్కిలి దుర్లభము.

తత్ర తం బుద్ధిసంయోగం లభతే పౌర్వదేహికమ్
యతతే చ తతో భూయ స్సంసిద్ధౌ కురునన్దన ॥ 43

యోగికులమున, నతఁడిటు లుద్భవించి,
పూర్వజన్మంబు నందలి బుద్ధిఁ దాను
బొందుఁ, గావున, సిద్ధిని బొందుకొఱకు,
మరలయత్నంబు గావించు, మహినిఁ, బార్థ !

తా॥ 'అర్జునా ! యోగులకులమున బుట్టి పూర్వజన్మమునందలి బుద్ధి కలిగి యీ జన్మలోనయిన సిద్ధిని బొందగోరి ప్రయత్నము చేయును.

పూర్వాభ్యాసేన తేనై వ హ్రియతే హ్యవశోఒపి సః
జిజ్ఞాసు రపి యోగస్య శబ్దబ్రహ్మాతివ ర్తతే ॥ 44

ముందుచేసిన యభ్యాసమున, నతండు,
లొంగకుండిన, తనమదిన్ లొంగదీయు,
యోగమందలి కాంక్షచే, లాగఁబడుచుఁ,
గర్మఫలముల యందలి కాంక్షమానును.

తా:—ఆ యోగి పూర్వజన్మమున యోగము నభ్యసించిన యలవాటుచే తన మనస్సును లొంగదీయుటకు ప్రయత్నించును. యోగసిద్ధి నొందవలయునను కోరికతో కర్మఫలములయందలి కాంక్షను మానివేయును.

ప్రయత్నా ద్యతమానస్తు యోగీ సంశుద్ధకిల్బిషః
అనేకజన్మసంసిద్ధ స్తతో యాతి పరాంగతిమ్ ॥ 45

యత్నములమీఁద యత్నమ్ము, లాచరించి,
పాపములఁబాసి యాయోగి పావనుఁడయి,
యెన్నిజన్మములో యెత్తి, యెత్తి, కొసకు,
సిద్ధిఁగని, మోక్షపదవిని జెందుఁబార్థ !

తా:—'అర్జునా ! ఆ యోగి యత్నములమీఁద యత్నములుచేసి, పాపములనుండి విముక్తినిబొంది పవిత్రుడయి జన్మములెత్తి యెత్తి చివరకు యోగసిద్ధిని పొంది మోక్షమును పొందును.

తపస్విభ్యోఽధికో యోగీ జ్ఞానిభ్యో ఽపి మతోఽధికః ।
కర్మిభ్య శ్చాధికో యోగీ తస్మా ద్యోగీ భవార్జున ॥ 46

తాపసులకంటె, నధికుఁడై, తనరు, యోగి;
పండితులకంటె, నధికుఁడై, పరఁగు, యోగి;
కర్మ్మగులకంటె, నధికుఁడై. క్రాలు, యోగి
గాననే, నీవు, యోగివిగమ్ము, పార్థ !

తా:—"అరునా ! అటువంటియోగి తపస్సుచేసిన వారికంటె గొప్పవాఁడు. పండితులందరికంటె పండితుఁడు కర్మ్మచేయువా రందరికంటె యీ యోగియే మేలు; కావున నీవును యోగివికమ్ము."

యోగినా మపి సర్వేషాం మద్గతే నా న్తరాత్మనా
శ్రద్ధావాన్ భజతే యో మాం స మే యు క్తతమో మతః ॥ 47

నమ్మ్మ, నాలోన మనసును నెమ్మ్మనుంచి,
నన్ను, సతతము, సేవించు చున్నవాఁడై,
యోగు, లందఱిలోపల, ను త్తముఁ డని
యెంతయును, నేను, మదిలోన నెంతు, పార్థ !

తా:—"అర్జునా ! నన్ను నమ్ముకొని నాయందే మనసునిలిపి తదేక నిష్ఠతో సేవించు యోగియే అందఱిలో ఉత్తముఁడని నేను తలచుచున్నాను."

ఇతి శ్రీ భగవద్గీతా సూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం
యోగశా స్త్రే శ్రీ కృష్ణార్జున సంవాదే
ఆత్మసంయమ యోగో నామ
ష ష్ఠో ఽ ధ్యా యః.

ఇది ఉపనిషద్రూపమును బ్రహ్మవిద్యయును యోగశా స్త్రమును,
శ్రీకృష్ణార్జున సంవాదమును సను భగవద్గీతలలో నాత్మ
సంయమ యోగమను నాఱవ అధ్యాయము.

# శ్రీ మద్భగవద్గీతా

## సప్తమోఽధ్యాయః

## విజ్ఞానయోగః

శ్రీభగవానువాచ :—

మయ్యాసక్తమనాః పార్థ! యోగం యుంజన్మదాశ్రయః
అసంశయం సమగ్రం మాం యథా జ్ఞాస్యసి తచ్ఛృణు॥ 1

శ్రీకృష్ణభగవానుం డిట్లనియె :

ప్రాపుగొని నన్ను, నాయందె భావముంచి,
యోగ, మభ్యాస మొనరించుచుండి, నీవు
సకల గుణపూర్ణు, నన్ను, నిస్సంశయముగఁ,
గనెడు, జ్ఞానమ్ము దెలిపెద, వినుము పార్థ !

తా :—శ్రీకృష్ణుఁ డర్జునునకు విజ్ఞానయోగము నుపదేశించుచున్నాఁడు. అత డర్జునునితో :

"నీవు నన్ను ప్రాపుగఁజేసికొని భావమును నాయందెయుంచి యోగమును అభ్యసించుచు, సకలగుణములతో పూర్ణుడనగు నన్ను ఎట్టి సంశయము లేకుండగ పొందగలుగు జ్ఞానమును నీకు దెలిపెదను వినుము."

జ్ఞానం తేఽహం సవిజ్ఞాన మిదం వక్ష్యా మ్యశేషతః
యత్‌జ్ఞాత్వా నేహ భూయోఽన్యత్ జ్ఞాతవ్య మవశిష్యతే॥ 2

'దేనిఁ, దెలిసిన, మఱి, నీవు, దెలియఁదగిన
విషయ, మేదియు నుండదో, వినుట కింక,
దాని, విజ్ఞానసహితమా జ్ఞాన,మిపుడు,
సాంతముగ, నీకుఁదెలిపెద, సవ్యసాచి !'

తా :—'నేను దెలుపు జ్ఞానమును దెలిసికొనిన తరువాత ఈలోకమున నీవు దెలిసి కొనదగిన విషయమేమియు మిగిలియుండదు. అనుభవజ్ఞానముతో గూడు కొనిన జ్ఞానమును నీకు సంపూర్ణముగ దెలిపెదను.

విశే:—అర్జునుని బుద్ధి యిప్పటికిని లగ్నముకాకపోవుటచే శ్రీకృష్ణుడు దుర్లభ మయిన జ్ఞానమును తాను స్వయముగ దెలుపుదుననుచున్నాఁడు.

మనుష్యాణాం సహస్రేషు కశ్చి ద్యతతి సిద్ధయే
యతతా మపి సిద్ధానాం కశ్చిన్మాం వేత్తి తత్త్వతః॥ 3

జ్ఞానసిద్ధికి, యత్నంబుసలుపు, మనుజుఁ,
డుర్విలోపల, వేయింటి కొక్కఁడుండు,
నింక, ననున్ను నిజమ్ముగా నెఱుఁగువాఁడు,
లెక్కసేయంగ, నెవ్వడో యొక్కడుండు.

తా:—'వేయిమంది మనుష్యులలో ఒక్కఁడు జ్ఞానమును పొందవలయునను ప్రయత్నము చేయువాఁడుండును. ఆ విధముగా ప్రయత్నము చేయువారిలో నన్ను నిజముగా దెలిసికొనువాఁ డొక్కడుండును.

విశే:—మిక్కిలి శ్రద్ధతో వినవలయునని యిప్పటికి శ్రీకృష్ణుఁడీ మాటలను జెప్పి జ్ఞానము నుపదేశించుటకు మొదలిడుచున్నాఁడు.

భూమి రాపోఽనలో వాయుః ఖం మనో బుద్ధి రేవ చ
అహఙ్కార ఇతీయంమే భిన్నా ప్రకృతి రష్టధా॥ 4

నేలయును, గాలి, నింగియు, నిప్పు, నీరు
మనసు, బుద్ధి, యహంకార, మనఁగ, నిట్లు
వేఱువేఱుగ, నెనిమిది విధములుగను,
ప్రకటమయియుండు, జూడు, మత్ప్రకృతిపార్థ !

తా:—'అర్జునా ! నాప్రకృతి ఎనిమిది విధములుగా ప్రకటమయియుండును. నేల, గాలి, ఆకాశము, నిప్పు, నీరు, మనసు, బుద్ధి, అహంకారము-అను నీయెని మిదింటియందు నాప్రకృతిశక్తి-(మాయాశక్తి) ప్రకటమగుచుండును.

అపరేయ మిత స్త్వన్యాం ప్రకృతిం విద్ధి మే పరామ్
జీవభూతాం మహాబాహో య యేదం ధార్యతే జగత్॥ 5

ఇది నికృష్టము, నాకు నుత్కృష్టమైన
ప్రాణసమమగు, మఱియొక ప్రకృతిగలదు,
ఈజగము నెల్ల, నదియె ధరించియుండు,
బాగుగా, దీనిఁదెలియుము, పాండుపుత్ర !

తా:—'ఓ అర్జునా ! ఈ అష్టవిధములగు ప్రకృతి పైకి కన్పించునది మాత్రమే. ఇది మిక్కిలి నికృష్టమయినది. కాని దీనికంటె భిన్నమయి ఉత్కృష్టమగు నాశ్రేష్ఠమయినశక్తి యింకొకటి కలదు. అదియే యీ ప్రపంచమునంతయు ధరించుచున్నది.'

ఏత ద్యోనీని భూతాని సర్వాణీ త్యుపధారయ
అహం కృత్స్నస్య జగతః ప్రభవః ప్రలయ స్తథా ॥ 6

కాన, నీరెండు ప్రకృతులు కారణములు,
సర్వ భూతమ్ములకును, నీ జగతియందుఁ,
బ్రభవమునకును, మఱియును, బ్రళయమునకు,
నిట్లు, నేఁ గారణమ్మని యెఱుఁగు, పార్థ !

తా:—ఈ ప్రపంచమందలి అన్నిభూతములకును నా రెండు శక్తులును కారణములని తెలిసికొనుము. జగత్తు అంతయు ప్రభవించుటకుగాని, ప్రళయముచే నశించుటకు గాని నేనే కారణమనికూడ గ్రహింపుము.

విశే:—అన్నిభూతములకు, చరాచరసృష్టికి ప్రకృతి యనబడు మాయాశక్తి కారణము. అది రెండు విధములు. ఆ రెండు శక్తులకు కారణమగు పరబ్రహ్మమే తానని శ్రీకృష్ణుఁడు తెలుపుచున్నాఁడు.

మత్తః పరతరం నాన్య త్కిఞ్చి దస్తి ధనంజయ
మయి సర్వ మిదం ప్రోతం సూత్రే మణిగణా ఇవ ॥ 7

ఎన్న, నాకంటె, శ్రేష్ఠమై యెసఁగుచుండు,
కారణంబొండు లేదు, జగమ్ములెల్ల,
దారమునఁగూర్పఁబడిన రత్నమ్ములట్లు,
కూర్పఁబడియుండు, నాలోనఁ, గురుకుమార !

తా:—"ధనంజయా ! ఆలోచించి చూడగా నాకంటె శ్రేష్ఠమై యొప్పుచుండు కారణమేదియు లేదు. ఈ జగములన్నియు దారముతో గూర్పబడిన రత్నములవలె నాపై నాధారపడియున్నవి.

విశే:—ఈ గీతమునందలి యుపమానము ముఖ్యమయినది. అన్నిభూతములయందును దా నుంటినను భావము ఈ ఉపమానముచే చక్కగ సూచింపబడినది.

రసోఽహ మప్సు కౌన్తేయ ప్రభాఽస్మి శశిసూర్యయోః
ప్రణవ స్సర్వవేదేషు శబ్దః ఖే పౌరుషం నృషు ॥ 8

నీట రసమేను, నింగిని నినదమేను,
సూర్యచంద్రులయందలి జ్యోతి, నేను,
బరఁగువేదమ్ములందలి, ప్రణవమేను,
రూఢి, పురుషులయందుఁ బౌరుషము, నేను.

తా:—అన్నిభూతములయందును దా నుంటినను విషయమును శ్రీకృష్ణుఁ డీగీతములచే వివరించుచున్నాఁడు.

"నీటియందు సారమగు రసమును నేను. ఆకాశమునందలి శబ్దమును నేను. ఆకాశమున వెలుగు సూర్యచంద్రులయందలి జ్యోతిరూపమును నేను. వేదములలో ప్రణవస్వరూపమును నేను. పురుషులలో నేను పౌరుష రూపమున నున్నాను."

పుణ్యో గన్ధః పృథివ్యాంచ తేజశ్చాస్మి విభావసౌ
జీవనం సర్వభూతేషు తపశ్చాస్మి తపస్విషు ॥ 9

దహనునందలి తేజమున్, ధరణియందు,
గమగమల నీనుచుండెడి గంధమేను,
జీవులందెల్ల నుండెడు, జీవమేను,
తాపసులయందు వెలిఁగెడు తపము, నేను.

తా:—'భూమిపై పవిత్రమగు గంధమును నేను (అనగా గంధరూపుడనగు నాయందు పృథివి కూర్పబడినది) అగ్నియందు నేను తేజస్సురూపమున నున్నాను. ప్రాణులన్నిటియందును జీవమురూపముననున్నది నేనే. తపస్సు చేసికొను మునులయందు తపస్సు రూపమున నేనున్నాను.'

బీజం మాం సర్వభూతానాం విద్ధి పార్థ సనాతనమ్
బుద్ధి ర్బుద్ధిమతా మస్మి తేజ స్తేజస్వినా మహమ్॥ 10

బుద్ధిమంతులలోనుండు బుద్ధి, నేను,
సకల తేజస్వులందు, దేజమ్మ్ము, నేను,
ధరణిలోపల, సర్వభూతమ్ములకును,
శాశ్వతంబుగ నొప్పు, బీజమ్ము, నేను.

తా:—'పార్థ! ఈలోకమున సమస్త భూతములకు చిరంతనమయిన బీజముగా నన్ను తెలిసికొనుము. బుద్ధిమంతులలోనున్న బుద్ధిరూపమునే నేను. తేజస్సుచే ప్రకాశించువారిలో తేజస్సురూపముననున్నది నేను. అన్నిటికిని మూల కారణమును నేనే!'

బలం బలవతాం చాహం, కామరాగవివర్జితమ్
ధర్మావిరుద్ధో భూతేషు కామోఽస్మి భరతర్షభ॥ 11

కామమునులేని, మఱియు, రాగమ్ములేని,
బలముగలవారిలోనుండు, బలము, నేను
ధర్మమున, కెన్నడును, విరోధమ్ముగాక,
మనెడు ప్రాణులలోని కామమ్ము, నేను.

తా:—కామము లేకుండువారిలోను, అనురాగమును విడచిన ఇంద్రియనిగ్రహులలో నుండు బలమును నేను. ధర్మమునకు విరుద్ధముగాక ప్రాణులలో నుండు కామమును నేనే.

విశే:—ఇచట ధర్మవిరుద్ధముకాని కామము అనగా దేహధారణమున కవసరమగు అన్నపానాది విషయములకైన ఇచ్ఛ.

యే చైవ సాత్త్వికాభావా రాజసా స్తామసా శ్చ యే
మత్త ఏవేతి తా న్విద్ధి నత్వహం తేషు తే మయి॥ 12

ధరణి, సాత్త్విక, రాజస, తామసముల
భావము, లవెల్ల, బార్థ! నావలనఁ గలుగు,
గాని, యా భావములయందు, నేను లేను;
ఉండు, నవియెల్ల, నాయందుఁ, బాండుపుత్త్ర!

తా:—సాత్త్విక, రాజస, తామసము లను మూడు గుణములును నావలననే కలుగు చున్నవి. కాని ఆ భావములు నాకు ఆశ్రయములుగావు. ఆ భావములకు నేను ఆధారమునై యున్నాను. అవి నాయందున్నవి.

త్రిభి ర్గుణమయై ర్భావై రేభి స్సర్వ మిదం జగత్
మోహితం నాభిజానాతి మామేభ్యః పరమవ్యయమ్॥ 13

ఈ, త్రిగుణ భావమోహిత, మీ, జగంబు
దీనికి విలక్షణుండనై, తేజరిలుచు,
నొక్క విధముగ, నెప్పుడు నొప్పు, నన్ను
నెఱుఁగఁ జాలదు, పార్థ! నేనేమి చెప్పుదు.

తా:—పై చెప్పిన సత్త్వ రజస్తమోగుణములచే వ్యామోహమున బడినవారై యీ లోకములోనివారు ఈ భావములకంటె విలక్షణుఁడనై, ఎప్పుడు నొక్కటిగా నొప్పుననున్న తెలిసికొనజాలకున్నారు.

విశే:—పరమాత్మనుండి ప్రకృతిమాయచే బుట్టిన భూతములు త్రిగుణముల మోహముచే తమ స్వస్వరూపమును దెలిసికొనలేకున్నారని భావము.

దైవీ హ్యేషా గుణమయీ మమ మాయా దురత్యయా
మామేవ యే ప్రపద్యన్తే మాయా మేతాం తరన్తి తే॥ 14

త్రిగుణములచేత, నాయందు, దేజరిల్లు,
దీని, నా, దైవమాయను, దాఁటఁ గాదు;
గోరి, ననున్నఁ, బ్రపత్తితో, గొల్చువారె,
దాఁటుదురు కాని, యితరులు దాటలేరు.

తాఁ—మూఁడు గుణముల రూపమున నొప్పుచు దైవికమయిన యీ మాయ యెవ్వరి కిని దాట శక్యము కానిది. ఎవరు సర్వధర్మములను విడచి నాయందే ధ్యాన ముంచి కొలుతురో వారే యీ మాయా రూపమగు అజ్ఞానమును దాటుదురు.

విశే:-సర్వకర్మ సన్న్యాస పూర్వకమయిన జ్ఞాననిష్ఠ యొక్కటియే మోక్షమునకు సాధనమని తాత్పర్యము.

న మాం దుష్కృతినో మూఢాః ప్రపద్యన్తే నరాధమాః
మాయయాఽపహృతజ్ఞానా ఆసురం భావ మాశ్రితాః॥ 15

పాపరులును, నీచులు, పామరులును,
మాయచేఁ, దెల్విఁబాసిన మానవులును,
ఆసురంబగు భావంబు, నాశ్రయించి,
రారు, భజియింపఁ, గుంతీ కుమార ! నన్ను.

తాఁ:—పాపములుచేసిన వారును, వివేకము లేనివారును, నీచులయిన మనుష్యులును మాయ ఆవరించుటచే పోగొట్టుకొనబడిన జ్ఞానముగలవారును, ఆసురభావము నాశ్రయించినవారును నన్ను పొందనేరరు.

విశే:—'ఆసురభావము' అనగా హింస, అనృతము మొదలగు భావములు.

చతుర్విధా భజన్తే మాం జనాః సుకృతినోఽర్జున
ఆర్తో జిజ్ఞాసు రర్థార్థీ జ్ఞానీ చ భరతర్షభ ॥ 16

ఆర్తులగువారు, జిజ్ఞాసు లైనవారు,
అర్థకాములు, జ్ఞానులై యలరువారు,
నలు తెగల పుణ్యవంతులు, నన్నుఁగొల్వ
వచ్చుచుందురు, పాండు నృపాలపుత్ర !

తా:—భరతవంశ శ్రేష్ఠుడవగు అర్జునా ! నన్ను కొలుచు పుణ్యవంతులు నాలుగు విధములుగ నుందురు. ఆర్తులగువారు (దొంగలు, క్రూరజంతువులు, రోగములు, శత్రువులు మొదలగు వానిచే బాధింపబడువారు) అర్థకాములు (ధనము, భార్య, పుత్త్రులు, - ఈషణత్రయమును కోరువారు) జిజ్ఞాసువులు (బ్రహ్మ తత్త్వము నెఱుగ గోరువారు) జ్ఞానులను నాలుగువిధములగువారు నన్ను పూజించుచుందురు.

తేషాం జ్ఞానీ నిత్యయుక్త ఏకభక్తి ర్విశిష్యతే
ప్రియో హి జ్ఞానినోఽత్యర్థ మహం స చ మమ ప్రియః॥ 17

వీరిలో, నిత్యయోగియై వెలయునట్టి,
నిశ్చలంబైన భక్తిచే నెగడునట్టి,
జ్ఞాని యధికుండు; జ్ఞానికి, నేను మిగుల
ప్రియుఁడనై యుందు; నాకును బ్రియుఁ డతండు.

తా :—పై నలుగురిలో నిరంతరము ధ్యానము చేయువాడును, నిశ్చలమయిన భక్తిచే నొప్పువాడును నగు జ్ఞాని మిక్కిలి శ్రేష్ఠుఁడు. ఆ జ్ఞానికి అన్నిటి కంటె నెక్కువ ప్రియమగువాడను నేను. నాకును ఆ జ్ఞాని మిక్కిలి యిష్టుడు.

ఉదారాస్సర్వ ఏవైతే జ్ఞానీ త్వాత్మైవ మే మతమ్
ఆస్థిత స్స హి యుక్తాత్మా మా మేవా నుత్తమాం గతిమ్॥

అంద ఉత్కృష్టులే, కాని, యందుఁ,గూడ
మానసమ్మును, నాలోన, జ్ఞాని,యుంచి,
నన్నె, యుత్కృష్టగతిగఁ, దా, నమ్మఁ కాన,
జ్ఞాని, ననున్నగ నెంచుట, నా మతమ్ము.

తా :—నాల్గువిధములగు పుణ్యాత్ములును ఉత్కృష్టులే. అయినను వారలలో జ్ఞాని తనయంతఃకరణమును నాయందె (భగవంతునియందుంచి) నిలిపి నన్నే ఉత్తమమగు గతిగ నమ్మిచున్నాడు గావున అతడు వారిలో శ్రేష్ఠుడు. ఆ జ్ఞాని నాస్వరూపమని చెప్పుట నామతము.

విశే :—జ్ఞాని అందరికంటె ఉత్కృష్టుడు. జిజ్ఞాసుని సామాన్య ఉత్కృష్టుడు. అర్థార్థులు సామాన్యులు అని భేదము తెలియవచ్చినను నాలుగుతెగలవారు ఉత్కృష్టులనుట యెట్లని యడుగవచ్చును. కాని వారందరు భగవంతుని యందు విశ్వాసము గలవారే. వారు సర్వవిధముల శ్రేష్ఠులే.

బహూనాం జన్మనా మంతే జ్ఞానవాన్ మాం ప్రపద్యతే
వాసుదేవ స్సర్వ మితి స మహాత్మా సుదుర్లభః॥ 19

ఎన్ని యోజన్మముల నెత్తి యెత్తి, కొసకు
జ్ఞానియై, వాసుదేవుఁడే సర్వమంచు
వచ్చి, నాశరణంబు జొచ్చునట్టి,
యా మహాత్ముండు, దుర్లభుం, డవనియందు.

తా:—ఎన్నియోజన్మము లెత్తిన పిదప జ్ఞాని నన్ను పొందుచున్నాడు. పరమాత్మ నగు నేనే సర్వమని నమ్మివచ్చి నన్ను శరణు నొందు మహాత్ములు యీ లోకమున దుర్లభులు.

విశే:—జ్ఞానము అనేక జన్మలలోని సత్కర్మల పరిపాకమువలన గలుగునని తాత్పర్యము. ఈ జగమంతయు పరమాత్మ స్వరూపమని తెలిసికొనుటయే ఆత్మ స్వరూపము నెఱుగుట. అట్టివారు వేయిమందిలో నొక్కరుందురు.

కామై ైస్తై ైస్తై ర్హృతజ్ఞానాః ప్రపద్యన్తే ఒన్యదేవతాః
తం తం నియమ మాస్థాయ ప్రకృత్యా నియతా స్స్వయా॥ 20

వారి వారి, స్వభావానుసారముగను,
గోరికలఁబట్టి, నియమమమ్మ లేఱుపఱచి,
తెలివి తక్కువచే, నన్యదేవతలను,
గొల్చుచుందురు, మనుజులు, గూర్మితోడ.

తా:—ఈలోకమున మనుష్యులు వారి వారి పూర్వజన్మలలో చేసిన కర్మముల ఫలముగా గలిగిన స్వభావమునుబట్టి కోరికలు గలవారగుదురు. ఆయా కోరిక లకు దగినట్లుగా నియమముల నేర్పఱచుకొని అజ్ఞానముచే నావరింపబడిన వారయి, పరమాత్మను గొలువక, యితరదేవతలను గొలుచుచున్నారు.

యో యో యాం యాం తనుం భక్త శ్శ్రద్ధయా ఒర్చితు మిచ్ఛతి
తస్య తస్యాచలాం శ్రద్ధాం తామేవ విదధామ్యహమ్॥ 21

భక్తిభావము గల్గి, విశ్వాసముంచి,
యెవ్వఁడే కోర్కి, దేనిఁ, బూజింపనెంచు,
వాని, కద్దానియందు, విశ్వాస, మెప్పుడు
స్థిరముగా నుండునట్లులు, సేయుచుందు.

తా:—ఈలోకములోని మనుజు లేయేదేవతల నేయే రూపముల శ్రద్ధతో పూజించి ధ్యానము చేయుదురో వారికి ఆ దేవతయొక్క ఆ రూపమునందు స్థిరమగు విశ్వాసమును గలుగునట్లుచేసి ఫలము నిచ్చుచుందును.

విశే:—దేవతలందఱు పరమేశ్వరుని రూపములే. భక్తులు వివిధ రూపములలో పూజించి పడయు ఫలములన్నిటికిని భగవంతుడే అధిష్ఠానరూపము.

సతయా శ్రద్ధయా యుక్త స్తస్యారాధన మీహతే
లభతే చ తతఃకామాన్ మయైవ విహితాన్ హితాన్॥ 22

అట్టి విశ్వాసమును గల్గి, యతఁడు గూడఁ
దాను బూజింప నెంచిన దానిఁ, బెట్టి
పూజసేయంగఁ దొడగును, బూని పార్థ !
దీనిచే, వాని కోరికల్, దీర్తు, నేను.

తాఁ:—భక్తులు గూడ అట్టి విశ్వాసముతోనే తాము నమ్మిన దేవతనే భక్తి విశ్వాసములతో కొలుతురు. పూజించిన ఆ దేవతారూపమున నేనును వారి కోరికలను దీర్చుచుందును.

విశేఁ:- దేవతల కన్నిటికి మూలకారణము ప్రకృతి. దేవతలకు స్త్రీ, పుం విభేదము కల్పితము మాత్రమే.

అన్తవత్తు ఫలం తేషాం తద్భవ త్యల్పమేధసామ్
దేవాన్ దేవయజోయాన్తి మద్భక్తా యాన్తి మామపి॥ 23

పూని, దేవతలను, నిట్లు, పూజసేయఁ
గడఁగు వారలు, దేవలోకమునె కాంత్రు,
అల్పబుద్ధుల ఫలమున, కంత మొదవు,
నాదుభక్తులు, గాంతు, రనంతు, నన్ను.

తాఁ:—కోరికలు కలిగి వానిని పొందుటకు దేవతలను పూజించు స్వల్పబుద్ధుల యొక్క కర్మఫలములు శాశ్వతమయినవి కావు (అనగా అవి నశించిపోవును). దేవతలను పూజించువారు దేవలోకమును పొందుదురు. పరమేశ్వరుఁడనగు నన్ను ఆరాధించువారు నన్ను పొందుచున్నారు.

అవ్యక్తం వ్యక్తి మాపన్నం మన్యన్తే మా మబుద్ధయః
పరంభావ మజానన్తో మమావ్యయ మనుత్తమమ్ ॥ 24

అవ్యయము, నుత్తమో త్తమమైనయట్టి,
నా, నిజశ్రేష్ఠ రూపమున్, గానలేక.
వ్యక్తుఁ డనుకొనుచుందు, రవ్యక్తు నన్ను
బుద్ధిలేనట్టి వారలు, భువిని, బార్థ !

తా:— 'అవివేకులయిన వారు నాయొక్క అవ్యక్తమయినట్టియు (వాక్కునకు మనసునకు గోచరము కానిది), నిర్వికారమయినదియు, ఉత్తమోత్తమ మయినదియునగు నాశ్రేష్ఠమగు నిజరూపమును కానలేరు. వారు నన్ను వ్యక్తుడయిన వానిగా తలచుచుందురు.

నాహం ప్రకాశ స్సర్వస్య యోగమాయాసమావృతః
మూఢోఒయం నాభిజానాతి లోకో మా మజ మవ్యయమ్॥25

యోగమను మాయ, ననుఁ, గప్పి యుండుఁ,గాన,
నెల్లరకుఁ గానరాకుందుఁ, దెల్లముగను,
ఈ జనులు, మూఢులగుటను నెఱుఁగలేరు,
నాశరహితు, నజున్మని, ననున్ఁ, బార్థ !

తా :—అర్జునా! యోగమాయ (త్రిగుణములతో గూడిన మాయ) నన్ను కప్పి యుండిన కారణముచే ఈలోకములోని జనులు నన్ను స్పష్టముగా తెలిసి కొనజాలరు (అనగా జ్ఞానులు మాత్రమే నన్ను చూడగలరని భావము). మూఢులయిన జనులు నాశములేనట్టియు, జన్మరహితుడనయిన నన్ను కాన లేరు.

వేదాహం సమతీతాని వర్తమానాని చార్జున
భవిష్యాణి చ భూతాని మాం తు వేద న కశ్చన॥ 26

ఉన్నవానిని, మఱియును జన్నవాని,
నుర్వీలో, ముందు రాఁబోవ నున్నవాని,
నెల్లప్రాణులఁ, జక్కఁగా నెఱిఁగియుందు;
నొక్కఁడును ననున్ను నెఱుఁగక యుండుఁ, బార్థ !

తా :—'అర్జున ! సమస్త భూతములనుగురించి జరిగిపోయినదియు, జరుగుచున్నదియు, ముందు జరుగనున్నదియు (భూత, భవిష్యద్వర్తమానములు) నేను ఎఱిగియున్నాను. కాని ఒక్కరును ననున్నుగూర్చి తెలిసికొనకున్నారు.'

ఇచ్ఛా ద్వేషసముత్థేన ద్వన్ద్వమోహేన భారత
సర్వభూతాని సమ్మోహం సర్గే యాన్తి పరంతప॥ 27

అఖిలభూతమ్ములును, జన్మ మందినప్పుడె,
కామక్రోధములబట్టి, కలుగునట్టి,
ద్వంద్వ సుఖదుఃఖములయందుఁ దగులువడుచుఁ,
బూర్ణమోహమ్ములోఁ, బడి పోవుచుండు.

తా:—"అన్నిభూతములును జనన మొందిన కాలమునఁనె కామక్రోధములచే గలుగు శీతోష్ణాది సుఖ దుఃఖములయందు దగులువడి పూర్తియైన మోహములో బడిపోవుచున్నవి."

యేషాం త్వన్తగతం పాపం జనానాం పుణ్యకర్మణామ్
తే ద్వన్ద్వమోహనిర్ముక్తా భజన్తే మాం దృఢవ్రతాః॥ 28

పుణ్యకర్మము లొనరించి, పూర్ణముగను,
బాపములఁ బాపికొన్నట్టి వారలెల్ల,
ద్వంద్వమోహావిముక్తులై, వదలకుండ,
నిష్ఠతో, ననున్ గొల్తు, కుంతీకుమార !

తా:—"పుణ్య కర్మల నాచరించుటచే దమ పాపముల నన్నిటినిఁ బాపుకొనిన పుణ్యాత్ములు, ద్వంద్వములనుండియు, మోహమునుండియు విముక్తులై నిశ్చలమగు నిష్ఠతో నన్ను గొలుచుచుందురు."

జరామరణమోక్షాయ మా మాశ్రిత్య యతన్తి యే
తే బ్రహ్మ తద్విదుః కృత్స్నమధ్యాత్మం కర్మచాఽఖిలమ్॥

పూని, యెవరు, జరామృతి ముక్తికొఱకు
యత్నమొనరింతురో, ననున్ నాశ్రయించి,
వారు, దెలియుచునుందురు స్పష్టముగను,
బ్రహ్మమును, నాత్మ కర్మ తత్త్వములఁ, బార్థ!

తా :—'ఎవరు జరామరణములనుండి (పుట్టుట, గిట్టుట) ముక్తిపొందగోరి ననున్ ఆశ్రయించి ప్రయత్నముచేయుదురో, వారు, శ్రుతిప్రసిద్ధమయిన పరబ్రహ్మ రూపమును, ఆత్మతత్త్వమును, సమస్తకర్మల స్వరూపమును తెలిసికొందురు.

సాధిభూతాధిదైవం మాం సాధి యజ్ఞం చ యే విదుః
ప్రయాణకాలేఽపిచ మాం తే విదు ర్యుక్తచేతసఃll 30

సాధిభూతునిగా, మఱి, సాధిదైవ,
సాధియజ్ఞునిగా, నన్ను, నాత్మనెఱుఁగు
నట్టివా, రంత్యకాలమ్మునందుఁగూడఁ
దెలియుదురు, నన్ను, స్థిరమతిఁగలిగి, పార్థ !

తా:—'ఎవరు నన్ను, అధిభూతునిగా, అధిదైవతునిగా, అధియజ్ఞునిగా ఆత్మలో ఎఱిగినవారై యుందురో వారు సమాహిత చిత్తము గలవారై మరణకాలము నందుగూడ నన్ను తెలిసికొనుచున్నారు'

ఇతి శ్రీ భగవద్గీతా సూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం
యోగశాస్త్రే శ్రీకృష్ణార్జున సంవాదే
విజ్ఞానయోగో నామ
సప్తమోఽధ్యాయః.

ఇది ఉపనిషదూపమును బ్రహ్మవిద్యయును, యోగశాస్త్రమును,
శ్రీకృష్ణార్జున సంవాదమునను భగవద్గీతలలో విజ్ఞాన
యోగమను ఏడవ అధ్యాయము

# శ్రీమద్భగవద్గీతా

## అష్టమోఽధ్యాయః

## అక్షరపరబ్రహ్మయోగః.

అర్జున ఉవాచ:—

కిం తద్బ్రహ్మ కి మధ్యాత్మం కిం కర్మ పురుషోత్తమ
అధిభూతం చ కిం ప్రోక్త మధిదైవం కి ముచ్యతే ॥

అర్జునుండిటనియె:—

ఆ పరబ్రహ్మ మెద్ది? అధ్యాత్మ మెద్ది?,
కర్మమన నెద్ది?, యధిభూత మర్మమెద్ది?,
దేని, నధిదైవమందురు?, వీనినెల్లఁ,
దేట తెల్లముగా, నాకుఁ, దెలుపు, కృష్ణ!

తా:—క్రిందటియధ్యాయమున దెలిపిన విషయములు దనకుఁగ్రొత్తవిగా నుండుటచే అర్జునుఁడు కృష్ణునిట్లు ప్రశ్నించుచున్నాఁడు:

"కృష్ణా! నీవు చెప్పిన ఆ పరబ్రహ్మమేది? అధ్యాత్మయన నేమి? అధిభూతమనుటలో మర్మమేమి? అధిదైవము అని దేనిని చెప్పుదురు? కర్మయన నేమి? వీని నన్నిటిని నాకు తేటతెల్లముగ దెలుపుము.

అధియజ్ఞః కథం కోఽత్ర దేహేఽస్మి న్మధుసూదన
ప్రయాణకాలే చ కథం జ్ఞేయోఽసి నియతాత్మభిః ॥ 2
అరయ నీదేహమం దధియజ్ఞుఁడెవఁడు ?
ఎట్టివానిగ, నాతని నెఱుఁగనగును,
కాయమున, కంత్యకాలమ్మ గలిగినపుడు,
నియతమతు, లెట్లు లెఱుఁగుట నిన్నుఁ, గృష్ణ !

తా:—మధుసూదన ! ఈ దేహమునం దధియజ్ఞుఁడెవఁడు ? అట్టివానినిగా నెవరి నెఱుఁగదగును ? సమాహిత చిత్తులయిన వారు అంత్యకాలమునందు నిన్నెఱుగుదు రంటివిగదా ! అదెట్లో తెలుపుము.

శ్రీభగవానువాచ:—

అక్షరం బ్రహ్మ పరమం స్వభావోఽధ్యాత్మ ముచ్యతే
భూతభావోద్భవకరో విసర్గః కర్మసంజ్ఞితః ॥ 3

శ్రీకృష్ణ భగవానుం డిట్లనియె:—

పరముఁ, డవినాశి, యా పరబ్రహ్మమూర్తి;
ఆత్మతత్త్వమె, యధ్యాత్మ మనఁగ నొప్పుఁ;
ప్రాణిసంభవ రక్షణోపాయమైన,
యజ్ఞ మొనరించుటయె, కర్మ మగును, పార్థ !

తా:—అర్జునుని ప్రశ్నలకన్నిటికిని కృష్ణుఁడు సమాధానము చెప్పుచున్నాఁడు.
'పరబ్రహ్మము నాశనములేనిది. మిక్కిలి ఉత్కృష్టమయిన సత్పదార్థము. ప్రతి దేహముతోను సంబంధించియుండు జీవభావము అధ్యాత్మమని చెప్పబడుచున్నది. నాలుగు రకములయిన భూతములపుట్టుకను గలుగజేయునట్టి యజ్ఞమే కర్మమని చెప్పఁబడు చున్నది.

అధిభూతం క్షరోభావః పురుష శ్చాధిదైవతమ్
అధియజ్ఞోఽహ మేవా త్ర దేహే దేహభృతాం వర ॥ 4

పొలియు భూతమ్ములను, నధిభూత, మండ్రు,
పురుషుఁ, డధిదైవత, మ్మనఁ బరఁగుచుండు;
కాయములనుండి, యజ్ఞమున్ జేయఁ గొలపి,
యెసఁగు, నను, నధియజ్ఞుగా, నెఱుఁగు, పార్థ !

తా:—పుట్టుటయు నశించుటయు నను స్వభావముకల ప్రతివస్తువును అధి భూతమని చెప్పబడుచున్నది. అన్నిభూతములకును శక్తిని గలుగజేయుశక్తియే పురుషుఁడనఁబడుచున్నాఁడు. దేహమును ధరించినవారిలో శ్రేష్ఠుఁడవగు ఓ అర్జునా! ఈ కన్పించు శరీరమునందుండి యజ్ఞములయం దభిమానము గల్గిన దేవతను, విష్ణువును నేనే!"

విశే:—"దేహభృతాంవర" అను సంబోధనము గమనింపదగినది. నీవు దేహమందు, అభిమానముగలవాడవు, నీవే నేను అని చెప్పుటచే, జీవుడును, బ్రహ్మయు భేదములేని వారని, 'తత్త్వమసి'యను వాక్యార్థమును కృష్ణుఁడు బోధించెను.

అన్తకాలే చ మామేవ స్మర న్ముక్త్వా కళేబరమ్
యః ప్రయాతి స మద్భావం యాతి నా స్త్యత్ర సంశయః॥ 5

అంత్య కాలమ్మునను, నన్నె, యాత్మయందు
దలఁచుచును, దేహమునువీడి, తరలునెవఁడు,
వాఁడు, దప్పక, నాదుభావమ్మె, పడయు,
నించుకయు, సంశయమ్ములే, దిందు పార్థ !

తా :—మరణకాలమునగూడ నన్నే స్మరించుచు శరీరము నెవరు విడతురో, వారు నాభావముచే నాస్వరూపమునే పొందుదురు. ఇందులో సంశయ మేమాత్ర మును లేదు.

విశే :—సర్వకాలములయందు పరమాత్మను ధ్యానించుచు అంత్యకాలమునగూడ నదే తలపుతో నుండినచో బ్రహ్మభావమును (మోక్షమును) పొందునని భావము.

యం యం వాఽపిస్మరన్ భావం త్యజ త్యన్తే కళేబరమ్
తం త మేవైతి కౌన్తేయ సదా తద్భావభావితః॥ 6

ఎవ్వఁ, డే భావమును, స్మరియించుచుండి,
యంత్యమున, దేహమును, వీడు, నతఁడు, దాని
నుడుగ, కెప్పుడుఁ దలఁచుచు నుండుఁ, గాన
దానిఁ, దప్పక పడయుఁ, దథ్యమిది, పార్థ !

తా :—అర్జునా ! అంత్యకాలమున నెవ్వరేభావమును స్మరించుచు శరీరమును విడతురో వా రాభావమునే యెప్పుడు మానక తలఁచుచుందురుగావున దానినే తప్పక పొందుదురు.

విశే :—జీవితకాలమంతయు అంతఃకరణము ఏభావముచే సంస్కరింపబడియుండునో ఆ భావమే అంత్యకాలమునందును గలుగును. దేవతాభావముగాక యితర భావములున్నచో వానికి దగినఫలమే కలుగును.

తస్మా త్సర్వేషు కాలేషు మా మనుస్మర యుద్ధ్యచ
మ య్యర్పిత మనోబుద్ధి ర్మా మే వైష్య స్యసంశయః॥ 7

ఉల్లమును, బుద్ధి, నాయందు నుంచి తేని,
బొందుదువు నన్నె, లేదిందు, సందియంబు,
కాన, నెప్పుడు, నన్నె, నీమానసమున,
సంస్మరించుచు, యుద్ధమున్ సలుపు, పార్థ !

తా:—'కావున సర్వకాలములయందును నీబుద్ధిని, అంతఃకరణమును నాయందే యుంచినచో నీవు నన్నే పొందుదువు. ఇందులో సందేహములేదు. నీమనసున నన్నే స్మరించుచు యుద్ధమును చేయుము. లెమ్ము.'

అభ్యాసయోగయు క్తేన చేతసా నాన్యగామినా
పరమం పురుషం దివ్యం యాతి పార్థానుచి న్తయన్॥ 8

ఊని, సలిపిన, యభ్యాసయోగమునను,
దలఁగకుండెడునట్టి, చి త్తమ్మ్నచేతఁ,
బరమపురుషుని, దివ్యు, సంస్మరణసేయు
నాతఁ, డతనినెపొందు, సత్యమ్మ్న, పార్థ !

తా:—'అర్జునా ! ధ్యానయోగము నభ్యాసముచేసి విషయాంతరములందు లగ్నము కాని అంతఃకరణముతో దివ్యమగు (సూర్యమండలమున వర్తించువాడు) పరమ పురుషుని ఎల్లప్పుడు ధ్యానించువాడు ఆ పరబ్రహ్మమును పొందును. ఇది సత్యము.'

కవిం పురాణ మనుశాసితార
మణోరణీయాం సమనుస్మరేద్యః
సర్వస్య ధాతార మచిన్త్యరూప
మాదిత్యవర్ణం తమసః పరస్తాత్॥ 9

ప్రయాణకాలే మనసాఽచలేన
భక్త్యా యుక్తో యోగబలేన చైవ
భ్రువో ర్మధ్యే ప్రాణ మావేశ్య సమ్యక్
స తం పరం పురుష ముపైతి దివ్యమ్॥ 10

సంభవించిన, యవసానసమయమునను,
బొమలమధ్యమునందుఁ, బ్రాణమునునిలిపి,
యఖిలజగముల శాసకుఁడైనవాని,
సర్వమునెఱింగి, యంతటఁ బర్వువాని
ననువుకంటెను సూక్ష్మమై, యలరువాని,
నెల్లఫలముల, విభజించి యిచ్చువాని,
దలఁచుటకుఁగాని రూపుచేఁ, దనరువాని,
మించి ప్రకృతిని, రవివలె మించువానిఁ,
బరమపురుషుని, దివ్యు, శాశ్వతుని, నెవఁడు
భక్తిచేతను, మఱియోగబలముచేతఁ,
జంచలములేని మనసుచే, సంస్మరించు,
నాతఁ, డతనిని బొందు, సత్యమ్మ్ము, పార్థ !

తా :—మరణకాలమునగూడ తనకు గలిగిన యోగసమాధినిష్ఠచే, కనుబొమల మధ్యను (ఆజ్ఞాచక్రమున) ప్రాణవాయువును నిలిపి నిశ్చలమయిన మనస్సుతో, భక్తితో, సర్వజ్ఞుడయినవానిని, శాశ్వతుఁడయినవానిని, లోకములనన్నింటిని శాసించు ప్రభువయినవానిని, అణువుకంటె సూక్ష్మమై యొప్పువానిని, మనసుచే చింతించుట కలవికానట్టివానిని, అజ్ఞానమనెడి అంధకారమునకంటె శ్రేష్ఠమయి ప్రకాశరూపమున వెలుగొందువానిని, కర్మఫలములను పంచియిచ్చునట్టివానిని, పరమపురుషుని పొందుదురు.

యదక్షరం వేదవిదో వదన్తి
విశన్తి యద్యతయో వీతరాగాః
యదిచ్ఛన్తో బ్రహ్మచర్యం చరన్తి
తత్తే పదం సఙ్గ్రహేణ ప్రవక్ష్యే॥ 11

అక్షరంబంద్రు దేని, వేదార్థవిదులు,
దేనిఁ జొత్తురు, రాగములేని యతులు,
దేనికై, బ్రహ్మచర్యముఁ బూనుచుందు,
రా పదముఁ దెల్పెదను, సంగ్రహముగఁ బార్థ!

తా:—వేదము నెఱిగినవారు దేనిని నాశనములేని పరబ్రహ్మమని పలుకుచున్నారో, వైరాగ్యసంపదతో కూడిన యతులు దేనిని ప్రవేశించుచున్నారో, దేనిని గోరి బ్రహ్మనిష్ఠను బూనుచున్నారో; అట్టి అక్షరమగు (నాశనములేని) పదమును గూర్చి సంగ్రహముగ నీకు చెలుపుచున్నాను.

సర్వద్వారాణి సంయమ్య మనో హృది నిరుద్ధ్య చ
మూర్ధ్న్యాధాయాత్మనః ప్రాణ మాసితో యోగధారణామ్॥ 12
ఓమి త్యేకాక్షరం బ్రహ్మ వ్యాహర న్మా మనుస్మరన్
యః ప్రయాతి త్యజన్ దేహం స యాతి పరమాం గతిమ్॥ 13

ద్వారములుమూసి, యింద్రియ దర్పమడఁచి,
హృదయ కమలంబులోపల, మదిని నిల్పి,
మూర్ధమందునఁ, బ్రాణమున్ బొదలఁజేసి,
యోగమునుబూని, ముఖ్యమై యొప్పుచుండు.
బ్రహ్మపదమైన, ఓం అక్షరమ్మ్న, నోట
నుచ్చరించుచు, నను నెంచుచుండి, యెవఁడు,
తనువును ద్యజించునో, వాఁడు, దప్పకుండ,
బరమ గతియైన మోక్షమున్, బడయుఁ, బార్థ!

తా:—అన్ని యింద్రియములను వశపఱచుకొని హృదయమనెడి పద్మమునందు (అనాహత చక్రమునందు) మనసును అరికట్టి, మూర్ధమందు (సహస్రార చక్రమునందు) ప్రాణవాయువును నిలబెట్టి, యోగాభ్యాసము చేయుచున్న వాడయి నన్నే ధ్యానించుచు పరబ్రహ్మవాచకమగు 'ఓం' అను అక్షరమును ఉచ్చరించుచు ఎవడు శరీరమును విడచునో వాడు పరమోత్కృష్టమగు స్థానమును పొందుచున్నాఁడు.

అనన్యచేతా స్సతతం యో మాం స్మరతి నిత్యశః
తస్యాఽహం సులభః పార్థ! నిత్యయు క్తస్య యోగినః॥ 14

ఇతరమును, జి త్తమునఁ జేరనీయకు ○
సంతతము, నన్ను విడువక, సంస్మరించు,
నిత్యయోగ మొన్మనర్చెడు నిపుణమతికి,
సులభముగ, శక్య మగుదునుజుమ్మ్మ, పార్థ !

తా:— అర్జునా! ఎవడు ఏకాగ్రచిత్తముతో ఎడతెగకుండ నన్ను ధ్యానము చేయునో, నిత్యము యోగాభ్యాసముచేయునో, యతికి నేను సులభముగా లభ్యమగుదును.

మా ముపేత్య పునర్జన్మ దుఃఖాలయ మశాశ్వతమ్
నాప్నువ న్తి మహాత్మానః సంసిద్ధిం పరమాం గతాః॥ 15

శ్రేష్ఠమైనట్టి, యోగ సంసిద్ధిచేత,
నన్నుఁబొందు, మహాత్ము, లెన్నఁడుగాని,
యస్థిరంబును, దుఃఖాలయంబునైన,
జన్మమెత్తరు, మరల, నీజగతి, పార్థ !

తా:—శ్రేష్ఠమయిన యోగాభ్యాసముచేత నన్ను బొందిన మహానుభావు లెన్నటికిని మఱల నీలోకమున అస్థిరమయినదియు దుఃఖములకు నిలయమైనదియునగు జన్మమును పొందరు. బ్రహ్మభావము పొందిన వారికి జన్మలేదని భావము.

ఆబ్రహ్మభువనాల్లోకాఃపునరావర్తినోఽర్జున
మాముపేత్యతుకౌన్తేయపునర్జన్మనవిద్యతే॥ 16

బ్రహ్మలోకము మొదలుగాఁ, బరఁగుచుండు,
లోకములనుండి, మరలెడి రాకగలదు,
ననున్నఁపొందిన పిదప, నెన్నఁడుఁగాని,
మరలుటనుమాట, యుండదు, స్థిరము, పార్థ !

తా:—అరునా ! బ్రహ్మలోకము మొదలుగా గలిగిన అన్నిలోకములును పుట్టుట, నశించుటయను స్వభావముగలవి. కాని నన్ను పొందిన తరువాత పునర్జన్మము లేదని తెలియుము.

విశే:—ఇతరలోకములకువలె బ్రహ్మలోకమునూడ పుట్టుట నశించుట గలది. కాని బ్రహ్మభావమును బొందినవారికి మా తము పునర్జన్మములేదు.

సహస్రయుగపర్యన్తమహర్యద్బ్రహ్మణోవిదుః
రాత్రింయుగసహస్రాన్తాంతేఽహోరాత్రవిదోజనాః॥ 17

యుగసహస్రమున్మ, బ్రహ్మకుఁ, బగలుగాను,
యుగ సహస్రము, రాత్రిగా, నొప్పుననుచుఁ,
బగలు, రేయి, యెఱింగినవారలెల్లఁ,
జెప్పుచుందురు, లెక్కలుసేసి, పార్థ !

తా:—కాలసంఖ్యను గుర్తెఱిగిన జ్యోతిశ్శాస్త్రజ్ఞులు, బ్రహ్మయొక్క పగలు వేయి యుగములు పరిమాణముగలది గాను, బ్రహ్మయొక్క రాత్రిని వేయి యుగములు పరిమాణముగలదిగాను చెప్పుదురు.

అవ్యక్తా ద్వ్యక్తయ స్సర్వాః ప్రభవ న్త్యహరాగమే
రాత్ర్యాగమే ప్రలీయన్తే తత్రైవాఽవ్యక్తసంజ్ఞకే॥ 18

పగలుకాఁగానె, యవ్యక్తప్రకృతినుండి,
వ్యక్తములు, స్థావరాదులు, ప్రభవమందు;
రాత్రి కాఁగానె, యా వ్యక్తరాసులెల్ల,
నణఁగియుండును, నవ్యక్తమందె, పార్థ !

తా:—ప్రజాపతి (బ్రహ్మ) యొక్క సుషుప్తినుండి ప్రబోధము కలుగగానే సమస్త మగు స్థావరజంగమ ప్రకృతి యంతయు పుట్టుచున్నది. ప్రజాపతియొక్క నిద్రావస్థయందే సమస్తమగు స్థావరజంగమ ప్రకృతి లయమందుచున్నది.

భూతగ్రామ స్సఏవాయం భూత్వా భూత్వా ప్రలీయతే
రాత్ర్యాగమేఽవశః పార్థ ప్రభవం త్యహరాగమే॥ 19

ప్రాణులెల్లను, నస్వతంత్రమ్ములగుటఁ,
బుట్టుచుండును, రాతిరిపొడమగానె;
లీనమగుచుండు, మటిపగలైనయప్పుడు,
ప్రభవమును గాంచుచుండు, నీపగిదిఁ బార్థ !

తా:—అర్జునా ! ప్రాణులన్నియును అస్వతంత్రములు. అందుచే పగలైనయప్పుడు పుట్టుచుండి, రాత్రియైన సమయమున నాశనము నొందుచుండును. పూర్వ కల్పమందుండిన యీ భూతసముదాయమే మఱల మఱల పుట్టుచుండును, నశించుచుండును.

పర స్తస్మాత్తు భావోఽన్యోఽవ్యక్తోఽవ్యక్తా త్సనాతనః
య స్స సర్వేషు భూతేషు నశ్యత్సు నవినశ్యతి ॥ 20

పరఁగుచుండెడు, నవ్యక్త ప్రకృతికంటె,
నన్య మొక్కటి, శ్రేష్ఠ మవ్యక్తముండు;
శాశ్వతబ్రహ్మ మద్ది, నాశనముగనను,
అఖిలభూతములును, నాశమైనఁ, బార్థ !

తా:—"సమస్తమగు స్థావరజంగమ ప్రకృతియంతయు నాశనము నొందుచుండగా, విలక్షణమున, వాక్కునకు మనసునకును గోచరముగాక త్రికాలములచే బాధింపబడని, నాశమునొందని శ్రేష్ఠమయిన శాశ్వత బ్రహ్మమొకటి కలదు."

అవ్యక్తోఽక్షర ఇత్యుక్త స్తమాహుః పరమాం గతిమ్
యం ప్రాప్య న నివర్తన్తే త ద్ధామ పరమం మమ ॥ 21

అక్షరంబని, మఱియు నవ్యక్తమనుచుఁ,
బరమగతియని, దేనిని బలుకుచుంద్రొ,
దేనిఁబడసిన, మరలుట గానకుంద్రొ,
ధామమది,నాదు పరమపదమ్మ్ము, పార్థ !

తా:—"బ్రహ్మవిదులయినవారు అక్షరమనియు (నాశనములేనిదనియు) అవ్యక్తమనియు పరమగతియనియు దేనిని చెప్పుచున్నారో, దేనిని పొందినపిమ్మట మఱలివచ్చుట యనునది లేదో, ఆ అక్షరమగు పదవియే నాయొక్క ఉత్కృష్టమగు స్థానము."

విశే:—పరమాత్మను బొందుట కనన్యభక్తి సాధనమని యీ గీతమున దెలుపబడినది.

పురుష స్స పరః పార్థ ! భక్త్యా లభ్య స్త్వనన్యయా
యస్యాన్తస్థాని భూతాని యేన సర్వ మిదం తతమ్॥

ఎవనిలో, బ్రాణు లెల్ల, వసించుచుండ్రో,
సర్వజగముల, నెవ్వఁడు పర్వినాఁడో,
యా, మహోత్కృష్ట పురుషుఁ డనన్యభక్తి
వలననే, లభ్యుఁడగును, గేవలము, పార్థ !

తా:— ప్రాణులన్నియు నెవనిలోపల వసించుచుండునో, ఎవడు సర్వజగముల యందు వ్యాపించి యున్నాడో, ఆ పరమ ఉత్కృష్టుఁడనఁదగు పురుషుఁడు కేవలము అనన్యమగు భక్తిమూలముననే సాధ్యపడును.

యత్రకాలే త్వనావృత్తి మావృత్తిం చైవ యోగినః
ప్రయతా యాన్తి తం కాలం వక్ష్యామి భరతర్షభ॥ 23

యోగమభ్యాస మొనరించు యోగు లిలను,
మరణమెప్పుడు గాంచిన, మరలుచుండ్రో,
మఱియు నెప్పుడు గాంచిన, మరలకుండ్రో,
వివరముగ నీకుఁదెల్పెద, వినుము, పార్థ !

తా:—'భరత వంశశ్రేష్ఠుఁడవగు అర్జునా! యోగము నభ్యసించు యోగులు దేహమును త్యజించినపిదప ఎప్పుడు ఆవృత్తిని (మరలివచ్చుట) పొందుదురో; ఎప్పుడు అనావృత్తి (మరలి రాకుండుట) పొందుదురో వివరముగ దెల్పెదను. వినుము.'

అగ్ని ర్జ్యోతి రహ శ్శుక్ల షణ్మాసా ఉత్తరాయణమ్
తత్ర ప్రయాతా గచ్ఛ న్తి బ్రహ్మ బ్రహ్మవిదో జనాః ॥ 24

ఆఱుమాసాల, యుత్తరాయణమునందు,
శ్వేత దిన తేజమున, మృతిఁ జెందువారు,
బ్రహ్మవేత్తలు, బ్రహ్మమున్ బడసి, మరల
జన్మమెత్తక యుందు, రిజమ్ము, పార్థ!

తా:—'అగ్నియను కాలాభిమానినియగు దేవత, అగ్నివలె కాలాభిమానినియైన దేవత, శుక్లపక్షాభిమానిని యగు దేవత, ఆఱుమాసములతో గూడిన ఉత్తరాయణాభిమానిని యగుదేవత-ఈ దేవతలన్నియు నిలచియుండు మార్గమున పోవు బ్రహ్మవేత్తలు బ్రహ్మమును పొంది మరల జన్మము నెత్తకుండ నుందురు.

ధూమో రాత్రి స్తథాకృష్ణ షణ్మాసా దక్షిణాయనమ్
తత్ర చాన్ద్రమసం జ్యోతి ర్యోగీ ప్రాప్య నివర్తతే ॥ 25

ఆఱుమాసాల, దక్షిణాయనమునందు,
నసిత, నిశి, ధూమమున, మృతినందు యోగి,
కర్మఫలమును, నింద్రలోకమ్మునందుఁ,
గాంచి, మరలును, జన్మముంగాంచఁ బార్థ!

తా:—'అర్జునా! ధూమమను కాలాభిమానిని యగు దేవత, రాత్రియందభిమానము గల దేవత, కృష్ణపక్షాభిమానిని యగు దేవత, ఆఱుమాసములు పరిమితిగల దక్షిణాయనమునం దభిమానముగల దేవత, ధూమాది దేవతలు నిలిచిన మార్గమున పోవుయోగులు మరణానంతరమున చంద్రలోకమును పొంది అచటి కర్మఫలము ననుభవించిన పిదప భూమికి మరలి వత్తురు.'

శుక్ల కృష్ణే గతీ హ్యేతే జగత శ్శాశ్వతే మతే
ఏకయా యా త్యనావృత్తి మన్యయా ఽఽ వర్తతే పునఃll 26

రెండు గతులుండు, శుక్లమున్, కృష్ణ, మనుచు;
శాశ్వతమ్మ్నలు, మఱి జగత్సమ్మతములు;
జ్ఞానగతి, శుక్లగతిని జన్మంబులేదు;
కృష్ణగతి, మఱి, జన్మంబు నిచ్చుఁ, బార్థ !

తా:—ఈ లోకమునందు జ్ఞాన కర్మాలయం దధికారము గలవారలకు శుక్లము, కృష్ణ మునను రెండు మార్గములు క్రమమయి శాశ్వతమయినవిగా తలంపబడు చున్నవి. అందు మొదటిది శుక్లమను పేరుగలది అగ్న్యాది మార్గము - ఆవృత్తి రహితమయిన బ్రహ్మభావమై యొప్పును, కృష్ణమను పేరుగల రెండవది ధూమాది మార్గముచే ఆవృత్తికలది. రెండవ మార్గమున పోవువారు చంద్రలోకముననుండి మరల భూమిపైకి వత్తురు.

నైతే సృతీ పార్థ జానన్ యోగీ ముహ్యతి కశ్చన
తస్మా త్సర్వేషు కాలేషు యోగయుక్తో భవార్జున॥ 27

తేటగా, నీకు, నిప్పుడు దెలిపినట్టి,
రెండుమార్గాల, మదిని నెఱింగినట్టి
యోగి, యొకఁడును, మోహమ్మ్మునొందబోఁడు;
గాన, నెప్పుడు, యోగివి గమ్మ్మ, పార్థ !

తా:—"అర్జునా ! నీకు తేటగా తెలిపిన రెండుమార్గములలో ఒకటి మోక్షమునకు హేతువనియు, నింకొకటి సంసారహేతువనియు నెఱిగినపిమ్మట యే యోగి యైనను మోహము నొందబోడు. కావున నీవును యోగముతో గూడినవాడవు కమ్మ్మ.

వేదేషు యజ్ఞేషు తపస్సుచైవ
దానేషు యత్పుణ్యఫలం ప్రదిష్టమ్
అత్యేతి తత్సర్వ మిదం విదిత్వా 28
యోగీ పరం స్థాన ముపైతి చాద్యమ్॥

యజ్ఞ, దాన, తపోఽధ్యయనాదులెల్ల,
కారణము, జన్మమునకని, కాంచి, యోగి
దెలుపఁబడు, వాని ఫలముల, ధిక్కరించి
పడయు, నాద్య పరబ్రహ్మపదముఁ, బార్థ !

తా:—ఈ జ్ఞానమును (పూర్వమున నీవడిగిన ప్రశ్న లేడింటికి చెప్పిన సమాధానము) తెలిసికొని యజ్ఞములు, దానములు, తపస్సు, అధ్యయనము మున్నగు కర్మలు యిచ్చుఫలము జన్మమునకు కారణమగుచున్నదని గ్రహించి వాటి నన్నిటి నతిక్రమించినయోగి, సర్వోత్కృష్టమగుబ్రహ్మపదము నేపొందుచున్నాఁడు.

ఇతి శ్రీ భగవద్గీతా సూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం
యోగశాస్త్రే శ్రీకృష్ణార్జున సంవాదే
అక్షరపరబ్రహ్మ యోగోనామ
అష్టమోఽధ్యాయః

ఇది ఉపనిషద్రూపమును బ్రహ్మవిద్యయు, యోగశాస్త్రమును, శ్రీకృష్ణార్జున సంవాదమునను భగవద్గీతలలో అక్షరపర బ్రహ్మ యోగమను ఎనిమిదవ అధ్యాయము.

# శ్రీమద్భగవద్గీతా

## నవమోఽధ్యాయః

## రాజవిద్యా రాజగుహ్యా యోగః

శ్రీ భగవానువాచ:—

ఇదం తు తే గుహ్యతమం ప్రవక్ష్యా మ్యనసూయవే
జ్ఞానం విజ్ఞానసహితం యత్ జ్ఞాత్వా మోక్ష్యసేఽశుభాత్ ॥ 1

శ్రీకృష్ణభగవానుం డిట్లనియె:—

దేనిఁ దెలిసిన, నశుభముల్ దీఱిపోవు,
నట్టిజ్ఞానమున్న, కడురహస్యమున్నసుమున్న,
గాన, విజ్ఞానసహితమౌ దీని, నీకుఁ
దెల్పెద, నసూయ లేని కౌంతేయ!, వినుము.

తా:—శ్రీకృష్ణుఁ డర్జునునితోఁ జెప్పుచున్నాఁడు.

"అసూయారహితుడవగు ఓ అర్జునా! స్వానుభవముతోఁ గూడుకొనిన యే జ్ఞానమును తెలిసికొని అశుభరూపమగు యీ సంసారమునుండి ముక్తిని పొందగలవో అట్టిదానిని మిక్కిలి రహస్యమగు జ్ఞానమును నీకు తెలుపుచున్నాను."

రాజవిద్యా రాజగుహ్యం పవిత్ర మిదముత్తమమ్
ప్రత్యక్షావగమం ధర్మ్యం సుసుఖం కర్తు మవ్యయమ్॥ 2

పావనోత్తమ విద్యా విభాసితమ్మ్మ,
పరమగోప్యమ్మ్మ, బ్రహ్మానుభవప్రథమ్మ్మ,
ఆచరించెడువారికి నతిసుఖమ్మ్మ,
ధర్మ్మమిది, నాశ రహితమై తనరుఁ, జుమ్మ్మ.

తా:—'ఈ జ్ఞానము (ఈ అధ్యాయమున చెప్పబోవునది) విద్యలలోకెల్ల శ్రేష్ఠమయినది. రహస్యములలో మిక్కిలి రహస్యమయినది. పాపములను పోగొట్టుటలో శ్రేష్ఠమయినది. ఆచరించువారికి ప్రత్యక్షముగఁ దెలియదగినది. ధర్మ్మవిరుద్ధము కానిది. నాశనము లేనిది. ఆచరించుటకు సుఖమయి యొప్పునది.'

అశ్రద్ధానాః పురుషాః ధర్మ్మస్యాస్య పరంతప
అప్రాప్య మాం నివర్తన్తే మృత్యుసంసార వర్త్మని॥ 3

ఇట్టి యీధర్మ్మమున, శ్రద్ధ నిడనివారు,
ననుఁబొందక, యగ్గునా!, నాస్తికులయి,
మరణరూపక సంసార మార్గమందు,
నరుగుచుందురు, తుదిమొద లెఱుఁగకుండ.

తా॥ "పరంతప! అట్టి ధర్మ్మమున శ్రద్ధ నిడనివారయి, నాస్తికులయిన పాపకర్మ్ములు, నన్ను పొందక, మృత్యువుతో గూడిన సంసారమార్గమున తుది మొదలు తెలియక సంచరింతురు."

విశే:—ఈ మూడు గీతములచే శ్రీకృష్ణుఁడు తా నుపదేశింపబోవు యుత్తమోత్తమ మగు బ్రహ్మవిద్యయొక్కయతిశయమును దెలుపుచున్నాఁడు.

మయా తత మిదం సర్వం జగ దవ్య క్తమూ ర్తినా
మత్ స్థాని సర్వభూతాని న చాహం తే ష్వవస్థితః॥ 4

వ్య క్తపడనట్టి నా స్వరూపమ్మ్నచేత,
వ్యా ప్తమైయుండు జగమెల్ల, బొందుపుత్ర
అన్నిజీవుల కాధార మయ్యు, నేను,
వాని యాధారమున, నిల్చువాఁడగాను.

తా:—కొనవచ్చు యీజగమంతయు వ్యక్తముగాని (వాక్కులకు, మనస్సునకు గోచరముకాని) నాపరమాత్మభావముచే వ్యాపింపఁబడినది. అన్నిభూతములును నాయందున్నవి. అనగా నా యాధారమున తమతమ రూపములను బొందినవి. అయినను నేను వానియందుండువాడనుగాను. సకలభూతములకు నేనాధారమునైనను నేనాభూతములయందుంటినని తలచుట వివేకము కాదు.

న చ మత్ స్థాని భూతాని పశ్య మే యోగ మైశ్వరమ్
భూతభృ న్న చ భూతస్థో మమాత్మా భూతభావనః॥ 5

భూతములు, నన్ను నంటక, పొడలుచుండు;
వాని భరియించి, రక్షించువాఁడనైన,
వాని నంటక, నేనును బర్వ్యచుందు;
నద్భుతముచూడు, నాయోగ, మద్భుతమ్మ్న.

తా:—భూతములన్నియును నన్నాధారముగా గలిగియుండి నాయందున్నవికావు. నేను వానిని భరియించి రక్షించువాడనై కూడ వాని నంటకయే యుందును. అద్భుతమైన యీ సంఘటనమును నీవు గ్రహించితివా!'

యథాఽఽకాశ స్థితో నిత్యం వాయుస్సర్వత్రగో మహాన్
తథా సర్వాని భూతాని మత్ స్థానీ త్యుపధారయ ॥ 6

అంటకయె, గాలి, యాకాశమందుఁ బర్వి
యున్నరీతిని, భూతమ్ము లన్నిగూడ,
నన్ను నంటక, నాలోన నున్నవనుచుఁ,
దెలియుచుండుము, నీవు కుంతీకుమార !

తా:—వాయువు గొప్పదియు, ఆకాశమంతట నిండినదయినను దాని వంటకయె యుండును. అట్లే భూతము లన్నియు నాలో నున్నవే. కాని అవి నన్ను అంటవు. ఈ దృష్టాంతముచే నీవు తెలిసికొనుము.

సర్వభూతాని కౌన్తేయ ప్రకృతిం యాంతి మామికామ్
కల్పక్షయే పునస్తాని కల్పాదౌ విసృజా మ్యహమ్ ॥ 7

అన్నిప్రాణులు గూడఁ, గల్పాంతమందుఁ,
బాండునందన !, నాదగు ప్రకృతియందు,
లీనమైయుండి, మరల, నా ప్రాణులెల్ల
జననమందును, గల్పాది సమయమందు.

తా॥ "ఓ పాండునందన ! ప్రాణులన్నియును ప్రళయకాలము వచ్చినపుడు నా ప్రకృతియందు (త్రిగుణాత్మకమయిన ప్రకృతియందు) లీనమై పోవుచున్నవి. ఆ ప్రాణులను మఱల కల్పము (సృష్టి) ఆరంభించినపుడు నే నే సృజించుచున్నాను."

ప్రకృతిం స్వా మవష్టభ్య విసృజామి పునఃపునః
భూతగ్రామ మిమం కృత్స్న మవశం ప్రకృతే ర్వశాత్ ॥ 8

ప్రాణులెల్లను, దమతమ ప్రకృతిఁబట్టి,
ప్రకృతికాధీనమై, స్వతంత్రమ్ము వీడి
యుండుఁ, గావునఁ, బుట్టించుచుందు, వాని,
మాటిమాటికి నేను, గిరీటి ! వినుము.

తా:—'ఈ భూత సముదాయము నంతటిని నేను మాటి మాటికి సృజించుచున్నాను. ఇవన్నియు తమ ప్రకృతిచే, ప్రకృతికి (మాయకు) వశమైపోయి అస్వతంత్రము లైనవి కావున నేను నా ప్రకృతిని వశపఱచుకొని వీనిని మఱల మఱల పుట్టించుచున్నాను.'

నచ మాం తాని కర్మాణి నిబధ్నన్తి ధనంజయ
ఉదాసీనవ దాసీన మసక్తం తేషు కర్మసు ॥ 9

సక్తిలేని, యుదాసీను చందమునను,
నుందు, సృష్ట్యాది కర్మమ్ము లందుఁ, గానఁ,
బట్టి, యాకర్మములు, ననున్ఁ గట్టలేవు,
భరతవంశపవిత్ర !, యో పాండుపుత్ర !

తా:—"ధనంజయ ! అట్టి కర్మలలో (సృష్టి స్థితి, లయ రూపములగు కర్మలు) నేను ఉదాసీనభావము వహించి, ఆసక్తి లేనివానివలె నుందును. అందుచే ఆ కర్మలు నన్నుపట్టి బంధింపలేవు."

మయాఽధ్యక్షేణ ప్రకృతి స్సూయతే సచరాచరమ్
హేతునానేన కౌన్తేయ జగద్విపరివర్తతే॥ 10

సాక్షిగానుండు నాచేత, సవ్యసాచి !
ప్రకృతిస్సృష్టించు, సచరాచరంబునైన,
యీ ప్రపంచంబునెల్ల, నా హేతువుననె,
తిన్నగా, జగమెల్ల, వర్తించుచుండు.

తా:—అన్నిటికిని సాక్షిగానుండు నిర్వికారరూపముగల నాచేతనే చరాచరరూపమగు యీసృష్టియంతయు కలుగుచున్నది. (నేను కారణముగానుండుట చేతనే యీ లోకమంతయు వర్తించుచున్నది.)

అవజానన్తి మాం మూఢా మానుషీం తనుమాశ్రితమ్
పరం భావ మజానన్తో మమ భూత మహేశ్వరమ్॥ 11

అఖిలభూతనియామకులైన, నాదు
పరమతత్త్వమ్ము, నెఱుఁగనివారుగాన,
మనుజమాత్రుఁడనంచుఁ, బామరులు, నన్ను
నుల్లమున, సరకుసేయకయుండ్రు, పార్థ !

తా:—పామరులయిన జనులు, అఖిలభూతములను నియమించువాఁడను, పరమేశ్వరుఁడనునగు నా పరతత్త్వము నెఱుఁగక మనుష్యమాత్రునిగా తలంచి అవివేకముచేఁ దిరస్కారభావమును వహించుచున్నారు.

మోఘాశా మోఘకర్మాణో మోఘజ్ఞానా విచేతసః
రాక్షసీ మాసురీం చైవ ప్రకృతిం మోహినీం శ్రితాః॥ 12

వారికోర్కు-లు, పనులును, వారి తెల్వి
వ్యర్థములు కాఁగ, మతిచెడి, పాండుపుత్ర !
రాక్షసాసుర మోహన ప్రకృతిఁగాంచి,
యించుకైనను, నన్ను, లెక్కింపకుండ్రు.

తా:—మూఢులయినజనులు రాక్షససంబంధమగునట్టియు, అసురసంబంధమును వ్యామోహమును కలిగించునదియు నగు ప్రకృతిచే నావరింపబడినవారయి, వారి కోరికలును, పనులును, తెలివితేటలును వ్యర్థములుకాగా వ్యర్థమగు లౌకికజ్ఞానముచే వివేకమును పోగొట్టుకొనుచున్నారు.

మహాత్మానస్తు మాం పార్థ దైవీం ప్రకృతిమాశ్రితాః
భజన్త్యనన్యమనసో జ్ఞాత్వా భూతాది మవ్యయమ్॥ 13

ఇంకను, మహాత్ములన్ననో, యితరచింత
వీడి, దైవస్వభావముంగూడియుండి,
యఖిలభూతాది, కారణుఁడైన, నన్ను
నవ్యయు నెఱింగి, భజియింతు, రర్థి, పార్థ !

తా:—అర్జునా ! మహాత్ములయినవారు ఇతరచింతలనుమాని దైవస్వభావముతో గూడినవారై, అఖిలభూతములకు కారణుడయినవానిని, అవ్యయుడనైన నన్ను ప్రీతితో భజియించుచుందురు.

సతతం కీర్తయన్తో మాం యతన్తశ్చ దృఢవ్రతాః
నమస్యన్తశ్చ మాం భక్త్యా నిత్యయుక్తా ఉపాసతే॥ 14

యతులు, మఱి నిత్యయోగులున్, వ్రతులు, నన్ను
సతము, పరిపరివిధముల, సంస్మరించి
యతుల భక్తి. నమస్కృతు, లాచరించి,
సలుపుచుందురు, నా యుపాసనను, బార్థ!

తా:—యమనియమాదులచే ప్రయత్నము చేయువారును, స్థిరమగు నియమము కలవారును, ఎల్లప్పుడును నన్ను అనేకవిధములుగా స్తవము చేయుచు నమస్కరించుచు నన్ను ఉపాసించుచుందురు.

జ్ఞానయజ్ఞేన చాప్యన్యే యజన్తో మా ముపాసతే
ఏకత్వేన పృథక్త్వేన బహుధా విశ్వతోముఖమ్॥ 15

జగతిఁ, గొందఱు, జ్ఞానయజ్ఞమ్మ్నచేతఁ,
బూని, మఱికొంద ఱొక్కఁడన్ బుద్ధిచేత,
భేదభావానఁ గొందఱు, వివిధగతులఁ,
బొదలి, సేవింత్రు, సర్వతోముఖుని, నన్ను.

తా:—మఱికొందఱు భగవంతుని విషయమే జ్ఞానయజ్ఞమను భావనతో నన్ను పూజించుచు ఉపాసించుచుందురు. మఱికొందఱు ఇంద్రాదిత్యాదిదేవతలతో నొక్కడుగను, మఱికొందఱు వ్యష్టిభావముగల ఆయా దేవతలుగను, సర్వతో ముఖుడనయిన నన్ను సేవించుచుందురు.

అహం క్రతు రహం యజ్ఞ
స్స్వధాఽహ మహ మౌషధమ్
మన్త్రోఽహమహ మేవాఽజ్య
మహ మగ్ని రహం హుతమ్॥ 16

క్రతువు, మఱియును, బైతృక కవ్య, మేను;
జన్నములు, మంత్రములు, మహౌషధులు, నేను;
హవ్యమగు నాజ్యమును, మఱి యగ్ని, నేను;
ప్రకటనిత్యాగ్నిహోత్రకర్మములు, నేను.

తా:—నేను క్రతువును. నేను యజ్ఞస్వరూపమును. పితృదేవతలచే భుజింపబడు నన్న రూపమును, సర్వప్రాణులచే భుజింపబడు నన్నరూపమును నేనే. పితరులకు దేవతలకు హవిస్సు నిచ్చు నపుడు వినియోగించు మంత్ర స్వరూపమును నేనే. ఆజ్యమును, అగ్నిహోత్ర స్వరూపమును నేనే. హోమమున కౌధార మగు అగ్నిని, హవనకర్మమును నేనని తెలియుము.

పితాఽహ మస్య జగతో మాతా ధాతా పితామహ:
వేద్యం పవిత్ర మోఙ్కార ఋక్సామ యజు రేవచ॥ 17

జననియును, మఱి జనకుఁడు, జగతి కేను;
ధాతయును, మఱి ధాతకుఁ దాత, నేను;
వేదములును, బవిత్రుఁడుఁ, వేద్యమేను;
సారతర బ్రహ్మవాచ్య మోంకార, మేను.

తా:—'ఈ జగత్తునకు తల్లియును, తండ్రియును నేను. కర్మఫలముల నిచ్చువాఁడను తాతను నేనే. ఋగ్వేదము, యజుర్వేదము, సామవేదము, అథర్వవేదమును నేనే. పావనమై తెలిసికొనదగిన ఓంకారమును నేను.'

గతి ర్భర్తా ప్రభు స్సాక్షీ నివాస శ్శరణం సుహృత్
ప్రభవః ప్రళయ స్థానం నిధానం బీజ మవ్యయమ్॥ 18

భర్తయును, నిధిగతియును, ప్రభువు, నేను,
సాక్షియు, నివాసమును, మఱి శరణమేను,
ప్రభవమున్, మఱి స్థితియును, ప్రళయమేను,
సఖుఁడు, మఱి నాశరహిత బీజమ్మునేను.

తా:—కర్మఫలమునునేను, పోషకుడనునేను, నేనుప్రభువును, ప్రాణులుచేయు పనులన్నిటికిని సాక్షిగానుండువాడను నేను. ప్రాణులకు నివాసమును, ఆర్తిలోనున్నవారికి శరణమునునేను, ఈజగత్తునకంతటికి సృష్టి, స్థితి లయములకు కారణమునునేను. ఉపకారము నాశింపకయే యితరులకుపకారము చేయు స్నేహితుఁడనునేను. నాశములేని బీజమువంటివాడను నేను.

తపామ్యహ మహం వర్షం నిగృహ్ణా మ్యుత్సృజామి చ
అమృతం చైవ మృత్యుశ్చ సదసచ్చాహ మర్జున॥ 19

వర్షమును గొల్పి, నిల్పెడువాఁడ, నేను,
తపనుఁడనునేను, మరణామృతములు నేను;
స్థూలసూక్ష్మము లేనని, తోఁచినట్లు
లెంచి, బహువిధముల, నుపాసింత్రు, పార్థ!

తా:—నేను ఆదిత్యరూపమున తపింపజేసి, వర్షమును ఆకర్షించి, విడచిపెట్టుచున్నాను. అమృతస్వరూపమును, మృత్యు స్వరూపమును నేనే! కార్య స్వరూపమును, కారణస్వరూపమును నేనే!

త్రైవిద్యా మాం సోమపాః పూతపాపాః
యజ్ఞైరిష్ట్వా స్వర్గతిం ప్రార్థయన్తే
తే పుణ్య మాసాద్య సురేన్ద్రలోక
మశ్నన్తి దివ్యాన్ దివి దేవభోగాన్॥ 20

యజ్ఞముల, నన్నుఁ గొల్చి, వేదార్థవిదులు
స్వర్గమును గోరి, సోమరసమ్ముఁ, ద్రాగి,
పూతులై, పుణ్యదేవేంద్ర భువనమంది,
యనుభవింతురు, దివ్యసౌఖ్యములఁ, బార్థ!

తాత్పర్యము:—వేదార్థములను తెలిసినవారు సోమపానము చేసినవారై, పాపమును పోగొట్టుకొనినవారై యజ్ఞములు చేయుట ద్వారా నన్ను పూజించి స్వర్గమును పొందగోరుచున్నారు. వారు పవిత్రమగు దేవలోకమందు దేవతలనుభవించెడి సుఖముల ననుభవింతురు.

తే తం భుక్త్వా స్వర్గలోకం విశాలం
క్షీణే పుణ్యే మర్త్యలోకం విశన్తి
ఏవం త్రయీ ధర్మ మనుప్రపన్నా
గతాగతం కామకామా లభన్తే॥ 21

నాకమున, గొప్ప సుఖముల ట్లనుభవించి,
పుణ్యము నశింప, భువి, వారు, పుట్టుచుండ్రు;
కామములఁ గోరు, వైదిక కర్మ, లిట్లు,
పోయివచ్చెడి పదవులఁ, బొందుచుండ్రు.

తాత్పర్యము:—వారట్లు నాకలోకమున గొప్ప సుఖముల ననుభవించి, వారు చేసిన సుకృతము నశింపగా వారు మఱల మర్త్యలోకమున బుట్టుచున్నారు. కోరికలు కోరి వేదకర్మల నాచరించిన వారీ విధమున రాకపోకలుగల సంసారమును పొందుచున్నారు.

అనన్యా శ్చిన్తయన్తో మాం యే జనాః పర్యుపాసతే
తేషాం నిత్యాభియుక్తానాం యోగక్షేమం వహామ్యహమ్ ॥ 22

ననుఁ జింతించుచుండి, యనన్యబుద్ధి,
నిత్యయోగమ్మ్నులోపల, నిరతులగుచు,
ననున్న, నెప్పు, డుపాసిఁచుచున్నవారి,
యోగమును, క్షేమమును, నేనె, యూనియుందు.

తా:—ఏ యోగిజనులు, ఇతరమగు ఎట్టి చింతలు లేక యేకాగ్రచిత్తముతో నారాయణ స్వరూపుడనగు నన్ను స్వస్వరూపముగ దలఁచి ఉపాసింతురో, అట్టి నిత్యజ్ఞాన సంపన్నులగు వారి యోగక్షేమములను నేనేవహింతును.

యేఽప్యన్యదేవతా భక్తా యజన్తే శ్రద్ధయాఽన్వితాః
తేఽపి మామేవ కౌన్తేయ యజన్త్యవిధిపూర్వకమ్॥ 23

భక్తి విశ్వాసములతోడ, యుక్తులగుచు
నితరదేవతలను, భజియించువారు
విధికి, నెంతయు, నన్యమా విధమునందు,
ననున్నె కొల్చిన వారౌదు, రెన్నఁ, బార్థ!

తా:—అర్జునా! భక్తి విశ్వాసములతో గూడినవారై ఇతర దేవతలయందలి భక్తితో కూడుకొనినవారై పూజింతురో వారుకూడ నన్నే పూజించుచున్నారు. కాని వారికా విషయము తెలియకయే నన్ను పూజించుచున్నారు.

అహం హి సర్వయజ్ఞానాం భోక్తాచ ప్రభు రేవచ
న తు మా మభిజానన్తి తత్త్వేనాతశ్చ్యవన్తి తే॥ 24

జగతియందలి, సర్వయజ్ఞమ్ములకును,
భోక్తయును, మఱిప్రభువునై, పొలుతు ననెడి
తత్త్వ, మెఱుగనివారు, తదయజ్ఞ ఫలము
నుండి, జారుచునుందురు, పాండుపుత్ర!

తా:—ఈలోకములో అన్ని యజ్ఞములకును నేనే భోక్తనయును, నేనేప్రభువు
ననియు ఎవరు తెలియజాలకుందురో వారు ఆయజ్ఞ ఫలమయిన పరమార్థము
నుండి దూరమగుచున్నారు.

యాన్తి దేవవ్రతా దేవాన్ పిత్ర్యాన్ యాన్తి పితృవ్రతాః
భూతాని యాన్తి భూతేజ్యా యాన్తి మద్యాజినోఽపి మామ్॥

దేవతలఁ గొల్చువారలు, దేవతలను,
పితరులను గొల్చువారలు, పితృపదమును,
భూతములఁ గొల్చువారలు, భూతములను,
నన్నుఁగొల్చెడువారలు, నన్నుఁ, గాంత్రు.

తా:—దేవతలను గొలుచువారలు దేవతలను, పితృదేవతలను పూజించువారు పితృ
పదమును, క్షుద్రదేవతలను ఆరాధించువారు క్షుద్రదేవతలను పొందుదురు.
నన్ను ధ్యానించువారు నన్నే పొందుచున్నారు.

పత్త్రం పుష్పం ఫలం తోయం యో మే భక్త్యా ప్రయచ్ఛతి
త దహం భక్త్యుపహృత మశ్నామి ప్రయతాత్మనః ॥ 26

పత్రమో, పుష్పమో, మఱి ఫలమొ, జలమొ,
భక్తితోఁదెచ్చి, నాకు నర్పణముసేయు
వాని, నిశ్చల చిత్తమున్, భక్తిఁ జూచి,
ప్రియతమంబుగ, దాని, నే స్వీకరింతు.

తా:—భక్తుఁడెవరయినను నిర్మలమయిన చిత్తముతో పత్రమో, పుష్పమో, ఫలమో, తోయమో భక్తితో సమర్పించినచో, వారు భక్తిపూర్వకముగ సమర్పించిన దానిని నేను స్వీకరింతును.

యత్కరోషి యదశ్నాసి యజ్జుహోషి దదాసి యత్
యత్తపస్యసి కౌన్తేయ తత్కురుష్వ మదర్పణమ్ ॥ 27

దేనిఁజేసినన్నైనను, దేనిఁదినిన,
దేనిర్వేల్చిన నైనను, దేనినిడిన,
దేనికై తప మొనర్చిన, దాని, నీవు
ప్రీతిమీఱంగ, నాకు నర్పింపు,పార్థ !

తా:—అర్జునా ! నీవేపనిని చేసినను, దేనిని భుజించినను, ఏయజ్ఞమునుచేసినను, ఏదానముచేసినను, ఏవ్రతము పూనినను దాని నంతయు నాకొఱకు అర్పించుటకు చేయుము.

శుభాశుభఫలై రేవం మోక్ష్యసే కర్మబన్ధనైః
సన్న్యాసయోగయుక్తాత్మా విముక్తో మా ముపైష్యసి॥ 28

ఇట్టి సన్న్యాసయోగమున్ బట్టితేని,
పాపపుణ్యఫలమ్ముల బంధనములు,
దలఁగిపోవును, గర్మబంధములు వీడఁ,
బొందుదువు నన్ను, సందియ మిందు లేదు.

తా:—పై చెప్పిన విధమున సన్న్యాసయోగము నాచరించుటకు మొదలిడిన, పాపపుణ్య ఫలములనిచ్చు కర్మలనెడి బంధములనుండి విముక్తిని పొంది, దేహత్యాగముచేసిన పిదప నన్నే పొందగలవు. ఇందు సందేహములేదు.

సమోఽహం సర్వభూతేషు న మే ద్వేష్యోఽస్తి నప్రియః
యే భజన్తి తు మాం భక్త్యా మయి తే తేషు చాప్యహమ్॥ 29

సర్వభూతములందును, సముఁడ నేను;
లేఁడు నాకు విరోధియు, లేఁడు ప్రియుఁడు,
భక్తులుందురు, నాయందు వశ్యులగుచుఁ
వారియం దుందు, నేనును, వశుఁడనగుచు.

తా:—భూతము లన్నిటియందును నేను సమభావము గలిగియుందును. నాకు ప్రియులుగాని, విరోధులుగాని లేరు. నన్ను భక్తితో పూజించువారు నాయందును, నేను వారియందును ఉందుము.

విశే:—'సమోఽహం సర్వభూతేషు' అనుటలో ఎవరియందును నాకు రాగము గాని ద్వేషముగాని లేదని యొకభావమును, నేను అన్నిభూతములయందును సమభావముచే ఆత్మరూపమున నున్నాడుననియు రెండు భావములు స్పష్టములు. కర్మబంధములు విడిపించుకొని భగవంతుని బొందుటకు కర్మసన్న్యాసము కారణమని చెప్పబడినది.

అపి చే త్సుదురాచారో భజతే మా మనన్యభాక్
సాధురేవ స మన్తవ్య స్సమ్య గ్వ్యవసితో హి సః॥ 30

ఎంతగొప్ప దురాచారవంతుఁడేని,
నితరమునుమాని, నన్నె, భజించునేని
మోక్షమార్గానుగామియై, పొలుచుఁగాని
వాని, సాధువుగా, నెన్నవలయుఁ, బార్థ!

తా:— ఎంతటి దురాచారవంతుడయినను కొంతకాలమునకు పశ్చాత్తాపము పొంది తనపాపముల కనువగు ప్రాయశ్చిత్తము జేసికొని ఉత్తమమగు భావముచే నిశ్చలమగు భావముతో సర్వకాలములయందు నన్నే భావించుచుండినచో, వానిని సత్కర్మానుష్ఠానము చేయువానివలె పరిగణింపవలయును.

క్షిప్రం భవతి ధర్మాత్మా శశ్వ చ్ఛాన్తిం నిగచ్ఛతి
కౌంతేయ ప్రతి జానీహి న మే భక్తః ప్రణశ్యతి॥

అతఁడు, ద్వరలోనె, ధర్మాత్ముఁడగును, మతియు
నిత్యమైనట్టి, శాంతిచే నెగడునట్టి,
మోక్ష సామ్రాజ్యపదమునుఁ, బొందఁగలఁడు,
నాదుభక్తుఁడు, గాంచఁడు, నాశ, మెపుడు. 31

తా:—తన దురాచారమును మాని పశ్చాత్తాపము నొందిన భక్తుఁడు త్వరలోనే ధర్మాత్ముఁడగును. నిత్యమును, శాంతితో గూడుకొన్నదియు నగు మోక్ష సామ్రాజ్యపదమును పొందును. నా భక్తుఁడైనవా డెన్నటికిని నాశమును బొందడు. అందుచే అర్జునా! నీవు నిశ్చయమగు ప్రతిజ్ఞను చేయుము.

మాం హి పార్థ వ్యపాశ్రిత్య యేఽపి స్యుఃపాపయోనయః
స్త్రియో వైశ్యా స్తథా శూద్రా స్తేఽపి యా న్తి పరాంగతిమ్॥ 32

ఎట్టి, నీచకులమునఁ, బుట్టియున్న,
నాఁడువారైన, వైశ్య, శూద్రాదులైన,
వచ్చి, నా శరణంబును, జొచ్చిరేని,
పరమధామమ్మ్ర, ఫల్గునా ! పడయఁగలరు.

తా:—అర్జునా ! ఎట్టి నీచకులమున బుట్టినవారయినను, స్త్రీలు, వైశ్యులు, శూద్రాదులయినను నన్ను శరణుజొచ్చినచో ఉత్కృష్టమయిన స్థానమును (మోక్షపదమును) నిశ్చయముగ పొందుదురు.

కింపున ర్బ్రాహ్మణాఃపుణ్యా భక్తా రాజర్షయ స్తథా
అనిత్య మసుఖం లోక మిమం ప్రాప్య భజస్వ మామ్॥ 33

ఇంకఁ, బుణ్యులు, భక్తులై యెసఁగుచుండు,
బ్రహ్మ, రాజర్షులనుగూర్చి పలుకనేల ?
శోకమయ, మస్థిరంబగు, లోకమందు
బుట్టితివి; ననున్నఁగొల్చుట బుద్ధి, పార్థ !

తా:—నీచజనులు స్త్రీ వైశ్య శూద్రాదులే మోక్షమున కర్హులుకాగా, పుణ్యకర్మల నాచరించు భక్తులు, రాజర్షులు, బ్రహ్మర్షులగురించి వేఱుగా చెప్పవలెనా ? అస్థిరమును, శోకమయమగు ఈ మర్త్యలోకమున బుట్టితివి గావున నన్ను సేవింపుము.

మన్మనా భవ మద్భక్తో మద్యాజీ మాం నమస్కురు
మా మేవైష్యసి యుక్త్వైవ మాత్మానం మత్పరాయణః॥ 34

నన్నె, తలఁచుచుఁ, గొలచుచు, నా కె, యెపుడు
వందనమొనర్చుచుండి, యీపగిదిఁ బార్థ !
ప్రీతి, నీమది, నాయందుఁ, బెట్టితేని,
సందియములేదు, నను, నీవు, పొందఁగలవు.

తా:—అర్జునా ! నాయందే మనసును లగ్నముచేసి నన్నే భజించుచు, నన్నే యుద్దేశించి యాగమును చేయుము. నన్నుగూర్చి నమస్కరింపుము. సర్వ భూతాత్ముడనగు నన్ను నీ చిత్తమునన్నిల్పి నాకు సమర్పణముగ భజించినచో నీవు నన్నే పొందగలవు.

ఇతి శ్రీ భగవద్గీతా సూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం
యోగశాస్త్రే శ్రీకృష్ణార్జున సంవాదే
రాజవిద్యారాజగుహ్యయోగోనామ
నవమో ఽధ్యాయః.

ఇది ఉపనిషద్రూపమును బ్రహ్మవిద్యయును, యోగశాస్త్రమును,
శ్రీకృష్ణార్జున సంవాదమును అగు భగవద్గీతలలో రాజవిద్యా
రాజగుహ్య యోగమను తొమ్మిదవ అధ్యాయము.

# శ్రీ మద్భగవద్గీతా

## ద శ మో ఽ ధ్యా యః

## వి భూ తి యో గః

శ్రీ భగవా నువాచ :-

భూయ ఏవ మహాబాహో శృణు మే పరమం వచః
యత్తేఽహం ప్రీయమాణాయ వక్ష్యామి హితకామ్యయా॥ 1

శ్రీకృష్ణభగవానుం డిట్లనియె:-

నేను దెలిపెడుదానిని, నెమ్మిమీఱ
నీవు వినుచున్నకతమున, నీకు హితము
సేయఁగా నెంచి, మఱియొక, శ్రేష్ఠమైన
వాక్యమును, జెప్పెదను విను, పాండుతనయ !

తా:— శ్రీకృష్ణుఁడిట్లనుచున్నాడు:—'అర్జునా ! నేను తెలిపెడిదంతయు నీవు శ్రద్ధగా వినుచున్నకారణమున నీకు మేలుచేయగోరి యింకొక శ్రేష్ఠమగు వాక్యమును జెప్పెదను వినుము.'

న మే విదు స్సురగణాః ప్రభవం న మహర్షయః
అహ మాది ర్హి దేవానాం మహర్షీణాం చ సర్వశః॥ 2

అన్నివిధముల, దేవ మహర్షులకును,
నేను మూలము గానఁ, గుంతీకుమార !
ఎవ్వారును, నాదు ప్రభవమ్ము నెఱుఁగకుంద్రు,
సురగణముకాని, మఱి మహర్షులునుగాని.

తా:—'బ్రహ్మమున్నగు దేవతలుగాని, మహర్షులుగాని, నాయుత్పత్తిని గురించిగాని, ప్రభుశక్తి గురించికాని యెఱుగరు. దేవతలకును, మహర్షులకును నేనే మూలకారణమునైయున్నాను.'

యో మా మజ మనాదించ వేత్తి లోక మహేశ్వరమ్
అసంమూఢ స్స మర్త్యేషు సర్వపాపైః ప్రముచ్యతే॥ 3

పుట్టుకయు, నాదియును, లేక పొలుచుచుండి,
యెల్లజగముల నేలు మహేశ్వరుండు,
నే ననుచు, నన్ను, నెఱిఁగెడు మానవుండు,
మోహమునుబాసి, పాపవిముక్తుఁడగును.

తా:—వ్యామోహము జెందకుండ ఏమానవుఁడు నేను పుట్టుకయు, ఆదియును లేని వాడననియు, ఈ జగముల నన్నిటిని యేలువాడను నేననియు నెఱుగునో ఆ మానవుఁడు సర్వపాపములనుండియు విముక్తినొందినవా డగును.

బుద్ధి ర్జ్ఞాన మసమ్మోహ: క్షమా సత్యం దమ శ్శమ:
సుఖం దు:ఖం భవోఽభావో భయం చా భయ మేవ చ॥ 4
అహింసా సమతా తుష్టి స్తపో దానం యశోఽయశ:
భవ న్తి భావా భూతానాం మత్త ఏవ పృథగ్విధా:॥ 5

బుద్ధి, జ్ఞానమున్న, క్షమయు, సమ్మోహవిరతి,
శమము, దమమును, సుఖదు:ఖ సత్యములును,
దానమును, దుష్టి, సమతయుఁ, దప, మహింస,
యశ మపయశమున్న, భయ, మభయమున్న, మతియు,
భవము, భావము, లనియెడు, బహువిధముల
భావములు, ప్రాణులకును, నావలనఁ గలుగు.

తా:—ఈ చెప్పఁబోవు బహువిధములయిన భావములును ప్రాణులన్నిటికిని నావలన కలుగుచున్నవి.

'సూక్ష్మమగు నర్థముల గ్రహించుబుద్ధి, ఆత్మమొదలగు పదార్థములను దెలిసికొను జ్ఞానము, తెలిసికొనవలసిన విషయములను వివేకముతో గ్రహించుట, ఓర్పు, సత్యమును పలుకుట, దమము, శమము, సుఖము, దు:ఖము, పుట్టుక, నాశనము, భయము, భయములేకుండుట, హింసచేయకపోవుట, అన్నిటియందు సమత్వభావము కలిగియుండుట, సంతుష్టి, తపస్సు, దానము, యశము, అపయశము మొదలయిన యీ నానావిధభావములును నావలననే కలుగుచున్నవి.

మహర్షయ స్సప్త పూర్వే చత్వారో మనవ స్తథా
మద్భావా మానసా జాతా యేషాం లోక ఇమాఃప్రజాః॥ 6

ఎవరి ప్రజలయి, యీ ప్రజ, లెసఁగుచుండ్రో,
యట్టి, తొల్లింటి సప్తమహర్షివరులు
పూర్వమనువులు నలువురున్, బుట్టినారు,
కల్పమునకాది, నాదు సంకల్పమునను.

తా:—లోకములో స్థావరజంగమ రూపమగు సృష్టికంతటికిని సప్తమహర్షులును, నలుగురు మనువులును కారణములు. వారందఱును, మొట్టమొదటగా నా సంకల్పముచే నా మానసిక పుత్రులై కల్పమున కారంభమున బుట్టిరి.

ఏతాం విభూతిం యోగం చ మమ యో వేత్తి తత్త్వతః
సోఽవికమ్పేన యోగేన యుజ్యతే నాత్ర సంశయః॥ 7

ఖ్యాతమైనట్టి, నా, యీ, విభూతిగరిమ,
నుత్తమోత్తమమైన, నా, యోగమహిమ,
వాస్తవమ్ముగ నెఱిఁగినవాఁడె, పొందు,
నిశ్చలమ్ముగు యోగమ్ము, నిశ్చయమ్ము.

తా:—"నాయొక్క పై చెప్పబడిన విఖ్యాతమయిన విభూతిని, ఉత్తమోత్తమమగు యోగమును వాస్తవముగ నెఱిఁగిన మనుష్యుఁడు నిశ్చలమగు యోగముచే సమ్యగ్దర్శనమును పొందుచున్నాఁడు, ఇది నిశ్చయము."

అహం సర్వస్య ప్రభవో మత్త స్సర్వం ప్రవర్తతే
ఇతి మత్వా భజన్తే మాం బుధా భావసమన్వితాః ॥ 8

ఏనె, యీ, సృష్టికంతకు, హేతువనుచు
నామహిమచేత, జగమెల్ల, నడచుననుచు,
భావముననెంచి, నిశ్చలభక్తితోడ,
బండితులు, నన్ను భజియింత్రు పాండుపుత్ర !

తా:—ఈ జగత్తంతయు పుట్టుటకును, స్థితిలయముల నొందుటకును నేనే కారణము నని తలచి, తత్త్వవిదులయిన వారును, పరమార్థ తత్త్వము నెఱుగఁ గోరినవారును నిశ్చలమయిన భక్తితో నన్నే భజించుచుందురు.

మచ్చిత్తాః మద్గతప్రాణాః బోధయన్తః పరస్పరమ్
కథయన్తశ్చ మాం నిత్యం తుష్యన్తి చ రమన్తిచ॥ 9

ప్రాణమును, మది, నాకు నర్పణముచేసి,
యెప్పుగా, నొండొరులు, ననున్ఁ, జెప్పికొనుచు
బుధులు, పొగడుచు, నాలోన మోదమునను
గ్రీడ సల్పుచునుందురు, కిరీటి !, సతము.

తా:—వారు తమ యంతఃకరణములను నాయందు లగ్నముచేసి. ప్రాణములను గూడ నాకు అర్పణముచేసి, ఒకరికొకరు ననున్నగూర్చి బోధించుకొనుచు, వర్ణించుకొనుచు, నిత్యము క్రీడించుచు సంతోషమును పొందుచుందురు.

తేషాం సతతయుక్తానాం భజతాం ప్రీతిపూర్వకమ్
దదామి బుద్ధియోగం తం యేన మా ముపయాన్తి తే॥ 10

ఎంతయును ప్రీతి, నన్ను భజించుచుండు
వారలకు, నన్నుఁబడయంగఁ,గారణమగు
బుద్ధియోగంబు, సం ప్రీతిపూర్వకముగ,
నిచ్చెదను, వారిభక్తికిమెచ్చి, పార్థ!

తా:—'ఎల్లప్పుడును నాయందే లగ్నమయిన మనస్సు గలిగి నన్నే ప్రీతితో భజించువారలకు (విద్వాంసులకు) వారి భక్తికిమెచ్చి, వారు నన్ను పొందుటకు కారణమగు జ్ఞానయోగమును వారికి ప్రీతికరముగ ఇచ్చెదను.'

తేషా మేవానుకమ్పార్థ మహ మజ్ఞానజం తమః
నాశయా మ్యాత్మభావస్థో జ్ఞానదీపేన భాస్వతా॥ 11

వారిపయి, దయఁజూపఁగాఁ, బొండుపుత్తి!
యొప్పుగా, వారి భావమం దుండు నేను,
జ్ఞానదీపమ్మ్రచేత, నజ్ఞానజనిత
తమమునెల్లను, బూర్తిగాఁ దఱిమివైతు.

తా:—వారిపయి దయను జూపుటకై నేను వారిభావములయందు ప్రకాశించుచుందును. వారి యంతఃకరణములలో జ్ఞానమనెడి దీపమువలె ప్రకాశించుచు అజ్ఞానముచే గలిగిన చీకటిని పారద్రోలుచున్నాను.

విశే:—జ్ఞానమును దీపముతోను, అజ్ఞానమును చీకటితోను పోల్చుట గమనింప వలయును.

అర్జున ఉవాచ :—

పరంబ్రహ్మ పరంధామ పవిత్రం పరమం భవాన్
పురుషం శాశ్వతం దివ్య మాదిదేవ మజం విభుమ్ ॥ 12

ఆహుస్త్వా మృషయ స్సర్వే దేవర్షి ర్నారద స్తథా
అసితో దేవలో వ్యాస స్స్వయం చైవ బ్రవీషి మే ॥ 13

అర్జునుం డిట్లనియె :—

నిన్నుఁ,బుట్టుక లేనట్టి నిత్యుఁడ వని,
పరమపావనుఁడైనట్టి పురుషుఁడ వని,
దేవతల కాదిదేవుఁడౌ, దివ్యుఁడ వని,
విశ్వమంతటనిండిన విభుఁడ వనియుఁ,
బరమధామముండ వని, పరబ్రహ్మ మనియుఁ
దేవమువి నారదుండును, దేవలుండు,
నసితుఁడును, వ్యాసుఁడును, ఋషులంద ఱండ్రు,
నీవుపల్కితి వట్టులే, నీరజాక్ష!

తా.—అర్జునుఁడు శ్రీకృష్ణుని మాటలను విని యిట్లనుచున్నాఁడు.

"మహానుభావా! నీవు పరబ్రహ్మవు. సర్వోత్కృష్టమగు తేజస్సుతో ప్రకాశించువాఁడవు. సర్వపాపములను పోగొట్టువాఁడవు. నిన్ను శాశ్వతమైన వానినిగాను, దేవతలకందఱకు మొదటి వాఁడవనియు, పుట్టుక లేని వాఁడవనియు, విశ్వమున ననేకరూపముల నొందినవాఁడవనియు సర్వ ఋషులును పేరొక్కనియున్నారు. దేవర్షియగు నారదుఁడును, అసితుఁడును, దేవలుఁడును, వేదవ్యాసుఁడును పల్కియున్నారు. నీ విప్పుడు స్వయముగ నట్లే పల్కుచుంటివి."

సర్వ మేత దృతం మన్యే య న్మాం వదసి కేశవ
న హి తే భగవన్ వ్య క్తిం విదు ర్దేవా న దానవాః ॥ 14

నీవుచెప్పినదంతయు, నీరజాక్ష !
దథ్యమని నామనంబునఁ దలఁచినాఁడ,
నీ మహావైభవంబును, నీదుమహిమ,
దేవదానవు, లెవ్వరుం దెలియలేరు.

తా:—'కేశవా ! నీవు నన్ను ఉద్దేశించి యింతవఱకు దెలిపినదంతయు సత్యమని నా మనస్సున దలంచుచున్నాను. ఓ భగవత్స్వరూపుడా ! నీ మహావైభవ మును, దేవతలుగాని, దానవులుగాని గుర్తింపజాలరు.'

స్వయమేవాత్మనాఽఽత్మానం వేత్థ త్వం పురుషో త్తమ
భూతభావన ! భూతేశ ! దేవదేవ ! జగత్పతే ! 15

ప్రాణులను, వృద్ధిబొందించు పరమపురుష !,
ప్రాణులను, నియమించెడి, వాసుదేవ !
దేవదేవ ! జగత్పతీ ! దివ్యమూ ర్తి !
నిన్ను, నీవె, యెఱుంగఁగా నేర్తు, వభవ !

వక్తు మర్హస్య శేషేణ దివ్యా హ్యాత్మ విభూతయః
యాభి ర్విభూతిభి ర్లోకా నిమాం స్త్వం వ్యాప్య తిష్ఠసి॥ 16

నీమహావిభవంబులు, నీరజాక్ష, !
తేజరిల్లుచునున్నవి, దివ్యములుగ,
వానితో, సర్వజగములఁ బర్వినావు,
వానిఁబూ ర్తిగ నెఱిఁగింప, వలఁతి వీవె.

తా:—ఓ పురుషోత్తమా ! నీవు స్వయముగా ఆత్మచే ఆత్మను తెలిసికొనుచున్నావు. అన్నిభూతముల పుట్టుకకు కారణమయినవాఁడా ! భూతేశ ! దేవదేవ ! జగములన్నిటిని పాలించువాఁడా ! నీ మాహాత్మ్యముచేతను, విస్తారముచేతను లోకములందంతట వ్యాపించియుంటివి. దేవతాసంబంధములయిన నీ సంబంధ మగు విభూతులను సంపూర్ణముగా వివరించిచెప్పుటకు నీవే అర్హుఁడవు.

కథం విద్యా మహం యోగీ త్వాం సదా పరిచి న్తయ॒
కేషు కేషు చ భావేషు చింత్యోఽసి భగవ న్మయా॥ 17

యోగి ! శ్రీకృష్ణ ! నిన్నెట్టు లుల్లమందు,
నెప్పుడును సంస్మరించుచు, నెఱుఁగఁగలనో
నిన్ను, నేభావములచేత, నెన్నఁదగునో,
దెలుపు, భగవంత !, నా కెల్లఁ, దెల్లముగను.

తా:—'మహానుభావుఁడవగు ఓ కృష్ణా! నిన్నే యెల్లవేళల ధ్యానించుచుండు నేను నిన్నెట్లు తెలిసికొనగలను ? నిన్ను నే నేవస్తువులయం దేభావముచే ఉపాసింపదగునో నాకు స్పష్టముగా దెలుపుము.

**వి స్తరే ణాత్మనో యోగం విభూతిం చ జనార్దన**
**భూయః కథయ తృ ప్తిర్హి శృణ్వతో నా స్తి మేఒమృతమ్॥ 18**

నీ మహాయోగమును, మఱి నీ విభూతి,
వినెదఁదెల్పు, జనార్దనా ! వి స్తరించి,
యద్భుతమ్మగు, నీదు వాక్యామృతమ్ము,
నెంత నేనాలకించిన, దృ ప్తిగాదు.

**తా:**—జనార్దనా ! నీయొక్క ఐశ్వర్య విశేషమును, విభూతిని విపులముగా నాకు మఱలఁ జెప్పుము. అద్భుతమయిన నీ వాక్కు లను అమృతమును ఎంత వినిను నాకు తనివితీరదుగదా !

**శ్రీభగవా నువాచ :—**

**హ న్త తే కథయిష్యామి దివ్యా హ్యాత్మవిభూతయః**
**ప్రాధాన్యతః కురుశ్రేష్ఠ! నా స్త్యన్తో వి స్తరస్య మే ॥ 19**

**శ్రీ కృష్ణభగవానుం డిట్లనియె:—**

దివ్యములు నావిభూతులు, దెలియ నరుదు,
గాని యెఱిఁగింతు, ముఖ్యమ్ము లైనవాని,
వాని విపులమ్ముగాఁ, జెప్పఁ బూనుకొన్నఁ,
బారమంటదు, కౌరవ వంశతిలక !

**తా:**—అర్జునుని కోరికను దెలిసికొని శ్రీకృష్ణుఁ డిట్లు పలుకుచున్నాడు : 'కురుశ్రేష్ఠుఁడా! దేవతాసంబంధమగు నావిభూతులను విస్తారముగ జెప్ప మొదలిడినచో అంతముండదు. కావున వానిలో ముఖ్యమయిన వానిని నీకు వివరించెదను వినుము.

**వి శే:**—'భూయఃకథయ' (మఱల చెప్పుము) అని అర్జునుఁడు కోరుటచే తానప్పటి వఱకు చెప్పినదంతయు శ్రద్ధగా వినలేదను విషాదముచే శ్రీకృష్ణుఁడు 'హంత'యని పలికి 'గుడాకేశ' (నిద్రను జయించిన వాడా !) యని యీతని సంబోధించెను. శ్రద్ధగా వినుమని హెచ్చరించుచున్నాఁడు.

అహ మాత్మా గుడాకేశ ! సర్వభూతాశయస్థితః
అహ మాది శ్చ మధ్యం చ భూతానా మన్త ఏవ చ ॥ 20

వీర! పాండు నృపాలకుమార!, నేను,
సర్వభూతాంతరాత్ముఁడై పర్వుచుందు,
విదితమగుచుందు, నీ భూత వితతి కెల్ల,
నాదిమధ్యాంత హేతువై, యలరుచుందు.

తా:—'ఓ పాండుకుమార ! సర్వభూతములయందు ఆత్మరూపమున ప్రకాశించు చుండువాడను నేనే. ఈ భూతము లన్నిటికి ఉత్పత్తికిని, స్థితి, లయములకు నేనే కారణమునై యొప్పుచుందును.'

ఆదిత్యానా మహం విష్ణు ర్జ్యోతిషాం రవి రంశుమాన్
మరీచి ర్మరుతా మస్మి నక్షత్రాణా మహం శశీ॥ 21

వెలయు, నాదిత్య లందలి, విష్ణు, వేను;
జ్యోతులం, దంశుమంతుఁడౌ, సూర్యుఁడేను;
సర్వనక్షత్రములయందుఁ, జంద్రుఁ డేను,
వాయువులయందలి, మరీచివాయు, వేను.

తా:—'ద్వాదశాదిత్యులలో విష్ణువను పేరుగల ఆదిత్యుఁడను నేను. తేజస్సులలో అంశుమంతుఁడయిన సూర్యుఁడను నేను. వాయువులలో మరీచియను వాయువును నేను. అన్ని నక్షత్రములలో చంద్రుఁడను నేనే.'

వేదానాం సామవేదోఽస్మి దేవానా మస్మి వాసవః
ఇన్ద్రియాణాంమన శ్చాస్మి భూతానా మస్మి చేతనా॥ 22

వేదములయందు, సామమున్, వేద, మేను;
సర్వదేవతలందు, వాసవుఁడు, నేను;
జ్ఞానకర్మేంద్రియముల, మనస్సు, నేను;
దనరు ప్రాణులలోఁన, జైతన్య మేను.

తా:—వేదములలో సామవేదమును నేను. దేవతలలో ఇంద్రుఁడను నేను. జ్ఞాన కర్మేంద్రియములలో మనస్సును నేను, దేహ ఇంద్రియములతో గూడిన భూతములలో కనవచ్చు చైతన్యమును నేను.

రుద్రాణాం శఙ్కరశ్చాస్మి, విత్తేశో యక్షరక్షసామ్
వసూనాం పావక శ్చాస్మి, మేరు శ్శిఖరిణా మహమ్॥ 23

రుద్రులం, దెన్న, శంకరరుద్రుఁ, డేను;
యక్షరాక్షసతతి, ధనాధ్యక్షుఁ, డేను;
వసువులందుఁ, బ్రసిద్ధపావకుఁడు నేను;
శైలములయందు, మేరువుశైల, మేను.

తా:—ఏకాదశరుద్రులలో శంకరుఁడను నేను. యక్షరాక్షసులలో కుబేరుఁడను నేను. అష్టవసువులలో అగ్నిని నేను. పర్వతశిఖరములలో మేరుశైలమును నేను.

పురోధసాం చ ముఖ్యం మాం విద్ధి పార్థ బృహస్పతిమ్
సేనానీనా మహం స్కంద స్సరసా మస్మి సాగరః॥ 24

వర పురోహితులందెల్ల, వాసిఁగన్న,
వాసవాచార్యుఁడౌ, బృహస్పతిని, నేను;
సర్వసేనాధిపతులందు, స్కందుఁ,డేను;
సరసులందెల్ల, వెలయు, సాగరము, నేను.

తా:—రాజపురోహితులలోకెల్ల ప్రసిద్ధికెక్కిన వాసవాచార్యుడగు బృహస్పతిని నేను. సేనాధిపతులందఱిలో కుమారస్వామిని నేను. సరస్సులన్నిటిలో సాగరమును నేను.

మహర్షీణాం భృగు రహం గిరా మస్మ్యేక మక్షరమ్
యజ్ఞానాం జప యజ్ఞోఽస్మి స్థావరాణాం హిమాలయః॥ 25

ఋషులలో, గొప్ప, భృగువను, ఋషిని, నేను,
వాక్కులందెల్ల, యా, ప్రణవమ్మ్ము, నేను,
యజ్ఞములయందు, జపమును, యజ్ఞ, మేను,
స్థావరంబుల, హిమవంతశైల, మేను.

తా:—"మహర్షులలో భృగువను పేరుగల మహాఋషిని నేను. వాక్కులలో కెల్ల అక్షర రూపమగు ప్రణవమును నేను. యజ్ఞములలో జప యజ్ఞమును నేను. స్థావరములు (కదలనివి) అయినవానిలో హిమవత్పర్వతమును నేను."

అశ్వత్థ స్సర్వవృక్షాణాం దేవర్షీణాం చ నారదః
గన్ధర్వాణాం చిత్రరథ స్సిద్ధానాం కపిలో మునిః ॥ 26

వృక్షములయందు, నశ్వత్థ వృక్షమేను,
ప్రకట దేవర్షులందు, నారదుఁడ నేను,
ప్రథిత గంధర్వతతిఁ, జిత్రరథుఁడు, నేను
సిద్ధగణములఁ, గపిలాఖ్య సిద్ధు, డేను.

తా:—"వృక్షములలో అశ్వత్థ వృక్షమును నేను, దేవర్షులలో నారదుఁడను నేను. గంధర్వులలో చిత్రరథుఁడను నేను, సిద్ధులలో కపిలుఁడను పేరుగల సిద్ధుడను నేను."

ఉచ్చైశ్శ్రివస మశ్వానాం విద్ధి మా మమృతోద్భవం
ఐరావతం గజేన్ద్రాణాం నరాణాం చ నరాధిపమ్ ॥ 27

అశ్వములలోన, నమృతమ్మునందుఁ బుట్టి,
పరఁగుచుండెడు, నుచ్చైశ్శ్రవమ్మ నేను;
దనరు కరులందు, నైరావతమ్మునేను;
దెలియ, నరజాతిలో, నరాధిపుఁడ నేను.

తా:—'అమృతమథనకాలమున బుట్టిన అశ్వమను ఉచ్చైశ్శ్రవమును నేను, ఏనుగులలో ఐరావతమును నేను, మనుష్యులలో రాజ్యమునేలు రాజును నేను.'

ఆయుధానా మహం వజ్రం ధేనూనా మస్మి కామధుక్
ప్రజన శ్చాస్మి కన్దర్ప స్సర్పాణా మస్మి వాసుకిః ॥ 28

వాడిగల యాయుధమ్ములఁ, వజ్రమేను;
ధేనువుల, శ్రేష్ఠమౌ, కామధేను, వేను;
జనన కారకులందెన్న, స్మరుఁడు, నేను;
సర్పములయందు, వాసుకి సర్పమేను.

తా:—'వాడిగల యాయుధములలో వజ్రాయుధమును నేను. గోవులన్నిటిలో కామధేనువును నేను. ప్రజలపుట్టుకకు కారకుఁడగు మన్మథుడను నేను, పాములలో వాసుకియను పేరుగల సర్పరాజును నేను.

అనన్త శ్చా స్మి నాగానాం వరుణో యాదసా మహమ్
పిత్ర్యాణా మర్యమా చాస్మి యమ స్సంయమతా మహమ్॥29

నాగములయం, దనంతుఁడన్ నాగమేను,
అరయ, జలవాసులందలి, వరుణుఁడేను;
అఖిల పిత్రులందు, నొప్పు, నర్యముఁడు నేను,
న్యాయపరిపాలకుల యందు, యముఁడు నేను.

తా:—నాగ కులములో నేను అనంతుడను పేరుగల నాగరాజును. జలదేవతలలో వరుణుఁడను నేను. పితృదేవతలలో అర్యముఁడను ప్రభువును నేను. న్యాయమును పాలించువారిలో యముఁడను నేను.

ప్రహ్లాద శ్చాస్మి దైత్యానాం కాలః కలయతా మహమ్
మృగాణాంచ మృగేన్ద్రోఽహం వైనతేయశ్చ పక్షిణామ్॥ 30

అసురులందుఁ బ్రసిద్ధ ప్రహ్లాదుఁడేను;
గణిత మొనరించువారిలోఁ, గాల మేను;
అఖిల మృగములయందు, సింహమ్మునేను;
బక్షికులమున, గరుడుడన్ పక్షి నేను.

తా:—దైత్యవంశములో ప్రఖ్యాతుడైన ప్రహ్లాదుడను నేను. ఆయువును లెక్కించు వారిలో కాలమును నేను. మృగములన్నిటిలో సింహమును నేను. పక్షి కులములో గరుత్మంతుడను నేను.'

పవనః పవతా మస్మి రామ శ్శస్త్రభృతా మహమ్
ఝషాణాం మకరశ్చాస్మి స్రోతసా మస్మి జాహ్నవీ॥ 31

పావనముచేయువారిలోఁ, బవనుఁడేను;
శస్త్రధరులందు, శ్రీరామచంద్రుఁడేను;
ప్రకట జలజంతులందు, నక్రమ్మునేను,
నదులయం, దెన్న, జాహ్నవీనదిని, నేను.

తా:—పవిత్రము చేయువారిలో పవనుడను నేను. ధనుస్సు ధరించినవారిలో శ్రీరామచంద్రుఁడను నేను. జలజంతువులలో మొసలిని నేను. నదులన్నిటిలో గంగానదిని నేను.

సర్గాణా మాది రన్తశ్చ మధ్యం చైవాహ మర్జున
అధ్యాత్మ విద్యా విద్యానాం వాదః ప్రవదతా మహమ్॥ 32

క్రీడి ! యాలింపు, మీ, జగత్సృష్టి కెల్ల
నాదియును, మధ్యమును, మఱి, యంత, మేను
విద్యయందలి, యధ్యాత్మవిద్య, నేను
వాదు, లందఱియందలి, వాద, మేను.

తా:—అర్జునా ! ఈ జగత్తులోని సృష్టికంతకును ఆదియును, మధ్యమును, అంత మును నేనే. విద్యలలో బ్రహ్మవిద్యను నేనే. వాదము లన్నిటిలో అర్థ నిర్ణయము చెయు హేతువాదమును నేనే.

అక్షరాణా మకారోఒస్మి ద్వన్ద్వ స్సామాసికస్య చ
అహమేవాక్షయఃకాలో, ధాతాఒహం విశ్వతోముఖః ॥ 33

వర్ణములయందలి, అకారవర్ణ మేను;
తనరెడు, సమాసములయందు, ద్వంద్వమేను;
లయముగాంచనియట్టి, కాలమ్మ నేను;
ఫలములిచ్చు, చతుర్ముఖబ్రహ్మ, నేను.

తా:—వర్ణములలో 'అ' కారవర్ణమును నేను. సమాసములలో ద్వంద్వసమాస మును నేను. నాశనములేని కాలమును నేను. కర్మలకు ఫలములనిచ్చు చతుర్ముఖబ్రహ్మను నేను. (విశ్వతోముఖః అను దానికి సర్వతోముఖుడు అని గ్రహింపవలయును.)

మృత్యు స్సర్వ హర శ్చాహ ముద్భవ శ్చ భవిష్యతామ్
కీ ర్తిః శ్రీ ర్వాక్చ నారీణాం స్మృతి ర్మేధా ధృతిః క్షమా ॥34

ఎల్లజగముల, హరియించు, మృత్యు వేను;
ముందుఁబుట్టెడువానికి, మూల మేను;
స్త్రీలయందలి, సిరియుఁ, గీ ర్తియును, వాక్కు,
స్మృతియు, మేధయు, ఓమయును, ధృతియు నేను.

తా:—లోకములన్నిటిని హరియించు మృత్యువును నేనే. భవిష్యత్తులో గలుగు శుభాశుభఫలములకు మూలకారణమును నేను. స్త్రీలకు సంబంధించిన సిరి, కీ ర్తి, వాక్కు, స్మృతి, మేధ, ధృతి, క్షమాది గుణములన్నియును నేనని తెలియుము.'

బృహత్సామ తథాసామ్నాం గాయత్రీ ఛందసా మహమ్
మాసానాం మార్గశీర్షోఽహ మృతూనాం కుసుమాకరః ॥ 35

సామములను, బృహ త్తను, సామ మేను;
అఖిలఛందస్సులందు, గాయత్రి, నేను;
మాసముల, మార్గశీర్షమన్, మాస, మేను;
ఋతువులందు, వసంతమన్ ఋతువు, నేను.

తా:— సామములలో బృహ త్తను సామమును నేను. ఛందస్సు లన్నిటిలో గాయత్రీ ఛందస్సును నేను. మాసములలో నేను మార్గశిర మాసమును. ఋతువులలో వసంతఋతువును నేను.

ద్యూతం ఛలయతా మస్మి తేజ స్తేజస్వినా మహమ్
జయోఽస్మి వ్యవసాయోఽస్మి స త్త్వం స త్త్వవతా మహమ్॥36

ధరను, మోసమ్మ్నలందు, జూదమ్మ్న నేను,
తేజుగలవారియందలి తేజమేను,
గెలుపుకొను వారి, గెలుపును, బలుల, బలిమి,
పాటుపడు వారియందలి, పాటు, నేను.

తా:—ఈ ప్రపంచములోని మోసములలో జూదమును నేను. తేజస్సుగలవారిలో నుండు తేజస్సును నేను. జయముపొందు వారలలోని జయమును నేను. బలవంతులగు వారలలోని బలమును నేను. ప్రయత్నముచేయు వారలలోని ప్రయత్నమును (పాటుపడువారిలోనుండు పాటును) నేను.

విశే:—'సత్త్వం సత్త్వవతా మహమ్' అను దానికి సత్త్వగుణ ప్రధానములయిన యోగములలోని సత్త్వగుణమును నేనే అను భావము గ్రహింపదగియున్నది.

వృష్ణీనాం వాసుదేవోఽస్మి పాణ్డవానాం ధనంజయః
మునీనా మప్యహం వ్యాసః కవీనా ముశనా కవిః ॥ 37

యాదవులయందు వాసుదేవాఖ్య డేను,
పాండవులయందు, నర్జునాహ్వాయుఁడు నేను,
మునులలోపల, వ్యాసుఁడఁ మునిని నేను
కవులలో, శుక్రుఁడనియెడి కవిని నేను.

తా:—యదువంశమునందు బుట్టిన యాదవులలో వసుదేవుని కుమారునిగా బుట్టినవాఁడను నేను. పాండురాజ కుమారులలో అర్జునుడను నేను. (నీవు నేనే అనిచెప్పుట గమనింపవలయును.) మునులలో వేదవ్యాసుడను నేను. కవులలో శుక్రుఁడను కవిని నేను.

దణ్డో దమయతా మస్మి నీతి రస్మి జిగీషతామ్
మౌనం చైవాస్మి గుహ్యానాం జ్ఞానం జ్ఞానవతా మహమ్॥ 38

శిక్షనొసఁగెడివారిలో, శిక్ష నేను,
నృపుల జయకాంక్షలో, రాజనీతి నేను,
మఱికహస్యములం దొప్పు, మౌన మేను,
జ్ఞానవంతులయందలి, జ్ఞాన మేను.

తా:—సత్పథము (మంచినడవడిలోనుండు వారిచ్చు) నందలి వారొసఁగు శిక్షను నేను. రాజులలోని జయకాంక్షలోగల రాజనీతిని నేను. రహస్యములలో నొప్పుచుండు మౌనమును నేను. జ్ఞానవంతులలోనుండు జ్ఞానమును నేను.

యచ్చాపి సర్వభూతానాం బీజం తదహ మర్జున
న తదస్తి వినా యత్స్యా న్మయా భూతం చరాచరమ్॥ 39

అఖిలభూతమ్ములకు మూల మైన నన్ను,
నీ చరాచరజగమునం, దెదియుఁగూడ,
వీడి యుండదు, మఱియు, నే వీడియుండ,
దేనినింగూడ; వినుము కుంతీకుమార!

తా:—అర్జునా! చరాచరరూపమగు అఖిలభూతములకు కారణమును నేనే. సృష్టిలోని ప్రాణికోటి యంతయు నన్ను విడిచియుండదు. దేనిని విడిచి నేను ఉండను.

విశే:—నేనులేని పదార్థమొక్కటియు లేదు. జగమంతయు నేనే ఆత్మగాగలది యని యభిప్రాయము.

నాన్తోఽస్తి మమ దివ్యానాం విభూతీనాం పరన్తప !
ఏష తూద్దేశతః ప్రోక్తో విభూతే ర్విస్తరో మయా ॥ 40

నాదు దివ్యవిభూతి కంతమ్మ్నలేదు;
విస్తరించిన కొలఁదిని, బెరుఁగఁగలదు,
గాన, నెంతయు, నీకు సంగ్రహముగాను,
విశదముగఁ దెల్పినాఁడ, నివ్విధిని బార్థ !

తా:—అర్జునా ! దివ్యమగు నా విభూతికి అంతములేదు. విస్తరించి చెప్పిన కొలది నది పెరిగి పోవును. కావున నీకు సంగ్రహముగ నింతవఱకు తెలిపితిని.

యద్య ద్విభూతి మత్సత్త్వం శ్రీమ దూర్జిత మేవ వా
తత్త దేవా వగచ్ఛత్వం మమ తేజోంశసంభవమ్ ॥ 41

విక్రమోత్సాహ, బలకాంతి విభవములను,
గలిగి, యెంతయు వింతగా, వెలుఁగునట్టి
సర్వమును, నాదు, తేజోంశ సంభవమని,
తెలియుచుండుము, నీవు, కుంతీసుపుత్ర !

తా:—'ఈ లోకమునందు విక్రమము, ఉత్సాహము, బలము, కాంతి, విభవము గలిగి యొప్పుచుండు సర్వపదార్థములును నా తేజస్సుచే గలిగినవని నీవు తెలిసికొనుము'.

అథవా బహూనైతేన కిం జ్ఞాతేన తవార్జున!
విష్టభ్యాహ మిదం కృత్స్న మేకాంశేన స్థితో జగత్ ॥ 42

ఇంతగా, నీకుఁ, జెప్పంగనేల? మఱియు
నంతగా, నీవు, నన్నును, నడుగనేల?
సర్వజగముల, నొక్కయంశమ్మ్నచేతఁ,
బర్వియున్నాఁడ,ఁబొండునృపాలపుత్త్రి!

తా:—అర్జునా! ఇదంతయు నీకు నింత విపులముగా జెప్పనేల? దృశ్యమానమగు యీ సర్వప్రపంచమును నాయొక్క యొక యంశముచే ప్రవర్తిల్లుచున్నది.

విశే:—ఇందుగలను, అందుగలనని వర్ణించుటచే ప్రయోజనము లేదనియు, సర్వాంతర్యామినై జగమునందంతట నిండియున్నాడనని తాత్పర్యము.

ఇతి శ్రీ భగవద్గీతా సూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం
యోగశాస్త్రే శ్రీ కృష్ణార్జున సంవాదే
విభూతి యోగో నామ
దశమోఽధ్యాయః

ఇది ఉపనిషద్రూపమును బ్రహ్మవిద్యయును యోగశాస్త్రమును,
శ్రీకృష్ణార్జున సంవాదమును సను భగవద్గీతలలో
విభూతి యోగమను పదియవ అధ్యాయము.

# శ్రీమద్భగవద్గీతా

## ఏకాదశోఽధ్యాయః

## విశ్వరూప సందర్శన యోగః

**అర్జున ఉవాచ :—**

మదనుగ్రహాయ పరమం గుహ్యా మధ్యాత్మసంజ్ఞితమ్
యత్త్వయోక్తం వచ స్తేన మోహోఽయం విగతో మమ॥1

ఆప్తుఁడౌ నీవు, నన్ను ధన్యాత్మఁ జేయఁ
గోరి, తెలిసిన, శ్రేష్ఠమున్, గూఢమైన
యాత్మవిజ్ఞానమున, నాదు నాత్మలోని,
మోహమెల్ల, మాయమైపోయెఁ, గృష్ణ !

**అర్జునుఁ డిట్లను చున్నాఁడు:**

**తా:**—'కృష్ణా ! నీవు నన్ను ధన్యాత్మునిఁ జేయగోరి శ్రేష్ఠమును, అతి రహస్యమును, ఆత్మానాత్మ విజ్ఞానమునగు విషయమును దెలిపితివి. దానిచే నా యాత్మలోగల మోహ మంతయు మాయమై పోయినది.'

భవా ప్యయౌహి భూతానాం శ్రుతౌ విస్తరశో మయా
త్వత్తః కమలపత్రాక్ష ! మాహాత్మ్య మపి చావ్యయమ్॥ 2

ప్రాణిచయముల యుత్పత్తి, ప్రళయములను,
అక్షయంబగు, నీదు మాహాత్మ్యములను,
దెలిపితివి, పద్మదళనేత్ర ! దేటగాను,
వింటి, నేనును, వీనుల విందుగాను.

తా:—పద్మములవంటి నేత్రములుగల కృష్ణా ! ప్రాణికోటుల యుత్పత్తిలయము లను, నాశనములేని నీయొక్క మాహాత్మ్యమును గూడ దెలిపితివి. నేను నా వీనులవిందుగా వింటిని.

ఏవ మేత ద్యథాఽఽత్థత్త్వ మాత్మానం పరమేశ్వర
ద్రష్టు మిచ్ఛామి తే రూప మైశ్వర్యం పురుషోత్తమ॥ 3

నీవు చెప్పిన దంతయు, నిజమె; కాని
చెప్పినట్లు, లదెంతయు నొప్పు, నీదు
నద్భుతైశ్వర్య శోభితమైన, రూపు
కన్నులారంగఁ గను, కోర్కికలిగెఁ, గృష్ణ !

తా:—కృష్ణా! నీవు వివరించిన దంతయు సత్యమే. నీవు చెప్పినట్లు ప్రకాశము ఐశ్వర్య శోభితమగు నీ రూపమును కన్నులార కనుగొనవలెనని నాకు కోరికగలదు.

మన్యసే యది తచ్ఛక్యం మయా ద్రష్టు మితి ప్రభో
యోగేశ్వర తతో మే త్వం దర్శయాత్మాన మవ్యయమ్॥ 4

దానిఁజూడంగ, నాకు, సాధ్యంబటుంచు,
నీవు, యోగేశ్వరా ! మది నెంచి తేని,
అవ్యయంబును, దివ్యమై యలరు, నీదు,
భవ్యరూపమ్మునఁ, జూపుము, ప్రభువతంస !

తా:—ప్రభూ ! యోగేశ్వరా ! నీ దివ్యమగు రూపమును జూచుట సాధ్యమగునని నీవు తలచితివేని, అవ్యయమును దివ్యమునగు నీ రూపమును నాకుచూపుము.

విశే:—అర్జునుఁడు పరమేశ్వరుని జగదాత్మరూపమును జూడగోరి ప్రత్యక్షముగఁ దనకుజూపుమని శ్రీకృష్ణుని యీ మొదటి నాలుగు గీతములలో గోరుచున్నాఁడు.

శ్రీభగవా నువాచ:—

పశ్య మే పార్థ ! రూపాణి శతశోఽథ సహస్రశః
నానావిధాని దివ్యాని నానావర్ణాకృతీని చ॥ 5

శ్రీకృష్ణభగవానుం డిట్లనియె:—

వివిధ దివ్యప్రభావశోభితములగుచుఁ
బలుతెఱంగుల, రూపు రంగులను, గ్రాలు
వందలును, వేలు, నాస్వరూపములఁ, జూడు
భరతవంశ పవిత్ర,! యో పాండుపుత్ర!

శ్రీకృష్ణుఁడిట్లు తెలుపుచున్నాఁడు:—

తా:—'పార్థ ! నాయొక్కదివ్యమగునట్టియు, నానావిధములైనవియు, పలువిధములగు రూపములతోను, రంగులతోను గ్రాలునట్టివియునగు, వందలకొలదియు వేలకొలదియు రూపములను జూడుము.'

పశ్యాదిత్యాన్ వసూన్ రుద్రా నశ్వినౌ మరుత స్తథా
బహూ న్యదృష్టపూర్వాణి పశ్యాశ్చర్యాణి భారత ! 6

ద్వాదశాదిత్య, రుద్రాష్టవసులఁజూడు
సప్తవాతాశ్వనీదేవ సమితిఁ, జూడు,
ఎన్నఁడునుజూచి యెఱుఁగని, వన్ని, చూడు,
చోద్యముల, నెన్ని యేనియుఁ జూడు, పార్థ !

తా:—అర్జునా ! పండ్రెండుగురు సూర్యులను, ఎనమండుగురు వసువులను, ఏకాదశ రుద్రులను, సప్తసంఖ్యలోగల వాయువులను, అశ్వనీదేవతలను చూడుము. ఇదివరకెన్నడును జూడనట్టియు, ఆశ్చర్యమును గలిగించు అనేకములయిన వానిని చూడుము.

ఇహైకస్థం జగత్కృత్స్నం పశ్యాఽద్య సచరాచరమ్
మమ దేహే గుడాకేశ ! యచ్చాన్య ద్ద్రష్టు మిచ్ఛసి ॥ 7

ప్రీతిమీఱంగ, నా యీ శరీరమందె,
సకలమైన, చరాచర జగముచూడు
ఇంక, నేమేమి చూడంగ నెంచినావొ,
వానినన్నింటినిం జూడు, పాండుపుత్త్రి !

తా:—'అర్జునా ! ఇప్పుడు నా శరీరమందున్న సచరాచరమయిన ప్రపంచమునంతను చూడుము. ఇంకను నా శరీరమున నేమేమి వస్తువిశేషమును చూడ నెంచితివో వాని నన్నిటిని జూడుము.'

విశే:—'గుడాకేశ' యను సంబోధనము ముఖ్యము. ఒకవేళ అర్జునుఁడీ విశ్వరూప సందర్శన యోగమును స్వప్నమని భ్రమజెందునేమోయని హెచ్చరించుచున్నాఁడు. నిద్రారూపమగు స్వప్నమును మాని జాగ్రదవస్థయందు గలుగు నీ విశ్వరూపమును జూడుమని తెల్పుచున్నాఁడు.



V.R NARLA MEMORIAL LIBRARY
V.R NARLA
D. P. R. I.
Acc. No.

నతు మాం శక్యసే ద్రష్టు మనేనైవ స్వచక్షుషా
దివ్యం దదామి తే చక్షుః పశ్య మే యోగ మైశ్వరమ్ ॥ 8

ప్రాకృతములగు నీదు నేత్రములచేత,
గానఁగాలేవు ననుఁ నీవు, గాన, నీకు,
దివ్యనేత్రం బొసంగెద, దీనిచేత,
పొలుచు నాభవ్యయోగవిభూతిఁ, జూడు.

తా:—ప్రాకృతములయిన నీ నేత్రములచే నన్నుజూడఁజాలవు. కావున నీకు దివ్యనేత్రము నొసఁగుచున్నాను. దానితో నా యోగవిభూతిని నీవు చూడుము.

విశే:—తన విశ్వరూపమును జూడగోరిన యర్జునునకు శ్రీకృష్ణుఁడు దివ్యదృష్టి నొసగెను.

సంజయ ఉవాచ:—

ఏవ ముక్త్వా తతో రాజన్ మహాయోగేశ్వరో హరిః
దర్శయామాస పార్థాయ పరమం రూప మైశ్వరమ్ ॥ 9

సంజయుండిట్లనియె:—

కృష్ణుఁ, డా యోగిరాణ్మణి, యిట్లు పలికి,
తన, పరమ దివ్యరూపమై తనరునట్టి,
విశ్వరూపమ్మఁ జూపెను, విజయునకును;
రాజపూజిత, శ్రీధృతరాష్ట్రభూప !

సంజయుఁడు ధృతరాష్ట్రున కిట్లు వర్ణించుచున్నాడు:

తా:—ఓ ధృతరాష్ట్రమహారాజా ! యోగేశ్వరుడగుకృష్ణుఁడు అర్జునునితో నట్లు పలికి పరమోత్కృష్టమగు తన దివ్యరూపము నాతనికి ప్రదర్శించెను.

విశే:—సంజయుడు ధృతరాష్ట్రునితో తానప్పుడుచూచిన శ్రీకృష్ణుని దివ్యరూపమును వర్ణించి చెప్పుచున్నాడు. ఆ వర్ణనము ముందురాగల మూడు గీతములలో నున్నది.

అనేక వక్త్రనయన మనేకాద్భుత దర్శనమ్
అనేక దివ్యాభరణం దివ్యానేకోద్యతాయుధమ్ ॥ 10

అది, యనేకాస్య, నేత్ర, సమన్వితంబు,
బహుమహాద్భుత దర్శన భాసురంబు,
భూరి, దివ్యవిభూషణ భూషితంబు,
ఉద్యతానేక దివ్య శస్త్రోత్కరంబు.

విశ్వరూపము నిట్లు వర్ణించినాడు:

తా:—అది అనేకములగు ముఖములతోను, నేత్రములతోను నిండినది. వింతలు గలిగించు అనేకములగు దర్శనములుగలది. దివ్యమగు అలంకారములతో గూడినది. ఎత్తబడిన (ఎక్కుపెట్టబడిన) అనేక దివ్యశస్త్రములతో గూడినది.

దివ్యమాల్యాంబరధరం దివ్యగన్ధానులేపనమ్
సర్వాశ్చర్యమయం దేవ మనన్తం విశ్వతోముఖమ్ ॥ 11

దివ్య, మాల్యానులేపన, దివ్యవస్త్ర
ములను దాలిచి, యెంతయుఁ బొలుచువాని,
నన్నికడలను, వ్యాపించియున్నవాని,
దేవుని, ననంతుఁ గనియెఁ, గుంతీసుతుండు.

తా:—దివ్యమగు పుష్పమాలికలతోడను, గంధములతోడను, దివ్యవస్త్రములచేతను గూడియుండి మిక్కిలి ప్రకాశించుచు అన్ని దిక్కులయందు వ్యాపించియున్న సర్వతోముఖమగు అనంతుని రూపమును అర్జునుఁడు చూచెను.

దివి సూర్య సహస్రస్య భవే ద్యుగపదుత్థితా
యది భా స్సదృశీ సా స్యా ద్భాస స్తస్య మహాత్మనః ॥ 12

అంబరంబున, నేక కాలంబునందు
వేయిభాస్కరు లుదయించి, వెలుగునపుడు
కలుగు, నద్భుతమైనట్టి, వెలుఁగునకును
బోల్పఁదగియుండె, నా, దివ్యపురుషుకాంతి,

తా:—ఆ సమయమున నా దివ్యపురుషుని శరీరకాంతి ఆకాశమున వేయి సూర్యులొక్కకాలమున నుదయించినపుడు గలుగు అద్భుతమగు వెలుగుతోఁ బోల్పదగియుండెను.

తత్రైకస్థం జగత్కృత్స్నం ప్రవిభక్త మనేకధా
అపశ్య ద్దేవదేవస్య శరీరే పాణ్డవ స్తదా॥ 13

దేవదేవుని, యా, దివ్యదేహమందు
నొక్కప్రక్కను, వెలయుచునున్నదాని,
బహువిధంబుల, విభజింపఁబడినదాని,
సర్వజగమునుఁ, గనె, సవ్యసాచి, యపుడు.

తా:—అర్జునుడు శ్రీకృష్ణుడు తనకు ప్రదర్శించిన విశ్వరూపమున నాతని శరీరమున నసేకములుగా విభజింపబడి యుండియు ఒకే యాధారముగలిగినట్లున్న సర్వ ప్రపంచమును చూచెను.

తత స్స విస్మయావిష్టో హృష్టరోమా ధనంజయః
ప్రణమ్య శిరసా దేవం కృతాంజలి రభాషత॥ 14

కలుగు నివ్వెఱచే, నొడల్ పులకరింప,
మస్తకము వాల్చి, భక్తి నమస్కరించి,
యంజలి ఘటించి, పలికె, ధనంజయుండు
విశ్వరూపముదాల్చిన, విభునితోడ.

తా:—'శ్రీకృష్ణుని దివ్యరూపమును చూచుటచే అత్యాశ్చర్యమునుజెంది, సంతోషముచే పులకాంకురములు కలుగగా, శిరస్సువంచి నమస్కారముచేసి, చేతులు జోడించి పరమేశ్వరునితో నిట్లు పలికెను.'

అర్జున ఉవాచ :—

పశ్యామిదేవాం స్తవ దేవ దేహే
సర్వాం స్తథా భూతవిశేషసంఘాన్
బ్రహ్మాణ మీశం కమలాసనస్థం
ఋషీం శ్చ సర్వా నురగాం శ్చదివ్యాన్ ॥ 15

అర్జునుండిట్లనియె:

దేవ!, చూచుచునుంటి, నీ దేహమందు,
సర్వభూతమ్ములను, మఱి సకలమునులఁ,
బంకజాసనమునఁ బొల్చు, ప్రభుని, నజుని,
దివ్య సర్పమ్ములను, మఱి దేవతలను.

అర్జునుఁడు శ్రీకృష్ణునితో నిట్లు చెప్పుచున్నాఁడు:

తా:—'దేవా! నీ దేహమునందు దేవతలను, స్థావర జంగమరూపమగు సృష్టిని, ఈశ్వరుని, కమలాసనముపై గూర్చుండిన బ్రహ్మను, సర్వఋషులను, దేవతాసంబంధములగు పాములను చూచుచున్నాను.'

అనేకబాహూదర వక్త్ర నేత్రం
పశ్యామి త్వా సర్వతోఽన న్తరూపమ్
నాన్తం న మధ్యం నపున స్తవాదిం
పశ్యామి విశ్వేశ్వర ! విశ్వరూప ! 16

బహుభుజోదర ముఖనేత్ర సహితు, నిన్ను,
నంతట ననంతరూప్యుఁడై యలరు, నిన్ను,
విశ్వవిభుఁ, జూచుచుంటిని, విశ్వరూప!
ఆదిమధ్యాంతములు, గానవయ్యె, నీకు.

తా:—'ఓ విశ్వేశ్వర! విశ్వరూప! అనేకములగు బాహువులు, ఉదరములు, ముఖములు, నేత్రములు గలిగి పెక్కురూపములు గల వానినిగా నిన్ను చూచుచున్నాను. ఈ విశ్వమునకంతకును నీవే విభుడవు, నీకు ఆదియును, మధ్యము, అంతమును గానిపించుటలేదు.

కిరీటినం గదినం చక్రిణం చ
తేజోరాశిం సర్వతో దీప్తిమన్తమ్
పశ్యామి త్వాం దుర్నిరీక్ష్యం సమన్తా
ద్దీప్తానలార్కద్యుతి మప్రమేయమ్. 17

గద, కిరీటము, చక్రమున్ గలిగినట్టి,
యంతటను గాంతి పుంజమై యడరునట్టి,
భానువహ్నులవలెఁ, జూడఁ గానియట్టి,
యప్రమేయుని, నిను గంటి, సన్నికడల.

తా:—గద, కిరీటము, చక్రముగలిగి అన్నిదిక్కులయందు వ్యాపించిన కాంతి పుంజములు గలిగి, తమ తేజస్సుచే జూచుట కలవిగాని సూర్యుడు, అగ్నివలె ప్రకాశించువానిని, అప్రమేయుడవగు (లెక్కింపనటకు శక్యముగాని) నిన్ను అన్నిదిక్కులయందును జూచుచున్నాను.

త్వ మక్షరం పరమం వేదితవ్యం
త్వ మస్య విశ్వస్య పరం నిధానం,
త్వ మవ్యయ శ్శాశ్వత ధర్మగోప్తా
సనాతన స్త్వం పురుషో మతో మే॥ 18

అక్షరుఁడవీవు, మఱియు నవ్యయుఁడ వీవు,
సర్వలోకమ్ములకును, నాశ్రయుఁడ, వీవు,
సత్య శాశ్వత ధర్మరక్షకుఁడ, వీవు,
అరయఁదగిన, సనాతన పురుషుఁ, డీవు.

తా:—నా అభిప్రాయమునందు నీవు నాశములేనివాడవు. పరబ్రహ్మస్వరూపము నీవే. ఈ జగమున కంతకును ఆధారభూతుడవు నీవే. నాశనములేని శాశ్వత మయిన ధర్మమును రక్షించువాఁడవునీవే. తెలిసికొనదగిన సనాతనపురుషుడవును నీవే.

అనాది మధ్యా న్త మన న్తవీర్య
మన న్త బాహుం శశిసూర్యనేత్రమ్
పశ్యామి త్వాం దీప్త హుతాశవక్త్రం
స్వతేజసా విశ్వ మిదం తప న్తమ్ ॥ 19

ఆదిమధ్యాంత రహితు, ననంతవీర్యు,
నర్క-హిమకరనేత్రు, ననంతబాహు,
మండునగ్నియె ముఖముగా నుండి, జగతి,
నీ మహాకాంతి నుడికించు నిన్నుఁ, గంటి.

తా:—ఆదిమధ్యాంతములులేనివానిని, అంతులేని పరాక్రమముగలవానిని, లెక్క-లేనన్ని బాహువులు గలవానిని, సూర్యచంద్రుల నిద్దఱను రెండు నేత్రములుగా నొప్పువానిని, జ్వలించుచుండు అగ్నిని ముఖముగా గలిగిన వానిని, ఈ జగము నంతటిని నీకాంతిచే తపింపజేయువానిని నిన్ను చూచుచున్నాను.

ద్యావాపృథివ్యో రిద మన్తరం హి
వ్యాప్తం త్వయైకేన దిశశ్చ సర్వాః
దృష్ట్వాఽద్భుతం రూప మిదం తవోగ్రం
లోకత్రయం ప్రవ్యథితం మహాత్మన్॥ 20

దివిని, భూమిని, మటి, దశదిశలనడుమ,
నొక్క నీరూపె, వ్యాప్తమై యొప్పె, దేవ!
అద్భుతంబుగ, నీ, యుగ్రమైన రూపు
గాంచి, యడలె, మహాత్మ! జగత్త్రయంబు.

తా:—మహానుభావా! భూమ్యాకాశముల మధ్యభాగమునను అన్నిదిక్కులనడుమను ఒకటిగ వ్యాపించిన నీరూపము చూచుచున్నాను. అత్యాశ్చర్యమును గలిగించినదియు భయంకరమగు నీ రూపమును చూచి మూడులోకములును వణకుచున్నవి.

అమీ హి త్వాం సురసంఘా విశన్తి
కేచి ద్భీతాః ప్రాంజలయో గృణన్తి
స్వస్తీ త్యుక్త్వా మహర్షి సిద్ధసంఘాః
స్తువన్తి త్వాం స్తుతిభిః పుష్కలాభిః. 21

ఇచటి, సురసంఘములు, ప్రవేశించె, నిన్ను
భీతిఁ, గొందఱు, గేలోగ్గిడ్చి, వేడుచుండ,
స్వస్తిచెప్పుచు, ఋషి సిద్ధ సంఘమెల్ల,
విరివిగా, స్తోత్రములను గావించుచుండె.

తా:— ఇచటి దేవతాసమూహములు నీయందు ప్రవేశించుచున్నవి. కొందఱు భయము చెందినవారై నమస్కరించుచు స్తోత్రము చేయుచున్నారు. మునులును, సిద్ధులును లోకములన్నిటికి కళ్యాణమగుగాకయని పలుకుచు సంపూర్ణములగు స్తోత్రములచే నిన్ను స్తుతించుచున్నారు.

రుద్రాదిత్యా వసవో యే చ సాధ్యా
విశ్వేఒశ్వినౌ మరుత శ్చోష్మపాశ్చ
గన్ధర్వయక్షాసుర సిద్ధసంఘాః
వీక్షన్తే త్వాం విస్మితా శ్చైవ సర్వే. 22

వసువు, లాదిత్యరుద్రులు, వాయువులును,
యక్షవిశ్వేశ్వినులు, మఱి, రాక్షసులును
సాధ్యగంధర్వ, పితృసిద్ధ సంఘములును,
నిన్ను, విస్మితులై, చూచుచున్న వారు.

తా:—వసువులు, రుద్రులు, ఆదిత్యులు, దేవతాయోనులగు సాధ్యులు, యక్షులు, విశ్వదేవతలు, అశ్వినులు, రాక్షసులు, సిద్ధసాధ్యగంధర్వులును, పితృసంఘములును ఆశ్చర్యముతో నిన్ను చూచుచున్నారు.

రూపం మహ త్తే బహువక్త్రనేత్రం
మహాబాహో ! బహుబాహూరుపాదమ్
బహూదరం బహుదంష్ట్రాకరాళం
దృష్ట్వా లోకాః ప్రవ్యధితా స్తథాఒహమ్ ॥ 23

ఇన్ని మోములు, పాదమ్ము, లిన్నికనులు,
ఇన్ని చేతులు, కడుపులు, నిన్నితొడలు
నిన్నికోఱలు, గలిగిన నిన్నుఁజూచి
భయము గొంటిమి, నేను, నీ ప్రాణిచయము.

తా:—మహాబాహో! నీ రూపముయొక్క పరిమాణము చాల గొప్పది. ఇన్ని ముఖములు, ఇన్ని పాదములు, ఇన్ని చేతులు, ఇన్ని కడుపులు, ఇన్ని ఊరువులు, ఇన్ని కోఱలు గలిగిన యీ రూపమును జూచి లోకములందలి ప్రాణులును, నేనును అధికమగు కంపము నొందుచున్నాము.

నభస్స్పృశం దీప్త మనేకవర్ణం
వ్యాత్తాననం దీప్తవిశాలనేత్రమ్
దృష్ట్వా హి త్వాం ప్రవ్యథితా న్తరాత్మా
ధృతిం న విన్దామి శమం చ విష్ణో !॥ 24

అగణిత విచిత్రకాంతులు, గగనమంటఁ,
బాఅదెఱచిన మోములు ప్రజ్వరిల్లు
పెద్దకనులొప్పు, నినుగని, భీతిఁగొంటిఁ;
దలఁగె ధైర్యమ్ము, నెమ్మది గలుఁగకుండె.

తా:—విష్ణో ! ఆకాశము నంటుచున్నట్టియు, ప్రకాశించుచున్నదియు, అనేక వర్ణములతో గూడినదియు, తెఱువబడిన నోరును, విశాలమగు కన్నులును గలిగిన నీ రూపమును చూచి నా యంతఃకరణము చలించినది. ధైర్యము తొలగిపోయినది. మనశ్శాంతికూడ లేకుండపోయినది.

దంష్ట్రాకరాళాని చ తే ముఖాని దృష్ట్వైవ కాలానలసన్నిభాని
దిశో నజానే న లభేచ శర్మ ప్రసీద దేవేశ! జగన్నివాస!॥25

భయముగొలిపెడు కోఱలన్, బ్రళయవహ్నిఁ
బోలుచుండెడు, నీ ముఖములను జూడ,
దిక్కు దరి దోఁచకున్నది, దేవదేవ !
కరుణజూడుము, నన్ను, జగన్నివాస !

తా:—జగన్నివాస ! దేవేశ ! వికృతములగు కోఱలనగలిగి ప్రళయకాలమందలి అగ్నివలెనున్న నీ ముఖములను జూచినతోడనే దిక్కులను తెలిసికొనలేని స్థితిలోనున్నాను. నాకు సుఖములేకున్నది. కావున నో దేవా ! నన్ను దయతో జూడుము.

అమీ చ త్వాం ధృతరాష్ట్రస్యపుత్త్రాః
సర్వే సహై వావనిపాలసంఘైః
భీష్మద్రోణ స్సూతపు త్త్రి స్తథాఒసౌ
సహాస్మదీయై రపి యోధముఖ్యైః ॥ 26

వక్త్రాణి తే త్వరమాణా విశ న్తి
దంష్ట్రాకరాళాని భయానకాని
కేచి ద్విలగ్నా దశనా న్తరేషు
సందృశ్య న్తే చూర్ణి తై రు త్తమాంగైః ॥ 27

రాజతతితోడి యీ ధా ర్తరాష్ట్రులెల్ల,
ద్రోణభీష్ములు, సూతపుత్రుండు, మఱియు
యోధముఖ్యులు నా దెసనున్నవారు,
వీరలందఱు, దేవేశ ! వేగముగను.

వికృతదంష్ట్రలచేతను వెఱపుఁగొలుపు
నీ ముఖములందుఁ, జొరునట్లు, నీదుపండ్లు
నడుమఁ, గొందఱు శీర్షముల్, నలిగిపోయి
చూర్ణమై రాలినట్టులు, చూడఁగంటి.

తా:—ఈ ధా ర్తరాష్ట్రులందఱును, రాజసమూహములతోగూడినవారై భీష్మ ద్రోణులును, కర్ణుఁడును, ముఖ్యులగు యోధులు నా పక్షమునన్న యుద్ధ వీరులును - వీరందఱు వేగముగ వికృతమగు కోఱలతోగూడి భయంకరమై యొప్పు నీ ముఖములను ప్రవేశించినట్లును, నీ పండ్లనడుమ కొందఱితలలు నలిగిపోయి చూర్ణమయి రాలుచున్నట్లును నాకు కనబడుచున్నారు.

యథా నదీనాం బహవోఽమ్బువేగా స్సముద్రమేవాభిముఖాద్రవన్తి
తథా తవామీ నరలోకవీరాః విశన్తి వక్త్రాణ్యభివిజ్వలన్తి. 28

వరద, లెంతయు నెదురుగా, వడిగవచ్చి,
కడలియందుఁ బ్రవేశించు కరణి, దేవ !
అంతటవెలుంగు నీ మోములందు, నదిగొ,
చొచ్చుచున్నారు వీర లీ శూరులెల్ల.

తా:—'అనేకములగు నదీప్రవాహములు వడిగ ప్రవహించుకొనివచ్చి సముద్రమునఁ గలసిపోవుచున్న రీతిని యీ యుద్ధవీరులందఱును, మిక్కిలిగా జ్వలించుచున్న నీముఖములందు ప్రవేశించుచున్నారు.'

యథాప్రదీప్తం జ్వలనం పతంగాః విశన్తి నాశాయ సమృద్ధవేగాః
తథైవ నాశాయ విశన్తి లోకా స్తవాపి వక్త్రాణి సమృద్ధవేగాః॥ 29

వడివడిగవచ్చి, మండెడు వహ్నియందు
పడి, మడసిపోవుచుండెడి మిడుతలట్లు,
అతిరయంబుగ, నీదు నాస్యములయందుఁ
జొచ్చి, ప్రాణు లసంఖ్యముల్, చచ్చుచుండె.

తా:—'మండుచున్న మంటలో మిక్కిలి వేగముగవచ్చి పడిపోయి చనిపోవు మిడుతల దండువలె, ఈ ప్రాణి సముదాయముగూడ రెట్టించిన వేగముతో నాశనముగోరి, నీముఖములయందు ప్రవేశించుచున్నారు.'

లేలిహ్యసే గ్రసమాన స్సమన్తా
ల్లోకాన్ సమగ్రాన్ వదనై ర్జ్వలద్భిః
తేజోభి రాపూర్యజగత్సమగ్రం
భాస స్తవోగ్రాః ప్రతప న్తి విష్ణో!॥ 30

వెలుగుచుండెడి, నీ, ముఖవితతిచేత,
నెల్లవైపులనుండి, నీ వెల్లజనులఁ,
జవిగొనుచు, గ్రింగుచున్నావు; సకల జగము
గ్రాగు చున్నది, నీ, యుగ్రకాంతిచేత.

తా:—విష్ణో! మండుచున్న నీ ముఖములచేత సమస్తలోకములను సంపూర్ణముగా గ్రింగుచున్నవాడవయి రుచిచూచుచున్నావు. తీక్ష్ణమగు నీ ముఖకాంతులు ప్రపంచమంతయు నిండి తపింపజేయు చున్నవి.

ఆఖ్యాహి మే కో భవా నుగ్రరూపో
నమోఽస్తు తే దేవ వర ప్రసీద
విజ్ఞాతు మిచ్ఛామి భవన్త మాద్యం
న హి ప్రజానామి తవ ప్రవృత్తిమ్॥ 31

విశ్వమున, కాదియైన, యోవిశ్వరూప!
నీకు మ్రొక్కెద, నన్ గరుణించి, తెలుపు,
ఏమిసేయంగఁ గడఁగితి? వెవఁడ వీవు?
కడుభయంకర, మీరూపు గాంచనేల?

తా:—'దేవతలలో శ్రేష్ఠుడగువాడా! నీకు నమస్కరించుచున్నాను. నాయందు దయజూపి తెలుపుము. నీవు ఎవ్వడవు? ఈ భయంకరమగు రూపమును దాల్చితివేమి? నీవేమిసేయుటకు పూనుకొంటివి?

శ్రీ భగవానువాచ :—

కాలోఽస్మి లోకక్షయకృ త్ప్రవృద్ధో
లోకాన్ సమాహర్తు మిహ ప్రవ త్తః
ఋతేఽపి త్వా న భవిష్య న్తి సర్వే
యేఽవస్థితాః ప్రత్యనీకేషు యోధాః॥ 32

తస్మా త్త్వ ముత్తిష్ఠ యశో లభస్వ
జిత్వా శత్రూ ఞ్ భుఙ్క్ష్వ రాజ్యం సమృద్ధమ్
మయైవై తే నిహతాః పూర్వమేవ
నిమి త్తమాత్రం భవ సవ్యసాచిన్ !॥ 33

ద్రోణంచ భీష్మంచ జయద్రథం చ
కర్ణం తథాఽన్యా నపి యోధవీరాన్
మయా హతాం స్త్వం జహి మా వ్యథిష్ఠా
యుధ్యస్వ జేతాసి రణే సపత్నాన్॥ 34

శ్రీ కృష్ణభగవానుం డిట్లనియె :—

లయమొనర్పంగఁజాలు కాలమ్మ్ర నేను;
గడఁగితిని, లోకసంహార కార్యమునకు;
నీ, వనిన, మానినన్ గూడ, నెమటనున్న
బలమునం, దొక్క–యోధుఁడున్, ఁబ్రదుకఁబోఁడు.

గాన, లె, మ్మ్రరులగెల్చి, విఖ్యాతిఁ గొనుము;
అనుభవింపుము, రాజ్యసౌఖ్యములనెల్ల;
వీరు, నాచేతఁ జచ్చియున్నారు, మున్నె;
కమ్మ్ర నీవు, నిమి త్తమాత్రమ్మ్ర, పార్థ !

మున్నె, నాచేత, నిహతులై యున్నయట్టి,
శంతనకుమార, గురు, కర్ణ, సైంధవులను,
దక్కు–వీరులఁ జంపుము; తలఁకవలదు;
అరులతోఁబోరు; మాజి, నీకగు, జయమ్మ్ర.

తా:—శ్రీకృష్ణుఁడు అర్జునుఁడడిగిన ప్రశ్నలకు సమాధానము చెప్పుచున్నాఁడు. లోకముల నన్నిటిని లయమొనర్పగలిగిన అతిశయమగు కాలమును నేను. ఇప్పుడు లోక సంహారకార్యమునకు బూనుకొంటిని. శత్రుసేనలయందున్న యుద్ధవీరులందఱును, నీవనినను, మానినను నశించువారే.

కావున నీవు లెమ్ము. శత్రువులను జయించి కీర్తిని గడింపుము. దానితో పాటు చేకూరు రాజ్యసుఖములనెల్ల అనుభవింపుము. ఈ శత్రురాజులందఱును ఇంతకు పూర్వమే నాచేత చంపబడియున్నారు. నీవు నిమిత్తమాత్రముగ నిలుచుండుము.

భీష్మద్రోణులును, కర్ణుడు, జయద్రథుఁడును, ఇతరశత్రువీరులును ఇంతకు ముందే నాచే చంపబడియున్నారు. నీవు నిమిత్తమాత్రముగ వారలను జంపుము. నీకు వారివలన నెట్టిభయమును లేదు. తప్పక యుద్ధముచేయుము. యుద్ధమున శత్రువులను జయించినకీర్తి నీకు కలుగును. లెమ్ము.

విశే:—'సవ్యసాచిన్' అను సంబోధనము ఇట ముఖ్యమయినది. రెండుచేతులతో యుద్ధము చేయగల్గినవాడవుగదా! అని అపహాసపూర్వకముగ శ్రీకృష్ణుడర్జునుని ప్రబోధించుచున్నాడు.

ఇట్టి యుగ్రరూపము నేల ధరించితివి? తెలుపుమని ప్రశ్నించిన అర్జునునకు సమాధానముగజెప్పినవి పై మూడుశ్లోకములు.ఏశత్రువీరులకు భయపడి పారిపోవుదునని పలికితివో వారు నిలిచియున్నను జచ్చినవారలే. కావున విల్లు చేబట్టి నిమిత్తమాత్రముగనుండి కీర్తిని, రాజ్యమును, పొందుమని'మావ్యథిష్ఠా' (భయపడకు) మని ధైర్యముచెప్పుట గమనింపదగినది.

సంజయ ఉవాచ:—

ఏతచ్ఛ్రుత్వా వచనం కేశవస్య కృతాంజలి ర్వేపమానః కిరీటీ
నమస్కృత్వాభూయఏవాహ కృష్ణం సగద్గదం భీతభీతః ప్రణమ్య.

సంజయుఁ డిట్లనియె:—

వడఁకుచు గిరీటి, కృష్ణుని వచనము విని,
చరణములఁబడి; లేచి, యంజలి ఘటించి,
మాటిమాటికి నులుకుచు, మరలఁ మొక్కి,
యెలుఁగువడఁ, గృష్ణునింగూర్చి, పలికె నిట్లు.

తా:—శ్రీకృష్ణుఁడు తనకభయమిచ్చుచు బలికిన వాక్యమునువిని అర్జునుఁడు కంపించుచు చేతులనుజోడించి నమస్కరించియు, మఱల భయమునొందిన వాఁడై ప్రణామమునుజేసి కంఠము కంపించుచుండగా శ్రీకృష్ణునిగురించి యిట్లు పలికెను.

అర్జున ఉవాచ:—

స్థానే హృషీకేశ తవ ప్రకీర్త్యా
జగత్ప్రహృష్య త్యనురజ్యతే చ
రక్షాంసి భీతాని దిశో ద్రవన్తి
సర్వే నమస్యన్తి చ సిద్ధసంఘాః. 36

అర్జునుం డిట్లనియె:—

జగము హర్షించుచున్నది పొగడి నిన్ను,
భక్తిఁజూపుచునున్నారు ప్రజలు, నీకు,
రక్కసులు, పారుచున్నారు దిక్కులకును,
ఎల్లసిద్ధులు, ప్రణమిల్లి రిదిగొ, కృష్ణ!

తా:—కృష్ణా! నీ మాహాత్మ్యముచే ప్రపంచమంతయు ఎక్కువగా సంతసించుచున్నది. అనురక్తిని గలిగియున్నది. రాక్షసులు భయమునొందినవాఁడై దిక్కులకు పరుగెత్తి పోవుచున్నారు. సిద్ధులందఱును నమస్కరించుచున్నారు.

కస్మాచ్చ తే న నమేరన్ మహాత్మన్
గరీయసే బ్రహ్మణోఽప్యాదికర్త్రే
అనన్త! దేవేశ! జగన్నివాస!
త్వ మక్షరం సదసత్తత్పరంయత్ ॥ 37

బ్రహ్మకును, నాదికారణ బ్రహ్మమీవు,
నిండియుండెడు, సదసత్పరుండ వీవు,
వ్యయమునంతయు లేని, మహాత్మ్యం, డీవు,
ఏల మ్రొక్కరు నీకు? దేవేశ కృష్ణ!

తా:—ఓ అనంతా! దేవదేవ! జగన్నివాస! బ్రహ్మకుగూడ నాదికారణమగు పరబ్రహ్మవు నీవు. అవ్యయుండవు. జగమంతటను నిండియుండు సత్ అసత్ స్వరూపుడవు. నీవు అక్షర స్వరూపుడవు. పరబ్రహ్మము నీవే. అట్టివానికి నీకు వారందఱు తప్పక నమస్కరింతురు.

త్వమాదిదేవః పురుషః పురాణ స్త్వమస్య విశ్వస్య పరం నిధానం
వేత్తాసివేద్యఞ్చ పరఞ్చధామ త్వయా తతం విశ్వ మనన్తరూప!॥

విభు! పరంధామ! విశ్వేశ! విశ్వరూప!
దేవతలకెల్ల నాదియౌ, దేవుండీవు,
పురుషులకు నెల్లను, బురాణపురుషుం డీవు,
వేద్యమును, మఱి వేత్తవై వెలయుదీవు.

తా:—'మహాత్మా! నీవు ఆదిదేవుడవు. పురాణపురుషుడవు నీవు. కన్నులకు గాన వచ్చు యీ ప్రపంచమంతయు నీవే. ఉత్కృష్టమగు ఆధారము నీవే. వేద్యమును (తెలిసికొనదగినది) వేత్తవును (తెలియువాడు) నీవు. ఈ ప్రపంచమునం దంతటను నీవు వ్యాపించియున్నావు.'

వాయు ర్యమోఽగ్ని ర్వరుణ శ్శశాఙ్కః
ప్రజాపతి స్త్వం ప్రపితామహ శ్చ,
నమోనమ స్తేఽస్తు సహస్రకృత్వః
పునశ్చ భూయోఽపి నమోనమ స్తే ॥ 39

వాయు, యమ, వహ్ని, హిమకర, వరుణు, లీవు;
ధాతవును, మఱిధాతకుఁ దండ్రి, వీవు;
వందనము నీకు, వేనవేల్ వందనములు;
వందనమ్ములు, మఱిమఱి, వందనములు.

తా:—వాయువు, యముఁడు, అగ్ని, చంద్రుడు, వరుణుఁడును నీవే; కశ్యపాది ప్రజాపతులును, పితామహుడయిన బ్రహ్మకు దండ్రివగు పరమాత్మయును నీవు. నీకు వేలకొలది నమస్కారములు. మఱల మఱల నీకు నమస్కరించు చున్నాను.

నమః పురస్తా దథ పృష్ఠత స్తే
నమోఽస్తుతే సర్వత ఏవ సర్వ!
అన న్త వీర్యామిత విక్రమ స్త్వం
సర్వం సమాప్నోషి తతోఽసి సర్వః ॥ 40

తావక పరాక్రమం, బనంతమ్మ్ము, గానఁ
బర్వినాఁడవు, వింతగా, సర్వమందు;
సర్వమున నిండియుండెడు స్వామి, నీకు
ముందు; వెనుకను, నంతట, వందనములు.

తా:—సర్వదిశలయందును, అంతటను వ్యాపించియున్న నీకు అన్నిదిక్కులయందును నమస్కరించుచున్నాను. అంతమయిన పరాక్రమమును, సామర్థ్యమును గలిగి సర్వప్రపంచమునను నీ స్వరూపముచే నాక్రమించియున్నావు. ఆ కారణమున నీవు సర్వస్వరూపుడవు.

సఖేతి మత్వా ప్రసభం యదుక్తం
హే కృష్ణ! హే యాదవ! హే సఖేతి
అజానతా మహిమానం తవేమం
మయా ప్రమాదా త్ప్రణయేన వాపి॥ 41

దీని, నీదగు మహిమను, దెలియకుండఁ,
జనవుచేతనొ, లేక, యజ్ఞానముననొ,
సఖుఁడని తలంచి, 'యాదవా! సఖుఁడ!' యంచుఁ
బిలిచితిని, నన్ను మన్నింపవలయుఁ, గృష్ణ!

తా:—కృష్ణా! నీదయిన మహిమను దెలిసికొనలేక చనవుచేతగాని, అజ్ఞానముచేత గాని తొందరపాటుగల మనసుగలవాడనై, నిన్ను నా సమానవయస్కునిగను, తలచి ఓ యాదవా! ఓ సఖుడా! ఓ కృష్ణా! యని యేమేమో పలికితిని. వానినన్నింటిని నీవు మన్నింపవలయును.

యచ్చావహాసార్థ మసత్కృతోఽసి
విహారశయ్యాసన భోజనేషు
ఏకోఽథవాఽప్యచ్యుత తత్సమక్షం
తత్ క్షామయే త్వా మహ మప్రమేయమ్॥ 42

అప్రమేయుండవగు, నిన్ను, నరయకుండ,
నాస, నాహార, శయ్యా, విహారవేళ,
నెదుటనేకాని, యితరుల నెదుటఁగాని,
మేలమాడిన తప్పు, క్షమింపు, కృష్ణ!

తా:—కృష్ణా! అప్రమేయుఁడవగు నిన్ను తెలిసికొనకుండ ఆటలాడుకొను సమయములందు, నిద్రించువేళల, భుజించు సమయములను నీ యెదుటగాని, పరోక్షమునగాని నిన్ను పరిహాసము చేసినందులకు నన్ను నీవు క్షమింప వేడుచున్నాను.

పితాఽసి లోకస్య చరాచరస్య
త్వమస్య పూజ్య శ్చ గురుర్గరీయాన్
న త్వత్సమోఽ స్త్యభ్యధికః కుతోఽన్యో
లోకత్రయేఽప్యప్రతిమప్రభావ ॥ 43

జగములకు నెల్లఁ బూజ్యుఁడున్, జనకుఁ డీవు,
గురుల కెల్లను శ్రేష్ఠుఁడౌ గురుఁడవీవు,
మూఁడులోకాల, నీకు సముండు లేఁడు,
అధికుఁ డెట్లుండగలఁడు ? మహానుభావ !

తా:—ఓ మహానుభావ! నీ ప్రభావమునకు సాటి యెందునులేదు. చరాచరమగు యీ ప్రాణికోటికి నీవుతండ్రివి. పూజార్హుడవు. నీవే గురుఁడవగుదువు. మూఁడులోకములయందును నీకు సమానుడగువాఁడే లేఁడన నీకంటె నధికుఁడయినవాఁ డెట్లుండగలఁడు ?

తస్మాత్ ప్రణమ్య ప్రణిధాయ కాయం
ప్రసాదయే త్వా మహమీశ మీడ్యమ్
పితేవ పుత్రస్య సఖేవ సఖ్యుః
ప్రియః ప్రియాయార్హసి దేవ ! సోఢుమ్ ॥ 44

కాయమునువంచి, యిదిగొ, నీ కాళ్ళఁబడెద,
జనకుడు కుమారునిన్, మఱిసఖుఁడు సఖునిఁ,
ప్రియుఁడు ప్రియురాలి, క్షమియించు విధమునందు
నన్ను క్షమియింపు, వేడెద నిన్నుఁ, గృష్ణ !

తా:—కృష్ణా! నాశరీరమును లెస్సగా వంచి నియామకుఁడవయినట్టియు, స్తుతింపదగినవాఁడవయిన నిన్ను నీ కాళ్ళపైబడి ప్రార్థించుచున్నాను. ఓదేవా! పుత్రుఁడుచేసిన తప్పును తండ్రి క్షమించునట్లుగా, చెలికాని యపరాధమును చెలికాఁడు మన్నించినట్లు, ప్రియురాలి తప్పిదమును ప్రియుఁడు క్షమించునట్లును నాతప్పిదమును నీవు క్షమింపవేడుకొనుచున్నాను.

అదృష్టపూర్వం హృషితోఽస్మి దృష్ట్వా
భయేన చ ప్రవ్యథితం మనో మే
తదేవ మే దర్శయ దేవ! రూపం
ప్రసీద దేవేశ! జగన్నివాస! 45

చూపుల కపూర్వమైన, నీ రూపు జూచి,
హర్షమందియు, నామది, యడలఁజొచ్చెఁ,
జూపు, నీ పూర్వరూపముఁ, జూచువాఁడ,
ననుఁ గృపఁజూడు, మీశ!, జగన్నివాస!

తాత్పర్యము:—దేవా! ఇదివఱకెన్నడును జూడబడని నీ రూపమునుజూచి నేను మిక్కిలి సంతోషించితిని. అయినను నామనస్సు భయముచే సంక్షోభము చెందుచున్నది. జగన్నివాస! అనుగ్రహించి నీ పూర్వరూపమునే నాకు చూపుము.

కిరీటినం గదినం చక్రహస్త
మిచ్ఛామి త్వాం ద్రష్టు మహం తథైవ
తేనైవ రూపేణ చతుర్భుజేన
సహస్రబాహో! భవ విశ్వమూర్తే॥ 46

వేనవేల్భుజములవెల్గు, విశ్వరూప!,
రమ్యమకుటమ్మ్ము, గదయుఁ, జక్రమ్ముఁదాల్చి,
తనరు నీరూపు, చూడంగఁ దలఁచినాఁడ,
నాల్గుభుజముల, నీరూపు, నాకుఁజూపు.

తాత్పర్యము:—ఓ విశ్వరూపా! సహస్రబాహువులచే ప్రకాశించు నీ రూపమునకంటె వసుదేవకుమారుడవయి కిరీటము, గద, చక్రము ధరించి నాలుగు భుజములతో నొప్పు నీస్వస్వరూపమును నాకు జూపుము. ఈ భయంకరమగు రూపమును ఉపసంహరించుకొనుము.

శ్రీభగవానువాచ :—

మయా ప్రసన్నేన తవార్జునేదం
రూపం పరం దర్శిత మాత్మయోగాత్
తేజోమయం విశ్వ మనన్త మాద్యం
యన్మే త్వదన్యేన నదృష్ట పూర్వమ్॥ 47

శ్రీ కృష్ణభగవానుం డిట్లనియె :—

నిన్ను మెచ్చితిఁ, గావున, నీవెకాని,
పరులుగననట్టి, యాద్యమై పరఁగునట్టి,
వింతకాంతి, ననంతమై వెలయునట్టి,
రూపమిది, యోగమహిమచేఁ జూపినాఁడ.

తా:—అర్జునా ! నిన్ను మెచ్చి నా యోగమహిమచే, ఇతరులెవ్వరును చూచుటకు శక్యముకాని, ప్రకాశమానమయిన, ఆద్యమై వింతకాంతిచేనొప్పు అనంతమయిన ఈ విశ్వరూపమును నీకు ప్రదర్శించితిని.

న వేదయజ్ఞాధ్యయనై ర్న దానై
ర్న చ క్రియాభి ర్న తపోభి రుగ్రైః
ఏవం రూప శ్శక్య అహం నృలోకే
ద్రష్టుం త్వదన్యేన కురుప్రవీర ॥ 48

నీకెచూపితి, నీ, నర లోకమందు,
యజ్ఞ, దాన, తపోఽధ్యయనాది క్రియల
నెన్ని చేసిన, నెవనికి, నెప్పుడుగూడఁ,
జూప నీరూపు, కురుకుల దీప ! వినుము.

తా:— కురువీరుడా! వేదాధ్యయనము, యజ్ఞము, దానములు, శ్రౌతస్మార్త కర్మలు చేసినవారికిగాని, ఉగ్రమగు తపస్సు చేసినవారలకుగాని సాధ్యముగాని నా రూపము నీకు మాత్రమే చూపితిని.

మా తే వ్యథా మా చ విమూఢభావో
దృష్ట్వారూపం ఘోర మీదృ జ్మమేదమ్
వ్యపేతభీః ప్రీతమనాః పున స్త్వం
తదేవ మే రూప మిదం ప్రపశ్య ॥ 49

క్రూరమైనట్టి, యీ, నాదు రూపు, జూచి
భయపడకు; మూఢభావమున్ వదలు; మింక
చూపెదను, నిర్భయుండవై చూడు, నాదు
సహజమైనట్టి రూపమున్, సవ్యసాచి!

తా:—ఆర్జునా ! భయంకరము, ప్రళయకాల సదృశమగు నా యీ విశ్వరూపమును చూచినందువలన నీకు గలిగిన భయమును, విమూఢభావమును వదలి పోవునుగాక ! నీవు కోరిన వాసుదేవ సంబంధమగు రూపమునే నీవు సంతోషముతో గూడిన మనస్సు గలవాడవై చూడుము.

సంజయ ఉవాచ:—

ఇత్యర్జునం వాసుదేవ స్తథోక్త్వా
స్వకం రూపం దర్శయామాస భూయః
ఆశ్వాసయామాస చ భీత మేనం
భూత్వా పున స్సౌమ్య వపు ర్మహాత్మా ॥ 50

సంజయుం డిట్లనియె:—

అనుచుఁ, దనకు, స్వకీయమై తనరునట్టి
రూపమును, వాసుదేవుఁడు చూపి, మరల
నర్జునుని నూరడించె, మహాత్ముఁడతఁడు,
హాయిగొలిపెడు, సౌమ్య దేహమ్మునచేత.

తా:—సంజయుఁడు ధృతరాష్ట్రున కిట్లు వివరించి చెప్పుచున్నాడు : వాసుదేవుడు తన నిజస్వరూపమునుదాల్చి అర్జునునకు భయమునుగొల్పిన రూపమును మాని సౌమ్యమగు శ్రీకృష్ణరూపముచే నతనికి సంతోషమును గలిగించెను.

అర్జున ఉవాచ:—

దృష్ట్వేదం మానుషం రూపం తవ సౌమ్యం జనార్దన
ఇదానీ మస్మి సంవృత్త స్సచేతాః ప్రకృతిం గతః॥ 51

అర్జునుం డిట్లనియె:—

కృష్ణ! నీ సౌమ్య మానుషాకృతినిజూచి,
భయమువీడెను, జిత్తంబు, స్వస్థమయ్యెఁ,
దెలివియును, దేట, బుద్ధికిఁ గలిగె నిప్పుడు;
నాదు సహజస్వభావంబు, నాకు నబ్బె.

తా:—శ్రీకృష్ణుని సౌమ్యరూపమునుజూచి, అర్జునుఁ డిట్లు పలుకుచున్నాఁడు: కృష్ణా! సౌమ్యమయిన నీ మానుషాకృతిని జూచినపిదప నాకు భయము పోయినది. బుద్ధికి తెలివియు, తేటయు గలిగినవి. నాకు సహజమగు స్వభావ మిప్పుడు గలిగినది.

శ్రీ భగవానువాచ:—

సుదుర్దర్శ మిదం రూపం దృష్టవా నసి యన్మమ
దేవా అప్యస్య రూపస్య నిత్యం దర్శన కాంక్షిణః॥ 52

శ్రీకృష్ణభగవానుం డిట్లనియె:—

నీవు చూచిన నారూపు, నిక్కువముగ,
దుర్లభముసుమ్మ్మి, పరులకు దుర్లభమ్మ్మి;
దీనిఁజూడంగ, నెప్పుడుఁ, దేవతలును
గోరుచుందురు, ఫల్గునా!, గోరుచుంద్రు.

తా:—శ్రీ కృష్ణుడిట్లు పలుకుచున్నాఁడు. ఫల్గునా! నీవు చూచిన నా యీ విశ్వ రూపమును జూచుట కడుదుర్లభము. దేవత లీ రూపమును జూడవలెనని యెప్పుడును గోరుచుందురు. (అనగా వారు చూడగోరి ప్రయాసము చెందుదురేగాని యది ఫలింపలేదని తాత్పర్యము)

నాహం వేదై ర్న తపసా న దానేన న చేజ్యయా
శక్య ఏవంవిధో ద్రష్టుం దృష్టవా నసి మాం యథా ॥ 53

కన్నులారంగ, నీ విట్లు గాంచినట్టి,
విశ్వరూపంబు దాలిచి వెలయు, నన్ను,
యజ్ఞ, దాన, తపోఽధ్యయనాదిక్రియల,
నన్యలెవ్వరు, గాంచ శక్యంబు గాదు.

తా:—నీవు కన్నులార జూచిన విశ్వరూపముచేత ప్రకాశించు నన్ను జూచుట సాధ్యముగాదు. వేదాధ్యయనముచే గాని, చాంద్రాయణాది వ్రతములచే గాని, గో భూ హిరణ్యాది దానములచేగాని, యజ్ఞములచేగాని అన్యులెవ్వరును నా యీ విశ్వరూపమును గాంచలేరు.

భక్త్యా త్వనన్యయా శక్య అహ మేవంవిధోఽర్జున
జ్ఞాతుం ద్రష్టుం చ తత్త్వేన ప్రవేష్టుం చ పరంతప॥ 54

విశ్వరూపము దాలిచి, వెలయు, నన్నుఁ
దెలిసి, కనుగొని, పొందంగఁ గలుగుటకును,
అన్యసక్తము గానట్టి, యచలమైన
భక్తియే, సాధనంబయిపరఁగుఁ, బార్థ !

తా:—అర్జునా ! ఈ ప్రకారమయిన నా రూపమును తెలిసికొనుటకు, చూచుటకు యథార్థముగా పొందుటకు ఏకాగ్రమయి, అన్యసక్తముగాని అచంచలమగు భక్తి యొక్కటియే ముఖ్యమగు సాధనము.

విశే:—ఈ గీతములవలన అనన్యమగు భక్తిచే భగవద్దర్శనము సాధ్యమని చెప్పబడినది. వేదములు, యజ్ఞములు, దానము, తపస్సు మున్నగునవన్నియు నిష్ప్రయోజనములనికాదు, భక్తిప్రధానములయిన వేదాధ్యయనాదులు ఉత్తమగతికి సాధనములను భావమును గ్రహింపవలయును.

మత్కర్మకృ న్మత్పరమో మద్భక్త స్సంగవర్జితః
నిర్వైర స్సర్వభూతేషు య స్స మా మేతి పాండవ॥ 55

ధరణి, సత్కార్యములను, నాకొఱకే చేసి,
నన్నె గతియని, సంగమ్ములన్ని వదలి,
సర్వప్రాణులయందు, వైషమ్య ముడిగి
యుండు, భక్తుండె, ననుఁబొందుఁ, బాండుపుత్ర!

తా:—ఓ అర్జునా! ఏ భక్తుడు సత్కార్యములను నాప్రీతికొఱ కాచరించునో, నేనే పరమగతియని నమ్మికొని, అన్ని సంసారబంధములను వదలి అన్ని భూతములయందును సమభావము వహించునో, అట్టి యుత్తముడు నన్నే పొందుచున్నాడు. భగవత్ప్రాప్తికి అనన్యమగు భక్తియే ముఖ్యసాధనమని వివరింపబడివది.

ఇతి శ్రీ భగవద్గీతా సూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం
యోగశాస్త్రే శ్రీకృష్ణార్జున సంవాదే
విశ్వరూపసందర్శన యోగోనామ
ఏకాదశోఽధ్యాయః.

ఇది ఉపనిషత్ రూపమును, బ్రహ్మవిద్యయును, యోగశాస్త్రమును,
శ్రీకృష్ణార్జున సంవాదమునను భగవద్గీతలలో
విశ్వరూప సందర్శన యోగమను
పదునొకండవ అధ్యాయము.

# శ్రీమద్భగవద్గీతా

## ద్వాదశోఽధ్యాయః

## భక్తియోగః.

**అర్జున ఉవాచ:—**

ఏవం సతతయుక్తా యే భక్తాస్త్వాం పర్యుపాసతే
యే చాప్యక్షర మవ్యక్తం తేషాం కే యోగవిత్తమాః॥ 1

**అరునుం డిట్లనియె:—**

సతము, నినుఁగూర్చి, సత్క-ర్మతతిని, భక్తి
సలుపుయోగుల ? లేక యక్షరుఁడవైన,
యింద్రియాతీతు, నిను, నుపాసించువార ?
వీరిలో, యోగమెఱిఁగిన వారలెవరు ?

**తా:**—అర్జునుఁడు శ్రీకృష్ణునితో నిట్లనుచున్నాఁడు.
'నీచే జెప్పబడినవిధముగా నిత్యయుక్తులై ఎల్లప్పుడు నిన్నుగూర్చి భక్తియోగముసలుపు యోగులా ? లేక అక్షరరూపుడవు అవ్యక్తుఁడవు నగు నిన్ను ఉపాసించువారా ? — ఈ రెండు తెగలవారిలో ఎవరు ఉత్తమమగు యోగము నెఱిఁగినవారలు ?

**విశే:**—ఇంతవఱకు చెప్పబడినదానినిబట్టి అక్షర పరబ్రహ్మోపాసనము లేదా సగుణైశ్వర్యోపాసనము నను రెండువిధములలో నేది శ్రేష్ఠమో తెలియగోరి ప్రశ్నించినా డరునుడు.

శ్రీ భగవానువాచ:—

మయ్యావేశ్య మనో యే మాం నిత్యయుక్తా ఉపాసతే
శ్రద్ధయా పరయోపేతా స్తే మే యుక్తతమా మతాః 2

శ్రీకృష్ణభగవానుం డిట్లనియె:—

"మనసు, నాయందుఁ, దిరముగా నునిచి, మఱియు
నుత్తమంబైన శ్రద్ధతో, యుక్తులగుచు
ననుఁ, నుపాసించు భక్తులు, నాకు మిగుల
సమ్మతమ్మైనవారలు, సవ్యసాచి !"

తా:—అర్జునునిప్రశ్నకు సమాధానమును శ్రీకృష్ణుఁ డిట్లు చెప్పుచున్నాఁడు :

'ఏ భక్తులు సతతయుక్తులై ఉత్కృష్టమగు శ్రద్ధతో గూడుకొని నాయందు స్థిరముగా మనసుననిల్పి ననున్నుపాసించువారును, నా విశ్వరూపమును ధ్యానించువారే నాకు మిక్కిలి సమ్మతమైనవారు.'

విశే:—అక్షరోపాసకులకంటె విశ్వరూపోపాసకులు శ్రేష్ఠులనుట భగవానునియాశయము గాకపోయినను, ఉత్తములగు ఉపాసకులనుగురించి వివరించుచున్నాడు. పూర్వాధ్యాయమున నుపదేశింపబడిన విశ్వరూపోపాసనతోగల సంబంధము విడువకుండుటకై యీ వాక్యము పలుకబడినది. ఇతర ఉపాసకులందఱికంటె విశ్వరూపోపాసకులు ఉత్తములు.

యేత్వక్షర మనిర్దేశ మవ్యక్తం పర్యుపాసతే
సర్వత్రగ మచిన్త్యంచ కూటస్థ మచలం ధ్రువమ్ ॥ 3

సన్నియ మ్యేన్ద్రియగ్రామం సర్వత్ర సమబుద్ధయః
తే ప్రాప్నువన్తి మా మేవ సర్వభూత హితేరతాః ॥ 4

పూర్తిగా, నెల్లయింద్రియములను, నోర్చి,
సర్వజీవులయందును, సమతగలిగి,
సర్వభూత హితమ్మున, సక్తియుంచి,
నిర్గుణుని, రూపరహితుని, నిఖిలగురుని,

ప్రకృతిలో, మదికినందక పరఁగువాని,
నచలు, నవ్యయు, నగ్రాహ్యు, నప్రమేయు,
నింద్రియాతీతు, ననుసుపాసించువారు
దప్పకుండఁగ, నన్నె, పొందంగఁగలరు.

తాత్పర్యము:— ఏభక్తులు సర్వకాలములయందు నిగ్రహింపబడిన యింద్రియములుగలవారై సర్వభూతములయందును సమభావముగలిగి సమబుద్ధి (శీతోష్ణాదులయందు) తో గూడి నిర్వచింపరాని, ఊహకందరాని వానిని, అప్రమేయుఁడు అచలుఁడయినట్టివానిని ఇంద్రియాతీతుఁడనగు నన్ను ఉపాసించు జ్ఞానులు నన్నే పొందుదురు. అనగా ముక్తిని పొందగలరని భావము.

విశేషము:—ఈ గీతములయందు అక్షరోపాసనా స్వరూపమును, దానిఫలమును వివరించి యున్నాడు. అక్షరోపాసకులు నాభావమునే పొందుదురని తెలిపెను.

క్లేశోఽధికతర స్తేషా మవ్యక్తాస క్త చేతసామ్
అవ్యక్తా హి గతి ర్దుఃఖం దేహవద్భి రవాప్యతే॥ 5

కాని, యివ్విధి నవ్యక్తుఁడైనవాని,
మదిని నిల్పుట, కష్టంబు మానవులకు;
పలువిధమ్ముల కష్టముల్ పడక పార్థ !
దేహులకు, బ్రహ్మనిష్ఠ, సిద్ధింపఁ గలదె !

తా:—కాని యీ విధముగా అవ్యక్తమగు బ్రహ్మమునందు మనస్సును లగ్నము చేయుట భక్తులకు చాల కష్టమయినపని. ఏలనందువా ? దేహమందభిమానము గలిగినమానవులకు వాక్కునకు మనస్సునకు అందరాని అక్షరపరబ్రహ్మోపాసనము పొందుట మిగులకష్టము.

విశే:—దేహాభిమానులగు మానవులకు వ్యక్తరూపమునందే బుద్ధికుదురును. అవ్యక్తమగు బ్రహ్మమునందు బుద్ధికుదురదు. అందుచే నట్టివారికి విశ్వరూపోపాసనము శ్రేయమని చెప్పబడినది. దేహాభిమానులకు దేహేంద్రియ మనోబుద్ధులతో సమానముగల వ్యక్తరూపములందే బుద్ధిలగ్నమగును. వానికి అతీతమై అవాఙ్మానసగోచరుడగు అవ్యక్త రూపమున బుద్ధికుదురదు. అవ్యక్తోపాసనము చేయజాలని వారికి విశ్వరూపోపాసనము యుక్తమని చెప్పబడినది.

యేతు సర్వాణి కర్మాణి మయి సన్న్యస్య మత్పరాః
అనన్యేనైవ యోగేన మాం ధ్యాయ_ంత ఉపాసతే॥ 6

తేషా మహం సముద్ధర్తా మృత్యుసంసారసాగరాత్
భవామి న చిరా త్పార్థ మయ్యావేశితచేతసామ్॥ 7

నన్నె గతిగాఁ దలంచి నా కన్నిపనులు
సతత మర్పించి, యన్య సంగతియె లేక,
ధ్యానయోగసమాధిచేతను, గిరీటి !
ననె యుపాసించి, నాయందె మనసునుంచు
వారలను, మృత్యురూప సంసారమనెడు
సాగరమునుండి, దాఁటింతు, సత్వరముగ.

తా:—'పార్థ ! సమస్తమగు కర్మలను సన్న్యసించి నేనే పరమగతియని తలచి ఇతర సంగతియెలేక, ధ్యానయోగ సమాధియందు నన్నే యుపాసించు వారలను ఈ మృత్యురూప సంసారమునుండి త్వరితముగ నేను ఉద్ధరింతును.'

విశే:—విశ్వరూపోపాసకుల కర్తవ్యమును ఫలమును వివరించుచున్నాఁడు. వీరు అక్షరోపాసకులకంటె భిన్నులని స్పష్టముచేయబడినది. రెండవ శ్లోకములో విశ్వరూపోపాసకులు ఉత్తములుగా చెప్పబడిన అట్టి ఉపాసకుల లక్షణము వివరించుటకు 'మయ్యావేశిత చేతసామ్' 'మయిసన్న్యస్య' అని ప్రయోగించి స్పష్టము చేసెను.

మయ్యేవ మన ఆధత్స్వ మయి బుద్ధిం నివేశయ
నివసిష్యసి మయ్యేవ అత ఊర్ధ్వం న సంశయః॥ 8

మనసు, నాయందె తిరముగా నునుతువేని,
ప్రీతితో, బుద్ధి, నాయందె పెట్టితేని,
పరమునందును గూడ, నో పాండుపుత్త్రి!
సందియములేదు, నాయందు, నుందు, వీవు.

తా:—ఓ అర్జునా! విశ్వరూపుడనయిన నాయందు నీమనసును స్థిరముగానుంచుము. నిశ్చయాత్మకమగు బుద్ధిని నాయందు నిలుపుము. ఈ శరీరమును విడచిన పిదప గూడ నిశ్చయముగ నాయందే నివాసము చేయగలవు. ఇందెట్టి సందేహమును లేదు.

విశే:—ఇందు అర్జునునకు కర్తవ్యమును బోధించెను, దేహులకు అవ్యక్తోపాసనము కష్టము. కావున అర్జునునకు విశ్వరూపోపాసనమునకే అర్హతగలదు గాని అక్షరరూపోపాసనకు లేదని సూచితము.

అథ చిత్తం సమాధాతుం నశక్నోషి మయి స్థిరమ్
అభ్యాసయోగేన తతో మా మిచ్ఛాప్తుం ధనంజయ॥

నేనుజెప్పినయట్లు, కుంతీకుమార,
మనసు, నాయందుఁ, దిరముగా ననుచుటకును
నీకు శక్యంబుగాదేని, నీవు నన్నుఁ
బొంద, నభ్యాసయోగమున్ బూను, పార్థ! 9

తా:—ఓ కుంతీకుమారా! నేను పైనచెప్పిన విధముగా నా విశ్వరూపమును ధ్యానించుటకు నాయందు స్థిరముగా నీ మనస్సు నిలుపజాలక పోయినచో నీవు అభ్యాసయోగముచే నా విశ్వరూపమును పొందుటకు ప్రారంభింపుము.

అభ్యాసేఽప్యసమర్థోఽసి మత్కర్మ పరమో భవ
మదర్థమపి కర్మాణి కుర్వన్ సిద్ధి మవాప్స్యసి॥ 10

దానికింజాలవని, నీవు, దలఁచి తేని,
కడఁగు, ననుగూర్చిచేసెడి కర్మమునకుఁ,
గూర్చి సత్కర్మములను, నాకొఱకుఁ జేయు
వాఁడవయ్యును, మోక్షమున్, బడయఁగలవు.

తా:—'అభ్యాసయోగము నాచరించుటకు గూడ నీకు శక్తిచాలనిచో నాప్రీతి కొఱకై కర్మలనాచరించుటకు పూనుకొనుము. ఈశ్వరప్రీతికై కర్మల నాచరించినను అభ్యాసయోగమునకు గావలసిన సిద్ధిని పొందగలవు.'

అథైతదప్యశక్తోఽసి కర్తుం మద్యోగ మాశ్రితః
సర్వకర్మ ఫలత్యాగం తతః కురు యతాత్మవాన్॥ 11

దానికిని జాలవై తేని, మానసమును,
నర్థి నాయందునుంచి, ననాశ్రయించి,
చంచలము మాని, ఫల్గునా ! సర్వకర్మ
ఫలములను, నీవు, నాకు, నర్పణమొనర్పు.

తా:—'అర్జునా ! నీవు దానికిని చాలకపోయినచో, కర్మయోగము నాశ్రయించి మనసును నాయందుంచి నన్నేయాశ్రయించి స్థిరబుద్ధితో కర్మల నాచరించుచు ఫలమును నా కర్పణము చేయుము.

విశే:—ఇంతవఱకు ముక్తిని పొందుటకు సోపానములుగ 5 సాధనములు వివరింప బడినవి. 1. కర్మానుష్ఠానము - ఫలత్యాగము 2. నిష్కామకర్మయోగము 3. అభ్యాసయోగము. 4. విశ్వరూపోపాసనము, 5. అక్షరోపాసనము. అర్జునునకు విశ్వరూపోపాసనమునే శ్రీకృష్ణుడు సూచించెను. గృహస్థులందఱికును పైయుపాసనము లన్నియు నాశ్రయింప దగినవి.

శ్రేయో హి జ్ఞాన మభ్యాసాత్ జ్ఞానా ద్ధ్యానం విశిష్యతే
ధ్యానా త్కర్మఫలత్యాగ స్త్యాగా చ్ఛాన్తి రనన్తరమ్ ॥ 12

జ్ఞాన, మభ్యాసమునకంటెఁ, జాలమేలు;
జ్ఞానయోగమ్మ్మకంటె, ధ్యానమ్మ్మ, మేలు;
ధ్యానమునకంటె, ఫలపరిత్యాగరూప
యోగ, మిడుశాంతి, గాన సర్వోత్తమమ్మ్మ.

తా:—అభ్యాసయోగముకంటె జ్ఞానయోగము మేలు. జ్ఞానయోగముకంటె ధ్యాన యోగము శ్రేష్ఠము, దానికంటెనుగూడ ఫలపరిత్యాగము ఉత్తమోత్తమము. అట్టిత్యాగమువలన సంసారమునుండి, అజ్ఞానమునుండి శాంతి లభించును.

అద్వేష్టా సర్వభూతానాం మైత్రః కరుణ ఏవ చ
నిర్మమో నిరహఙ్కార స్సమదుఃఖసుఖః క్షమీ॥ 13
సంతుష్ట స్సతతం యోగీ యతాత్మా దృఢనిశ్చయః
మయ్యర్పితమనోబుద్ధి ర్యో మద్భక్త స్స మే ప్రియః ॥ 14

ప్రాణి మాత్రమ్మ్మనందు, వైరమ్మ్మ మూని,
సర్వభూత హితుండును, సదయుఁడగుచు
నేను, నాదిది, యను నభిమాన, మెడలి
సమముగఁ దలంచి, శోకహర్షముల మదిని
క్షమయుఁ, దృప్తియు, జ్ఞానయోగమునుగలిగి,
సంశయమ్మ్మను, జిత్తచాంచల్య ముడిగి,
స్వాంతమును, బుద్ధి, నాకు నర్పణముచేసి,
వెలయు, నా భక్తుఁ, డెంతయుఁ బ్రియుడు, నాకు.

తా:—ప్రాణు లన్నిటికి హితుడయి, దయతో, మమతలేక, సంతోషము, దుఃఖము సమముగ, క్షమ, తృప్తిగలిగి, చిత్తము నిశ్చలముగ అంతఃకరణము భగవత్పరము చేసిన భక్తుడు నాకు ప్రియుడు.

యస్మా న్నోద్విజతే లోకో లోకా న్నోద్విజతే చ యః
హర్షామర్ష భయోద్వేగై ర్ముక్తో య స్సచ మే ప్రియః॥ 15

పరులకెవ్వరికిని, దాను భయముపడక,
భీతిహర్షాగ్రహమ్ముల వికృతింగనక,
వెలయు నాభక్తుఁ, డెంతయుఁ బ్రియుఁడు, నాకు.

తా:—'తనవలన నితరులెవ్వరికిని భయము గలుగనీయక, ఇతరులెవ్వరినిజూచి తాను భయపడక, సంతోషము, భయము, ఆగ్రహము, ఉద్రేకము మున్నగు గుణములచే వికారమునుబొందని సన్న్యాసులుగ నే భక్తులుంచురో వారు నాకు మిక్కిలి ఇష్టులు.'

విశే:—ఇంతవఱకును అర్జునునకు కర్మఫలత్యాగమునే కర్తవ్యముగ సూచించినాడు. ఇదిమొదలు అక్షరోపాసకులగు పరివ్రాజకుల లక్షణములను వివరించుచున్నాఁడు.

అనపేక్ష శ్శుచి ర్దక్ష ఉదాసీనో గతవ్యథః
సర్వారమ్భపరిత్యాగీ యో మద్భక్త స్స మే ప్రియః॥ 16

ఒక్కకోరికయును, మదికెక్కనీక,
పక్షపాతము, భయమును, బారఁదోలి,
పూతమతియయి, సమయ విస్ఫూర్తిగలిగి,
వెలయు, నాభక్తుఁ, డెంతయుఁ బ్రియుఁడు నాకు.

తా:—'విషయసంబంధములగు నే కోరికయులేనివాడును, శుచియైనవాడును, సమర్థుఁడును, మిత్రులయందును విరోధులయందును సమముగ ఉదాసీనతను జూపువాడును, భయములేనివాడును, సకలకర్మలను త్యజించినవాడునగు భక్తుఁడు నాకు చాలప్రీతిని గలిగించును.'

యో న హృష్యతి న ద్వేష్టి న శోచతి న కాంక్షతి
శుభాశుభపరిత్యాగీ భక్తిమాన్ యస్స మే ప్రియః॥ 17

సంతసము లేక, మఱియు, ద్వేషమ్ము లేక,
కాంక్షలెవ్వియు లేక, దుఃఖమ్ము లేక,
పాపపుణ్యఫలంబులఁ బట్టువడక,
వెలయు, నాభక్తుఁ, డెంతయుఁ బ్రియుఁడు, నాకు,

తా:—ఇష్టమయినవి లభించిన సంతోషమును, లభింపకపోయిన ద్వేషమును ఎవరు చెందకయుందురో, విచారము నెరుగకుందురో, పాపపుణ్యఫలములచే బాధ నొందని స్వభావముగలవారో, అటువంటి భక్తులు నాకు మిక్కిలి యిష్టులు.

సమశ్శత్రౌ చ మిత్రే చ తథా మానావమానయోః
శీతోష్ణసుఖదుఃఖేషు సమ స్సంగవివర్జితః॥ 18
తుల్యనిన్దా స్తుతి ర్మౌనీ సంతుష్టో యేన కేనచిత్
అనికేతః స్థిరమతి ర్భక్తిమాఁ మే ప్రియో నరః॥ 19

శత్రువందును, మఱియును మిత్రునందు,
మానమందును, మఱి యవమానమందు,
శైత్యమందును, మఱియు నుష్ణమ్మునందుఁ,
గలుగు దుఃఖమ్మునందు, సుకమ్మునందు,
దూషణములందు, మఱియును, స్తుతులయందు,
సమతచే నొప్పి స్థిరనివాసమ్ము లేక,
దృఢమతి యెసంగి, మౌనియున్, దృప్తుఁడగుచు,
వెలయు నా భక్తుఁ డెంతయుఁ బ్రియుఁడు నాకు.

తా:—మిత్రుని యందును, శత్రువునందు, మానావమానములయందు, శీతోష్ణముల యందు, నిందయందు స్తుతియందుగూడ నొకేరీతి మెలగువాడును, సమాన భావముగలవాడును, విషయాసక్తి లేనివాడును, అల్పసంతోషియు, స్థిర నివాసములేనివాడును, పరమార్థవిషయమున స్థిరచిత్తము గలవాడును అగు భక్తుడు నాకు ఇష్టుడై యొప్పును.

యేతుధర్మ్యామృత మిదం యథో క్తం పర్యుపాసతే
శ్రద్ధధానా మత్పరమా భక్తాస్తేఽతీవ మే ప్రియాః॥ 20

నన్నె, పరమపదంబనియెన్ని, దీని
సారధర్మామృతమున్ను, శ్రద్ధతోడ,
నేనుఁ జెప్పినయట్లు, సేవింపఁ గలిగి
వెలయు, నాభక్తు, లెంతయుఁ బ్రియులు, నాకు.

తా:—ధర్మమనెడి యమృతమునకు సారమగు నాయీబోధను ఎవరు శ్రద్ధతో విని నేనే పరమపదమనియెంచి నేను చెప్పిన విధముగ సేవింతురో అట్టిభక్తులే నా కెంతో ప్రీయము గలిగింతురు.

ఇతి శ్రీభగవద్గీతా సూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం
యోగశాస్త్రే శ్రీకృష్ణార్జున సంవాదే
భక్తి యో గో నా మ
ద్వాదశోఽధ్యాయః.

ఇది ఉపనిషద్రూపమును బ్రహ్మవిద్యయును, యోగశాస్త్రమును,
శ్రీకృష్ణార్జున సంవాదమును నను భగవద్గీతలలో
భక్తియోగమను పండ్రెండవ అధ్యాయము.

# శ్రీ మద్భగవద్గీతా

## త్రయోదశోఽధ్యాయః.

## క్షేత్రక్షేత్రజ్ఞవిభాగయోగః

అర్జున ఉవాచ:—

ప్రకృతిం పురుషంచైవ క్షేత్రం క్షేత్రజ్ఞ మేవచ
ఏత ద్వేదితు మిచ్ఛామి జ్ఞానం జ్ఞేయంచ కేశవ!॥ 1

అరుసుం డిటనియె:—

ప్రకృతి యన నెద్ది?, పురుషుఁడన్ వాఁడెవండు?,
ఎద్దిక్షేత్రమున్న? క్షేత్రజ్ఞుఁ డెవఁడు? మఱియు
జానమున్ జ్ఞేయమన నెవ్వి? వీనినెల్లఁ
దెలియఁగోరితి, విరివిగాఁ దెలుపు, కృష్ణ!

అర్జును డిట్లనియె:—

తా:—'కేశవా! ప్రకృతియన నేదియో పురుషుడెవడో, క్షేత్రమన నేమియో క్షేత్రజ్ఞుడని యెవరిని చెప్పుదురో, జ్ఞానము, జ్ఞేయమన నేమియో వీని నన్నిటిని తెలియగోరితిని. వివరముగాదెలుప ప్రారింఛుచున్నాను.'

శ్రీభగవానువాచ:—

ఇదం శరీరం కౌన్తేయ ! క్షేత్ర మిత్యభిధీయతే
ఏత ద్యో వేత్తి తం ప్రాహుః క్షేత్రజ్ఞ ఇతి తద్విధః॥ 2

శ్రీకృష్ణభగవానుం డిట్లనియె:—

దేహమును, క్షేత్రమండ్రు, కుంతీకుమార !
దేహమందుండి, దేహమున్ దెలియువాని,
ధరణి సాధారణముగ, క్షేత్రజ్ఞుఁడండ్రు,
తథ్య మెఱిఁగినవారలు, తత్త్వవిదులు.

తా:—కుంతీకుమార ! మనకు కానవచ్చు యీ దేహమును క్షేత్రమందురు. ఈ శరీరమును స్వాభావిక మగునట్టిగాని, ఉపదేశసంబంధమగునట్టి గాని జ్ఞానముచే దేహము తనకంటె వేఱయినదని తెలిసికొనగలిగినవానిని క్షేత్రజ్ఞుడని తత్త్వము నెఱిగినవారు (క్షేత్ర క్షేత్రజ్ఞవిభాగము నెఱిగినవారు) పలుకుదురు.'

క్షేత్రజ్ఞం చాపి మాం విది సర్వక్షేత్రేషు భారత
క్షేత్రక్షేత్రజ్ఞయో ర్జ్ఞానం యత్తత్ జ్ఞానం మతంమమ॥ 3

ఎల్ల దేహమ్ములందుండి, తెల్లముగను,
నన్ను నెఱుఁగుదు, క్షేత్రజ్ఞుఁ డనఁగ నేనె,
క్షేత్రక్షేత్రజ్ఞులను, విమర్శించి తెలుపు
దానినే, జ్ఞానమని నేను దలఁతుఁ బార్థ !

తా:—ఓ అర్జునా ! అన్ని ప్రాణికోటుల శరీరమందుండు క్షేత్రజ్ఞుడను నేనే. పై శ్లోకమున దెలుపబడిన క్షేత్రక్షేత్రజ్ఞుల విభాగ జ్ఞానమునే నాకు సమ్మతమగు జ్ఞానముగ నెఱుగుము.

తత్క్షేత్రం యచ్చ యాదృక్చ యద్వికారి యత శ్చ యత్
స చ యో య త్ప్రభావశ్చ తత్సమా సేన మే శృణు ॥ 4

పార్థ ! క్షేత్రమ్మ్ము, దాని స్వభావగుణము,
దాని వికృతులు, దాని యుత్పత్తి, దెలిపి,
పిదప, క్షేత్రజ్ఞునిన్, మఱి, వీనికిఁగల
శక్తులను, దెల్పెదను, నీకు, సంగ్రహముగ.

తా:—అర్జునా ! క్షేత్రమును గుఱించియు, దాని స్వభావమును గూర్చియు, అది యెట్టి వికారములను జెందునో, చాని యుత్పత్తికిగల కారణములను దెలిపిన పిమ్మట క్షేత్రజ్ఞుని గూర్చియు, నా క్షేత్రజ్ఞుని శక్తి ప్రభావముల గూర్చియు సంగ్రహముగ నీకు దెలిపెదను. వినుము.

ఋషిభి ర్బహుధా గీతం ఛన్దోభి ర్వివిధైః పృథక్
బ్రహ్మసూత్ర పదై శ్చైవ హేతుమద్భి ర్వినిశ్చితైః ॥ 5

బహుగతుల, నిద్ది, ఋషులచేఁ బలుకఁబడియె,
వేదములచేత, నిద్దియే, వేఱు, వేఱు,
రీతులం, దింపుమీఱఁ, గీర్తింపఁబడియె,
యుక్తితో, బ్రహ్మసూత్రముల్, వ్యక్తపఱిచె.

తా:—ఈ క్షేత్ర క్షేత్రజ్ఞవిభాగము ఋషులచే బహువిధములుగ పలుకబడినది. ఇదియే వేదములచే వేఱువేఱు రీతులుగ గీర్తింపబడినది. బ్రహ్మసూత్రములు దీనిని యుక్తి యుక్తముగా, నిస్సంశయముగా వివరించినవి.

విశే:—ఈ క్షేత్ర క్షేత్రజ్ఞ విభాగము శ్రీకృష్ణుని స్వకపోల కల్పితముగాదు. శ్రుతిస్మృతిమీమాంసా శాస్త్రము లాధారముగా ప్రమాణముగలదానిని శ్రీకృష్ణుడు వివరించుచున్నాడు.

మహాభూతా న్యహంకారో బుద్ధి రవ్యక్త మేవ చ
ఇన్ద్రియాణి దశైకం చ పంచ చేన్ద్రియ గోచరాః॥ 6
ఇచ్ఛా ద్వేష స్సుఖం దుఃఖం సంఘాత శ్చేతనాధృతిః
ఏతత్ క్షేత్రం సమాసేన సవికార ముదాహృతమ్॥ 7

భూతములు, నహంకారమ్మ, బుద్ధి, ప్రకృతి
యెంతయును, సూక్ష్మరూపమ్మ లింద్రియములు
వెలసియుండెడు, శబ్దాదివిషయములును,
ఇచ్ఛ, ద్వేషమ్మ, స్థూలదేహింద్రియములు,
మఱియు సుఖమును, దుఃఖమ్మ, మఱియు ధృతియు
వీనియందుండి, కలిగెడు, వికృతులెల్ల,
క్షేత్రమని, సంగ్రహమ్మగాఁ, జెప్పఁబడియె. 6-7

శా:—క్షేత్రస్వరూపమును సంగ్రహముగా వివరించుచున్నాఁడు:
పంచభూతములును, అహంకారము, బుద్ధి, ప్రకృతి, సూక్ష్మరూపమునను౦డు
ఇంద్రియములు, శబ్దాదివిషయములు, ఇచ్ఛ, ద్వేషము, స్థూలములగు
దేహేంద్రియములు, సుఖదుఃఖములు ధృతి- వీనినుండి కలిగెడు వికారములు
కలిగిన శరీరమునే క్షేత్రమని చెప్పుదురు.

అమానిత్వ మదమ్భిత్వ మహింసా క్షాన్తి రార్జవమ్
ఆచార్యోపాసనం శౌచం స్థైర్య మాత్మవినిగ్రహః॥ 8

క్షమయు, మఱియు నిగర్వమున్, సరళతయును
నిరభిమానము, మానస నిగ్రహమ్ము,
నిర్మలతయు, నహింసయు, నిశ్చయమును
మించుభక్తిని, గురుని సేవించుటయును.

తా:—ఆత్మస్తుతి లేకుండుట, గర్వములేకుండుట, సరళమగు స్వభావముగలిగి యుండుట, ఓర్పుగలిగియుండుట, కుటిలతలేకుండ నిర్మలమగు మనస్సుగలిగి యుండుట (మాలిన్యమును శరీరమునకు సంబంధించిన దానిని స్నానాదుల చేతను, మనసునందలి మాలిన్యమును చేరనీయకుండుటచేతను) తొలగించు కొనవలెను. మోక్షమును పొందవలెనను స్థిరమగు భావమును కలిగియుండ వలయును.

ఇన్ద్రియార్థేషు వైరాగ్య మనహంకార ఏవచ
జన్మమృత్యుజరావ్యాధి దుఃఖదోషానుదర్శనమ్॥ 9

విషయములయందు, రాగమున్ వీడియుంట
లేశమైన, యహంకృతి లేకయుంట,
తుచ్ఛములు, జన్మ, మృతి, జరాదుఃఖములని
తలఁచి, తలఁచి, మనంబునఁ, దెలియుచుంట.

తా:—శబ్దాది విషయములయందు వైరాగ్యభావమును గలిగియుండుట, లేశమైనను అహంకారభావము లేకయుండుట, పుట్టుట,చచ్చుట, ముసలితనము, దుఃఖము మున్నగునవి తుచ్ఛములని తెలిసికొని మనసును అనిష్టముగనుంచుట ముఖ్యము.

అస క్తి రనభిష్వఙ్గః పుత్రదారగృహాదిషు
నిత్యఞ్చ సమచిత్తత్వ మిష్టానిష్టోపపత్తిషు ॥ 10

ఆలయ, సతీసుతులయందు, నాస్థలేమి,
నెమ్మనమ్మున, విషయరాగమ్ము లేమి,
ఇష్టమేనియు, మఱియు నయిష్టమేని,
యెదవినప్పుడు, సమబుద్ధి చెదరిపోమి.

తా:—ఇల్లు, భార్య, పుత్రులు మున్నగు ప్రపంచవ్యవహార విషయములయం దాస్థ లేకుండుట, మనస్సున విషయములయందు ఆసక్తిలేకపోవుట, ఇష్టము గలిగినపుడును, అయిష్టము గలిగినపుడును సమమగు భావము (సంతోషముగాని విచారముగాని లేనిస్థితి) కలిగియుండుటయు ముఖ్యమయినవి.

మయి చానన్యయోగేన భక్తి రవ్యభిచారిణీ
వివిక్తదేశసేవిత్వ మరతి ర్జనసంసది ॥ 11

జనసమూహమ్ములో, రాగ మెనయకుంట,
నన్నెగతియని, యన్యమ్ము నెన్నకుంట,
నిశ్చలంబగు భక్తిచే, నెగడుచుంట,
విజనసీమను, నన్ను సేవించుచుంట.

తా:— సంస్కారములేక జ్ఞానశూన్యులగు పామరుల సమూహములో దిరుగకుండుట, ఈశ్వరుడగు నాయందు నిశ్చలమగు భావముతో నన్నెగతియని నమ్మికొని యుండుట, విజనమగు ప్రదేశమున నన్నుగొలుచుటయు ముఖ్యము.

అధ్యాత్మజ్ఞాననిత్యత్వం తత్త్వజ్ఞానార్థదర్శనమ్
ఏతత్ జ్ఞాన మితి ప్రోక్త మజ్ఞానం యదతోఽన్యథా॥ 12

ఆత్మతత్త్వమె, యెల్లప్పు డరయుచుంట,
జ్ఞానఫలమగునట్టి మోక్షమ్మునందె,
ప్రీతితో, దృష్టి నెప్పుడున్ బెట్టియుంట,
జ్ఞానమగు, నన్యమెల్ల, నజ్ఞానమగును.

తా:—ఎల్లప్పుడు ఆత్మవిషయకమగు జ్ఞానమును తెలిసికొనుటకై యత్నించుట, మోక్షమునందే దృష్టియుంచి జ్ఞానమునుసంపాదించుటయు జ్ఞానసాధనములని చెప్పబడుచున్నవి. పై చెప్పినవానికి భిన్నమగునవి యన్నియు అజ్ఞానమని చెప్పబడును.

విశే:—పురుషార్థమునకు క్షేత్రక్షేత్రజ్ఞ విభాగజ్ఞానము ముఖ్యమని తెలిపి, ఆ జ్ఞానమును పొందుట కిరువది సాధనములు వివరింపబడినవి. ఈ గుణము లలవరచుకొన్నవాడు త్వరలో మోక్షమును బొందును. లేనివాడు జననమరణ రూపమగు సంసారమున సోలలాడును.

జ్ఞేయం యత్త త్ప్రవక్ష్యామి యద్ జ్ఞాత్వాఽమృత మశ్నుతే
అనాదిమ త్పరం బ్రహ్మ నసత్తన్నాఽస దుచ్యతే॥ 13

జ్ఞేయమునుగూర్చి, వినుమింక, జ్ఞేయమనఁగ,
దెలియఁదగినది, దేనిని దెలియ ముక్తి
యబ్బు, నా బ్రహ్మమే జ్ఞేయ, మది యనాది,
భావము, నభావమును, నది పడయకుండు.

తా:—దేనిని తెలిసికొనినందువలన మోక్షముగలుగునో ఆ జిజ్ఞాస్యమగుదానిని తెలుపుచున్నాను వినుము. ఉత్పత్తియేదో తెలియబడని యాబ్రహ్మమే జ్ఞేయము. ఆ పరబ్రహ్మము సత్తనియు, అసత్తనియుగూడ చెప్పబడదు.'

విశే:—అవశ్యము తెలియదగు వస్తువొకటి గలదనియు, అది సదసద్విలక్షణము ఉత్పత్తి రహితమగు పరబ్రహ్మమనియు, దానిని తెలిసికొనినచో జననమరణ రూపమగు సంసారమునుండి ముక్తిగలుగుననియు భావము.

సర్వతః పాణిపాదం తత్సర్వతోఒక్షి శిరోముఖమ్
సర్వత శ్శ్రుతిమల్లోకే సర్వ మావృత్య తిష్ఠతి ॥ 14

అంతటను, బాణిపాదమ్మ్ము, లన్ని యెడల,
నేత్ర శీర్ష ముఖమ్మ్ములు, శ్రోత్రములును,
గల్గి, యా బ్రహ్మవస్తువు, గదలకుండ,
సర్వలోకమ్మ్ములందును, బర్వియుండు.

తా:— ఆ బ్రహ్మవస్తువు లోకమం దంతటను కాలుచేతులు కలదియు, అంతటను నేత్రములు శిరస్సుకలదియు, అంతట శ్రోత్రములు (చెవ్వలు) కలదియునై సర్వప్రపంచమున వ్యాపించియుండును.

సర్వేన్ద్రియ గుణాభాసం సర్వేన్ద్రియ వివర్జితమ్
అసక్తం సర్వభృచ్చైవ నిర్గుణం గుణభోక్తృచ ॥ 15

ఇంద్రియమ్ములు లేకయే, యింద్రియమ్ము
లున్నయ, ట్లగి, గావించుచుండుఁ బనుల,
నన్నిటిని భరియించుఁ, దా నంటకుండ
నగుణియయ్యును గుణముల ననుభవించు.

తా:—జ్ఞానేంద్రియముల యొక్కయు, కర్మేంద్రియముల యొక్కయు గుణములచే బ్రకాశించుచుండును గాని అది సర్వేంద్రియ వివర్జితము, దేని నంటకుండ గనే సర్వమును భరించును. గుణములతో (సత్త్వరజస్తమోగుణములు) గూడి యుండకయే ఆ గుణముల కార్యములగు సుఖదుఃఖములకు మోహమునకు సాక్షియగును.

బహిరన్తశ్చ భూతానా మచరం చర మేవచ
సూక్ష్మత్వా త్తదవిజ్ఞేయం దూరస్థం చా న్తికేచ తత్॥ 16

జంగమస్థావరాత్మక జగమునందుఁ,
బ్రాణులకు, లోన, వెలుపలఁ బర్వియుండు,
సూక్ష్మమగుటనుఁ, జూడ్కి-కి సోకకుండుఁ,
బ్రాజ్ఞునకు, నంది, యజ్ఞున, కందకుండు.

తా:—"ఆ పరబ్రహ్మరూపము చరాచర రూపమగు యీ ప్రపంచమున ప్రాణులన్నింటికిని లోపలను, వెలుపలను వ్యాపించియుండును. సూక్ష్మరూపమున నుండుటచే గోచరముగాదు. విద్వాంసులయిన వారి కది స్వస్వరూపముగ దెలియును. అజ్ఞానులయినవారు దానిరూపమును దెలిసికొనఁ జాలరు."

అవిభక్తంచభూతేషు విభక్తమివ చ స్థితమ్
భూతభర్తృ చ తద్జ్ఞేయం గ్రసిష్ణు ప్రభవిష్ణు చ॥ 17

సర్వభూతముల్లలందునుఁ, బర్వియుండి,
భిన్నముగఁ దోఁచుచుండు, నభిన్నమయ్యు,
నంటక, సృజించు, బెంచు, భూతాళినెల్ల,
నెఱుఁగఁదగిన, పరబ్రహ్మమిదియె సుమ్ము.

తా:—ఆ పరబ్రహ్మము సర్వభూతములందును వ్యాపించియుండియు, అంటనట్లుగ నుండి భిన్నముగా నుండియు అభిన్నముగ దోచును. అన్నిభూతములను సృష్టికాలమున బుట్టించుచు, స్థితికాలమున బెంచుచు, ప్రళయకాలమున నశింపజేయు స్వభావముగలదియై యొప్పును. పరబ్రహ్మయొక్క యీ రూపము తెలియదగియున్నది.

జ్యోతిషామపి తజ్జ్యోతి స్తమసః పరముచ్య తే
జ్ఞానం జ్ఞేయం జ్ఞానగమ్యం హృది సర్వస్య నిష్ఠితమ్॥ 18

జ్యోతులకు, జ్యోతి నొసఁగెడు జ్యోతి, యిద్ది,
స్వచ్ఛమైనట్టి జ్ఞానమై, పరగునిద్ది
అఖిల హృదయస్థితంబయి, యలరు నిద్ది,
తెలియఁదగిన, పరబ్రహ్మ తేజ, మిద్ది.

తా:—ముఖ్యముగా తెలిసికొనదగిన ఆ పరబ్రహ్మయొక్క తేజము జ్యోతుల కన్నిటికి జ్యోతియైనది (సూర్యుడు మొదలుగాగల జ్యోతులన్నిటికి ప్రకాశమునిచ్చునదని భావము) అదిజ్ఞానము (ఇరువది గుణములచే చెప్పబడిన జ్ఞానము) జ్ఞేయము (జిజ్ఞాస్య మని తెలుపబడిన బ్రహ్మము) జ్ఞానఫలముగా చెప్పబడిన పరబ్రహ్మము (జ్ఞానగమ్యము) ఈ మూడును అన్ని ప్రాణముల హృదయమునందును విశేషభావముచే దెలియబడును.

ఇతి క్షేత్రం తథా జ్ఞానం జ్ఞేయం చో క్తం సమాసతః
మద్భ క్త ఏత ద్విజ్ఞాయ మద్భావా యోపపద్యతే॥ 19

క్షేత్రమును, జ్ఞానమును, మఱి, జ్ఞేయ, మిట్లు
చెప్పినాఁడను, నీకు, సంక్షేపముగను;
దీని, నా భక్తుఁడగువాఁడు, దెలిసికొనును;
అర్జునా ! నన్నుఁ బొందంగ నర్హుఁడగును.

తా:—అర్జునా ! ఈలాగున క్షేత్రమును (మహాభూతములు మొదలుగ ధృతివఱకు గలిగిన ముప్పదియొక్క వస్తువుల సముదాయమగు శరీరమును) జ్ఞానమును (ఇరువది గుణములచే నొప్పుదానిని) జ్ఞేయము (నిర్వికారమగు పరబ్రహ్మరూపమును) సంగ్రహముగా నీకు దెలిపితిని. నా భక్తులు ఈ విషయమును తెలిసికొని పరమాత్మ జ్ఞానముచే మోక్షమును పొందుదురు.

ప్రకృతి పురుషం చైవ విద్ధ్యనాదీ ఉభా వపి
వికారాం శ్చ గుణాంశ్చైవ విద్ధి ప్రకృతిసమ్భవాన్ ॥ 20

ప్రకృతియును, బురుషుఁడన, నివి పార్థ ! వినుము,
నిత్యములు రెండునుంగూడ, సత్యముగను,
ప్రబకృతిచేతనె, గుణవికారమ్ములెల్ల
సంభవించుచునుండును, సవ్యసాచి !

తా:— పార్థ ! ప్రకృతియు పురుషుడు నను నీ రెండునుగూడ నిత్యములు. ఈ రెండును ఆది తెలియబడనివే. బుద్ధి మొదలు దేహేంద్రియముల వరకుఁగల వికారములును, గుణములు (సుఖదుఃఖ మోహరూపములు) ప్రకృతిచే గలుగునవియే.' ఈశ్వరుని మాయాశక్తివలన గలుగునవియే యని భావము.

విశే:—ప్రకృతి పరాప్రకృతి, అపరాప్రకృతి యని రెండువిధములు. పంచభూతములతో నొప్పునది అపరాప్రకృతి - జీవభూతమయినది పరాప్రకృతి.

కార్యకారణకర్తృత్వే హేతుః ప్రకృతి రుచ్యతే
పురుష స్సుఖ దుఃఖానాం భోక్తృత్వే హేతు రుచ్యతే ॥ 21

అర్జునా ! విను, దేహేంద్రియముల కెల్లఁ,
ప్రబకృతియే, కారణంబయి బరఁగు, గాని,
సుఖముదుఃఖమ్ము ననుభవించుటకు, నెన్న,
జీవుఁడే కారణంబని, చెప్పుచుంద్రు.

తా:—"అర్జునా ! దేహేంద్రియములు పుట్టుకకు ప్రకృతియే (ఎనిమిదివిధములయిన అపరాప్రకృతి) కారణము, అయినను సుఖదుఃఖాదులు కలుగుటకు పురుషుడు (పరాప్రకృతి) కారణమని చెప్పుదురు."

విశే:—కొందఱు కర్తృత్వ భోక్తృత్వములును, సుఖదుఃఖాది వికారములును ఆత్మ ధర్మములని చెప్పుదురు. మఱికొందరు భోక్తృత్వమాత్రమే యాత్మ ధర్మమని చెప్పుదురు. కాని ఈ రెండును ప్రకృతిధర్మములని చెప్పుటచే ఆత్మ నిర్వికారమయినదని గ్రహింపదగును.

పురుషః ప్రకృతి స్థో హి భుంక్తే ప్రకృతిజాన్ గుణాన్
కారణం గుణసంగోఽస్య సదసద్యోని జన్మసు ॥ 22

ప్రకృతిలోనుండు జీవుండు, ప్రకృతివలన
జనన మొందెడి, గుణముల, ననుభవించుఁ,
గాన, నాగుణసక్తియే కారణంబు,
మంచివియు, జెడ్డవైన, జన్మముల్లకును.

తా:—జీవుఁడు ప్రకృతి వికారరూపమగు దేహమును అజ్ఞానముచే దన స్వరూప ముగా దలఁచి ప్రకృతివలన బుట్టిన సుఖదుఃఖ మోహరూపము లయిన గుణములను పొందుచున్నాడు. ఈ యభినివేశము దేవయోనులయందు, పశుయోనులయందు, మనుష్యయోనులయందు పుట్టుటకు కారణమగుచున్నది.

ఉపద్రష్టాఽనుమన్తా చ భర్తా భోక్తా మహేశ్వరః
పరమాత్మేతి చాప్యుక్తో దేహేఽస్మిన్ పురుషః పరః ॥ 23

దేహమందుండు జీవుండు, దేహమునకు
సాక్షియు, నియామకుండు, నీశ్వరుఁడు మతియు,
భోక్తయును, భర్తయును, గానఁ, బురుషు, నితని,
తనువునకుఁ బరమాత్మగాఁ, దలఁపవలయు.

తా:— ఈ శరీరమునందుండు జీవుడు పరాపర ప్రకృతుల కతీతుడయి, దేహమునకు సాక్షియు, నియామకుడును, నీశ్వరుడును భోక్తయు సర్వనియామకుడు నయియుండి, పరమాత్మగా చెప్పబడుచున్నాడు.

య ఏనం వేత్తి పురుషం ప్రకృతిం చ గుణై స్సహ
సర్వథా వర్తమానోఒపి న స భూయోఒభిజాయతే ॥ 24

తనువులోఁ దనరారెడు దనను, నిట్లు,
వికృతులను బొందుచుండెడు, ప్రకృతి, నట్లు
తేట తెల్లంబుగా, మదిఁ దెలియునట్టి
మానవుఁడు, జన్మమెత్తఁడు మరలఁ, బార్థ.

తా:—పరాప్రకృతి రూపమగు జీవ వ్యవహారమును, అపరాప్రకృతితత్త్వమును సుఖదుఃఖాదిగుణములతో గూడిన దానిని పైనవివరించినట్లుగా తెలిసికొనిన భక్తుడు వర్తమానమున దేహమును ధరించియున్నప్పటికిని మఱల దేహమును పొందడు. అనగా మోక్షమును పొందును.

ధ్యానే నాఒత్మని పశ్యన్తి కేచి దాత్మాన మాత్మనా
అన్యే సాంఖ్యేన యోగేన కర్మయోగేణ చాపరే ॥ 25

ఆత్మచేతను, బరమాత్మ, నాత్మయందుఁ
గాంత్రు, కొందఱు, ధ్యానయోగమ్మచేతఁ,
గాంత్రు కొందఱు, జ్ఞానయోగమ్మచేతఁ,
గాంత్రు కొందఱు, కర్మయోగమ్మచేత.

తా:—'కొందఱు ధ్యానయోగముచేత ఆత్మచే ఆత్మయందు పరమాత్మనుగాంతురు. కొందఱు జ్ఞానయోగముచే తెలిసికొనుచున్నారు. మఱికొందఱు కర్మయోగముచే నాత్మను దెలిసికొనుచున్నారు.'

అన్యే త్వేవ మజానన్తః శ్రుత్వాఽన్యేభ్య ఉపాసతే
తేపి చాతితర న్త్యేవ మృత్యుం శ్రుతిపరాయణాఃII 26

ఇంక గొందఱు, పరమాత్మ్నని, నివ్విధములఁ
దెలియ, కన్యుల యుపదేశములను, బరమ
భక్తితో, శ్రద్ధతో, వింద్రు; వారుఁగూడ
మృత్యువు నతిక్రమింతురు, సత్యముగను.

తా:— ఇంక కొంతమంది యింతకుముందు చెప్పిన విధానములను తెలియనివారై సద్గురువుల యుపదేశములను విని దానియందలి భక్తిశ్రద్ధలతో ప్రమాణముగ గ్రహించి, యత్నించి, మృత్యువును దాటగలఁగుచున్నారు.

విశే!— పై మూడు గీతములలోను ఆత్మదర్శనమున కుపాయములు వివరింపబడినవి.

యావ త్సంజాయతే కించి త్సత్త్వం స్థావరజంగమమ్
క్షేత్రక్షేత్రజ్ఞ సంయోగా త్త ద్విద్ధి భరతర్షభII 27

జంగమ, స్థావరాత్మక జగతియందు,
బ్రభవమందుచునుండు నేవస్తువైనఁ;
బ్రకృతి పురుషులవలని, సంబంధమునఁనె,
కలిగెనని; ఫల్గునా ! నీవు, దెలియవలయు.

తా:— అర్జునా ! స్థావరజంగమరూపకమయిన యీ ప్రపంచమున నెంత అల్ప మయిన వస్తువయినను పరా పర ప్రకృతులయొక్క (ప్రకృతి పురుషుల సంబంధము) యన్యోన్య సంశ్లేషమువలననె గలిగెనని తెలిసికొనుము.

సమం సర్వేషు భూతేషు తిష్ఠన్తం పరమేశ్వరమ్
వినశ్య త్స్వవినశ్య న్తం యః పశ్యతి స పశ్యతి ॥ 28

సమముగా నుండి సర్వభూతములయందు,
నవి, నశించిన, దా, నాశ మందకుండు
వాఁడు, పరమేశ్వరుండని భావమందు,
జూచువాఁడె, నిజమ్ముగాఁ జూచువాడు.

తా:—అన్ని భూతములయంను సమముగా నుండియు, అవినశించినను నశింపకుండ నిశ్చయముగ నుండు పరమాత్మను చూచుచున్నాడో, వాడే సమ్యగ్దర్శనము గలవాడు.

సమం పశ్యఁ హి సర్వత్ర సమవస్థిత మీశ్వరమ్
నహినస్త్యాత్మనాఽ త్మానం తతో యాతి పరాంగతిమ్॥ 29

సమముగాఁ, బార్థ! సర్వభూతములయందు
నున్నవానిగఁ, బరమేశుఁగన్నవాడు,
సత్యమునుదప్పి, యాత్మను జంపికొనఁడు
కానఁ, బరమపదంబును గాంచఁగలడు.

తా:—పార్థ! సర్వభూతములయందును సమానముగా నున్నవానిగ బరమేశ్వరుని చూచినవాడు తన్నుతనచే హింసించు కొనడు. ఆకారణముచే ఉత్కృష్ట మగు ముక్తి ఫలమును పొందుచున్నాఁడు.

ప్రకృత్యైవచ కర్మాణి క్రియమాణాని సర్వశః
యః పశ్యతి తథాఽత్మాన మకర్తారం స పశ్యతి ॥ 30

కర్మములనెల్లఁ, బ్రకృతిచేఁ గలుగుఁగాని,
తానువానికిఁ, గర్తనుగా నటంచు,
ననువిధములచేఁ, దన యాత్మయందుఁ
జూచువాఁడె, నిజమ్ముగాఁ జూఁచువాఁడు.

తా:—"కర్మలన్నియు ప్రకృతిచే గలుగుచున్నవిగాని తానువానికి కర్తనుగానని అన్నివిధములచేతను నిర్వికార రూపమగు బ్రహ్మను ఎవడు తెలిసికొనునో వాడు సమ్యగ్దర్శనము గలవాడు."

యదా భూతపృథగ్భావ మేకస్థ మనుపశ్యతి
తత ఏవ చ విస్తారం బ్రహ్మసమ్పద్యతే తదా ॥ 31

వివిధ భూతాళిచేతను, వెలయు ప్రకృతి,
పురుషుతోనుండి, మఱియు, నా పురుషువలన,
విస్తరింపంగఁ బడునంచు, విశదముగను
గాంచునాతఁడు, బ్రహ్మమున్ గాంచుఁ, బార్థ !

తా:— వివిధములగు భూతములను స్వస్వరూపమగు నాత్మరూపమందున్న వానినిగా తెలిసికొనువారు సర్వవ్యాపకమగు బ్రహ్మయొక్క భావమును పొందుచున్నారు.

అనాదిత్వా న్నిర్గుణత్వా త్పరమాత్మాఽయ మవ్యయః
శరీరస్థోఽపి కౌన్తేయ నకరోతి నలిప్యతే ॥ 32

అవ్యయుఁ, డనాది నిర్గుణుం, డగుటవలనఁ,
పరమపురుషుఁడు, పరమాత్మ, ప్రకృతిరూప
కాయమందుండియునుగూడఁ, గర్మములను,
నాచరింపండు, ఫలముల నంటకుండు.

తా:— పరమపురుషుఁడు పరమాత్మస్వరూపమున శరీరమునందుండికూడ, అవ్యయుడు, అనాదిపురుషుడు, నిర్గుణుడు, నిర్వికారుడు నగుటచే కర్మలను తాను చేయడు. వానివలన గలుగు దోషము లాతని నంటుకొనవు.

యథా సర్వగతం సౌక్ష్మ్యా దాకాశం నోపలిప్యతే
సర్వత్రావస్థితో దేహే తథాఽఽత్మా నోపలిప్యతే ॥ 33

అంతటను బర్వియుండియు, నాకసంబు,
సూక్ష్మమగుటను, దేనిని సోఁకకుండు,
నట్టులే, పరమాత్మ, దేహమ్ములందు
నంతటను, బర్వియుండియు, నంటకుండు.

తా:—"అంతటను వ్యాపించియున్నప్పటికిని ఆకాశము సూక్ష్మరూపమున నుండుటచే దేనిని సోకకుండనుండును. అట్లే పరమాత్మకూడ అన్నిదేహములందుండియు శరీరము నంటియుండదు."

యథా ప్రకాశయ త్యేకః కృత్స్నం లోక మిమం రవిః
క్షేత్రం క్షేత్రీ తథా కృత్స్నం ప్రకాశయతి భారత॥ 34

ఏకసూర్యుఁడు, జగములనెల్ల, నెట్లు
వెలుఁగఁజేయునో, యట్టులే వెలుగఁజేయు,
దేహములనెల్ల, వానిలోఁ దేజరిల్లు,
శాశ్వతుండగు, నా పరమేశ్వరుండు.

తా:—"సూర్యుఁ డొక్కఁడే సర్వజగముల నెట్లుప్రకాశింపజేయునో ఆవిధముగానే పరమాత్మ, పరాపర ప్రకృతిద్వంద్వముతో గూడిన యీ శరీరమును ప్రకాశింపజేయుచున్నాఁడు."

విశే:—పై రెండు గీతములలోను ఆత్మయొక్క ఏకత్వము, నిర్వికారతయు దృష్టాంతములతో వివరింపబడినవి.

క్షేత్రక్షేత్రజ్ఞయో రేవ
మన్తరం జ్ఞానచక్షుషా
భూత ప్రకృతి మోక్షం చ
యే విదు ర్యాన్తి తే పరమ్॥ 35

స్పష్టపడునట్లు, తమ జ్ఞానదృష్టి, నిట్లు
ప్రకృతిపురుషుల భేదమున్, ప్రకృతినుండి
తొలఁగఁగలుగు నుపాయమున్, దెలియువారు
పరమపదమగు ముక్తినిఁ, బడయఁగలరు.

తా:—అర్జునా! ఈ విధముగా క్షేత్ర క్షేత్రజ్ఞుల విభాగమును (ప్రకృతిపురుషుల యొక్క లక్షణములను) ప్రకృతియొక్క మాయాశక్తినుండి తప్పించుకొనగలుగు నుపాయమును జ్ఞానదృష్టిచే తెలిసికొనగలుగువారు ముక్తిని పొందగలరు.

ఇతి శ్రీ భగవద్గీతా సూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం
యోగశాస్త్రే శ్రీ కృష్ణార్జున సంవాదే
క్షేత్రక్షేత్రజ్ఞ విభాగ యోగోనామ
త్ర యో ద శో ఽ ధ్యా యః.

ఇది ఉపనిషద్రూపమును, బ్రహ్మవిద్యయును, యోగశాస్త్రమును,
శ్రీ కృష్ణార్జున సంవాదమును నను భగవద్గీతలలో
క్షేత్ర క్షేత్రజ్ఞ విభాగయోగమను
పదమూడవ అధ్యాయము.

# శ్రీ మద్భగవద్గీతా

## చతుర్దశోఽధ్యాయః

## గుణత్రయవిభాగయోగః

శ్రీ భగవానువాచ:—

పరం భూయః ప్రవక్ష్యామి జ్ఞానానాం జ్ఞాన ముత్తమమ్
యద్జ్ఞాత్వా మునయ స్సర్వే పరాం సిద్ధి మితో గతాఃll 1

శ్రీ కృష్ణభగవానుం డిట్లనియె:—

దేనిగ్రహియించి, ఋషులెల్ల, దేహమెడలి,
యుత్తమంబగు మోక్షంబు నొందినారొ,
జ్ఞానములనెల్ల, నుత్తమజ్ఞాన మెదియొ,
దానిఁదెలిపెద, మరల, విస్తారముగను.

తా:—సమస్తమగు మునులును ఏజ్ఞానమును దెలిసికొని ఈదేహమును విడచినపిదప ఉత్కృష్టమగు మోక్షమును పొందిరో, అట్టిజ్ఞానములలోకెల్ల నుత్తమమయిన జ్ఞానమును మఱల చెప్పుచున్నాను వినుము.

ఇదం జ్ఞానముపాశ్రిత్య మమ సాధర్మ్య మాగతాః
సర్గేఽపి నోపజాయన్తే ప్రళయే నవ్యథన్తిచ ॥ 2

అమలమైనట్టి, యీజ్ఞాన మాశ్రయించి,
నన్నుఁబొందినవార, లెన్నండుఁగూడ,
సృష్టిలోపల, జన్మంబు నెత్తఁబోరు
ప్రళయమందును వారికి భయములేదు.

తా:—నేను చెప్పబోవు జ్ఞానమును ఆశ్రయించి నన్ను అనేకులు పొందిరి (సాధర్మ్యమును పొందిరి). అట్టివారు సృష్టిలో మరల జన్మము నెత్తరు. ప్రళయకాలమునందుగూడ వారి కెట్టివికారమును కలుగదు.

మమ యోనిర్మహద్బ్రహ్మ తస్మిన్గర్భం దధామ్యహమ్
సమ్భవ స్సర్వభూతానాం తతో భవతి భారత !॥ 3

గొప్పదై, నావశంబున నొప్పుచుండు
ప్రకృతియే, సృష్టి కెల్ల కారణముగాన
దాన నాయంశమిడఁగానె, దానివలన,
సర్వభూతంబు, లర్జునా ! సంభవిల్లు.

తా:—"త్రిగుణాత్మకమగు ప్రకృతి ఈశ్వరుని మాయారూపము. ఈసృష్టియంతటి కిని ప్రకృతియే కారణము. ఆ సృష్టినంతను గలిగించు బ్రహ్మపుట్టుకకు కారణమగు బీజమును ప్రకృతియందే ఉంచుచున్నాను. అట్లు నేను బ్రహ్మకు బీజమును ప్రకృతియందు నాటుటమూలముననే సమస్తభూతములును ఉత్పత్తిచెందుచున్నవి."

సర్వయోనిషు కౌన్తేయ మూర్తయ స్సమ్భవన్తి యాఃl
తాసాం బ్రహ్మ మహద్యోని రహం బీజప్రదః పితా ॥ 4

పుట్టుచుండు చరాచరభూతములకు,
గొప్పప్రకృతియే, తల్లియై యొప్పుచుండు,
నేను, వానికినెల్లఁ, గౌంతేయ ! వినుము
పుట్టుకనిచ్చు తండ్రియై, పొలుచుచుండు.

తా:—"కౌంతేయ ! పుట్టుచుండు చరాచరభూతములన్నిటికిని (దేవ పిత్ర పశు మనుష్య మృగాదులు) మాయాశక్తియగు ప్రకృతియే తల్లి.వాని యన్నిటికిని పుట్టుకనిచ్చు తండ్రిని నేను."

విశే:— పరమాత్మనగు నేను పరాపర ప్రకృతులద్వారా సకలప్రపంచమునకు ఉత్పత్తిస్థితిలయకారణముగాని వేఱుకాదు.

సత్త్వం రజ స్తమ ఇతి గుణాఃప్రకృతి సమ్భవాఃl
నిబధ్నన్తి మహాబాహో ! దేహే దేహిన మవ్యయమ్॥ 5

సత్త్వమనియెడు, మఱి, రజ, స్తమము లనెడు,
మూడు గుణములు, ప్రకృతిలోఁ బుట్టుచుండు;
దేహమున, నవ్యయుండగు దేహియైన,
యాత్మ, నవి, యరిగట్టెడునట్లు, తోచు.

తా:—"సత్వము, రజస్సు, తమము - అనెడు మూడుగుణములను ప్రకృతియందలి మాయవలన పుట్టుచున్నవి. శరీరమున అవ్యయమై యొప్పు ఆత్మను యీ మూడు గుణములను బంధించి మరలపుట్టుటకు కారణము లగుచున్నవి.

తత్ర సత్త్వం నిర్మలత్వా త్ప్రకాశక మనామయమ్
సుఖసంగేన బధ్నాతి జ్ఞానసంగేన చానఘ॥ 6

వానిలో, సత్త్వగుణ, మెన్న, స్ఫటికవలెను
విమలమును, నిరపాయమై, వెలుగుచుండు;
నదియె, సుఖమందు, జ్ఞానమ్మునందుఁగూడ
గతిని గలిగించి, దేహిని గట్టివేయు.

తా:—వానిలో (ఆ మూడుగుణములలో) సత్త్వగుణము స్ఫటికమువలె నిర్మలముగా ప్రకాశించుచు, ఉపద్రవములేనిదియై ఆత్మకు విషయభూతమగు సుఖమును, అంతఃకరణవృత్తిరూపమున జ్ఞానమును గలిగించి దేహిని అభిమానముతో గూడుకొనినవానినిగా జేయుచున్నది.

రజో రాగాత్మకం విద్ధి తృష్ణాసంగ సముద్భవమ్
త న్నిబధ్నాతి కౌన్తేయ కర్మసంగేన దేహినమ్॥ 7

విషయములయందు, నభిరుచి వెలయఁజేయు,
రాగరూపమ్మ, పార్థ! రజోగుణమ్మ;
గాన, దేహికి విషయరాగమ్మఁ గొలిపి,
కర్మమున సక్తిగలిగించి, కట్టివేయు.

తా:—"అర్జునా! రజోగుణము అనురాగమును స్వరూపముగా గలిగి, పొందబడని విషయమందలి తృష్ణను పొందిన వానియందలి ప్రీతియును గలిగించును. ఆ రజోగుణము దేహిని దృష్టాదృష్ట ఫలహేతువులగు కర్మలనాచరించుటలో బంధించివేయుచున్నది."

తమ స్త్వజ్ఞానజం విద్ధి మోహనం సర్వ దేహినామ్
ప్రమా దాలస్య నిద్రాభి స్త న్నిబధ్నాతి భారత॥ 8

పుట్టి యజ్ఞానమునను, దమోగుణమ్మ్ర
చేరి, యెల్లర మోహింపఁజేయుఁ; గాన
మాంద్యమున, నిద్రయందు, ప్రమాదమందు
గట్టిగా, నిది, దేహిని, గట్టివేయు.

తా :—తమోగుణము అజ్ఞానమువలన బుట్టి అన్నిప్రాణులకు మోహమును గలిగించు చున్నది. ఆ తమోగుణమువలన బుద్ధిమాంద్యము, ప్రమాదము, నిద్ర, ఆలస్యము అనునవి కలిగి దేహిని కట్టివేయుచున్నవి.

సత్త్వం సుఖే సంజయతి రజః కర్మణి భారత
జ్ఞాన మావృత్య తు తమః ప్రమాదే సంజయత్యుత॥ 9

సౌఖ్యమునఁగొల్పు, దేహిని సత్త్వగుణము;
రజము గొల్పుచునుండు గర్మమ్మునందుఁ;
దపము గొల్పును, గడుఁ బ్రమాదమ్మునందుఁ;
బ్రకృతిగుణముల, పనులిని, పాండుపుత్ర !

తా:—'పాండుపుత్ర ! సత్త్వగుణము దేహిని సౌఖ్యమునందును, రజోగుణము కర్మమునందును, తమోగుణము జ్ఞానమును గప్పివైచి కర్తవ్యమును మఱపించు ప్రమాదమునందును బంధించుచున్నవి. ప్రకృతిలోనుండు సత్త్వ రజస్తమములను మూడుగుణముల పనులను వివరించితిని. తెలిసికొనుము.'

రజ స్తమ శ్చాభిభూయ స త్త్వం భవతి భారత
రజ స్సత్త్వం తమశ్చైవ తమ స్సత్త్వం రజ స్తథా॥ 10

సత్త్వమెచ్చిన కడ, రజ స్తమము లడఁగు;
హ త్తి రజమున్నఁ, దమమును స త్త్వమడఁగు;
తమ మతిశయింప, రజము స త్త్వమ్మ్ర నడఁగు;
భరతవంశపవిత్ర ! యో పాండుపుత్ర !

తా:—అర్జునా ! సత్త్వగుణము వృద్ధినొందినచో రజస్తమోగుణము లడగియుండును.
రజోగుణము వృద్ధియందున్నవేళల, సత్త్వతమోగుణములు తగ్గియుండును.
తమోగుణము హెచ్చియున్నసమయమున సత్త్వరజోగుణములుతగ్గియుండును.

సర్వద్వారేషు దేహేఽస్మిన్ ప్రకాశ ఉపజాయతే
జ్ఞానం యదా తదా విద్యా ద్వివృద్ధం స త్త్వ మిత్యుత ॥ 11

ప్రాకృతంబగు, నీ శరీరమ్మ్రనందు,
ననిన్నద్వారమ్మ్రలందుండి, యడ్డులేక,
ప్రవిమలంబైన జ్ఞానమ్మ్ర, పర్వుచున్నఁ,
దెలియనగు, సత్త్వగుణము వర్ధిల్లెననుచు.

తా:— ప్రాకృతమయిన యీ శరీరమునందు అడ్డులేక అన్నిద్వారములయందును (శ్రోత్రాది సకలేంద్రియములందును) స్వచ్ఛమైనజ్ఞానము ఎప్పుడు ప్రకాశించు చుండునో అప్పుడు సత్త్వము వృద్ధియందున్నట్లు గ్రహియింపవలెను.

లోభః ప్రవృత్తి రారమ్భః కర్మణా మశమ స్పృహా
రజ స్యేతాని జాయన్తే వివృద్ధే భరతర్షభ ॥ 12

పరధనాపేక్ష, మటియును, బ్రబలకామ్య
కర్మములయందుఁ, గాంక్షయుఁ గలుగుచున్న.
మది నశాంతియు, నత్యాశ, యొదవుచున్నఁ,
దెలియనగును, రజమ్మ్ల వర్ధిల్లె ననుచు.

తా:—అర్జునా! రజోగుణము వృద్ధినొందిన సమయమున పరధనములయం దపేక్ష కామ్యకర్మల నాచరింపవలయునటెడి కోరిక, మనస్సులో నశాంతి అత్యాశయు గలుగుచున్నవి. రజోగుణమువృద్ధినందినదనుట కివి చిహ్నములు.

అప్రకాశోఽప్రవృత్తిశ్చ ప్రమాదో మోహ ఏవ చ
తమ స్యేతాని జాయన్తే వివృద్ధే కురునన్దన !॥ 13

బొత్తుగాఁ, దెల్విలేకయు, బుద్ధిలేక,
కార్యముల, నుండవలసిన కడకలేక,
మెలకువయుఁ దప్పియుండుట, కలిగెనేని,
దెలియఁదగును, దమమ్మ్ల వర్ధిల్లెనను చు.

తా:—కురునందనా! తమోగుణము మిక్కిలిగ వృద్ధినొందినపుడు అవివేకము, మాంద్యము, పొరబాటు, మూఢభావము గలుగుచున్నవి. ఇవి తమోగుణము యొక్క లక్షణములు.

యదా సత్త్వే ప్రవృద్ధేతు ప్రళయం యాతి దేహభృత్
తదోత్తమ విదాం లోకా నమలాన్ ప్రతిపద్యతే॥ 14

ఎంతయును సత్త్వగుణము వర్ధిల్లువేళ,
మరణమును గాంచునట్టి, యా మానవుండు,
బ్రహ్మవిదు, లంత్యమునఁ దాము పడయునట్టి
పుణ్యలోకమ్ములెల్లను బొందుఁ, బార్థ!

తా:—సత్త్వగుణము వర్ధిల్లుచున్న సమయమున మరణమునుబొందిన శరీరధారి బ్రహ్మవిదులుపొందు పుణ్యలోకములను దాను పొందుచున్నాడు.

రజసి ప్రళయంగత్వా కర్మసంగిషు జాయతే
తథా ప్రలీన స్తమసి మూఢయోనిషు జాయతే॥ 15

ఎంతయు, రజోగుణమ్మ వర్ధిల్లువేళఁ
జచ్చినన్, గర్మపరులందు జన్మమెత్తు;
నెంతయుఁ దమోగుణమ్మ వర్ధిల్లువేళఁ
గిట్టినన్, మూఢపశువయి పుట్టుఁ, బార్థ!

తా:—రజోగుణము వర్ధిల్లిన సమయమున మరణము నొందినవారు కర్మలయం దాసక్తిగల మనుష్యులయందును, తమోగుణము వృద్ధియందున్న సమయమున మరణించినవారు పశువులు మొదలగు నీచయోనులయందును పుట్టుదురు.

కర్మణ స్సుకృత స్యాహు స్సాత్త్వికం నిర్మలం ఫలమ్
రజసస్తు ఫలం దుఃఖ మజ్ఞానం తమసః ఫలమ్ ॥ 16

కడఁగి, చేసిన, సాత్త్విక కర్మమునకు,
స్వచ్ఛమైనట్టి జ్ఞానమే, సత్ఫలంబు;
కలుగు దుఃఖంబె, రాజసకర్మఫలము
గాఢమోహమ్మె, తామసకర్మఫలము.

తా:—సాత్త్వికమగు కర్మమునకు ఫలము సత్త్వ ప్రధానమగు మాలిన్య రహితమగు జన్మ (జ్ఞానముతోగూడిన జన్మ) మని శిష్టులు చెప్పుదురు. రాజస రూపమగు కర్మకు ఫలము దుఃఖమనియు, తమస్సునకు ఫలము మోహము (అవివేకము) అనియు తెలియుము.

సత్త్వా త్సంజాయతే జ్ఞానం రజసో లోభ ఏవ చ
ప్రమాద మోహౌ తమసో భవతోఽజ్ఞాన మేవ చ॥ 17

సాత్త్వికగుణమ్మువలనను, జ్ఞానమబ్బుఁ,
బ్రబలరాజసమునను, లోభమ్ముగలుగు,
తామసగుణమ్ముచేతను, దప్పకుండఁ
బుట్టును, బరాకు, నజ్ఞానమోహాములును.

తా:— సాత్త్వికగుణమువలన జ్ఞానముపుట్టును. రాజసగుణమువలన లోభము కలుగును. తామసగుణమువలన అజ్ఞానమును, మోహమును, ప్రమాదమును (పొరపాటు) తప్పక కలుగును.

ఊర్ధ్వం గచ్ఛన్తి సత్త్వస్థా మధ్యే తిష్ఠన్తి రాజసాఃl
జఘన్య గుణవృత్తిస్థా అధోగచ్ఛన్తి తామసాఃll 18

ఊర్ధ్వలోకమ్ము, సాత్త్వికు లొందుచుండ్రు,
మధ్యలోకాన, రాజసుల్ మనుచునుండ్రు,
మలినవృత్తి ప్రధానతామసులు, చూడ
నెంతయును హీనజన్మమ్ము లెత్తుచుండ్రు.

తా:—సాత్త్వికులయినవారు ఊర్ధ్వలోకములు (దేవలోకాదులను) పొందుదురు. రజోగుణప్రధానులు మనుష్యలోకమున పుట్టుదురు. తుచ్ఛములయిన గుణములు (నిద్ర, ఆలస్యము బుద్ధిమాంద్యము) గలిగిన తామసులు హీనగుణజన్మములు (పశుకీటకాది జన్మములు) పొందుదురు.

నాన్యం గుణేభ్యః కర్తారం యదా ద్రష్టాఽనుపశ్యతి
గుణేభ్యశ్చ పరం వేత్తి మద్భావం సోఽధిగచ్ఛతిll 19

కర్తలు గుణమ్ములేకాని, కాను నేను,
ప్రకృతి గుణములకంటెను, బరుఁడ నేను,
అనుచుఁ దనుఁదాన, తెలిసెడు, నాత్మవిదుఁడు,
పార్థ! విను, నా స్వరూపమున్ బడయగలఁడు.

తా:— గుణములే కర్తలుగాని, జీవుడు కర్త గాడనియును, ఆత్మ ప్రకృతిగుణములకంటె వేఱయినదనియును తెలిసికొనిన ఆత్మజ్ఞాని పరబ్రహ్మ స్వరూపమును పొందుచున్నాఁడు.

విశే:—జీవికి కర్తృత్వభోక్తృత్వములుకల్పించుట అజ్ఞానముతోగూడినపని. ప్రకృతి మాయాశక్తిచేతను, మూడు గుణములచేతను కర్తృత్వము గలుగుచున్నదని గ్రహింపవలెను.

గుణా నేతా నతీత్య త్రీన్ దేహీ దేహసముద్భవాన్
జన్మమృత్యుజరాదుఃఖై ర్విముక్తోఽమృత మశ్నుతే॥ 20

దేహములఁబుట్టునట్టి, యీ త్రిగుణములను,
దెలివిచేఁదాఁటినట్టి, యా దేహధారి,
జన్మమును, దుఃఖమును, మఱి జరయు, మృతియుఁ
బాసి, మోక్షపదంబును బడయఁగలఁడు.

తా:—దేహముల యుత్పత్తికి గారణములగు సత్త్వరజస్తమములను యీ మూడు గుణములను జీవించియుండగనే యతిక్రమించిన దేహి (జీవుడు) జన్మము, మృత్యువు, జరాదుఃఖములనుదాటి బ్రహ్మభావమును బొందును.

అర్జున ఉవాచ :—

కైర్లింగై స్త్రీన్ గుణా నేతా నతీతో భవతి ప్రభో
కి మాచారః కథం చైతాం స్త్రీన్ గుణా నతివర్తతే॥ 21

అర్జునుం డిట్లనియె :-

దాఁటి యీమూడుగుణములఁ, దనరునట్టి
వాని, నెట్టులు గుర్తింప వలనుపడును ?
ఎట్టియాచారములచేత, నెసఁగు నతఁడు ?
తనరు నీమూడు గుణముల, దాఁటుకెట్లు ?

తా :—విద్వాంసుఁడు జీవించియుండగనే త్రిగుణముల నతిక్రమించి బ్రహ్మభావమును బొందునని శ్రీకృష్ణుడు చెప్పగా విని యర్జునుఁ డిట్లనుచున్నాఁడు. త్రిగుణాతీతుడయినవానిని గుర్తించుట కెట్టి లక్షణములచే తెలిసికొనవలెను? అతడెట్టి యాచారములచే నొప్పును? ఈ మూడుగుణములను దాటుటెట్లు ?

శ్రీ భగవానువాచ:—

ప్రకాశం చ ప్రవృత్తించ మోహ మేవచ పాండవ
నద్వేష్టి సంప్రవృత్తాని న నివృత్తాని కాంక్షతి ॥ 22

శ్రీకృష్ణభగవానుం డిట్టనియె:—

పాండునందన !, ప్రకృతి సంప్రాప్తమైన,
జ్ఞానలోభమోహాముల్మల, దేనినైన,
ద్వేషమునఁజూడకుండును, ప్రీతిచేతఁ,
గోరకుండు, నతం, డవి, దూరమైన.

తా:—అరునుని ప్రశ్నకు సమాధానముగ శ్రీకృష్ణు డిట్లు చెప్పుచున్నాడు :

'అర్జునా ! త్రిగుణముల కతీతుడయినవాఁడు తన బుద్ధికిదట్టిన సత్త్వ కార్యమునుగాని, రజఃకార్యమునుగాని, తమోకార్యమునుగాని ద్వేషింపడు. మఱిన కార్యములను అభీష్టముగా దలచి కోఱఁడు.

విశే:—త్రిగుణాతీతుడు సర్వకార్యశూన్యతను బొందియుండును. ఇట్టి చిహ్నము ఇతరులెవ్వరికిని దెలియదు. అంతఃకరణమునకుమాత్రమే తెలియును.

ఉదాసీనవ దాసీనో గుణైర్యో న విచాల్యతే
గుణా వర్త ఇత్యేవ యోఽవతిష్ఠతి నేంగతే ॥ 23

ప్రకృతిగుణములచేఁగాని, ప్రకృతిగుణము
లాచరించెడు, పనులచే నైనఁగాని,
యించుకైనను, దాను జలింపకుండు,
నూరక, తటస్థభావంబు నూను నతఁడు.

తా:—ప్రకృతి గుణములచేగాని, వానిచే నాచరింపబడు పనులవలనగాని త్రిగుణాతీతుడు చలింపడు. నిశ్చలభావము నొంది తటస్థముగ నుండును.

సమదుఃఖసుఖస్వస్థ స్సమలోష్టాశ్మకాంచనః
తుల్యప్రియాప్రియో ధీర స్తుల్యనిన్దాత్మసంస్తుతిః ॥ 24

దుఃఖసుఖముల, నిందలన్ స్తుతులయందు,
స్వర్ణలోష్టములందుఁ బాషాణమందుఁ,
బ్రియమునందును, మఱియు నప్రియమునందు,
సముఁడుగానుండు, ధీరుఁడున్, స్వస్థుఁ, డతఁడు.

తా:— త్రిగుణాతీతుడయినవాడు సుఖదుఃఖములయందును, నిందయందును, స్తుతియందును, ఖ్యాతియందును బంగారమునందును, ఇష్టా నిష్టములయందును సమానమగు భావము గలవాడయి ధీరుడుగా నుండును.

మానావమానయో స్తుల్య స్తుల్యో మిత్రారిపక్షయోః
సర్వారమ్భ పరిత్యాగీ గుణాతీత స్స ఉచ్యతే॥ 25

మానమందును, మఱి యవమానమందు,
శత్రువందును, మఱియును మిత్రునందు
సముడుగానుండి, సర్వకర్మముల వదలి,
యలరువాని, గుణాతీతుఁడండ్రు బుధులు.

తా :—మానావమానములయందును, మిత్రులయందును, శత్రువులయందును సమానమగు భావమునుగలిగి, అన్ని కార్యములను వదలి గుణాతీతుడగువాడు ప్రవర్తించుచుండును.

మాంచ యోఽవ్యభిచారేణ భక్తియోగేన సేవతే
సగుణా న్సమతీ త్యైతాన్ బ్రహ్మభూయాయ కల్పతే ॥ 26

కదలకుండెడు, భక్తిభావమ్మ్మచేత
విడువకెప్పుడు, నన్ను సేవించువాఁడు
త్రిగుణములఁ జిక్కకుండ, నతిక్రమించి,
బ్రహ్మభావంబు, ఫల్గునా ! పడయఁగలఁడు.

తా:—ఫల్గునా ! నిశ్చలమగు భక్తిభావముతో నన్నెల్లప్పుడు సేవించువాడు (యతిగాని, కర్మిగాని) ఈ త్రిగుణములను లెస్సగా నతిక్రమించి బ్రహ్మ భావమును పొందగలడు.

విశే:—భక్తియోగముచే నీ గుణములు జయింపబడునుగాన గుణాతీతునకు భక్తియోగ ముత్తమసాధనముగా జెప్పబడుచున్నది.

బ్రహ్మణోహి ప్రతిష్ఠాఽహ
మమృత స్యావ్యయస్య చ
శాశ్వతస్య చ ధర్మస్య
సుఖ స్యైకా న్తికస్య చ॥ 27

అమృతుఁడును, శాశ్వతుండును, నవ్యయుండు
కేవలానంద ధర్మస్వభావుఁడైన,
యా పరబ్రహ్మమునకు, నే, నాశ్రయంబు
భరతవంశపవిత్ర ! యో పాండుపుత్ర !

తా:—నాశములేనిదియు, శాశ్వతమయినదియు ధర్మస్వభావమునైన, ఆనంద రూపమును, వ్యభిచరింపనట్టియు పరమాత్మకు ప్రత్యగాత్మ రూపమునకు నేనే ఆధారమును.

విశే:—ప్రత్యగాత్మరూపకమగు నాకును, పరమాత్మరూపమగు బ్రహ్మమునకును ఇంచుకేనియు భేదము లేదు.

ఇతి శ్రీ భగవద్గీతా సూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే
శ్రీ కృష్ణార్జున సంవాదే గుణత్రయవిభాగ యోగో నామ
చతుర్దశోఽధ్యాయః.

ఇది ఉపనిషద్రూపమును, బ్రహ్మవిద్యయును, యోగశాస్త్రమును, శ్రీకృష్ణార్జున సంవాదమును నగు భగవద్గీతలలో గుణత్రయ విభాగ యోగమను పదునాలుగవ అధ్యాయము.

# శ్రీమద్భగవద్గీతా

## పఞ్చదశోఽధ్యాయః.

## పురుషోత్తమప్రాప్తియోగః.

శ్రీ భగవానువాచ :—

ఊర్ధ్వమూల మధశ్శాఖ మశ్వత్థం ప్రాహు రవ్యయమ్
ఛన్దాంసి యస్య పర్ణాని యస్తం వేద స వేదవిత్॥ 1

శ్రీకృష్ణభగవానుం డిట్లనియె :—

ఎగువమూలమ్మ్న, శాఖలు దిగువనుండు,
శాశ్వతాశ్వత్థ తరువు, సంసారమంద్రు,
దీనియాకులు, వేదముల్ గాన, నిట్టి
వృక్షమునెఱుంగు వాఁడెపో, వేదవిదుఁడు.

తా :—సంసారము నొక అశ్వత్థవృక్షముతోపోల్చి శ్రీకృష్ణుఁడు చెప్పుచున్నాడు. ఈ వృక్షమునకు మూలము ఎగువనుండును. శాఖలు దిగువనుండును. ఈచెట్టు ఎడతెగని ప్రవాహమువలె నిత్యమయినదని వేదముల నెఱిగినవారు చెప్పుచున్నారు. ఈ సంసారవృక్షమునకు వేదములు ఆకులై యొప్పుచున్నవి. ఎవడు దీనిని సమూలముగ దెలిసికొనుచున్నాడో అట్టివాడు వేదముల నెఱిగినవాడు.

విశే :—'అశ్వత్థ' మనగా ప్రతిక్షణమును నశించునదియును భావమును గ్రహింప వలెను.

అధశ్చోర్ధ్వం ప్రసృతా స్తస్యశాఖా గుణప్రవృద్ధా విషయప్రవాళాః
అధ శ్చ మూలా న్యనుసన్తతాని కర్మానుబన్ధీని మనుష్యలోకే॥ 2

త్రిగుణముల, దీని శాఖలు వృద్ధిఁజెంది,
కర్మములచేత, రెమ్మలు గాగఁ, జీలి,
విషయ పల్లవములచేత, వెలయుచుండి,
పయికిఁ గ్రిందికిఁ గూడను, బర్వుచుండు.

తా:—ఆ సంసారవృక్షముయొక్క శాఖలు సత్త్వరజస్తమోగుణములచే నభివృద్ధి నొందింపబడినవై, శబ్దాదులగు విషయములు చిగుళ్లుగా గలిగినవయి, మనుష్యులు మొదలు స్థావరములవఱకును, మనుష్యులు మొదలు బ్రహ్మవఱకును వ్యాపించియున్నవి. ధర్మాధర్మ ప్రవృత్తికి కారణభూతములగు రాగము, ద్వేషము మొదలగు వాసనలు మనుష్యలోకమందే ప్రవేశించుచున్నవి. కావున మనుష్యులే కర్మాధికారులుగ వ్యవహరించుచున్నారని భావము.

నరూపమస్యేహ తథోపలభ్యతే నాన్తో నచాది ర్నచ సంప్రతిష్ఠా
అశ్వత్థమేనం సువిరూఢమూల మసఙ్గశస్త్రేణ దృఢేన ఛిత్వా॥ 3

ఎవ్వరును, దీని రూపము నెఱుఁగలేరు;
ఆదిమధ్యాంతము లెఱుంగ, నలవికాదు;
దృఢముగాఁ బాదుకొనియుండు, దీనివేళ్ళు;
దృఢ విరక్తియె, శస్త్రంబు, దీని నఱుక.

తా:—'ఎవ్వరును ఈ సంసారవృక్షముయొక్క స్వరూప మిట్టిదని యెఱిగినవారు లేరు. దాని సృష్టి స్థితిలయములు (ఆదిమధ్యాంతములు) తెలిసికొనుటకు శక్యముకాదు. దాని వేళ్ళు దృఢముగా పాదుకొనిపోయి యుండును. సర్వకర్మ సన్న్యాసమనెడి ఖడ్గముచే నీ సంసారవృక్షముయొక్క దృఢమగు వేళ్ళను నఱికివేయుటచే మరల సంసారమునకు రారు.'

తతః పదం తత్పరిమార్గితవ్యం యస్మిన్ గతా న నివర్తన్తి భూయః
తమేవ చాద్యంపురుషం ప్రపద్యేయతఃప్రవృత్తిః ప్రసృతా పురాణీ॥

ప్రచ్చియిట్టులు, దీని, విరక్తిచేత,
నాదియెఱుఁగని దీనికి, నాదియెవఁడొ,
దేనిఁజెందిన, మఱిజన్మ మూనకుండ్రొ,
ఆ పురుషుఁగొల్చి, తత్పద మరయవలయు.

తా:—విరక్తియను కత్తిచే సంసారవృక్షపు మూలమును ఖండించివైచి ఆదిలేని దీనికి ఆది యెవడో, దేనిని జెందుటవలన మఱల జన్మము కలుగకుండునో, ఆ పరబ్రహ్మమునే పొందవలయును.

విశే:— బలముగాపెరుగుచుండు సంసారమును కర్మసన్యాసముచే జయించి బ్రహ్మజిజ్ఞాసచే బ్రహ్మమును పొందవలెను.

నిర్మానమోహా జితసఙ్గదోషా
అధ్యాత్మనిత్యా వినివృత్తకామాః।
ద్వన్ద్వైర్విముక్తా సుఖదుఃఖసంజ్ఞై
ర్గచ్ఛన్త్యమూఢాః పద మవ్యయం తత్ ॥ 5

వదలి మానమ్మ్ము, మోహమ్మ్ము వదలి, వాంఛ
వదలి, గుణ, దోషము, లను, ద్వంద్వముల వదలి,
బ్రహ్మవిద్యానురక్తులై పరఁగువారె,
అవ్యయంబగు, నా, పద, మందఁగలరు.

తా:— మానావమానములును, మోహమును వదలిపెట్టి, సంగదోషమును వదలి, సుఖదుఃఖము లను ద్వంద్వములకు అతీతులై, వాంఛలనన్నిటిని విడిచిపెట్టి, బ్రహ్మవిద్యయం దనురక్తిగలవారై మోహమునువదలిన జ్ఞానులు, అవ్యయమగు పరబ్రహ్మపదమును పొందుచున్నారు.

న తద్భాసయతే సూర్యో న శశాంకో న పావకః ।
యద్గత్వా న నివర్తన్తే తద్ధామ పరమం మమ ॥ 6

భాస్కరుండును, జంద్రుండు, పావకుండు,
దేని వెలిగింపఁజాలరో, దేనిఁబొంది,
మరల నెప్పుడుగాని, జన్మంబు గనరో,
తత్పరమధామమే సుమ్మ, మత్పదమ్మ.

తా:—పరమమైన ఆస్థానమును సూర్యచంద్రులును, అగ్నియు ప్రకాశింపజేయ జాలరు. ఆ స్థానమును పొందినవారలు మఱల సంసారమును పొందజాలరు. ఆ పరమధామము నా ఉత్కృష్టమగు స్థానము.

మమైవాంశో జీవలోకే జీవభూత స్సనాతనః
మన షష్ఠా ణీన్ద్రియాణి ప్రకృతిస్థాని కర్షతి॥ 7

జీవలోకమ్మునం, దిట, జీవుఁడనఁగ,
నాదునంశమెమ్మ, పరఁగు సనాతనముగ,
మనసుతోఁగూడ, నాఱయి చనెడునట్టి
యింద్రియమ్మల, నీ, జీవుఁ డీడ్వఁబడును.

తా:—జీవలోకములో జీవుడనిచెప్పబడునది నాయంశమువలన గలిగినదే. జీవుడు సనాతనుడై యొప్పును. మనసుతోగలిసిన ఆఱు ఇంద్రియములను (మనస్సు, చెవి, కన్ను, చర్మము, ముక్కు, నాలుక) జీవుడే ఆకర్షించుచున్నాడు. ఈ ఇంద్రియములు జీవుని యీడ్చుచుండును.

శరీరం యదవాప్నోతి యచ్చా ప్యుత్క్రామ తీశ్వరః
గృహీత్వైతాని సంయాతి వాయుర్గన్ధా నివాశయాత్॥ 8

గాలి, తావీచు నెలవుల, గంధములను
వెంటఁగొని పోవునట్లుల, వీఁడుఁగూడ
వెంటఁగొనిపోవు, నింద్రియ వితతిఁ, దాను
గూడునప్పుడును, దనువును వీడునప్పుడు.

తా:—జీవుడొకదేహమునుండి యింకొకదేహమునకును, ఒకలోకమునుండి యింకొక లోకమునకును పోవునపుడు తనవెంట మనసుతోగూడిన ఆఱు ఇంద్రియములను దేహమునుండి ఆకర్షించి తనవెంట దీసికొనిపోవును. మఱిల శరీరమును బొందినపుడు మనసుతోగూడిన ఆఱుఇంద్రియములను తనతోపాటుగ గల్పించును. గాలి తానువీచు తావులందన్నిటియందును పూవులవాసనలను దీసికొనిపోవునట్లుగ జీవుడు ఈ యింద్రియములను వెంటగొనిపోవును.

విశే:—ఒక్కఁడివగమెఁతమను బొందఁటకును ఁదొడి యింద్రియములతో గూడియుండును. దేహాంతరమును, లోకాంతరమునుగూడ పొందును.

శ్రోత్రం చక్షుః స్పర్శనం చ రసనం ఘ్రాణ మేవ చ
అధిష్ఠాయ మన శ్చాయం విషయానుపసేవతే॥ 9

చెవియుఁ, గను, ముక్కు, త్వక్కును, జిహ్వా, యనెడు
నింద్రియమ్ములన, మనసును, నితఁడు దవిలి,
యనుభవించుచునుండు, నిరంతరంబు,
ప్రీతిమీఱంగ శబ్దాదివిషయములను.

తా:—జీవుడు దేహముననుండి చెవి, కన్ను, ముక్కు, చర్మము, నాలుక, మనసుతో గూడిన యాఱింద్రియముల మూలమున శబ్దాది విషయముల ననుభవించు చుండును.

విశే:—ఇంద్రియములు జీవునకు భోగసాధనములు. భోగమనగా శబ్దాది విషయములు గ్రహించుట.

ఉత్క్రామన్తం స్థితం వాఽపి భుంజానం వా గుణాన్వితమ్
విమూఢా నానుపశ్యన్తి పశ్యన్తి జ్ఞానచక్షుషః ॥ 10

చనెడునప్పుడు, తనువున మనెడునపుడు,
ఇంద్రియమ్ములఁ, దా భుజియించునప్పుడు,
గుణములను గూడునప్పుడుగూడ, వీఁడు,
జ్ఞానదృష్టుల కేగాని, కానరాఁడు.

తా:—"జీవుడు తాను దేహమునందు ప్రవేశించునపుడును, దేహమును వదలి పోవునపుడును, శబ్దాది విషయములను, సుఖదుఃఖ మోహాదిగుణములను చెందియుండుటచే విషయ భోగములకు లోలురయిన అవివేకులు దానిని తెలిసికొనజాలరు. జ్ఞానదృష్టి గలవారు మాత్రము తెలిసికొందురు."

యతన్తో యోగిన శ్చైనం పశ్యం త్యాత్మ న్యవస్థితమ్
యతన్తోఽప్యకృతాత్మానో నైనంపశ్య న్త్యచేతసః ॥ 11

యత్న మొనరించి, యోగీంద్ర లాత్మయందుఁ,
దిన్నగా, వీనిఁజూచుచు నున్నవారు;
ఆత్మసంస్కారమందని యజ్ఞు లితని,
నెంత యత్నించిననుగూడ, నెఱుఁగలేరు.

తా:— యోగీంద్రులు తమమనస్సును జయించినకారణమున తమ దేహమందున్న యాత్మయే పరమాత్మయని తెలిసికొనగలుగుచున్నారు. మనస్సును జయింపలేకపోయిన యవివేకులు ఎన్నిప్రయత్నములు చేసినప్పటికిని ఆత్మజ్ఞానమును పొందలేకున్నారు.

య దాదిత్యగతం తేజో జగ ద్భాసయతేఒఖిలమ్
య చ్చన్ద్రమసి య చ్చాగ్నౌ త త్తేజో విద్ధి మామకమ్॥ 12

అర్క-మండల మందుండి, యఖిలమైన
జగమును, వెలుంగఁ జేయు, తేజమ్మ్ము, నాది;
చంద్రునందలి, సౌమ్య తేజమ్మ్ము, నాది;
జ్వాలనునందుండు తీవ్ర తేజమ్మ్ము, నాది.

తా:— సూర్యమండలమునంగుండి లోకములన్నిటిని వెలిగించుచుండు తేజస్సు నాది. చంద్రుని రూపములోనున్న సౌమ్యమగు తేజస్సును, అగ్నిలో నుండు తీవ్రమగు తేజస్సుకూడ నే నేనని తెలిసికొనుము. అన్నిటియందుండు తేజస్సుకూడ అధిష్ఠానరూపమునగు నాదే.

గా మావిశ్య చ భూతాని ధారయా మ్యహ మోజసా
పుష్ణామి చౌషధీ స్సర్వా స్సోమో భూత్వా రసాత్మకః॥ 13

భూమిలోనుండి, యీ సర్వభూతములను,
నెలమి, నా బలమున, ధరియించుచుండు;
శుద్ధరస రూపుఁడై నట్టి, సోముఁడగుచు,
నెల్లయోషధి తతులఁ, బోషించుచుండు.

తా:—నేను ఓజస్సు రూపమున భూమిలోనుండి నా బలముచే సమస్తభూతము లను ధరించుచున్నాను. సర్వరసముల శుద్ధస్వరూపమగు చంద్రుని రూప ముగా సమస్తములగు ఓషధులను రసవంతములుగ, పుష్టికలవానినిగ చేయు చున్నాను.

అహం వైశ్వానరో భూత్వా ప్రాణినాం దేహ మాశ్రితః
ప్రాణాపాన సమాయు క్తః పచామ్యన్నం చతుర్విధమ్॥ 14

ప్రాణము, నపానమునుగూడి, పాండుపుత్త్ర!
నన్నిప్రాణుల దేహమ్ము, నాశ్రయించి
వారు దిను, నాల్గు తెగల నాహారములను,
జీర్ణ మొనరించుచుందును, జిత్రముగను.

తా:—నేను అన్నిప్రాణులయొక్క శరీరమును ఆశ్రయించి వైశ్వానరుడనను భావమును పొంది ప్రాణము, అపానము నను వాయువులతో గలిసి వారు భుజించిన నాలుగు విధములయిన యాహారమును జీర్ణముచేయుచున్నాను.

విశే:—చతుర్విధములయిన యాహారము లనగా భక్ష్య, భోజ్య, చోష్య లేహ్యములు. పరమాత్మ యన్నిదేహములందును వైశ్వానరభూతముననుండి భుజించిన యాహారమును లోహితాది రూపమునకు మార్చుచున్నది.

సర్వస్య చాహం హృది సన్నివిష్టో
మత్త స్స్మృతి ర్జ్ఞాన మపోహనం చ
వేదై శ్చ సర్వై రహమేవ వేద్యో
వేదాన్తకృ ద్వేదవి దేవ చాహమ్॥ 15

అన్నిప్రాణుల, హృదయాన నున్నవాఁడ;
స్మృతియు, జ్ఞానమ్ము, నూహా, నా చేతఁ గలుగు;
వేదములచేత నెఱుఁగనౌ వేద్య నేను;
వేత వేదాంత కర్తయుఁ, వేత్త నేను.

తా:—నేను అన్నిప్రాణులయొక్క హృదయములం దధిష్ఠించి యుందును. పూర్వజ్ఞానమును, ప్రస్తుతజ్ఞానమును, యుక్తాయుక్త వివేకమును నావలనఁ గలుగుచున్నవి. శ్రుతులచేతను, స్మృతులచేతను దెలియదగినవాడను నేను. వేదాంతముల ప్రవర్తకుఁడను, వేదవిదుడను నేను.

ద్వా విమౌ పురుషౌ లోకే క్షరశ్చాక్షర ఏవ చ
క్షర స్సర్వాణి భూతాని కూటస్థోఽక్షర ఉచ్యతే॥ 16

క్షరుఁడనియు, నక్షరుండని జగమునందుఁ,
బురుషు లిరువురు; వీరిలో భూతకోట్ల
నలరు, పురుషుని క్షరుఁడందు, రట్లుగాని
యఖిలకూటస్థు, నక్షరుఁ డండ్రు, బుధులు.

తా:—లోకమున (అనగా సంసారమునందు) పురుషులు రెండు విధములు. క్షరుడనియు, అక్షరుడనియును. సకల భూతకోటిలో నలరు పురుషుడు క్షరుడనియు, కూడస్థుఁడగు జీవుడు అక్షరుడనియు తెలియబడుచున్నాడు.

విశే:—'క్షర' మనగా పూర్వముచెప్పిన అపరాప్రకృతి, క్షేత్రము, దేహమునని గ్రహింపవలయును. 'అక్షర' మనగా పరాప్రకృతి, క్షేత్రజ్ఞుఁడు, దేహియని గ్రహింపనగును.

ఉత్తమః పురుష స్త్వన్యః పరమాత్మే త్యుదాహృతః
యో లోకత్రయ మావిశ్య బిభ ర్త్యవ్యయ ఈశ్వరః॥ 17

వీరికంటెను, నుత్తమ పూరుషుండు
గలఁడు, పరమాత్మ యని, బుధుల్ పిలుతు రతని,
నెల్లలోకాల నిండి భరించు నతఁడు,
ఆతఁడే, పరమేశ్వరుం, డవ్యయుండు.

తా:—పైన చెప్పిన క్షరుడు, అక్షరుడు నను పురుషు లిద్దఱికంటె భిన్నుడయిన పురుషోత్తము డొకడున్నాడు. అతడు శ్రుతులచేతను, స్మృతులచేతను, ప్రసిద్ధుడయి నిర్వికారుడుగానుండి మూడు లోకములను తన చైతన్యశక్తిచే నిండియుండును. వేదాంతములలో అతనిని దేహేంద్రియ మనోబుద్ధులకంటె భిన్నమగు పరమాత్మయని చెప్పుదురు.

యస్మాత్క్షర మతీతోఽహ మక్షరా దపి చోత్తమః
అతోఽస్మిలోకే వేదే చ ప్రథితః పురుషోత్తమః॥ 18

క్షరునికంటెను, మటియు నక్షరునికంటె,
నెంతయును, నుత్తముఁడనయి యెసఁగుచుంట,
వివిధలోకమ్ములందును, వేదమందు,
నాకె, పురుషోత్తముండను నామ, మబ్బె.

తా:—క్షరునికంటెను అక్షరునికంటెను విలక్షణుడనియు యొప్పుచుండుటచేత అన్నిలోకములలోను, వేదములందును నాకుమాత్రమే పురుషోత్తముడను ఖ్యాతి గలుగుచున్నది.

నిశే:—భక్తులు పరమాత్మయని, పురుషోత్తముడని కీర్తించుచుండువాని రూపము వర్ణింపబడినది. పరమాత్ముని ఎఱుగుటవలనగలుగు ప్రయోజనము ముందు గీతములలో వరింపబడినది.

యో మామేవ మసమ్మూఢో జానాతి పురుషోత్తమమ్
స సర్వవి ద్భజతి మాం సర్వభావేన భారత॥ 19

మోహమునువీడి, నిర్మలబుద్ధి గలిగి,
యిట్టి పురుషోత్తమునిని, ననున్ను నెవ్వఁ డెఱుఁగు,
వాఁడు, సర్వవిదుండయి, పార్థ !, వినుము,
అన్నివిధములచేతను, ననున్ఁ బొందు.

తా:—మోహమును వదలి, నిర్మలమగు బుద్ధితో పూర్వము చెప్పబడిన విధముగా పురుషోత్తముడనగు ననున్ను ఎవ్వడెఱుగునో, వాడు సర్వజ్ఞుడయి సర్వభూతములయందు ననున్ను సర్వాత్మ భావముచే (అన్నింటి యందాత్మరూపమున నున్న ననున్ను) ననున్ను సేవించుచు నన్నే పొందును.

ఇతి గుహ్యతమం శాస్త్ర మిద ము క్తం మయాఽనఘ
ఏత ద్బుద్ధ్వా బుద్ధిమాన్ స్యా త్కృతకృత్యశ్చ భారత ! 20
భరతవంశపవిత్ర ! యీ పరమగోప్య
శాస్త్రమునుఁ, జెప్పినాఁడ, విస్తారముగను;
దీని, నెవ్వఁడు, చక్కఁగాఁదెలియు, నతఁడు
సత్యముగ, ఫల్గునా ! కృతకృత్యుఁ డగును.

తా:—పాపరహితుఁడవగు ఓ అర్జునా ! మిక్కిలి రహస్యమగు యీ శాస్త్రమును నీకు వివరముగ దెలిపితిని. దీనిని చక్కగా దెలిసికొనినవాడు కృతకృత్యుడగును. ఇది సత్యము.

ఇతి శ్రీ భగవద్గీతా సూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే శ్రీకృష్ణార్జున సంవాదే పురుషో త్తమప్రా ప్తియోగోనామ పఞ్చదశోఽధ్యాయః.

ఇది ఉపనిషద్రూపమును, బ్రహ్మవిద్యయును, యోగశా స్త్రమును, శ్రీకృష్ణార్జున సంవాదమునగు భగవద్గీతలలో పురుషో త్తమ ప్రా ప్తి యోగమను పదునైదవ అధ్యాయము.

# శ్రీమద్భగవద్గీతా

## షోడశోఽధ్యాయః

## దైవాసురసమ్పద్విభాగ యోగః

శ్రీ భగవానువాచ:—

అభయం సత్త్వ సంశుద్ధి ర్జ్ఞానయోగవ్యవస్థితిః
దానం దమశ్చ యజ్ఞశ్చ స్వాధ్యాయ స్తప ఆర్జవమ్ ॥ 1

శ్రీకృష్ణ భగవానుం డిట్లనియె:—

ఆత్మశుద్ధియు, జ్ఞానయోగాశ్రయంబు,
దానమును, మఱి, తపము, స్వాధ్యాయ నిరతి
నిర్భయము, బాహ్యేంద్రియ నిగ్రహమ్ము
సర్వహిత యజ్ఞదీక్షయు, సరళతయును.

తా:—ప్రకృతులు మూడు విధములని యిదివఱలో చెప్పబడినది. దైవములు, ఆసురములు, రాక్షసములను మూడు ప్రకృతులను గూర్చి శ్రీకృష్ణ పరమాత్మయే అర్జునునకు వివరించి చెప్పుచున్నాడు. మొదట దైవసంబంధ మగు ప్రకృతి గలవారికి ఇరువదియాఱు గుణములు ముఖ్యములని వివరించు చున్నాడు.

భయము లేకుండుట. ఆత్మశుద్ధి (ఇతరులను మోసము చేయవలెనను కాలుష్యము లేకుండుట) జ్ఞానయోగము నాశ్రయించుట, దానము, బాహ్యేంద్రియములను నిగ్రహించుట, సత్త్వము ప్రధానముగ నుండుట, తపస్సు, యజ్ఞదీక్ష, ఎల్లప్పుడు సరళమగు భావము గలిగియుండుట దైవసంబంధమగు ప్రకృతిగలవారి లక్షణములు.

అహింసా సత్య మక్రోధ స్త్యాగ శ్శాన్తి రపైశునమ్
దయాభూతే ష్వలోలు ప్త్వం మార్దవం హ్రీ రచాపలమ్॥ 2

బాధనిడకుంట, సత్యమే పలుకుచుంట,
కోపపడకుంట, కోరికల్ కోరకుంట,
స్థిరముగానుంట, కొండెముల్ చెప్పకుంట,
కనికరమ్మ్మును, వినయమ్మ్మ కలిగియుంట.

తా:—హింసచేయకపోవుట, సత్యమునే పలుకుచుండుట, కోపములేకపోవుట, కోరికలు లేకపోవుట, స్థిరముగా నుండుట (చంచలమగు విషయలోలత లేకుండుట) ఇతరులపై కొండెములు చెప్పకపోవుట, దయాగుణము గలిగి యుండుట, లజ్జ, మృదుత్వము, అంతరింద్రియ నిగ్రహము, సన్న్యాసమునను నవి దైవసంపద గలవారి గుణములు.

తేజః క్షమా ధృతి శ్శౌచ మద్రోహో నాతిమానితా
భవన్తి సమ్పదం దైవీ మభిజాతస్య భారత॥ 3

సూక్ష్మబుద్ధియు, నోర్పును, శుభ్రతయును
గొంచెమును ద్రోహ, మన్యుల కెంచకుంట,
ధైర్యము, నిగర్వ, మను నివ్వి, దప్పకుండ
దైవసంపదయని, పార్థ ! దలఁపవలయు.

తా:—సూక్ష్మమగు బుద్ధి గలిగియుండుట, ఓర్పు, బాహ్యమునను, అంతరమందును శుచి గలిగియుండుట, ఇతరులకు ద్రోహము చేయవలెనను తలంపు లేక పోవుట, ధైర్యము, గర్వములేకపోవుట దేవతాసంబంధమగు సంపద గలిగిన వారికి గలుగుచున్న గుణములు.

దంభో దర్పోఽతిమానశ్చ క్రోధః పారుష్య మేవ చ
అజ్ఞానం చాభిజాతస్య పార్థ! సంపద మాసురీమ్॥ 4

దర్ప మభిమానమును, మఱి దాంభికమ్మ్ము,
క్రోధమును, బరుషత్వమున్, గుణము లివ్వి,
అసురసంపదయని, చెప్పనగును, భువిని,
భరతవంశపవిత్ర! యో పాండుపుత్త్రి!

తా:—అర్జునా! అసురసంబంధమగు సంపత్తుగలిగి పుట్టినవారికి ప్రగల్భములు పలుకుట, గర్వము (ధనాదులచే గలిగినది) అభిమానము, దురాగ్రహము, పరుషమగు వాక్కులు పలుకుట, యుక్తాయుక్త వివేకము లేకపోవుట అను నీ యాఱుగుణములును గలుగుచున్నవి.

దైవీ సంప ద్విమోక్షాయ నిబన్ధా యాఽసురీ మతా
మా శుచ స్సమ్పదం దైవీ మభిజాతోఽసి పాండవ॥ 5

దైవసంపద, మోక్షపదమ్మ్మనిచ్చు,
నసురసంపద, బంధమ్మ్మనందు ముంచుఁ;
బుట్టినాఁడవు దేవాంశముననుగాన,
వగవవల దర్జునా! నీవు వగవవలదు.

తా:—అర్జునా! దేవతాసంబంధమగు గుణములు మోక్షమునకును, ఆసురీసంబంధమగు గుణవిశేషములు సంసారబంధమునకును హేతువులుగా చెప్పబడినవి. నీవు దేవతాసంబంధములగు గుణములచే బుట్టినవాడవు కావున నీవు దుఃఖింపవలదు.

ద్వౌ భూత సర్గౌ లోకేఒస్మిన్ దైవ ఆసుర ఏవచ
దైవో విస్తరశః ప్రోక్త ఆసురం పార్థ మే శృణు॥ 6

రెండువిధముల ప్రాణులు, సృష్టినుండ్రు,
అసుర, దేవాంశ సంభవులనుచుఁ, బార్థ !
ప్రకటపఱచితి, దేవాంశభవులఁగూర్చి,
యింక, నసురాంశజులఁ గూర్చి, యెఱుకపఱతు.

తా:—అర్జునా ! ఈ లోకమునందు దైవాంశగలవారినియు, అసురాంశగలవారనియు రెండువిధములగు ప్రాణులు సృష్టింపబడుచున్నవి. దేవతాసంబంధమగు సృష్టినిగూర్చి విపులముగా చెప్పబడినది (15 వ అధ్యాయమునందు). ఇక అసురస్వభావము గలవారినిగూర్చి వివరముగా చెప్పెదను వినుము.

ప్రవృత్తిం చ నివృత్తిం చ జనా న విదు రాసురాః
న శౌచం నాపి చాఒచారో న సత్యం తేషు విద్యతే॥ 7

అసురు, లెఱుఁగరు, ఫల్గునా ! యవనియందు,
నేదిచేయంగఁ దగినదో, యేది, దగదొ,
శౌచమూలేదు, వారి కాచారమేఁడ ?,
సత్యమూ, వారియందు, లేశమ్మ్నలేదు.

తా:— అర్జునా ! ఈ లోకమున అసురసంపత్తితో గూడిన జనులు (ప్రవృత్తి) పురుషార్థమును బోధించు శాస్త్రముగాని, (నివృత్తి) అనర్థములను బోధించు నిషేధశాస్త్రమునుగాని యెఱుగరు. వారలయందు బాహ్యాశౌచ సంబంధములగు స్నానసంధ్యాదులుగాని, అంతశ్శౌచ హేతువులగు అహింసాదులు గాని యుండవు. వారి కాచారములేదు. లేశముగూడ సత్యము వారియందుండదు.

విశే:—అనాచారులు, మాయావులు, అసత్యవాదులు అసురసంపత్తిగలవారని భావము.

అసత్య మప్రతిష్ఠం తే జగ దాహు రనీశ్వరమ్
అపరస్పరసమ్భూతం కిమన్య త్కామహైతుకమ్ ॥ 8

నియమములు, నియంతయు, నిలుకడయును,
జగమునకులేదు, సర్వమున్, జగతియందు
స్త్రీపురుషసంగమమ్ముల చేతఁగలుగుఁ,
గామమేకాని, మఱియేదియున్ గాన, మండ్రు.

తా:—అసురసంపదచే బుట్టినవారు ఈ ప్రపంచమంతయు తమవలెనే యసత్యమనియు, ధర్మశూన్యమనియు ఈశ్వరుడు లేనిదనియు, స్త్రీ పురుషుల కామోద్రేకము చేతనే కలిగినదనియు కామముతప్ప యింకేదియు కారణము గాగలది కాదనియు అభిప్రాయమును పలుకుదురు.

ఏతాం దృష్టి మవష్టభ్య నష్టాత్మానో ఽల్పబుద్ధయః
ప్రభవం త్యుగ్రకర్మాణః క్షయాయ జగతో ఽహితాః ॥ 9

అర్జునా !, యిట్టిదుర్మతి నాశ్రయించి,
యల్పబుద్ధులు, నష్టాత్మ లయిన, వీరు,
క్రూరకర్మలు, లోకశత్రువులు, నగుచు,
భువి, వినాశనమున కయి, పుట్టుచుండ్రు.

తా:—అర్జునా ! అసుర సంపత్తితో గూడినవారు పైన చెప్పిన గుణములు గలిగి దుర్మతిచే అల్పబుద్ధులు నష్టాత్మలు, క్రూరకర్మలు, లోకమునకు శత్రువులునయి లోకనాశనమునకు కారకులగుచున్నారు.

కామ మాశ్రిత్య దుష్పూరం దంభ మాన మదాన్వితాః
మోహా ద్గృహీత్వా ఽసద్గ్రాహాన్ ప్రవ ర్తన్తేఽశుచివ్రతాః॥ 10

కోరఁగూడని కోరికల్, కోరుచుండి,
క్షుద్ర దేవతలను, వీరు, కొలుచుచుండి,
దంభ, మాన, మదమ్ములఁ, దాల్చుచుండి
మోహమునఁబడి, పరులను మోసపుత్తు్రి.

తా:—వారు హద్దులేని కామముచే మోహితులై కోరగూడని కోరికలను కోరుచు క్షుద్రదేవతలను గొలుచుచు దంభము, మానము, మదము ననుగుణములు గలిగి మోహమునబడి అపవిత్రములగు కార్యముల నాచరింతురు.

చిన్తా మపరిమేయాం చ ప్రళయాన్తా ముపాశ్రితాః
కామోపభోగపరమా ఏతావ దితి నిశ్చితాః॥ 11

అంతులేనట్టి, చింతల, నాశ్రయించి,
కామభోగమ్ములే, తమగతిగ నెంచి,
వానికొఱకయి, యెంతయుఁ బాటుపడుచు
మరణమనుమాట, మదిలోన మఱచియుంద్రు.

తా:—వారు అంతులేనికోరికల నాశ్రయించి కామభోగములే తమ గతిగతలంచి వాటికొఱకై తమజీవితకాలమంతయు వ్యయపఱచి, మరణమును మాటనే మఱచి వ్యవహరించుచున్నారు.

ఆశాపాశశతైర్బద్ధాః కామక్రోధపరాయణాః
ఈహ న్తే కామభోగార్థ మన్యాయే నార్థసఞ్చయాన్॥ 12

వందలకొలంది, యాశలఁ బట్టువడుచుఁ,
దగులువడి కామమందుఁ, క్రోధమ్మునందుఁ
గామభోగార్థముల, నిలఁ గాంచుకొఱకుఁ
గడఁగుదురు, వీర, లన్యాయకార్యములకు.

తా:—వారు వందలకొలది ఆశలను క్రాళ్ళచే గట్టబడి, కామమునందును, క్రోధమునందును తగుల్కొనినవారై యీ లోకమున కామభోగములను బొందుటకై పరద్రవ్యాపహరణము మున్నగు అన్యాయకార్యములచే అర్థసమూహమును సంపాదింపగోరుచున్నారు.

ఇద మద్య మయా లబ్ధ మిమం ప్రాప్స్యే మనోరథమ్
ఇద మస్తీద మపి మే భవిష్యతి పున ర్ధనమ్॥ 13

ఇంత, నిప్పుడు, నే, గడియించినాఁడఁ,
గూర్చి యుంచినధనమును గూడఁగలదు;
నింతకంటెను గూడ, నార్జింపఁగలను,
ఎల్ల నావాంఛితములఁ, జెల్లించుకొనెద.

తా:—అసురభావమునచే బుట్టినవారిట్లు తలంతురు:

"నే నిప్పు డింత ద్రవ్యమును గడించితిని. దీనివలన నాకు కావలసిన కోరికలను ఈ ధనముచే చెల్లించుకొనగలను. ఇంతకంటె నెక్కువ ధనము నార్జింపఁగలను."

అసౌ మయా హతశ్శత్రు ర్హనిష్యే చాపరా నపి
ఈశ్వరోఽహ మహంభోగీ సిద్ధోఽహం బలవాన్ సుఖీ॥ 14

ఇతని, నాశత్రుఁ, జంపితి, నితరరిపుల
నిట్టులే సంహరించెద, నీశ్వరుండఁ,
పరమ భోగిని నేను, సంపన్నుఁడేను,
ప్రబలబలవంతుఁడను, సుఖవంతుఁడేను.

తా:—'నేను నా శత్రువును జంపితిని. ఇతర శత్రువులనుగూడ ఇట్లే సంహరింప గలను. నేను ఈశ్వరుడను. నేను పరమభోగిని. నేను సంపన్నుడను, బల వంతుడను. నాకు సుఖములకు లోపములేదు.'

ఆఢ్యోఽభిజనవా నస్మి కోఽన్యో స్తి సదృశో మయా
యక్ష్యే దాస్యామి మోదిష్య ఇత్యజ్ఞాన విమోహితాః॥ 15

ఎంతధన, మెట్టి కులము, నా కెవఁడు సముఁడు,
యజ్ఞ మొనరింతు, ధనమిత్తు, యాచకులకు,
సర్వవిధములచేతను, సంతసింతు,
నందు, రవివేకవశులయి, యసురులిట్లు.

తా:—'నేను ధనవంతుడను, నాది గొప్పకుటుంబము, నాకు సాటివచ్చువాడు ఇంకెవ్వడునులేడు. యజ్ఞములు చేయుదును. యాచకులకు ధనము నిచ్చెదను. అంతులేని సంతోషమును పొందుదును' అని పలుకుచు అజ్ఞానమోహముచే వారు పలుకుచుందురు.

అనేకచిత్తవిభ్రాన్తా మోహజాల సమావృతాః
ప్రసక్తాః కామభోగేషు పతంతి నరకేఽశుచౌ॥ 16

బహువిషయసక్తిఁ, జిత్తవిభ్రాంతిగలిగి,
గట్టిగా, మోహపాశాలఁ జుట్టఁబడుచుఁ,
గామభోగపరాయణుల్, గడకుఁ, బార్థ!
ఘోరనరకంబులోపలఁ, గూలుచుండ్రు.

తా:—అనేకవిధములగు చిత్తవిభ్రాంతిచే మోహమనెడి వలలో చిక్కుకొన్న వారయి విషయభోగములయందు ఎక్కువ ఆసక్తికలవారై ఆసురభావ సంపదగలవారు రౌరవాది ఘోరనరకములను పొందుచున్నారు.

ఆత్మసమ్భావితాః స్తబ్ధా ధనమాన మదాన్వితాః
యజన్తే నామయజ్ఞైస్తే దమ్భే నావిధిపూర్వకమ్॥ 17

పొగడికొని తమ్మఁ, బెద్దలఁ దెగడి, వీరు,
ధనముచే, నభిమాన మదమ్మలంది,
దంభమునకయి, విధివిరుద్ధమ్మలైన,
యెన్ని యో, యజ్ఞముల నాచరించుచుండ్రు.

తా:—తమ్మితాము పొగడుకొనుచు, పెద్దలను దూషించుచు ధనసంపదచే అభిమాన మదములతోగూడి శాస్త్రవిధులకు వ్యతిరేకముగ నామమాత్రపు యజ్ఞములను చేయుచున్నారు.

అహఙ్కారం బలం దర్పం కామం క్రోధం చ సంశ్రితాః
మా మాత్మ పరదేహేషు ప్రద్విషన్తో ఽభ్యసూయకాః॥ 18

కామపరులయి, కడు నహంకారమంది,
క్రోధ, బల, దర్పములతోడఁ గూడి, వీరు,
వారిలో, మఱితరులలోఁ బర్వ్వ, నన్ను,
సరకుగొనరు, పరోన్నతి సైపకుండ్రు.

తా:—వారు అహంకారమును బలమును గర్వమును క్రోధమును ఎక్కువగా ఆశ్రయించినవారయి, వారియందును ఇతరులయందునుగూడ అంతర్యామినై యున్న నన్ను లెక్కచేయక అసూయాపరులయి ఇతరులను ద్వేషించు చున్నారు.

తా నహం ద్విషతః క్రూరాన్ సంసారేషు నరాధమాన్
క్షిపా మ్యజస్ర మశుభా నాసురీ ష్వేవ యోనిషు॥ 19

ఇవ్విధంబున, నన్ను ద్వేషించుచుండి,
చెరుపె యెంచుచు, నెప్పుడున్ జెరుపెచేయు,
క్రూరుల, నరాధములను, సంసారమందుఁ,
బుట్టఁజేయుదు, నసురుల పొట్టలందె.

తా:—ద్వేషభావముకలిగి, దుర్మార్గులై చెడుపనులను జేయునట్టి, క్రూరులను నరాధములను సంసారమున బుట్టజేయు అసురయోనులయందే ఎల్లప్పుడు త్రోసివేయుచుందును.

ఆసురీంయోని మాపన్నా మూఢాః జన్తని జన్మని
మా మప్రాప్యైవ కౌన్తేయ తతో యా న్త్యధమాం గతిమ్॥20

అర్జునా! వీరు, జన్మ జన్మాన్తరమున,
నసురులై పుట్టుటయెకాక, యంతకంత,
నీచతరగర్భములను, జన్మించుచుండ్రు,
మూఢులౌటను, నను, వీరు పొందలేరు.

తా:—'వారు జన్మజన్మాన్తరములలో అసురయోనులయందు జన్మించుటయేగాక వారు అవివేకులయిన కారణమున నన్ను పొందలేక సన్మార్గమునకు మితి లేనిదూరముననుండి నీచతరములగు గర్భములందు జన్మించుచుందురు.'

విశే:—ఇంతవఱకు ఆసురసంపదతో గూడిన నరాధముల కృత్యములును, వాని వాని ఫలితములును వివరింపబడినవి. ఆసురవృత్తికి మూలమును, దాని నివారించుమార్గమును వివరింపబడును.

త్రివిధం నరకస్యేదం ద్వారం నాశనమాత్మనః
కామః క్రోధ స్తథా లోభ స్తస్మా దేత త్త్రయం త్యజేత్॥ 21

నరకమునకును, ద్వారమ్మ్ల, లరయ, మూఁడు,
కామమును, క్రోధ, లోభముల్, గాన, వీని,
నాత్మ నాశనకరమైన యట్టివాని,
విడువవలయును, ఫల్గునా! విడువవలయు.

తా:—నరకమునకు కామక్రోధలోభములను మూడును మార్గములు. ఈ మూడు ద్వారములును ఆత్మను నశింపజేయునవి. కావున ఆ మూడింటిని తప్పక విడువవలయును.

ఏతై ర్విముక్తః కౌన్తేయ తమోద్వారై స్త్రిభి ర్నరః
ఆచర త్యాత్మన శ్శ్రేయ స్తతో యాతి పరాంగతిమ్॥ 22

మూటి, నీద్వారముల, నర్థి దాఁటు వాఁడు,
దనకు, శ్రేయస్కరంబయి తనరునట్టి,
యర్హకర్మముల్మలన్నియు, నాచరించి
పరమపదమును, ఫల్గునా ! పడయఁగలఁడు.

తా:— కామక్రోధ లోభములనెడి యీ మూడు నరకద్వారములను దాటి సత్కర్మల నాచరించిన నరుడు తనకు శ్రేయస్కర మయినది, ఉత్కృష్ట మైనదియునగు మోక్షమును పొందును.

య శ్శాస్త్ర విధి ముత్సృజ్య వర్తతే కామకారతః
న స సిద్ధి మవాప్నోతి న సుఖం న పరాంగతిమ్॥ 23

శాస్త్రవిధిఁబట్టి, కర్మముల్ సలుపకుండ,
నిచ్చవచ్చినయట్లు కావించువాఁడు,
గాంచఁడు, ఫలమ్మ్మఁగాని సుఖమ్మ్మఁగాని,
యింక, వానికి, నామోక్ష మెట్లులబ్బు ?

తా:—'కామ ప్రవృత్తిగలవాడై, శాస్త్రములు విధించిన కర్మముల నాచరింపని వానికి తన యిష్టము వచ్చినట్లు ప్రవర్తించువానికి, కర్మఫలమునుగాని శాంతినిగానిపొందడు. అట్టివానికి పరమపదము (మోక్షము) ఎట్లుఅబ్బును ?

తస్మాచ్ఛాస్త్రం ప్రమాణం తే కార్యాకార్యవ్యవస్థితౌ
జ్ఞాత్వా శాస్త్రవిధానోక్తం కర్మ కర్తు మిహార్హసి॥ 24

కార్యమునకును, మఱియు నకార్యమునకు,
శాస్త్రమె ప్రమాణమా, నీకు, సర్వగతులఁ,
గాన, శాస్త్ర విధానోక్త కర్మములను,
దెలిసి, చేయంగ దగును, గుంతీ కుమార !

తా:—'కార్యమునకును, అకార్యమునకును శ్రుతి, స్మృతి మీమాంసలే ప్రమాణములు. అవియే జ్ఞాన సాధనములు కావున, శాస్త్రములచే నుపదేశింపబడిన ధర్మమును తెలిసికొని నీవు స్వధర్మమగు యుద్ధమును చేయుటకుఁ దగియున్నావు.

ఇతి శ్రీభగవద్గీతా సూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే
శ్రీ కృష్ణార్జున సంవాదే దైవాసుర సంపద్విభాగ
యోగోనామ షోడశోఽధ్యాయః.

ఇది ఉపనిషద్రూపమును, బ్రహ్మవిద్యయును,
యోగశాస్త్రమును, శ్రీకృష్ణార్జున సంవాదము నను
భగవద్గీతలలో దైవాసుర సంపద్విభాగయోగ మను
పదునాఱవ అధ్యాయము.

# శ్రీమద్భగవద్గీతా

## సప్తదశోఽధ్యాయః

## శ్రద్ధాత్రయవిభాగయోగః.

**అర్జున ఉవాచ :—**

యే శాస్త్రవిధి ముత్సృజ్య యజన్తే శ్రద్ధయాన్వితాః
తేషాం నిష్ఠా తు కా కృష్ణ సత్త్వ మాహో రజస్తమః ॥ 1

**అరునుండిట్లనియె :—**

శాస్త్రవిహితము కాకుండ, శ్రద్ధతోడ
సలుపువారల పూజకు ఫలముగలదె ?
అట్టివారలు, సలిపెడు నట్టిపూజ,
సత్త్వమా ? తామసమ ? రాజసమ్మ ? చెపుమ.

**తా:**—అరునుడు శ్రీకృష్ణునిట్లు ప్రశ్నించుచున్నాడు:

'శాస్త్రోక్తవిధానమును గుర్తెఱుగలేక పోవుటచే దాని ననుసరింపలేక శ్రద్ధతో మాత్రము కూడుకొనిన వారై దేవాదుల పూజించువారి ఆచరణ మెట్టిది ? సాత్త్వికమా ? రాజసమా ? తామసమా ?

శ్రీ భగవానువాచ:—

త్రివిధా భవతి శ్రద్ధా
దేహినాం సా స్వభావజా
సాత్త్వికీ రాజసీ చైవ
తామసీ చేతి తాం శృణు॥ 2

శ్రీ కృష్ణభగవానుండిట్లనియె:—

"ఫల్గునా! దేహధారుల ప్రకృతిఁబట్టి
శ్రద్ధ, సాత్త్వికమనియును, రాజసమని,
తామసంబని, మూడువిధాల, నుండు,
వీని, వివరమ్మ్నగా, నీకు, వినుతు, వినుము.

తా:—శ్రీకృష్ణభగవాను డిట్లు చెప్పెను:

'అర్జునా! దేహధారులయిన వారి శ్రద్ధ మూడువిధములు. సాత్త్వికము, రాజసము, తామసమనియు మూడు విధములగు శ్రద్ధను గుఱించి వివరముగ చెప్పెదను వినుము.'

విశే:—'కర్మ కర్తు మిహార్హసి' యని ఘంటాపథమున నుపదేశింపబడికూడ అర్జునుడు అజ్ఞానవశమున మఱియొక ప్రశ్న నడిగెను. శ్రీకృష్ణుడు 12 వ అధ్యాయమున 'శ్రద్ధయా పరయోపేతా స్తేమే యుక్తతమా మతాఃʼ అని చెప్పి శ్రద్ధను వివరించుటకై శ్రద్ధాత్రయమును వివరింపబూనెను.

సత్త్వానురూపా సర్వస్య శ్రద్ధా భవతిఒభారత
శ్రద్ధామయో ఒయం పురుషో యో యచ్ఛ్రద్ధ స్స ఏవ సఃII3I

స్వాంతసంస్కారమునుబట్టి, ప్రాణులకును,
గలుగుచుండును, శ్రద్ధయు; గాన, వినుము
వారివారి గుణమ్ములఁబట్టి, శ్రద్ధ
యిట్టి దిట్టిదియని, పార్థ యెఱుఁగఁగ నగు.

తా:—అర్జునా ! సమస్తప్రాణులకును శ్రద్ధ వారివారి సంస్కారమునుబట్టి కలుగుచున్నది. ఏ పురుషుడెట్టి శ్రద్ధనుధరించిన వాడో, వారివారి గుణములబట్టి తెలియదగును.

విశే:—అందఱుమనుష్యులకును ముఖచరణాద్యవయవములు సమానములయినను వారి తెలివితేటలు వేఱు. ముఖ్యభేదము బాహ్యముకాదు. అంతరంగమునను న్నది. శ్రద్ధ అంతఃకరణభేదముచె గలుగునది.

యజన్తే సాత్త్వికా దేవాన్ యక్షరక్షాంసి రాజసాఃI
ప్రేతాన్ భూతగణాం శ్చాన్యే యజన్తే తామసా జనాఃII 4

తివిరి, కొల్తురు సాత్త్వికుల్, దేవతలను;
రాజసులుగొల్తు్ర, యక్షుల రాక్షసులను,
తామసులు గొల్చుచుందురు, తవిలిదవిలి,
ప్రేతవితతిని, మఱియును భూతతతిని.

తా:—సాత్త్వికగుణ సంపన్నులు దేవతల ప్రీతికొఱకై యాగములుచేయుదురు. రాజసగుణముకలవారు యక్షరాక్షసులను గొలుతురు తామసులయినవారు ప్రేతములను, భూతములను సేవింతురు.

అశాస్త్రవిహితం ఘోరం తప్యన్తే యే తపోజనాః
దమ్భాహఙ్కారసంయుక్తాః కామరాగ బలాన్వితాః॥ 5

కర్శయన్త శ్శరీరస్థం భూతగ్రామ మచేతసః
మాం చై వాన్తశ్శరీరస్థం తాన్ విద్ధ్యాసురనిశ్చయాన్॥ 6

కడునహం కారయుక్తులు, కామపరులు,
రాగ, బల, దంభయుతులు, శాస్త్రవిధివీడి,
తామసలెడి, భీకర తపమువలనఁ,
దనువునందలి యింద్రియ తతిని, మఱియు;
దానిలోనుండి, సాక్షిగాఁ దనరుచుండు
ననున్నఁ, గృశియింపఁజేయుచు నున్నవారు,
తత్త్వమెఱుఁగని, మూఢచేతసులు గాన,
నసురులని, వారిఁ దెలియగా నగును, బార్థ !

తా :—ఈగీతములలో ఆసురభావముతో గూడినవారి లక్షణములు వివరింపబడినవి. దంభము, అహంకారముతో గూడినవారై కామము, రాగము, బలముతో గూడినవారై యుక్తాయుక్తజ్ఞానము లేనివారయిన అసురభావము గలవారు తాము చేయు భీకరమగు పనులచే శరీరమునందలి ఇంద్రియసమూహమును కృశింపఁజేయుచు, శరీరమునందున్న ననున్నగూడ కృశింపజేయుచున్నారు. వారునాతత్త్వము తెలియని మూఢచేతస్కులు, కావున వారిని ఆసురభావము గలవారినిగా తెలిసికొనుము.

ఆహార స్త్వపి సర్వస్య త్రివిధో భవతి ప్రియః
యజ్ఞ స్తప స్తథా దానం తేషాం భేద మిమం శృణు॥ 7

ప్రాణులకు, వారి గుణములఁ బట్టియుండు,
ప్రియము, లాహారములు, మూఁడువిధములుగను;
యజ్ఞ, దాన, తపమ్ములు, నట్లెయుండు,
వీని, వివరించి వినిచెద, వినుము, విజయ !

తా :—ప్రాణులన్నిటికి వారివారి గుణములనుబట్టి యాహారము మూడువిధములుగ నుండును. ఆవిధముగనే వారి యజ్ఞ, దాన, తపములుగూడ మూడువిధము లుగ నుండును. ఆ తారతమ్యమును వివరించి చెప్పెదను వినుము.

ఆయు స్సత్త్వ బలా రోగ్య సుఖప్రీతి వివర్ధనాః
రస్యాః స్నిగ్ధాః స్థిరా హృద్యా ఆహారా స్సాత్త్వికప్రియాః॥ 8

సరసమై, ఘృతపక్వమై, చిరము నిలిచి,
యాయు, రారోగ్య, బల, స త్త్వ హర్షములను,
బెంచునవి, సా త్త్వికులకును ప్రియములయిన,
భోజ్యవస్తువులయి, భువిఁ బొలుచుచుండు.

తా:—సా త్త్వికులకు ప్రియమగు ఆహారములను వివరించుచున్నాడు :

ఆయుర్దాయమును, దేహమును, బలమును, బుద్ధిబలమును, ఆరోగ్యమును, సుఖమును, సంతోషమును, అభివృద్ధిని గలిగించునవియు; రసవంతములును, చిరకాలముండునవియు, నేతితో వండబడినవియు, మనోహరములు నగు భోజనపదార్థములు సా త్త్విక గుణసంప త్తిగలవారి కిష్టమగుచున్నవి.

కట్వామ్ల లవణాత్యుష్ణ తీక్ష్ణ రూక్ష విదాహినః
ఆహారా రాజస స్యేష్టా దుఃఖ శోకామయప్రదాః ॥ 9

పులుసు, చే, దుప్పు కారముల్, గలిసియుండి,
వేఁడిగానుండి, దప్పిని వృద్ధిఁజేసి,
వివిధదుఃఖమ్ములను, మఱి వివిధ రుజలఁ,
బెంచునవి, రాజసులకును బ్రియములగును.

తా:—రజోగుణము ప్రధానముగా గలవారి కిష్టములగు పదార్థములను దెలుపు చున్నాఁడు.

పులుసు, చేదు, ఉప్పు, కారము గలిగినవి, వేడిగానున్నవి, దప్పిని గలిగించునవి, దుఃఖమును శోకమును రోగమును గలుగజేయునవి అగు భోజనపదార్థములు రాజసగుణముగలవారికి యిష్టములగును.

యాతయామం గతరసం పూతి పర్యుషితం చ యత్
ఉచ్ఛిష్ట మపి చామేధ్యం భోజనం తామసప్రియమ్॥ 10

చల్లనై, చప్పనై, మఱి చలిదియు నయి,
పట్టరానట్టి, చెడుఁగంపు గొట్టుచుండు,
తినఁగ మిగిలిన, నీచప్రఁదిండి, భువిని,
దద్దయుఁ, బ్రియంబుగానుండుఁ, దామసులకు.

తా:—తామసులగు వారి కిష్టమగు ఆహారము వివరింపబడినది:

బాగుగా ఉడుకనిది, రుచిలేనిది, దుర్గంధములతో గూడినది, చలిదియు, భుజింపగా మిగిలినదియు, నీచమయినదియు యజ్ఞమున కర్హముగానట్టియు భోజనము తామసగుణులకు ఇష్టమై యుండును.

విశే:—పై మూడు గీతములలో సాత్త్విక, రాజస, తామసగుణములు గలవారికి ఇష్టమగు ఆహారములను వివరించినాడు. ఆహారములనుబట్టి వారివారిహృదయ ధర్మములనుగూడ గ్రహింపవీలగును.

అఫలాకాంక్షిభి ర్యజ్ఞో విధిదృష్టో య ఇజ్యతే
యష్టవ్య మేవేతి మన స్సమాధాయ స సాత్త్వికః॥ 11

శాస్త్రమునఁ జెప్పఁబడెఁగాన, శ్రద్ధతోడ,
సలుపవలెనని, స్థిరముగాఁదలచి, మదిని
నించుకయుఁగూడ, ఫలమపేక్షింపకుండ.
సలుపఁబడుచుండు యజ్ఞంబు, సాత్త్వికంబు.

తా:—ఫలకాంక్ష యేమాత్రమునులేక యాగమునుచేసి తీరవలయునను స్థిరసంకల్పముచే శ్రద్ధతో చేయబడు యాగము శాస్త్రవిధిప్రకారము చేయబడునది సాత్త్వికమని చెప్పబడును.

అభిసన్ధాయ తు ఫలం దమ్భార్థమపి చైవ యత్
ఇజ్యతే భరతశ్రేష్ఠ తం యజ్ఞం విద్ధి రాజసమ్॥ 12

ఫలముఁ, బొందంగవలయునన్, వాంఛచేతఁ,
ప్రబలమైన, ప్రతిష్ఠను, బడయుకొఱకు
సలుపఁబడుచుండు యజ్ఞమున్, సవ్యసాచి!
తెల్లముగ, రాజసంబని తెలియవలయు.

తా:—'ఓ భరత శ్రేష్ఠుడా! ఫలమును పొందవలెనను గాఢవాంఛ చేతను, ఎక్కువ ప్రతిష్ఠ గడించవలెనను కోరికతోను చేయబడు యజ్ఞమును రాజసమని తెలియవలయును.'

విధిహీన మసృష్టాన్నం మన్త్రహీన మదక్షిణమ్
శ్రద్ధావిరహితం యజ్ఞం తామసం పరిచక్షతే॥ 13

శాస్త్రవిధి, యించుకయులేని, శ్రద్ధలేని,
మంత్రములులేని, దక్షిణమాటలేని,
అన్నదాన, మనన్ననో, యసలెలేని,
యజ్ఞమును, దామసంబనియండ్రు, పార్థ !

తా:—శాస్త్రమున జెప్పబడినదానికి విపరీతమును, శ్రద్ధలేనిదియు, మంత్రములు గాని, దక్షిణకొని లేనిది, అన్నదానమను మాటయే లేకుండ చేయబడిన యజ్ఞమును తామసమని చెప్పుదురు.

విశే:—యజ్ఞములలో సాత్త్విక, రాజస, తామసములను మూడు భేదములను వివరించినాడు.

దేవ ద్విజ గురు ప్రాజ్ఞ పూజనం శౌచ మార్జవమ్
బ్రహ్మచర్య మహింసా చ శారీరం తప ఉచ్యతే॥ 14

దేవతలఁ బెద్దలను, మఱిద్విజుల, గురులఁ,
గొలిచి, శౌచార్జవములఁ, గూడియుంట,
బ్రహ్మచర్య, మహింసయు, బాయకుంట,
దేహసంబంధ తపమని తెలియవలయు.

తా:—తపస్సునందుగల మూడు విధములను వివరించుచున్నాడు :

దేవతలను, బ్రాహ్మణులను, గురువులను విద్వాంసులను పూజించుటయు, బాహ్య అభ్యంతరములయందు శుచిత్వమును నాటించుట, కుటిలత్వము లేకుండుట, బ్రహ్మచర్యమును పాటించుట, (పూలను, చందనమును, వనితలను గోరకుండుట) అహింసను పాటించుట — ఇవన్నియు శరీర సంబంధమగు తపస్సును పాటించుటయని తెలియుము.

అనుద్వేగకరం వాక్యం సత్యం ప్రియ హితం చ యత్
స్వాధ్యాయాభ్యసనం చైవ వాఙ్మయం తప ఉచ్యతే॥ 15

ఒరులనొప్పింప, కెంతయు నొప్పుగాను,
బరమహితమైన సత్యముక్, బలుకుచుంట,
సతతమును, వేదపాఠముక్, సలుపుచుంట,
వాక్తపంబని, పెద్దలు పలుకుచుందు.

తా:—మాటలచే ఇతరుల మనస్సును నొప్పింప కుండుట, సత్యమును పలుకుట, హితమును బోధించుట, ఎల్లప్పుడు వేదమును చదువుట - ఇవన్నియు వాగ్రూపమగు తపమని చెప్పబడును.

మనఃప్రసాదః సౌమ్యత్వం మౌన మాత్మవినిగ్రహః
భావసంశుద్ధి రిత్యేత త్తపో మానస ముచ్యతే॥ 16

స్వాంతమున, శాంతమును, సంతసమునుదాల్చి,
మౌనమునుబూని, విషయసంపర్క మెడలి,
చెడుతలంపుల మదిలోనఁ జేర్చకుంట,
మానసాత్మక తపమని, జ్ఞానులండ్రు.

తా:—మనస్సును నిర్మలముగానుంచుకొనుట, మృదుస్వభావము గలిగియుండుట, వాఙ్నియమము, (అనగా మితముగా మాటలాడుట) అంతరింద్రియములను నిగ్రహించుట, చెడుతలంపులను (మాయ కౌటిల్యము, వంచనము) మనసులో జొరనీయకుండుట, ఈ గుణములన్నియు మానససంబంధమగు తపస్సని చెప్పబడుచున్నది.

శ్రద్ధయా పరయా తప్తం తపస్తత్త్రివిధం నరైః
అఫలాకాంక్షిభి ర్యుక్తై స్సాత్త్వికం పరిచక్షతే॥ 17

శుద్ధమైనట్టి, యత్యంత శ్రద్ధతోడ,
ఫలముగోరక, యోగులు సలుపునట్టి,
త్రివిధమగు నీతపమ్ము, కుంతీకుమార !
సాత్త్వికంబంద్రు, భువిలోన, సత్పురుషులు.

తా:—అధికమగు శ్రద్ధతో నిర్మలమగు చిత్తముతో ఫలముగోరకుండ యోగులు చేయు పై తెలిపిన మూడువిధములగు తపస్సును సాత్త్వికమగు తపస్సని చెప్పుదురు.

సత్కారమానపూజార్థం తపో దమ్భేన చైవ యత్
క్రియతేత దిహ ప్రోక్తం రాజసం చల మధ్రువమ్॥ 18

పొగడఁబడుటకు, మానమ్ము బొందుటకును,
దంభమునకును, జేసెడు తపము, చూడ
స్థిరముగానిది; గావున, దీని, బుధులు,
ప్రకటముగ, రాజసంబని పలుకుచుంద్రు.

తా:—పొగడ్తల నందుటకును, గౌరవాదులను పొందుటకును, దంభముతో చేసెడు తపమును స్థిరమగుఫలము నొసంగదనియు, చంచలమయినదనియు రాజసతపమనియు చెప్పుదురు.

మూఢగ్రాహే ణాత్మనో య త్పీడయా క్రియతే తపః
పర స్యోత్సాదనార్థం వా త త్తామస ముదాహృతమ్॥ 19

కలిగినట్టి దురాగ్రహ కారణమునఁ,
దనకుఁ, బరులకుఁ గూడను, దప్పకుండ,
దుఃఖమును గలుగఁజేసెడు, దుష్టమైన,
తపము, తాపసమందురు, తత్త్వవిదులు.

తా:—దురాగ్రహము కారణముగాఁ దనకును, బరులకునుగూడ దుఃఖమును గలిగించెడు తపస్సును తామసముతోగూడిన తపమనిత త్త్వవిదులుచెప్పుదురు.

విశే:—ఇంతవఱకు జెప్పిన యీఱు గీతములచే తపస్సులోఁ గల భేదములు తెలుప బడినవి.

దాతవ్య మితి యద్దానం దీయతేఽనుపకారిణే
దేశేకాలే చపాత్రే చ తద్దానం సాత్త్వికం స్మృతమ్॥ 20

దేశ, కాల, పాత్రమ్ములఁ దెలిసి, తనకు,
మరల, నుపకృతిసేయంగ వెరవులేని
వానికి, నొసంగు, దానమ్ము, వాస్తవముగ,
సాత్త్వికంబని యెంతురు, సకలబుధులు.

తా:—దానమును జేయవలయునను నిశ్చయముతో దేశకాలపాత్రముల ననుసరించి, దానమును గ్రహించువారివలన నెట్టియుపకారము నపేక్షింపకుండ చేయు దానమును సాత్త్వికమని చెప్పుదురు.

విశే:—'దేశకాలపాత్రము'లన పుణ్యక్షేత్రములయందును, సంక్రాంతి మున్నగు పుణ్యకాలములయందును, దానము గ్రహించువారి పాత్రతను గుర్తింప వలెనని భావము.

యత్తుప్రత్యుపకారార్థం ఫల ముద్దిశ్య వా పునః
దీయతే చ పరిక్లిష్టం తద్దానం రాజసం స్మృతమ్ ॥ 21

ఫలమువాంఛించియేకాని, ప్రతిగఁ, దనకు
నుపకృతిని గోరియేకాని, యుల్లమందు
నొచ్చుకొనికాని, పరులకు నిచ్చునట్టి
దానమును, రాజసంబని తలఁపవలయు.

తా:—దానముచేయువారు దానివలన ఫలము నపేక్షించిగాని, గ్రహించినవారివలన ప్రత్యుపకారమును కోరిగాని, మనసున బాధపడుచుగాని యితరులకిచ్చిన దానము రాజసముతోకూడిన దానమని గ్రహింపవలెను.

అదేశకాలే యద్దాన మపాత్రేభ్యశ్చ దీయతే
అసత్కృత మవజ్ఞాతం తత్తామస ముదాహృతమ్॥ 22

తగనితఱిఁ, దగని దేశానఁ, దగనివారి
కొసఁగు, దానము, సత్పాత్ర మొదవినపుడు,
గౌరవింపకయే కాని, కసరికాని,
సలుపుదానమ్ము, తామస మిలను బార్థ !

తా:—దానముచేయువారు దేశకాల పాత్రముల నెఱుగకుండ అయోగ్యులైనవారికి పాదప్రక్షాళనాది గౌరవములేక గాని, అవమానపూర్వకముగ గాని చేయు దానమును తామసమగు దానమని గ్రహింపవలయును.

విశే:—పై మూడు గీతములందును దానములలోగల భేదములు తెలుపబడినవి.

ఓం తత్సదితి నిర్దేశో బ్రహ్మణస్త్రివిధః స్మృతః
బ్రాహ్మణాస్తేన వేదాశ్చ యజ్ఞాశ్చ విహితాః పురా॥ 23

ఉత్తమములైన, 'ఓం', 'తత్తు', 'సత్తు' లనెడు
మూఁడునామమ్ము, లాబ్రహ్మమునకు, వెలసె;
బ్రహ్మమే వెలయించెను, బ్రాహ్మణులను,
వేదముల, యజ్ఞములను, సృష్ట్యాదియందు.

తా :—బ్రహ్మము ఓం, తత్, సత్, అను మూడునామములచే పిలువబడుచున్నది. (బ్రహ్మవేత్తలు బ్రహ్మము నానామములచే పిలుచుచుందురు). ఆబ్రహ్మమే సృష్టి మొదటిలో వేదములను, యజ్ఞములను, బ్రాహ్మణులను సృష్టించెను.

తస్మా దో మిత్యుదాహృత్య యజ్ఞ దాన తపఃక్రియాః
ప్రవర్తన్తే విధానోక్తా స్సతతం బ్రహ్మవాదినామ్ ॥ 24

కాన, శాస్త్రోక్తమైనట్టి కర్మములగు,
యజ్ఞ, దాన, తపమ్ముల, నాచరింపఁ
గడఁగినప్పుడు, మొదట, నోం కారపదమె,
పలుకుదురు, బ్రహ్మవాదులు, పాండుపుత్ర!

తా:—'కావుననే శాస్త్రోక్త కర్మలని యొప్పుచుండు యజ్ఞములు, దానములు, తపములు చేయునపుడు మొదట 'ఓం' అనుపదమునే బ్రహ్మవాదులు పలుకుచుందురు.'

తది త్యనభిసనాయ ఫలం యజ్ఞతపఃక్రియాః
దాన క్రియాశ్చ వివిధాః క్రియన్తే మోక్షకాంక్షిభిః॥ 25

మోక్ష కాములు, ఫలమం దపేక్ష లేక,
యజ్ఞ, దాన, తపమ్ముల నాచరింపఁ
దాము మొదలిడుటకు ముందు, 'తత్' పదంబె
నుడివి, కర్మమ్ములకు మఱి, కడఁగుచుంద్రు.

తా:—'మోక్ష కాములయినవారు ప్రతిఫలాపేక్ష లేక తాము చేయు యజ్ఞదాన తపములకు ముందుగా 'తత్' అను పదమునుచ్చరించి తాము చేయు కర్మలను ప్రారంభింతురు.'

సద్భావే సాధు భావే చ సది త్యేత త్ప్రయుజ్యతే
ప్రశస్తే కర్మణి తథా సచ్ఛబ్దః పార్థ! యుజ్యతే॥ 26

'సత్తు' కలదనుమాటకు సంజ్ఞ, మఱియు
'మంచి' దను నర్థమునుగూడఁ గాంచుఁ, గాన
సర్వశుభకర్మములయందు, 'సత్' పదంబె
వాడుచుందురు, సతతమ్మ, బ్రహ్మవిదులు,

తా:—'సత్' అను పదమునకు 'కలదు' అని యొక యర్థమును 'మంచి' అని ఇంకొక యర్థమును గలవు. కావున అన్ని శుభకర్మములయందు 'సత్' పదమునే బ్రహ్మము నెఱిగినవారెల్లపుడు వాడుచురు.

విశే:—లోకములో నుత్తములగు వస్తువులను, కర్మలను బ్రహ్మస్వరూపములనియే చెప్పుదురు.

యజ్ఞే తపసి దానే చ స్థితి స్సదితి చోచ్యతే
కర్మచైవ తదర్థీయం సదిత్యే వాభిధీయతే॥ 27

యజ్ఞ, దాన, తపోనిష్ఠనంద్రు, 'సత్తు'
యజ్ఞ, దాన, తపమ్ము, లా యజ్ఞపురుషు
ప్రీతికే చేయఁబడుఁగాన, వీనిఁగూడ
'సత్తె' యందురు, ఫల్గునా ! శాస్త్రవిదులు.

తా:—'యజ్ఞదాన తపములందు నిష్ఠగలిగియుండుటను గూడ 'సత్' అనియే చెప్పుదురు. యజ్ఞదాన తపములన్నియు యజ్ఞపురుషుని ప్రీతి కొఱకే చేయబడుచున్నవి గాన వానినిగూడ సత్తని చెప్పనగును.'

అశ్రద్ధయా హుతం దత్తం
తపస్తప్తం కృతం చ యత్
అసది త్యుచ్యతే పార్థ !
న చత త్ప్రేత్యనో ఇహ॥ 28

శ్రద్ధలేనట్టివారిచేఁ, జేయఁబడిన,
సవన, దాన, తపమ్ము, 'లసత్తు'; గాన
నిహపరంబుల ఫలముల, నీయలేవు;
భరత వంశపవిత్ర ! యో పాండుపుత్ర !

తా:—శ్రద్ధలేని వారిచే చేయబడిన యజ్ఞదాన తపములు మూడును 'అసత్తులు'. అవి యీ లోకమునగాని, చచ్చిన తరువాత గలుగు పరలోకమునగాని సుఖములు గలిగింపలేవు. అనగా శ్రద్ధలేనిదే ఫలము రాబోదని భావము.

ఇతి శ్రీభగవద్గీతా సూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం
యోగశాస్త్రే శ్రీకృష్ణార్జున సంవాదే
శ్రద్ధాత్రయ విభాగ యోగోనామ
సప్తదశోఽధ్యాయః.

ఇది ఉపనిషద్రూపమును బ్రహ్మవిద్యయును, యోగశాస్త్రమును,
శ్రీకృష్ణార్జున సంవాదమును నను భగవద్గీతలలో
శ్రద్ధాత్రయ విభాగ యోగమను పదునేడవ అధ్యాయము.

# శ్రీమద్భగవద్గీతా

## అష్టాదశోఽధ్యాయః.

## మోక్షసన్న్యాస యోగః

**అర్జునఉవాచ :—**

సన్న్యాసస్య మహాబాహో తత్త్వ మిచ్ఛామి వేదితుమ్
త్యాగస్య చ హృషీకేశ ! పృథ క్కేశినిషూదన. 1

**అర్జునుండిట్లనియె :—**

"కేశిరాక్షసుఁగూల్చిన, కీర్తిమూర్తి !
ఇంద్రియనియామకుఁడవగు, హృదయవర్తి !
త్యాగ సన్న్యాసములలోని, తత్త్వమెల్ల
నెఱుఁగఁగోరితిఁ, దెలుపు శ్రీకృష్ణమూర్తి !"

**తా :—** కేశిరాక్షసుని జంపిన యో కృష్ణా ! ఇంద్రియములను నియమించువాఁడా !
సన్న్యాసము, త్యాగము అను రెండు శబ్దములయొక్క అర్థవిశేషమును,
వాని తత్త్వమును వివరముగా తెలిసికొనగోరుచున్నాను తెలుపుము.

**విశే:—** శ్రీకృష్ణుని యుపదేశము ముగిసినపిదప తా నేమిచేయుటకును పాలుపోక,
యుద్ధముచేయుట కిచ్ఛకలుగక పై విధముగ ప్రశ్నించెను.

శ్రీభగవానువాచ :—

కామ్యానాం కర్మణాం న్యాసం సన్న్యాసం కవయో విదుః
సర్వకర్మ ఫలత్యాగం ప్రాహు స్త్యాగం విచక్షణాః॥ 2

శ్రీకృష్ణభగవానుం డిట్లనియె :—

"మనుజు, లిలలోనఁ, గామ్యకర్మములు వీడ,
దాని సన్న్యాసమనియండ్రు, ధర్మవిదులు,
సర్వకర్మఫలంబుల, సక్తి, వీడ,
త్యాగమనియండ్రు, దానినిఁ, దత్త్వవిదులు.

తా :—ఉత్కృష్టములగు కామ్యకర్మములను, అశ్వమేధాదులను చేయకుండుట సన్న్యాసమని పండితులు తెలిసికొనిరి. నిత్యనైమిత్తికకర్మల ఫలమును త్యజించుట త్యాగమని మఱికొందఱు పండితులు చెప్పుదురు.

త్యాజ్యం దోషవ దిత్యేకే కర్మ ప్రాహు ర్మనీషిణః
యజ్ఞ దాన తపఃకర్మ న త్యాజ్య మితి చా పరే॥ 3

కొందఱు, వివేకయుక్తు, లీ కువలయమునఁ,
బాప కర్మములను, వీడవలయు నంద్రు,
యజ్ఞ, దాన, తపమ్ముల, నాచరింప
వలయు నంచని, కొందఱు పలుకుచుంద్రు.

తా:—వివేకులయిన మఱికొందఱు అన్ని కర్మలును దోషముతో గూడిన వగుటచే విడువదగునని పలుకుదురు. ఇంక కొందఱు యజ్ఞ, దాన, తపో రూపము లయిన కర్మలను విడువ దగదని చెప్పుచున్నారు.

విశే:—పై రెండు గీతములలోను నాలుగభిప్రాయములు తెలుపబడినవి. 1. శాస్త్రములు విధించిన కర్మలను చేయకుండుట 2. కర్మల నాచరించినను ఫలమును విడచుట. 3. బంధమునకు కారణమగుటచే కర్మను చేయకుండుట 4. యజ్ఞ దాన తపోరూప కర్మను తప్పక చేయుట.

నిశ్చయం శృణు మే తత్ర త్యాగే భరతసత్తమ
త్యాగో హి పురుషవ్యాఘ్ర! త్రివిధ స్సమ్ప్రకీర్తితః॥ 4

భరత వంశో త్తమా! పార్థ! పురుషవర్య!
త్యాగమనియెడి, యీ, విషయమ్మ్మునందు,
నిశ్చయముచేసి, తెలిపెద, నీవు వినుము.
త్యాగ, మిబ్భువి, మూడు విధమ్మ్మ లండ్రు.

తా:—భరత వంశములో ఉత్తముడవు, పురుష శ్రేష్ఠుడవు అగు ఓ అర్జునా! నీవు ప్రశ్నించినవానిలో త్యాగమును గూర్చి నా నిశ్చితాభిప్రాయమును తెలిపెదను వినుము. త్యాగముకూడ మూడు విధములని వర్ణింపబడినది.

విశే:—పార్థుడడిగిన ప్రశ్నలకు విపులమగు సమాధానమును చెప్పుచున్నాడు.

యజ్ఞో దానం తపః కర్మ న త్యాజ్యం కార్య మేవ తత్
యజ్ఞో దానం తప శ్చైవ పావనాని మనీషిణామ్॥ 5

యజ్ఞ, దాన, తపమ్మ్మల, నాచరింప
వలయునెల్లరు, వానిని వదలఁదగదు;
యజ్ఞ, దాన, తపమ్మ్మలు, ప్రాజ్ఞులైన
పండితుల మతమం, దెన్నఁ, బావనములు.

తా:—యజ్ఞ, దాన తపములను మూడు కర్మలును విడువదగినవి కావు. తప్పక ఆచరింపవలసినవి. మనీషులయిన వారికి (ప్రజ్ఞగలవారికి) ఆ యజ్ఞ దాన, తపములు చిత్తశుద్ధిని గలిగించుటకు కారణము లగుచున్నవి.

ఏతా న్యపి తు కర్మాణి సంగం త్యక్త్వా ఫలాని చ
కర్తవ్యా నీతి మే పార్థ! నిశ్చితం మత ముత్తమమ్॥ 6

కాని, యీ కర్మములనెల్లఁ, గర్మఫలము
నందు నాసను విడనాడి, యాచరింపఁ
దగినదని, నేను దలఁచెదఁ, ధరణియందు,
నిదియె యుత్తమ మతమని, యెంచుచుందు.

తా:—'అయితే యజ్ఞ, దాన తపములను మూడు కర్మలును సంగములేక, ఫలమునం దాసలేక యాచరింప దగునని నేను తలచెదను. అదియే ఉత్తమమతమని గూడ తలచుచున్నాను.'

నియతస్య తు సన్న్యాసః కరణో నోపపద్యతే
మోహా త్తస్య పరిత్యాగ స్తామసః పరికీర్తితః॥ 7

ఆచరింపంగ, నియతమై నట్టివాని,
విహిత కర్మము నెవ్వరున్ విడువఁదగదు,
వాని, నజ్ఞాన వశమున, వదలువాని
త్యాగమును, దామసం బనఁదగును, పార్థ!

తా:—ఆచరింపదగినవని నిర్ణయింపబడిన కర్మలనెవ్వరును విడువరాదు. అజ్ఞానముచే నెవ్వరయిన విధింపబడిన కర్మలను వదలినచో వారి త్యాగమును తామస సంబంధమగు త్యాగమని చెప్పుదురు.

దుఃఖ మిత్యేవ యత్కర్మ కాయక్లేశభయా త్త్యజేత్
స కృత్వా రాజసం త్యాగం నైవ త్యాగఫలం లభేత్॥ 8

కర్మమును, కాయకష్టము, కలుగునటనెడు
భీతిచే, దుఃఖకరమని, వీడువాని
త్యాగ, మెన్నంగ, రాజసమగును; గాన,
దానిచే, వాఁడు, పొందఁడు త్యాగఫలము.

తా:—'శరీరమునకు కష్టము కలుగునను భయముచేగాని, దుఃఖమును గలిగించునని గాని, కర్మమానినచో అట్టి త్యాగమును రజోగుణ సంబంధమగు త్యాగమని చెప్పుదురు. దానిచే ఆ త్యాగమునకు ఫలములేదు.

కార్య మిత్యేవ యత్కర్మ నియతం క్రియతేఽర్జున
సంగం త్యక్త్వా ఫలం చైవ సత్యాగ స్సాత్త్వికో మతః॥ 9

నిత్య నైమిత్తికములను, నియతమైన
కర్మముల నెల్లఫలము, సంగమ్ములవదలి,
సలుపుచుండెడు త్యాగమే, సాత్త్వికమని
తెలియవలయును, ఫల్గునా ! తెలియవలయు.

తా:—"అర్జునా ! నిత్యములు, నైమిత్తికములు అగు కర్మలను సంగములేక, ఫలాపేక్ష వదలి చేయు త్యాగమును సాత్త్వికసంబంధమగు త్యాగమని గ్రహింపవలయును."

విశే:—పై మూడుగీతములందు త్యాగము మూడువిధములని, తామస, రాజస, సాత్త్వికములని వివరింపబడినది.

న ద్వేష్ట్యకుశలం కర్మ కుశలే నానుషజ్జతే
త్యాగీ సత్త్వ సమావిష్టో మేధావీ ఛిన్నసంశయః ॥ 10

సాత్త్వికుండును, త్యాగియు, సంశయములు
లేనివాఁడును, జ్ఞానియునైనవాఁడు
గాంచకుండును, సక్తి, సత్కర్మమందు;
అశుభకర్మమ్ములలో, ద్వేషమందకుండు.

తా:—సాత్త్వికుడైనవాడు, త్యాగియు (ఫలాపేక్షలేక కర్మలను చేయువాడును) విద్వాంసుడైనవాడును, సంశయములు లేనివాడును, శుభమునుగలిగించు నిత్యకర్మయందు ఆసక్తినిచెందడు. అశుభములగు కర్మలను ద్వేషింపడు.

న హి దేహభృతా శక్యం త్యక్తుం కర్మాణ్యశేషతః
యస్తు కర్మఫలత్యాగీ స త్యాగీ త్యభిధీయతే॥ 11

అవనిలో, దేహధారికి, నెవనికైన,
సర్వకర్మములను వీడ, శక్యమగునె?
కానఁ, గర్మఫలత్యాగి యైనవాఁడె,
త్యాగియని, చెప్పఁబడుటకుఁ దగినవాఁడు.

తా:—దేహధారికి (అనగా దేహమే ఆత్మయనితలచి అభిమానముగలవానికి) కర్మలన్నిటిని విడచుట శక్యముకాదుగదా! నిత్యకర్మల ఫలము నపేక్షింపకయే ఎవ్వడు కర్మలనొనర్చునో ఆతనిని త్యాగియని చెప్పుదురు.

అనిష్ట మిష్టం మిశ్రం చ త్రివిధం కర్మణః ఫలమ్
భవ త్యత్యాగినాం ప్రేత్య న తు సన్న్యాసినాం క్వచిత్॥ 12

ఇష్టము, నయిష్టమును, మిశ్ర, మివ్విధమునఁ,
గర్మఫలముల విధములు, గలవు, మూఁడు,
త్యాగి గానట్టి వాఁడు, జన్మాంతరమునఁ
బొందు, వీనిని, సన్న్యసి పొందఁడెప్పుడు.

తా:—ఇష్టము, అనిష్టము, మిశ్రము నను మూఁడువిధములుగ కర్మఫలములుండును. త్యాగముచేయనివారలకు ఈ మూడుఫలములును మరణానంతరము కలుగును. పరమార్థమగు సన్న్యాసమును గావించినవారలకు ఈ మూడుఫలములును చెందవు.

పంచైతాని మహాబాహో కారణాని నిబోధ మే
సాంఖ్యే కృతాన్తే ప్రోక్తాని సిద్ధయే సర్వకర్మణామ్॥ 13

సర్వకర్మసంసిద్ధికి, సాంఖ్యమందు,
బాగుగా నిర్ణయింపంగ బడినయట్టి,
పంచకారణముల, నీకుఁ బాండుపుత్ర!
తేటపఱచెద, వానిని దెలిసికొనుము.

తా:—అర్జునా! సాంఖ్యమందు (జ్ఞానమునందు, వేదాంతమునందు) సర్వకర్మల సంసిద్ధికి తెలుపబడినవియు, బాగుగా నిర్ణయింప బడినట్టియు కారణముల నైదింటిని తెలిపెదను. నీవు నానుండి తెలిసికొనుము.

అధిష్ఠానం తథా కర్తా కరణం చ పృథగ్విధమ్
వివిధాశ్చ పృథక్చేష్టా దైవం చైవాఽత్ర పఞ్చమమ్॥ 14

కాయమును, గర్త, బహువిధకరణములును,
వివిధచేష్టలు, దైవమున్, వెఱసి యయిదు
కర్మసంసిద్ధి కొఱకగు కారణములు,
సాంఖ్యమునఁజెప్పఁబడె, నివి, సవ్యసాచి!

తా:—కర్మసంసిద్ధికి కారణములుగా సాంఖ్యమున జెప్పబడినవి ఐదు గలవు. 1. కాయము, 2. కర్త, 3. పండ్రెండు విధములయిన కరణములు, 4. వివిధ చేష్టలు, 5. అన్నిటికంటె ముఖ్యమైనది దైవము.

విశే:—'అధిష్ఠానమ్' అనుదానికి ఇచ్ఛ, ద్వేషము, సుఖదుఃఖములు, జ్ఞానము మొదలగు గుణముల కాధారమగు శరీరమని గ్రహింపవలయును.

శరీర వాఙ్మనోభి ర్య త్కర్మ ప్రారభతే నరః
న్యాయ్యం వా విపరీతం వా పంచైతే తస్య హేతవః॥ 15

తనువుచేతను వాక్కుచే మనసుచేత
న్యాయమైనను మఱియు వన్యాయమైన
మనుజుఁడొనరించు సర్వ కర్మమ్ములకును
అర్జునా! కారణమ్ము లీ యయిదెసుమ్ము.

తా:—'అర్జునా! మానవుడు తన మనసుచే, వాక్కుచే, శరీరముచే చేయు సర్వ కర్మములకును అవి న్యాయమైనవయినను, అన్యాయమయినవైనను పై చెప్పిన యయిదే కారణములని గ్రహింపుము.

విశే:—కర్మలు మూడు విధములు. మానసికములు, వాచకములు, కాయికములు. ఈ మూడు విధములైనవియు మరల న్యాయములని, అన్యాయములని రెండు విధములు.

న్యాయములనగా శ్రుతిస్మృతులచే విధింపబడినవి. అన్యాయములనగా వానిచే నిషేధింపబడినవియు, సత్పురుషులచే నిందింపబడినవియును. అయిదు కారణములలో నాల్గింటికంటె బలవత్తరమైనది దైవము. దేవతాను గ్రహములేనిదే నెట్టి కర్మయు చేయబడదని గ్రహింపదగును.

తత్తై్వవం సతి కర్తార మాత్మానం కేవలంతు యః
పశ్య త్యకృతబుద్ధి త్వా న్న స పశ్యతి దుర్మతిః ॥ 16

కారణము లిట్టులుండఁగా, గర్మమునకుఁ,
దన్ను దా, గ ర్తననుకొనుచున్నవాఁడు,
శాస్త్ర సంస్కా-రమందని జడుఁడు, గాన,
కాంచఁజాలఁడు, నిజమైన క ర్త, నతఁడు.

తా:—కర్మసంసిద్ధికి కారణములుగా పై యెదింటిని స్పష్టముగ దెలిపియుండ, శాస్త్రసంస్కా-రములేని జడులు కర్మమునకు తామే క ర్తలమని అహంకార మున తలచుచు నిజమైన క ర్తను (పరమార్థమును) ఎఱుగఁజాలరు.

యస్య నాహజ్కృతో భావో బుద్ధి ర్యస్య నలిప్యతే
హత్వా పి స ఇమాన్ లోకాన్ నహ న్తి న నిబధ్యతే ॥ 1:

కల్మషఫలముల లిప్తుఁడు కానివాఁడు,
లేశ మభిమానమును, మది లేనివాఁడు,
సమరమున, వీరలందఱఁ జంపికూడ,
బద్ధుఁడునుగాడు, చంపిన వాఁడుకాఁడు.

తా:—కర్మఫలములనుగూర్చి అహంకారభావము (అనగా క ర్తత్వ భో క్తృత్వముల గురించినభావము) లేనివాడును, అంతఃకరణమున విషయములం దభినివేశము లేనివాడును నగు విద్వాంసుడు కంటికి కనపడు ఈ ప్రాణులను (యుద్ధమున నెదురుగానున్నవారినందఱను) చంపిననుగూడ ఆకర్మ యాతనిని బంధింపదు. అతడు చంపినవాఁడుకాడు.

విశే:—సజాతీయ విజాతీయ భేదరహితమగు ఆత్మస్వరూపము నెఱిగినవారు తాముగాచేయు కృత్యములే యుండవు. కృత్యములుగా కన్పించునవి మిథ్యాస్వరూపములు. అగ్నియొక్క ఉష్ణ ప్రకాశములు అగ్నిని బంధింప నట్లు కృత్యములు స్వస్వరూపమును బంధింపజాలవు.

జ్ఞానం జ్ఞేయం పరిజ్ఞాతా త్రివిధా కర్మచోదనా
కరణం కర్మ కర్తేతి త్రివిధః కర్మసఙ్గ్రహః॥ 18

జ్ఞానమని, జ్ఞేయమని, పరిజ్ఞాతమనుచు,
త్రివిధముండును, జ్ఞానోపదేశమునకు;
కరణమని, కర్మమనియును, కర్తయనుచుఁ,
గర్మమునకును, త్రివిధముల్ గలవు, పార్థ !

తా :—విధిశాస్త్రమున జ్ఞానము, జ్ఞేయము, పరిజ్ఞాతయను మూడింటి యావశ్యకత కలదు. మూడింటిలో నేది లోపించినను విధిశాస్త్రమునకు లోపమే. అట్లే యొక కర్మను ప్రారంభించుటకు కరణము, కర్మ, కర్త యను మూడును నావశ్యకములే.

విశే :—జ్ఞానం - సర్వవిషయములను దెలిసికొనుటకు సాధనము, జ్ఞేయము - తెలిసికొనబడు విషయము, పరిజ్ఞాత - ఉపాధి స్వరూపము. అవిద్యచే గల్పింపబడు భోక్త. కరణం - బాహ్యములగు శ్రోత్రాదులు, అంతస్థములగు బుద్ధ్యాదులు. కర్మ - ఫలము నభిలషించి కర్తచేయు వ్యాపారము. కర్త - ఉపాధిస్వరూపముగా ఒక వ్యాపారము చేయువాడు.

జ్ఞానం కర్మ చ కర్తా చ త్రిధైవ గుణభేదతః
ప్రోచ్యతే గుణసంఖ్యానే యథావచ్ఛృణు తాన్యపి॥ 19

జ్ఞానమును, క్రియ, కర్తయు, శాస్త్రరీత్యా
త్రిగుణభేదముచే నుండు, త్రివిధములుగ,
వీని నెల్లను, నీకు శాస్త్రానుగతిని,
దెలియఁ జెప్పెద, వినుము, కుంతీ కుమార !

తా:—పై చెప్పబడిన జ్ఞానము, కర్మ, కర్తయను మూడును కాపిలతంత్రమందు సాత్త్వికాది గుణభేదములవలన మూడు విధములుగా చెప్పబడుచున్నవి. శాస్త్రమునందు వివరింపబడిన విధముగా ఆ భేదములన్నిటిని తెలిపెదను వినుము.

సర్వభూతేషు యేనైకం భావ మవ్యయ మీక్షతే
అవిభక్తం విభక్తేషు తజ్జ్ఞానం విద్ధి సాత్త్వికమ్॥ 20

వివిధ భూతంబులం దెల్ల, వెలసియుండి,
అవ్యయ, మఖండ మేకమై, యలరుచుండు
నా, పరబ్రహ్మమును జూచునట్టి వాని,
జ్ఞానమే, విను, ఫల్గునా ! సాత్త్వికంబు.

తా:— దేహములు భేదములయిన కారణమున వేఱువేఱుగా తలపఁబడు అన్ని భూతములయందును, నాశములేక వేఱుచేయబడక ఒక్కటిగా వెలుగు ఆత్మను తెలిసికొనగలిగిన జ్ఞానమును సాత్త్వికజ్ఞానమని చెప్పుదురు.

పృథక్త్వేన తు యజ్జ్ఞానం నానాభావాన్ పృథగ్విధాన్
వేత్తి సర్వేషు భూతేషు తజ్జ్ఞానం విద్ధి రాజసమ్॥ 21

వివిధ భూతంబులందెల్ల, వేఱు, వేఱు
రూపముల, నున్నవాఁడని, రూఢిగాను
ఆ, పరబ్రహ్మమును జూచునట్టివాని,
జ్ఞానమది, యర్జునా ! రాజసమ్మ్ము, సుమ్మ్ము.

తా :—వివిధములగు భూతములందున్న యాపరబ్రహ్మమును వేఱువేఱురూపములు గలవానినిగా తలచు జ్ఞానమును రాజసమగు జ్ఞానమని భావింతురు.

యత్తు కృత్స్నవ దేకస్మి న్కార్యే సక్త మహైతుకమ్
అతత్త్వార్థవ దల్పం చ తత్తామస ముదాహృతమ్॥ 22

తథ్యమా? కాదు, నిల్వదు, తర్కమునకు
స్వల్పఫలమిడు, నొక తుచ్ఛవస్తువండె,
యా, జగత్పూర్ణు, భావించు నట్టివాని,
జ్ఞానమది, తామసంబగు, సవ్యసాచి!

తా:—తథ్యము కానిదియు, తర్కమునకు నిలువనిదియు, తత్త్వముకంటె భిన్నమగు నొక అల్పవస్తువునందు స్వల్పమగు ఫలము నాశించి జగత్పూర్ణుని భావించునట్టి మూర్ఖమగు అభినివేశమునకు తామసజ్ఞానమని పేరు.

విశే:—పై మూడు గీతములయందును, సాత్త్విక, రాజస, తామసములను మూడు తెగల జ్ఞానము వివరింపబడినది.

నియతం సంగరహిత మరాగ ద్వేషతః కృతమ్
అఫలప్రేప్సునా కర్మ యత త్సాత్త్విక ముచ్యతే॥ 23

రక్తియును, ద్వేషమును, మఱి, సక్తిలేక
కర్మఫలములయందలి, కాంక్షలేక
సతతమును, నిత్యకర్మమున్, సలుపువాని
కర్మమును, సాత్త్వికంబండ్రు, ధర్మవిదులు.

తా:—కర్మములయందలి ఫలాపేక్షలేక, రాగద్వేషములుగాని, సంగముగాని లేక ఎల్లప్పుడు శాస్త్రమున విధింపబడిన కర్మములను తప్పకచేయు కర్మమును సాత్త్వికమగు కర్మయని ధర్మమునెఱిగిన పెద్దలు చెప్పుదురు.

యత్తు కామేప్సునా కర్మ సాహంకారేణ వా పునః
క్రియతే బహులాయాసం త ద్రాజస ముదాహృతమ్॥ 24

కర్మఫలమందుఁ గోరికగలిగి మఱియుఁ
గడు నహంకారయుతుఁడగు, కర్తచేత
సలుపఁబడి, చాలఁ గష్టమున్ గలుగఁజేయు
కర్మమును, రాజసంబంద్రు, కర్మవిదులు.

తా:—కర్మఫలములయందు కోరికగలిగి, అహంకారముతో గూడుకొనిన కర్తచే చేయబడి, అధికమగు శ్రమను గలుగజేయుకర్మను రాజసమగు కర్మయని కర్మవిదులు చెప్పుదురు.

అనుబన్ధం క్షయం హింసా మనపేక్ష్యచ పౌరుషమ్
మోహా దారభ్యతే కర్మ యత్త త్తామస ముచ్యతే. 25

వచ్చుకీడును, మేలును, బళువు, సుళువు,
దనమనంబునఁ, గొంచెమున్ దలఁపకుండు
నజ్ఞచేతను, బార్థ!, చేయంగఁబడెడు
కర్మమును, దామసంబంద్రు, ధర్మవిదులు.

తా:—ఒక వ్యాపారము (కర్మ) చేయుటవలన గలుగుమేలు గీళ్ళనుగాని, సులువు బళువులనుగాని, ప్రాణి పీడనమునుగాని, పౌరుషమునుగాని యోచింపకుండ అవివేకముచే చేయబడు కర్మను తామసమగు కర్మయని చెప్పుదురు.

విశే:—పై మూడుగీతములందును సాత్త్విక, రాజస, తామసములనబడు మూఁడు విధములగు కర్మలను వివరించియున్నాడు.

ముక్త సంగోఽనహంవాదీ ధృత్యుత్సాహ సమన్వితః
సిద్ధ్యసిద్ధ్యో ర్నిర్వికారః కర్తా సాత్త్విక ఉచ్యతే 26

వదలి యాసక్తి, మఱి యహంభావమెడలి,
ధైర్యమునుగల్గి, మఱియు నుత్సాహ మూని,
విఫలమందును, ఫలమందు, వికృతిగొనని
యట్టికర్తను, సాత్త్వికుఁ డంద్రు బుధులు.

తా:—ఈ క్రింది మూడుగీతములలోను కర్తలలోగల మూడుభేదములను దెలుపు చున్నాడు; సాత్త్విక, రాజస తామసము లను మూడుతెగలుగ కర్తలు విభజింపబడుదురు.

కర్మ ఫలాపేక్షను వదలి, అహంభావములేక, ధైర్యమును, ఉత్సాహ మును గలిగి కార్యములు ఫలించినను, ఫలింపకపోయినను రాగద్వేషములను పొందక శాస్త్రప్రమాణముల ననుసరించి కర్మల నాచరించు కర్తను సాత్త్వికు డగు కర్తయందురు.

రాగీ కర్మఫల ప్రేప్సు ర్లుబ్ధో హింసాత్మకో ఽశుచిః
హర్ష శోకాన్వితః కర్తా రాజసః పరికీర్తితః. 27

రక్తుఁడగుచును, ఫలకాంక్ష యుక్తుఁడగుచు,
నర్థపరుఁడును, హింసకుం, డశుచియగుచు,
హర్ష శోకంబులకును, లోనగుచునుండు
నట్టికర్తను, రాజసుఁడంద్రు, పార్థ !

తా:—కర్మఫలకాంక్షలను గోరుచు రాగమును గలవాడయి, లుబ్ధుడును, హింస చేయువాఁడును, అశుచియైనవాడయి, హర్షము, శోకములకు లోనగుచు కర్మలనుచేయు కర్తను రాజసకర్తయని చెప్పుదురు.

అయుక్తః ప్రాకృతః స్తబ్ధ శ్శఠో నైకృతికో ఒలసః
విషాదీ దీర్ఘసూత్రీ చ కర్తా తామస ఉచ్యతే॥ 28

చపలచిత్తుఁడు, సోమరి, జడుఁడు, మఱియు
మూఢుఁడును, నిందకుండును, మోసగాఁడు,
తీరని వితర్క మగ్నుడున్, దీనుఁడైన
యట్టి కర్తను, దామసుం, డనఁగవలయు.

తా:—స్థిరమైనచిత్తము లేనివాడును, సోమరియు, సంస్కారములేని బుద్ధికల వాడును, మోసగాడును, ఇతరుల పనులను జెఱుపువాడును, ఎల్లప్పుడును క్రుంగిన స్వభావముతోనుండి పనులనన్నిటిని ఆలస్యముగ చేయువానిని తామసుడగు కర్తయని చెప్పుదురు.

బుద్ధే ర్భేదం ధృతేశ్చైవ గుణత స్త్రివిధం శృణు
ప్రోచ్యమాన మశేషేణ పృథక్త్వేన ధనంజయ॥ 29

బుద్ధియును, ధైర్యమును గూడ బుధులచేతఁ
ద్రివిధగుణభేదములచేత ద్రివిధములుగఁ
జెప్పఁబడెఁగాన వాని నిశ్శేషముగను
వివరముగఁ దెల్పెదను నీకు వినుకిరీటి !

తా:— అర్జునా ! బుద్ధి, ధైర్యముకూడ సాత్త్విక, రాజస, తామసములను త్రిగుణ ములచే మూడు విధములుగ జెప్పబడినవి. వానిని నీకు విపులముగ దెలియజెప్పెదను వినుము.

ప్రవృత్తిం చ నివృత్తిం చ కార్యాకార్యే భయాభయే
బన్ధం మోక్షం చ యా వేత్తి బుద్ధి స్సా పార ! సాత్వికీ॥ 30

కర్మమున కిదిత్రోవ, మోక్షమునకిది,
కార్యమిది, మఱి తగని యకార్యమిద్ది,
బంధమిది, మోక్షమిది, భయాభయము లివ్వి,
యని, తెలియు బుద్ధి సాత్వికమండ్రు, పార్థ !

తా:—పార్థా ! కర్మమార్గమును, దానికి భిన్నమగు మోక్షమార్గమును కార్యాకార్య విచక్షణ జ్ఞానమును, భయమును, భయము లేకుండుటయు, ఇది బంధమనియు, ఇది మోక్షమనియు తెలిసికొను నేర్పుగలిగిన బుద్ధిని సాత్విక బుద్ధియని చెప్పుదురు.

యయా ధర్మ మధర్మం చ కార్యం చాకార్య మేవచ
అయథావ త్ప్రిజానాతి బుద్ధి స్సా పార్థ ! రాజసీ॥ 31

ధర్మమననిద్ది, మఱియు నధర్మమిద్ది,
కార్యమననిద్ది, మఱియు న కార్యమిద్ది,
యని, యథార్థపుటీతిని, నరయలేని
బుద్ధి, యది, రాజసంబగు బుద్ధిసుమ్మి.

తా:—శాస్త్రములలో చెప్పబడిన ధర్మములకును, దానికి విరుద్ధమగు అధర్మమునకును, కార్యాకార్యములకును, యథార్థమగు రూపమును గ్రహింపలేని బుద్ధిని రాజసరూపమగు బుద్ధియని గ్రహింపవలయును.

అధర్మం ధర్మ మితి యా మన్యతే తమసావృతా
సర్వార్థాన్ విపరీతాం శ్చ బుద్ధి స్సా పార్థ తామసీ॥ 32

కప్పబడి తమముచేతను, గానలేక,
ధరణిలోన, నధర్మముల్, ధర్మముగను,
దాఁటుమాఁటుగ, ననినిటిన్ దలఁచుచుండు
బుద్ధిఁ, దెలియుము, తామస బుద్ధి యనుచు.

తా:—అజ్ఞానముచే కప్పబడినదై, అధర్మమగు విషయమును ధర్మముగాను, అన్ని విషయములను తాఁటుమాఁటుగ తలచెడిబుద్ధిని తామస రూపమగు బుద్ధియని తెలిసికొనుము.

విశే:—పైమూడు శ్లోకములందును బుద్ధియందుగల మూడు భేదములు తెలుపబడినవి.

ధృత్యా యయా ధారయతే మనః ప్రాణేన్ద్రియ క్రియాః
యోగేనా వ్యభిచారిణ్యా ధృతి స్సా పార్థ సాత్త్వికీ॥ 33

పూని, సర్వేంద్రియ, ప్రాణ, మానసముల,
వృత్తులను, నిశ్చలంబయి, వెలయునట్టి,
యోగమార్గాన, నియమించి, యొప్పువాని
ధైర్యమును, సాత్త్వికంబని, తలఁపవలయు.

తా:—చలింపక, నిగ్రహముచే సర్వఇంద్రియములను, ప్రాణమును, మనస్సును, వ్యాపారములను ఒకనియమప్రకారము నడుపగలిగిన వానియొక్కధైర్యమును సాత్త్వికమని చెప్పుదురు.

యయా తు ధర్మకామార్థాన్ ధృత్యా ధారయతేఽర్జున
ప్రసంగేన ఫలాకాంక్షీ ధృతి స్సా పార్థ ! రాజసీ. 34

కర్మఫలములయందు, నాకాంక్షగల్గి,
సంతతంబును ఫల్గునా ! శ్రద్ధతోడ,
ధర్మకామార్థములనెల్ల, దాల్చువాని,
ధైర్యమును రాజసంబని తలఁపవలయు.

తా:— అర్జునా ! కర్మఫలములయందు కాంక్షగలిగి ధర్మాదుల నాచరించుట యందలి యభినివేశముచే, ధర్మకామార్థములను త్రివర్గఫలములను ధరించు వాని ధైర్యమును రాజసమగు ధైర్యమని చెప్పుదురు.

యయా స్వప్నం భయం శోకం విషాదం మద మేవచ
న విముఞ్చతి దుర్మేధా ధృతి స్సా పార్థ తామసీ ॥ 35

అధికతర, శోక నిద్రా విషాదములను,
కడుభయంబును, మఱియును గావరమును,
విడువ కెప్పుడు దాల్చు, వివేకహీను,
ధైర్యమును. దామసంబని తలఁపవలయు.

తా:—దుష్టబుద్ధియగు పురుషుడు తన ధైర్యముచే నిద్రను, భయమును, శోకమును, విచారమును, కావరమును విడువక సర్వదా తాల్చియుండును. వాని ధైర్యమును తామసమగు ధైర్యమని పలుకుదురు.

విశే:—పై మూడు శ్లోకములయందు సాత్త్విక, రాజస తామసములను మూడు విధములగు ధైర్యము వివరింపబడెను.

సుఖం త్విదానీం త్రివిధం శృణు మే భరతర్షభ
అభ్యాసా ద్రమతే యత్ర దుఃఖాన్తం చ నిగచ్ఛతి ॥ 36

త్రివిధము సుఖమ్మ్ము, గావున, దీని నిప్పుడు
వివరముగఁ దెల్పెదను, గురువీర, వినుము;
ఎందు, నభ్యాసమున, రమియించుచుండఁ,
దుదకు దుఃఖమ్మ్ము వోవునో, యదియు మఱియు.

తా:—ఓ అర్జునా! పురుషుడు అభ్యాసముచే ఏ సుఖమునందు ప్రీతిని బొందునో దుఃఖములన్నియు నశించునో అట్టి సుఖమున గల మూడు విధములనుగూర్చి యిప్పుడు చెప్పెదను వినుము.

యత్తదగ్రే విషమివ పరిణామే ఽమృతోపమమ్
తత్సుఖం సాత్త్వికం ప్రోక్త మాత్మబుద్ధి ప్రసాదజమ్. 37

ప్రవిమలంబగు బుద్ధిచేఁ బ్రభవమంది,
మొదట విషముగఁ దోఁచుచుఁ, దుదకుఁజూడ,
నమృతముగఁ బరిణమించెడు నట్టిదైన
సుఖము, నిల, సాత్త్వికంబని సుజనులంద్రు.

తా:—నిర్మలమయిన బుద్ధిచేపుట్టి మొట్టమొదట విషమువలె కష్టముగా తోచినను చిట్టచివరకు అమృతముతో సమానముగ దోచు సుఖమును సాత్త్వికమగు సుఖమని చెప్పుదురు.

విశే:—జ్ఞానము, వైరాగ్యము, ధ్యానము, సమాధి - ఇవన్నియు నారంభమున కష్ట సాధ్యములయి కన్పడినను పరిపక్వమయినపిదప సుఖమును గలిగించును.

విషయేన్ద్రియ సంయోగా ద్యత్తదగ్రే ఽమృతోపమమ్
పరిణామే విష మివ తత్సుఖం రాజసం స్మృతమ్॥ 38

విషయముల, నింద్రియమ్ములు పెనయఁగలిగి,
మొదట నమృతోపముగఁదోఁచి, తుదకు, నదియె,
పాండునందన !, విషముగాఁ బరిణమించు
సుఖము, నిల, రాజసంబని సుజనులంద్రు.

తా :-విషయములకును, ఇంద్రియములకును గలిగిన సంయోగముచే కలిగి మొదటిలో అమృతముతో సమముగ గన్పించి చిట్టచివరకు విషముగా పరిణమించిన సుఖమును రాజసమగు సుఖమని చెప్పుదురు.

య దగ్రే చానుబంధే చ సుఖం మోహన మాత్మనః
నిద్రాలస్య ప్రమాదోత్థం తత్తామస ముదాహృతమ్॥ 39

తుదిమొదలు, నిదురవలనను, మదమువలనఁ,
గడకు బడలికవలనను, గలుగుచుండి,
మదికి, సుఖమనుభ్రాంతిని నొదవఁజేయు
సుఖము, నిలఁ, దామసంబని, సుజనులంద్రు.

తా :—ప్రారంభమునను, పరిపాకమునందుగూడ వ్యామోహమును గలుగజేయుచు నిద్ర, ఆలస్యము, ప్రమాదమునను కారణముచే గలిగినట్టి సుఖమును తామస మగు సుఖమని చెప్పుదురు.

విశే :—పై మూడు శ్లోకములందును, సాత్త్విక, రాజస, తామసములను మూడు విధములగు సుఖము తెలుపబడినది.

న త దస్తి పృథివ్యాం వా దివి దేవేషు వా పునః
సత్త్వం ప్రకృతిజై ర్ముక్తం య దేభి స్స్యా త్త్రిభి ర్గుణై ॥40

నాకమందలి, దేవతలందుఁ గాని,
అవనియందలి మానవులందుఁ గాని,
ప్రకృతి సంభవ, త్రిగుణ సంపర్క, మెడలి,
యుండు వా, రొక్కరైనను, నుండఁబోరు.

తా:—స్వర్గమందుగల దేవతలలోగాని, భూమిపైగల మనుష్యులలోగాని పైజెప్పినట్టి ప్రకృతిసిద్ధములయిన మూడు గుణములు (సాత్త్విక, రాజస, తామసములు) లేని వారొక్కరయినను కన్పింపరు.

విశే:—ముల్లోకములందును ప్రతి వస్తువును ప్రకృతి గుణములను మించియుండునది కానరాదు.

బ్రాహ్మణ క్షత్రియ విశాం శూద్రాణాం చ పరంతప
కర్మాణి ప్రవిభక్తాని స్వభావ ప్రభవై ర్గుణైః॥ 41

బ్రాహ్మణులకును, క్షత్రియ, వైశ్యులకును,
శూద్రులకుఁ గూడఁ, గర్మముల్, సూటిగాను,
వారి వారి, స్వభావ సంభవ, గుణాల
బట్టియే, నిర్ణయింపంగఁబడియెఁ, బార్థ !

తా:—మానవులలో బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్రులను తెగల వారికి నిర్ణయింప బడిన కర్మలు, వారి వారి ప్రకృతివలన బుట్టిన గుణములనుబట్టి విభజింపబడినవే. అవి పురుష బుద్ధి కల్పితములు కావు.

విశే:—చాతుర్వర్ణ్యంమయా సృష్టం గుణకర్మ విభాగశః (అ. 4. శ్లో 13) యొక్క వివరణము.

శమో దమ స్తప శ్శౌచం క్షాన్తి రార్జవ మేవ చ
జ్ఞానం విజ్ఞాన మా స్తిక్యం బ్రాహ్మం కర్మ స్వభావజమ్॥ 42

శమము, దమమును, దపము, శౌచమున్మ, మఱియు,
ఋమము, సత్యము, జ్ఞాన, విజ్ఞానములును,
పార్థ! యా స్తిక్య, మనునివి, బ్రాహ్మణులకుఁ
బ్రకృతి సహజస్వభావ కర్మంబు, లయ్యె.

తా:—బ్రాహ్మణులకు స్వభావసిద్ధమగు అంతఃకరణము ననుసరించి శాస్త్రముచే విధింపబడిన కర్మలదెలుపుచున్నాడు: శమము, (అంతరింద్రియముల నిగ్రహము) దమము, (బాహ్యేంద్రియ నిగ్రహము) తపస్సు, శౌచము, ఓర్పు సరళత, జ్ఞానము, విజ్ఞానము, ఆస్తిక్యము-ఇవన్నియు స్వభావసిద్ధముగ గలిగిన కర్మలు.

శౌర్యం తేజో ధృతి ర్దాక్ష్యం యుద్ధే చా ఽప్యపలాయనమ్
దాన మీశ్వరభావశ్చ క్షాత్త్రం కర్మస్వభావజమ్॥ 43

శౌర్యమునుఁ, గీర్తి, సాహస, ధైర్యములును
పాత్రదానంబు, యుద్ధానఁ బాఱిపోమి,
జనులనేలుట, భక్తియు, ఋత్రియులకుఁ,
బ్రకృతి సహజస్వభావకర్మంబు, లయ్యె.

తా:—ఋత్రియులకు ప్రకృతిస్వభావముచే సహజములయిన కర్మములను దెలుపుచున్నాడు: శౌర్యము, కీర్తి, సాహసము, ధైర్యము, పాత్రమెఱిగి దానము చేయుట, యుద్ధమునందు పాఱిపోకుండుట, జనులను పరిపాలించుట, ఈశ్వరభావము ఋత్రియులకు సహజమగు లక్షణములు.

విశే:—'ఈశ్వరభావ' మనుదానికి ఉత్సాహ, ప్రభు, మంత్ర శక్తులని భావము, 'యుద్ధే చా ఽప్యపలాయనమ్' అను ప్రయోగము సాభిప్రాయము. అర్జునుడు పలాయనబుద్ధిమానక ప్రజ్ఞావాదముచేయుచున్నట్లు గ్రహించిన కృష్ణుఁడిట్లు పలాయనబుద్ధిని బారద్రోలుటకు బలికెను.

కృషి గోరక్ష వాణిజ్యం వైశ్య కర్మస్వభావజమ్
పరిచర్యాత్మకం కర్మ శూద్రస్యాపి స్వభావజమ్॥ 44

వర్తకము, కృషి, పశురక్ష, వైశ్యులకును,
ప్రకృతి సహజస్వభావ కర్మంబులయ్యె;
సుకరమైనట్టి శుశ్రూష, శూద్రులకును
ప్రకృతినింబట్టి, కర్మమై, పరిఢవిల్లె.

తా:—వ్యవసాయముచేయుట, గోవులను రక్షించుట, వస్తువుల క్రయ విక్రయములును వైశ్యులకు ప్రకృతిసిద్ధములగు కర్మలు. ప్రకృతినిబట్టి సుకరమగు శుశ్రూషచేయుట శూద్రులకు వృత్తియై యొప్పుచున్నది.

స్వే స్వే కర్మ ణ్యభిరత స్సంసిద్ధిం లభతే నరః
స్వకర్మ నిరత స్సిద్ధిం యథా విందతి తచ్ఛృణు॥ 45

వానివాని కర్మముల, వాఁడువాఁడు,
శ్రద్ధతోఁ జేసినన్, చిత్త శుద్ధిగలుగుఁ;
దాను దనకర్మమునుజేయఁ, దనకు నెట్లు,
జ్ఞానయోగ్యత గల్గునో, దాని వినుము.

తా:—తనకు నియమింపబడిన (శాస్త్రముచే నియమింపబడిన) ఆ యా కర్మలను తత్పరతకలవాడై చేసిన మనుజుఁడు చిత్తశుద్ధిని పొందును. స్వకర్మలను శ్రద్ధతో జేయుటచే జ్ఞానయోగ్యత యెట్లుగలుగునో తెలిపెదను వినుము.

విశే:—నాలుగువర్ణములవారికి విహితములగుకర్మల నుదాహరించి వానిని శ్రద్ధతో నాచరించుటచే చిత్తశుద్ధి గలుగునని శ్రీకృష్ణుడు పలికెను.

యత్తః ప్రవృత్తి ర్భూతానాం యేన సర్వమిదం తతమ్
స్వకర్మణా తమభ్యర్చ్య సిద్ధిం విన్దతి మానవః ॥ 46

ప్రాణులెల్లను, నెవ్వనివలనఁ గలుగు,
నెవనిచే, వ్యాప్తమైయుండు, నిజ్జగంబు,
వానిఁ, దనకర్మములచేత, మానవుండు,
పూన్కి-తోఁగొల్చి, సిద్ధిని బొందఁగలఁడు.

తా:— లోకములోని ప్రాణులన్నిటికి ఎవనివలన ఉత్పత్తి గలుగుచున్నదో, ఈ జగమంతయు ఎవనిచే వ్యాపింపబడియున్నదో, అట్టి సర్వాంతర్యామిని మానవుడు తనకు నియమింపబడిన కర్మలచే పూజించుటమూలమున చిత్త శుద్ధిని పొందగలఁడు.

విశే:—స్వవర్ణమునకు నియతమగు కర్మ నాచరించుట భగవదారాధనము. వేఱు విధముగ వర్తించుట భగవదారాధనముకాదు.

శ్రేయాన్ స్వధర్మో విగుణః పరధర్మా త్స్వనుష్ఠితాత్
స్వభావ నియతం కర్మ కుర్వ న్నాప్నోతి కిల్బిషమ్ ॥ 47

తక్కువగఁ, దన ధర్మంబు దలపఁబడిన,
బాగుగా నాచరింపంగఁ బడిన, నదియె,
యొరుల ధర్మంబు కంటెను, నొప్పుమీఱు;
సహజ కర్మరతుండు, దోషమునఁ, బడఁడు.

తా:— తన వర్ణమునకు నియతమగు కర్మమును విడచి పరధర్మమును లెస్సగా నాచరించుటకంటె, దోషముతో కూడినను స్వవర్ణమునకు నియతమగు ధర్మము నాచరించుటయె ప్రశంసింపదగినది. తన స్వభావమున కుచితమగు ధర్మము నాచరించువాడు పాపమున బడడు.

విశే:—ఈ గీతము 'శ్రేయాన్ స్వధర్మో విగుణః' (అ 3-35 శ్లో.) అను గీతమున కనువాదము.

సహజం కర్మ కౌన్తేయ సదోష మపి న త్యజేత్
సర్వారమ్భా హి దోషేణ ధూమేనాగ్ని రివావృతాః ॥ 48

ఎన్నిదోషాలు, దానిలో నున్నఁగూడఁ,
ప్రకృతికనుకూల కర్మమున్, వదలరాదు;
నిప్పు, నెట్టులు, ధూమమ్ము గప్పియుండుఁ,
గర్మముల, నట్లె, దోషముల్ గప్పియుండు.

తా:—ఓ అర్జునా! ప్రకృతిచే లభించిన కర్మములను అవి దోషముతోగూడిన వైనప్పటికిని విడువరాదు. పవిత్రమగు అగ్నిని పొగకప్పియుండునట్లు కర్మలనుకూడ దోషములు కప్పియుండును.

విశే:—అన్నిధర్మములును, స్వధర్మములుగాని, పరధర్మములుగాని ప్రకృతి గుణములగు సత్త్వ, రజ, స్తమోగుణములచే నావరింపబడినవే. కావున నవి దోషరహితములు కావని తాత్పర్యము.

అసక్తబుద్ధి స్సర్వత్ర జితాత్మా విగతస్పృహః
నైష్కర్మ్యసిద్ధిం పరమాం సన్న్యాసే నాధిగచ్ఛతి॥ 49

అంతట, నసక్తబుద్ధిచే నలరువాఁడు,
ఆశలనువీడి, మదిఁగెల్చినట్టివాఁడు,
కర్మములఁగాక, తత్ఫలాకాంక్ష వీడి,
పరమనైష్కర్మ్య సిద్ధిని, బడయఁగలఁడు.

తా:—అన్నివిషయములయందు ఆసక్తిలేని బుద్ధితో, అంతఃకరణమును పూర్తిగా స్వాధీనము చేసికొనినవాడై, ఆశలను విడచిపెట్టి, కర్మఫలముల నపేక్షింపక సర్వకర్మసన్న్యాసరూపమగు ఆత్మజ్ఞానముచే నైష్కర్మ్యమును (సర్వ కర్మల నివృత్తిరూపమగు మోక్షము) పొందును.

సిద్ధిం ప్రాప్తో యథా బ్రహ్మ తథాఽప్నోతి నిబోధ మే
సమాసేనైవ కౌన్తేయ నిష్ఠా జ్ఞానస్య యా పరా॥ 50

కర్మమునఁ, జిత్తశుద్ధినిఁగాంచి, యిట్లు
బ్రహ్మమును బొంద, ననువగు, పరమమైన
జ్ఞాననిష్ఠను గూరిచి, సంగ్రహముగఁ
దెలిపెదను, శ్రద్ధతోఁ, బార్థ ! తెలిసికొనుము.

తా:—అర్జునా ! తనకు ఉచితమగు కర్మను ఆచరించుటచే చిత్తశుద్ధిగలుగునని వింటివి. అట్టి జ్ఞాననిష్ఠను పొందినపిదప యేమార్గముచే పరబ్రహ్మను పొందదగునో ఆబ్రహ్మజ్ఞానముయొక్క ఉత్కృష్టమగు పరిసమాప్తియెట్టిదో సంక్షేపముగ తెలిపెదను. వినుము.

విశే:—చిత్తశుద్ధిసాధించినవాడు, సర్వకర్మ సన్న్యాసముచేసి యెట్టిజ్ఞాననిష్ఠ ననుసరింపవలెనో ముందు గీతములలో వివరింపబడును.

బుద్ధ్యా విశుద్ధయా యుక్తో ధృత్యాత్మానం నియమ్యచ
శబ్దాదీన్ విషయాం స్త్యక్త్వా రాగ ద్వేషౌ వ్యుదస్య చ ॥ 51

నిర్మలంబగుబుద్ధితో, నెగడుచుండి,
శబ్ద, రస, గంధ, రూప, సంస్పర్శములను,
విషయములద్రోసి, రాగ విద్వేషములను
బాసి, ధైర్యముతో నిల్పవలయు, మదిని.

తా;—విశుద్ధమయిన (నిర్మలమయిన) బుద్ధితో, ధైర్యముతో ఆత్మను నియమించుకొని (అంతఃకరణమును నిగ్రహించుకొని) శబ్ద, రూప, రస, గంధములనెడి విషయములను విడచి, రాగద్వేషములకు లోనుగాక యుండవలయును.

వివిక్త సేవీ లఘ్వాశీ యత వాక్కాయ మానసః
ధ్యానయోగపరో నిత్యం వైరాగ్యం స ముపాశ్రితః ॥ 52

కాయ, వాఙ్మనస్క్రియల్ గట్టిపెట్టి,
మితముగా భుజియించి, యేకతమునుండి,
దాల్చి వైరాగ్యభావంబు, ధ్యానమెపుడు
సలుపవలయును, బ్రహ్మనిష్ఠాపరుండు.

తా:—మనోవాక్కాయకర్మలను గట్టిపెట్టి, ఆహారమును మితముగా భుజించుచు, జనము తిరుగని ప్రదేశము నాశ్రయించి, వైరాగ్యభావమును పెంపొందించుకొని, ఎల్లప్పుడును ధ్యానముచేయుటయందే బ్రహ్మనిష్ఠాపరుడు నిమగ్నుడై యుండవలయును.

అహంకారం బలం దర్పం కామం క్రోధం పరిగ్రహమ్
విముచ్య నిర్మమ శ్శాన్తో బ్రహ్మభూయాయ కల్పతే ॥ 53

కామ, కోప, పరిగ్రహ, గర్వములను
వాసనలను, నేను, నాదను భావములను
మాని, మఱిశాంతమును బూని, ధ్యాన, మెపుడు
సలుపవలయును, బ్రహ్మనిష్ఠాపరుండు.

తా:—బ్రహ్మనిష్ఠయందున్నవాడు అహంకారమును, బలమును, గర్వమును, కామమును విడువవలెను. నేను, నాది యను భావమునుమాని, పరమశాంతమును వహించుచు ఎప్పుడు ధ్యానమును సలుపుచుండవలెను.

బ్రహ్మభూతః ప్రసన్నాత్మా నశోచతి నకాంక్షతి
సమ స్సర్వేషు భూతేషు మద్భక్తిం లభతే పరామ్ ॥ 54

నిర్మలంబగు మనసుచే, నెగడుఁ, గాన,
బ్రహ్మనిష్ఠుఁడు గోరఁడు, వగవఁడెప్పుడు,
సర్వభూతములందును, సమత,దాల్చు;
పరమమై మించు నాదగుభక్తిఁ, గాంచు.

తా:—బ్రహ్మనిష్ఠయందున్న పరమహంస పరివ్రాజకుండు నిర్మలమగు మనస్సుచే నొప్పుచుండును గావున దేనినికోరడు; దేనికై విచారింపడు. అన్నిభూతముల యందును సమభావముగలిగి యుండును, ఉత్కృష్టమగు నాభక్తిని పొందును.

భక్త్యా మా మభిజానాతి యావాఁ యశ్చాస్మి తత్త్వతః
తతో మాం తత్త్వతో జ్ఞాత్వా విశతే తదనన్తరమ్ ॥ 55

ఎంతవాఁడనో, మఱియు, నేనెట్టివాఁడో,
బ్రహ్మనిష్ఠుఁడు దెలియును, భక్తిచేతఁ;
గడకు, నిట్లు, యథార్థముగా నెఱిఁగి,
జ్ఞాననిష్ఠుఁడు, నాలోన లీనుఁడగును.

తా:—ఉత్కృష్టమగు నాయందలి భక్తిచే నేనెంతవాడనో, ఎట్టివాడనో అద్దాని తత్త్వమునంతయు దెలిసికొనిన పిమ్మట ఆబ్రహ్మనిష్ఠుడు నాయందే లీనమగుచున్నాడు.

విశే:— చిత్తశుద్ధిగల పురుషుడు సర్వకర్మ సన్న్యాసము గావించి, జ్ఞాననిష్ఠ నాశ్రయించి పరమాత్మ జ్ఞానమును పొంది బ్రహ్మభావమును (ముక్తిని) పొందును. ఇది ఉత్తమాధికారుల లక్షణము.

సర్వకర్మాణ్యపి సదా కుర్వాణో మద్వ్యపాశ్రయః
మత్ప్రసాదా దవాప్నోతి శాశ్వతం పదమవ్యయమ్॥ 56

నన్నె గురిగాఁ దలంచి, యనారతంబు,
సర్మకర్మములను, దాను సలుపుచుండి,
నా ప్రసాదమ్మ చేతను, నాశరహిత
శాశ్వతపదంబు, నొందు, నా జ్ఞానయోగి.

తా:—నన్నే ఉత్కృష్టమయిన ఆశ్రయముగా తలంచి, ఎల్లప్పుడును అన్ని కర్మలును నాకు అర్పించు బుద్ధితోచేయు మనుజుడు నా ప్రసాదముచే నాశరహితమగు శాశ్వత పదమును పొందును.

విశే:—జ్ఞాననిష్ఠకు అర్హతలేనివాడు ఈశ్వరార్పణ బుద్ధితో కర్మల నాచరించినచో క్రమముగ ముక్తిపొందునని చెప్పి మధ్యమాధికారి విషయము తెలుపబడినది. అర్జునునకు కర్తవ్యమును బోధించుటకై శ్రీకృష్ణుడు ఇట్లు పలికెను.

చేతసా సర్వకర్మాణి మయి సన్న్యస్య మత్పరః
బుద్ధియోగ ముపాశ్రిత్య మచ్చిత్త స్సతతం భవ॥ 57

కాని, నీవింక, జ్ఞానయోగమ్మచేత,
సర్వకర్మాళి, నాయందు సన్న్యసించి,
గతిగ, నను నెంచి, బుద్ధియోగమున, సతము,
ప్రీతి, నీమది, నాయందుఁ బెట్టు, పార్థ !

తా:—కావున నీవు ఇకమీద వివేకముగలవాడవై సకలకర్మలను నాయందు సన్న్యసించి, నన్నే పరమఆశ్రయముగా గలవాడవయి బుద్ధియోగము నాశ్రయించి, నీ చిత్తమును ఎల్లప్పుడును నాయందే లగ్నముచేసినవాడ వగుము.

మచ్చిత్త స్సర్వదుర్గాణి మత్ప్రసాదా త్తరిష్యసి
అథ చే త్త్వ మహఙ్కా రా న్నశ్రోష్యసి వినంక్ష్యసి॥ 58

ప్రీతి, నీమది, నాయందుఁ బెట్టి తేని,
దాఁటిపోదువు, నాప్రసాదమ్మువలన,
సర్వవిధముల కష్టముల్, సవ్యసాచి !
గర్వమున, వినకుంటివా, గలుగుఁ కీడు.

తా:—నీచిత్తమును నాయందర్పణము చేసితివేని, నాయనుగ్రహమువలన దాటుటకు శక్యముకాని సకల సంసారహేతువులను దాటగలవు. ఒకవేళ దురహంకారమువలన నీవు వినకుంటివా, వినాశము నొందుదువు.

య ద్యహఙ్కా ర మాశ్రిత్య నయోత్స్య ఇతి మన్యసే
మిథ్యైష వ్యవసాయ స్తే ప్రకృతి స్త్వాం నియోక్ష్యతి॥ 59

గర్వమున, నీవు, పోరికిఁ గడఁగవేని,
పార్థ ! నీయత్న మెల్లను, వ్యర్థమగును;
నీస్వభావము, నీచేత, నిక్కువముగ,
నెట్టులైనను, రణము చేయించితీఱు.

తా:—ఏ కారణముచే నయినను నీవు దురభిమానముచే నీవింతకుమున్ను పలికినట్లుగ యుద్ధముచేయనని నిశ్చయించితివేని అది వ్యర్థమయిన నిశ్చయమగును. ఏలనందువా ? క్షత్త్రియ స్వభావము నీచే నెట్లయిన యుద్ధముచేయించితీఱును.

స్వభావజేన కౌన్తేయ నిబద్ధ స్స్వేన కర్మణా
కర్తుం నేచ్ఛసి యన్మోహా త్కరిష్య స్యవశోఒపి తత్॥ 60

నీ స్వభావమ్మచేతను, నియతమ్మైన
కర్మమును జేయుటకు, నీవు, కడంగవేని
పరవశుడవౌట, నీ స్వభావమ్మనకును
సలిపెదవు, దానినే, నీవు, దెలియకుండ.

తా.—క్షత్రియులకు ప్రకృతి సిద్ధము శౌర్యరూపమగు యుద్ధమును నీకు నిహిత మగు కర్మమును చేయుట కిష్టపడక పోయితివా, నీవు అవివేకముచే పరవశుడవయి నీ విచ్చగింపని యుద్ధమునే చేసెదవు.

విశే:—పైనాలుగు శ్లోకములలోను శ్రీకృష్ణుడు అర్జునుడు యుద్ధముచేసి తీరవలయు నని పలికి యుద్ధమును మానినందువలన గలుగు అనర్థమును గూడ పలికెను.

ఈశ్వర స్సర్వభూతానాం హృద్దేశేఒర్జున తిష్ఠతి
భ్రామయన్ సర్వభూతాని యన్త్రారూఢాని మాయయా॥ 61

అఖిలభూత నియామకుడైన యట్టి,
యీశ్వరుం, డెల్ల దేహుల హృదయమందు,
నుండి, ప్రాణుల, ద్రిప్పుచునున్న వాఁడు,
వ్యక్తపడకుండు, తన మహాశక్తిచేత.

తా:—ఈశ్వరుడు అన్నిభూతములను నియమించువాడు, ఆయనవ్యక్తుడుగాక అన్ని దేహులయొక్క హృదయప్రదేశమున అధిష్ఠించియుండి తనమహాశక్తిచేత మానవుడు యంత్రమును త్రిప్పినవిధముగ యీ ప్రాణులనన్నిటిని త్రిప్పు చున్నాడు.

త మేవ శరణంగచ్ఛ సర్వభావేన భారత
తత్ప్రసాదా త్పరాం శాన్తిం స్థానం ప్రాప్స్యసి శాశ్వతమ్॥ 62

అన్నివిధములచేత, నీ, వతని శరణు
పొందు, మాతని దయచేతఁ, బూర్ణమైన
శాంతియును, శాశ్వతంబగు స్థాన, మబ్బు
భరతవంశపవిత్ర! యో పాండుపుత్త్ర!

తా:—భరతవంశములో పవిత్రుడవగు ఓ అర్జునా! నీ వన్నివిధములచే ఆ ఈశ్వరునే శరణుపొందుము. ఆ సర్వాంతర్యామి యనుగ్రహమువలననే ఉత్కృష్టమగు శాంతిని, శాశ్వతమగుస్థానమును పొందగలవు.

ఇతి తే జ్ఞాన మాఖ్యాతం గుహ్యాద్గుహ్యతరం మయా
విమృశ్యైత దశేషేణ యథేచ్ఛసి తథా కురు॥ 63

కూర్మ్మతో, గోప్యములకెల్ల గోప్యమైన
దీని, నీ జ్ఞానశాస్త్రమున్ దెలిపినాను;
ఎల్లవిధముల నిది విమర్శించి, యింక
నాచరింపుము, తోచినయట్లు, పార్థ!

తా:—అర్జునా! రహస్యములలోనెల్ల రహస్యమైన యీ జ్ఞానశాస్త్రమును నీకు కూర్మ్మతో ఉపదేశించితిని. దీనిని నీవు పూర్ణముగా ఆలోచించి, నీకుతోచిన విధముగా చేయుము.

విశే:—యుద్ధము మానవలదని శ్రీకృష్ణుడర్జునుని ప్రోత్సహించుట కీగీతోపదేశము చేసియు, నేదియో యొకవిధమగు బలాత్కారముచేసినట్లగుపడకుండ నీ వాలోచించుకొని నీ యిష్టానుసారము చేయుమని అర్జునునికే వదలెను.

సర్వ గుహ్యతమం భూయ శ్శృణు మే పరమం వచః
ఇష్టో సి మే దృఢ మితి తతో వక్ష్యామి తే హితమ్. 64

నాకుఁ బ్రియుఁడవు, కావున, నీకు, నేను
హితము, నే కోరిచెప్పెద, నింకనొకటి,
గోప్యములకెల్ల, నత్యంత గోప్య, మిద్ది
యుత్తమోత్తమమిది, వినుఁ, చిత్తమిచ్చి.

తా:—నాకు నీవు ప్రియమైన వాడవు. కావున నీహితముకోరి గోప్యములలోకెల్ల గోప్యతమమగు విషయము నింకొకటిదానిని నీకు తెలిపెదను. నీచిత్తమును శ్రద్ధగాచేర్చి వినుము.

మన్మనా భవ మద్భక్తో మద్యాజీ మాం నమస్కురు
మా మేవైష్యసి సత్యం తే ప్రతిజానే ప్రియోఽసి మే ॥ 65

ఇడుము, నాయందె మదిని, భక్తుఁడవు గమ్మ్ని,
నన్నెకొలువుము, మ్రొక్కుము నాకె, నీవు,
పొందెదవు నన్నుఁ, బ్రియుఁడవై పొల్చినావు,
ప్రతినఁజేసి, యథార్థమున్ బలికినాను.

తా:—నీవు నా భక్తుడవు, నేను ప్రతిజ్ఞచేసి యథార్థమును పలుకుచున్నాను. నీవు నాయందే భక్తి నిలుపుము. నా భక్తుండవు కమ్ము, నన్నె పూజింపుము. నాకే నమస్కరింపుము. చిట్టచివరకు నీవు నన్నే పొందగలవు.

విశే:—పరమేశ్వరుడనగు నన్నే శరణుపొంది కర్మము నాచరింపుము. దానివలన పురుషార్థము లభించునని పలుకుచున్నాడు.

సర్వధర్మాన్ పరిత్యజ్య మామేకం శరణం వ్రజ,
అహం త్వా సర్వపాపేభ్యో మోక్షయిష్యామి మాశుచఃll 66

సర్వధర్మములనువీడి సత్వరముగ,
నన్ను శరణంబు పొందుము, నిన్ను, నేను,
సర్వపాపవిముక్తుఁగా సలిపివైతు,
దుఃఖపడకుము, ఫల్గునా!, దుఃఖపడకు.

తా:—అన్ని ధర్మములను వదలిపెట్టి త్వరగ పరమాత్మ స్వరూపుడనగు నన్నే శరణుపొందుము. నేను నిన్ను సర్వపాపకర్మలనుండి విడువబడిన వానిగా జేసి మోక్షము నిచ్చెదను. నీవు ఎంతమాత్రము విచారింపవలదు.

విశే:—సర్వకర్మ సన్న్యాసముచేసి, జ్ఞాననిష్ఠ నాశ్రయించినచో అన్ని దుఃఖములు పోయి బ్రహ్మభావము కలుగునని తాత్పర్యము.

ఇదంతే నా తపస్కాయ నా భక్తాయ కదాచన
న చాశుశ్రూషవే వాచ్యం న చ మాం యోఽభ్యసూయతిll 67

భక్తిశ్రద్ధలులేక, తపమ్ములేక,
యూరకయె ననున్నఁగూరిచి దూరుచుండు
వారి, కిది చెప్పఁబడలేదు, పార్థ ! వినుము
నీకె, చెప్పంగఁబడియెను, నిక్కువముగ.

తా:—ఈ గీతాశాస్త్రమును నేను నీకు చెప్పితిని. నీవు దీనిని తపస్సుచేయనివారికిగాని, భక్తిలేనివారికిగాని, శుశ్రూష చేయనివారికిగాని చెప్పకూడదు. నన్ను అసూయతో జూచువారికిగూడ యీ గీతాశాస్త్రమును చెప్పరాదు.

విశే:— గీతాశాస్త్రము, తపోనిష్ఠులు, భక్తులు, శుశ్రూషాపరులయినవారికి మాత్రమే ఉపదేశింపబడవలయునని తాత్పర్యము.

య ఇమం పరమం గుహ్యం మద్భక్తే ష్వభిధాస్యతి
భక్తిం మయి పరాం కృత్వా మామేవైష్య త్యసంశయః॥ 68

పరమగోప్యము, దీని, నా భక్తులకును
దెలుపువాఁడునుగూడ, నుత్కృష్టమైన
భక్తితో, ననున్నఁగొల్చి, యా భక్తిచేత,
సందియములెల్లఁ దీరి, నన్ బొందఁగలఁడు.

తా:—పరమ గోప్యమగు యీ శాస్త్రమును నా భక్తులకు దెలుపుచు గ్రంథరూపమున గాని, యర్థరూపమునగాని ప్రవర్తింపజేయునో, ఆతడు ఉత్కృష్టమగు సేవచే, నా యొక్క భావమునే పొందగలడు. ఇందులో ఎట్టి సంశయమును లేదు.

న చ తస్మా న్మనుష్యేషు కశ్చి న్మే ప్రియకృత్తమః
భవితా న చ మే తస్మా దన్యః ప్రియతరో భువి॥ 69

అట్లు, లుపదేశమొనరించు నతనికంటె,
నర్జునా ! నాకుఁ బ్రియతర మైనవాఁడు,
మర్త్యలోకములోని యీ మనుజులందు,
ముందు రాఁబోఁడు, మఱియు నిప్పుడును లేఁడు.

తా:—ఈ గీతాశాస్త్రమును నా భక్తులకు ప్రవర్తింపజేయు ఆచార్యోత్తములకంటె నాకు ప్రియతరమైనవాడు యీ మనుష్య లోకములో ఇప్పుడు లేడు. ఇకముందు రాబోడు.

విశే:—పై నాలుగు గీతములవలన గీతా ప్రవర్తనమును గూర్చిన సంప్రదాయమును ఆచార్యుని యొక్కయు, బోధింపదగినవారి యొక్కయు, నియమములు వివరించియున్నాడు. ఇకముందు గీతములలో గీతాశాస్త్రమును వినినందులకు గల ఫలము దెల్పబడుచున్నది.

అధ్యేష్యతే చ య ఇమం ధర్మ్యం సంవాదమావయోః
జ్ఞానయజ్ఞేన తేనాఽహ మిష్టస్స్యామితి మే మతిః॥ 70

మనకు, నిర్వ్యాకులమైన, సంవాదమిద్ది
ధర్మమార్గ ప్రదర్శనమై, తనరు, గాన
దీనిఁబఠియించు భక్తుండు, జ్ఞానమార్గ
మందు, ననుఁ గొల్చెనని, యనుకొందుఁ బార్థ !

తా:—అర్జునా ! ఈ గీతాశాస్త్రము మన యిరువురకును ధర్మమార్గము నతిక్రమింపకుండ జరిగిన సంవాదము. దీనిని పఠించిన భక్తుడు జ్ఞానయజ్ఞరూపమగు గీతాధ్యయనముచే నన్ను గొల్చెనని నేను భావింతును.

శ్రద్ధావా ననసూయశ్చ
శృణుయా దపి యో నరః
సోఽపి ముక్త శ్శుభాఁల్లోకాన్
ప్రాప్నుయాత్ పుణ్యకర్మణామ్॥ 71

నిందకులుగాక, భక్తితో నిండియుండి,
శ్రద్ధతోఁ, దీని, వినువాఁడు, సర్వపాప
ముక్తుఁడై, పుణ్యపురుషులు పొందునట్టి,
పుణ్యలోకమ్ము లెల్లనుఁ, బొందఁగలఁడు.

తా:—సామాన్యమానవుడయినను అసూయాపరుడుగాక భక్తిశ్రద్ధలతో వినువాడు సర్వపాపములనుండి విముక్తినొందినవాడై పుణ్యపురుషులుపొందు లోకముల నన్నిటిని పొందగలఁడు.

విశే:—గీతాశాస్త్రమును నేర్పు ఆచార్యోత్తములకును, అధ్యయనముచేయువారికిని, శ్రోతలకుగూడ మహాఫలము కలుగుననిచెప్పి, అర్జునుడు కనీసము శ్రోతగానైన ఫలమునుపొందెనా ? లేదా ? యను సందేహముచే రాబోవు శ్లోకమున ప్రశ్నించెను.

కచ్చి దేతచ్ఛ్రుతం పార్థ ! త్వయైకాగ్రేణ చేతసా
కచ్చిదజ్ఞాన సమ్మోహః ప్రణష్టస్తే ధనంజయ !॥ 72

అర్జునా ! వింటె ? దీని, నేకాగ్రమతిని,
వినుము, ఫల్గున ! యజ్ఞానజనితమైన
యీహవము సేయ నెడు, సమ్మోహ, మిప్పుడు
తొలఁగెనా ? నీకు, నిజముగాఁ దెలుపు, పార్థ !

తా:—ఓ అర్జునా ! ఈ గీతశాస్త్రమును నీవు ఏకాగ్రచిత్తముతో వింటివా ? అజ్ఞానముచేబుట్టిన నీ మోహము (యుద్ధముచేయనని పలికిన మోహము) ఇపుడు నీ మనసునుండి తొలగిపోయినదా ? లేదా ? నాకు నిజముగ దెలుపుము.

విశే:—శ్రద్ధాభక్తులతో నొక్కసారి వినినను మనుజులకు అజ్ఞానమువలన గలిగెడు వ్యామోహము పోవును. అట్టిది అర్జునునకుగలిగెనా ? లేదా ? తెలిసికొనగోరి భగవాను డిట్లు ప్రశ్నించెను.

అర్జున ఉవాచ :—

నష్టో మోహ స్స్మృతిర్లబ్ధా త్వత్ప్రసాదా న్మయాఽచ్యుత
స్థితోఽస్మి గతసందేహాః కరిష్యే వచనం తవ॥ 73

అర్జునుం డిట్లనియె:—

మోహమెల్లను, నష్టమైపోయెఁ, గృష్ణ !
గలిగెఁ దెలివియు, నీ, కటాక్షమ్మ్మచేత,
నన్నిసందేహములు, దీటెయున్నవాఁడ
నీదువచనంబు, నచ్యుతా ! నెఱపువాఁడ.

తా:—అర్జునుఁడు శ్రీకృష్ణుని ప్రశ్నకు సమాధానము నిట్లు చెప్పెను.
కృష్ణా ! నా మోహమంతయు నశించిపోయెను. నీ దయవలన నాకు తెలివి కలిగెను. నేనిప్పు డన్ని సందేహములు తీఱినవాడనై యున్నాను. అచ్యుతా ! నీవు బోధించిన ప్రకార మిపుడు చేయగలను.

సంజయ ఉవాచ:—

ఇత్యహం వాసుదేవస్య పార్థస్యచ మహాత్మనః
సంవాద మిమ మశ్రౌష మద్భుతం రోమహర్షణమ్॥ 74

సంజయఉవాచ:—

అచ్యుతునకు, మహాత్ముఁడౌ నర్జునునకు,
గోప్యముగ జరిగినట్టి, యీ గోష్ఠినెల్ల,
పులుకలు జనింప, మదికి నద్భుతముగొలుప,
వీనులారంగ, నోనృప!, వినుచునుంటి.

తా:—సంజయుడు ధృతరాష్ట్రునితో పలుకుచున్నాడు.

మహాత్ములగు కృష్ణార్జునుల సంవాద రూపమయిన యీ గోష్ఠిని మనస్సునకు ఆనందముకలిగి, శరీరము పులకలుజనింపగా వీనులార వినుచుంటిని.

వ్యాసప్రసాదా చ్ఛ్రుతవా నేత ద్గుహ్యతమం పరం,
యోగం యోగేశ్వరాత్కృష్ణా త్సాక్షా త్కథయత స్స్వయమ్॥ 75

ఉత్తమంబును, గోప్యమౌ, యోగమిద్ది,
తానె, యోగీశ్వరుండయి తనరుచుండు,
కృష్ణుఁడే చెప్ప, వ్యాసుని కృపను, నేను,
వీనులారంగ, నోనృప, వినఁగఁగంటి.

తా:—రాజా! ఉత్తమమును, గోప్యమునుసైన యీ గీతాశాస్త్రమును యోగీశ్వరుడైన కృష్ణుడే చెప్పుచుండగా వేదవ్యాసునికృపచే నేను వీనులార వినకల్గితిని.

రాజన్ సంస్మృత్య సంస్మృత్య సంవాద మిమ మద్భుతం,
కేశవార్జునయోః పుణ్యం హృష్యామి చ ముహుర్ముహుః॥ 76

అద్భుతంబు, పవిత్రమై, యలరుచుండు
నచ్యుతార్జున సంవాద మైన దీని,
మాటిమాటికిఁ దలఁచుచు, మరలమరల
సంతసించుచు నున్నాఁడ, జనవరేణ్య!

తా:—ఓధృతరాష్ట్రిమహారాజా! శ్రీకృష్ణార్జునుల సంవాద రూపమున పవిత్రమై, అద్భుతమై యొప్పుచున్న యీ శాస్త్రమును మాటిమాటికి తలచుకొనుచు, మఱిల మఱిల సంతోషించుచున్నాను.

తచ్చ సంస్మృత్య సంస్మృత్య రూపమత్యద్భుతం హరేః,
విస్మయో మే మహాన్ రాజన్! హృష్యామిచ పునః పునః॥ 77

వింతగొలిపెడు, కృష్ణు, నా విశ్వరూప
దర్శనమ్మును, మదిలోనఁ దలఁచుకొలఁది,
నంతకంతకు, నద్భుత మతిశయింప,
నలరుచున్నాఁడ, మఱిమఱి, నవనిపాల!

తా:—రాజా! అత్యాశ్చర్యమును గలిగించిన యీ శ్రీకృష్ణభగవానుని విశ్వరూప సందర్శనమును తలచుకొనుకొలది నాకు అమితమగు ఆశ్చర్యము గలుగుచున్నది. నేను ఆనందముచే నుప్పొంగుచుంటిని.

యత్ర యోగేశ్వరః కృష్ణో యత్ర పార్థో ధనుర్ధరః
తత్ర శ్రీర్విజయోభూతి ర్ధ్రువానీతి ర్మతి ర్మమ ॥ 78

ఎచట, యోగీశ్వరుండు శ్రీకృష్ణుఁడుండు,
విల్లుదాలిచి, యెచ్చట, విజయుఁడుండు,
నచట, శ్రీ, నీతి, భూతి, జయమ్ము, లుండు;
దృఢమనుచు, నాకు, నా మది దెలుపుచుండు.

తా:—యోగీశ్వరుడయిన శ్రీకృష్ణుడును గాండీవమును ధరించిన అర్జునుడును ఏ పక్షమునందురో ఆ పక్షమున (పాండవపక్షమున) లక్ష్మియు, నీతి, ఐశ్వర్యమును, విజయమును నిశ్చయముగ నుండునని నా మనస్సు నాకు తెలుపుచున్నది.

విశే:—కృష్ణార్జునులిరువురునుండినచోట సకలధర్మము లుండునని సంజయుడు పలికెను. గీతాశాస్త్రము నుపదేశించిన శ్రీకృష్ణునియొక్కయు శ్రోతయగు అర్జునునియొక్కయు అద్భుతశక్తుల నాతడు కొనియాడెను.

ఇతి శ్రీమహాభారతే శతసహస్రికాయాం సంహితాయాం
వైయ్యాసికాయాం శ్రీభీష్మపర్వణి శ్రీమద్భగవద్గీతా
సూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే
శ్రీకృష్ణార్జున సంవాదే మోక్షసన్న్యాస
యోగోనామ అష్టాదశోఽధ్యాయః
శ్రీ కృ ష్ణా ర్ప ణ మ స్తు.

ఇది ఉపనిషద్రూపమును, బ్రహ్మవిద్యయును, యోగశాస్త్రమును కృష్ణార్జునసంవాదమును నను భగవద్గీతలలో మోక్షసన్న్యాస యోగమను పదునెనిమిదవ అధ్యాయము

స ం పూ ర్ణ ము.
ఓ ం త త్స త్
శ్రీకృష్ణ పరబ్రహ్మణే నమః.

V.R. NARLA MEMORIAL LIBRARY
V.R NARLA
D.P.R.I.
Acc. No.

ADVA1033B 120

## ముద్రణ ఫౌండేషన్ పుస్తకాల పరిశీలనాపట్టిక

| | |
|---|---|
| పుస్తకం సంఖ్య | AOUA103B120 |
| పుస్తకం పేరు | శ్రీమద్భగవద్గీత |
| తారీఖు | 31 December 2025 |
| ముందు అట్ట | ok |
| వెనుక అట్ట | ok |
| మొత్తం పేజీలు | 118 115 |
| పెద్ద సైజు పేజీలు | NO |
| ఖాళీ పేజీలు | NO |
| లేని పేజీలు | |
| తయారు చేసినది | Bhargavi |
| పేజీలు విడదీసినది | Lakshmi |
| స్కాన్ చేసినది | CLNagalakshmi |
| పరీక్ష చేసినది | SARANYA |
| పేజీలు పరిచూసినది | |
| బైండింగు చేసినది | |
| ప్యాకింగు చేసినది | |
| పరిస్థితి | good |